
'పారదర్శకతతో పథకాలు అమలు చేస్తే చిట్టచివరి వ్యక్తికి కూడా సంక్షేమం అందుతుంది'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం

వెల: ₹ 7.00

సంపుటి: 16

సంచిక: 238

ఆదివారం 19-11-2023

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | MUMBAI | BANGALORE | CHENNAI | DELHI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

కర్ణాటక కష్టాలు

పొరుగు రాష్ట్ర కరెంటు గాథలు

కర్ణాటకలో కాంగ్రెస్‌కి రైతుల షాక్.. విద్యుత్ కోతలపై మొసలితో నిరసన

అక్టోబర్ 21, 2023. తెలుగు న్యూస్ 18

రైతులకు, ప్రజలకు సినిమా కష్టాలు, కరెంట్ కోతలపై డీకే వేదాంతం, కరువును ఆపలేరు !

అక్టోబర్ 12, 2023. వన్ ఇండియా తెలు



కర్ణాటక రైతుల కరెంట్ కష్టాలు.. కాంగ్రెస్ ను నమ్మొద్దు !

నవంబర్ 02, 2023. న్యూస్ లైన్

కర్ణాటకలో కరెంట్ కష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. అధికారంలో వస్తే 7 గంటల కరెంట్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ రోజుకు 4 గంటల నుంచి 5 గంటలు మాత్రమే ఇస్తోందని కర్ణాటక రైతులు ఆందోళన బాటపట్టారు.

ఉచిత హామీ అమలు .. పదే పదే పవర్ కట్.. పోలీస్ స్టేషన్‌లో ఫోన్ టార్చ్‌తో పనులు

నవంబర్ 07, 2023. టీవీ 9

పోలీస్ స్టేషన్ లో కూడా పవర్ కట్ తో డ్యూటీ చేస్తున్న పోలీసు సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. అంతేకాదు పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయడానికి వెళ్లిన బాధితులు కూడా సెల్ ఫోన్ లోని లైట్ వేసి ఫిర్యాదు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ ఘటన కర్ణాటకలోని విజయపూర్ పోలీస్ స్టేషన్ లో చోటు చేసుకుంది.

విద్యుత్ కోతలపై రైతన్నల నిరసన

అక్టోబర్ 21, 2023. 10 టీవీ న్యూస్



కరెంట్ ఇవ్వలేదని మొసలిని తీసుకొచ్చి కరెంట్ ఆఫీసులో వదిలిన రైతులు

అక్టోబర్ 21, 2023. 10 టీవీ

విద్యుత్ కోతలను నిరసిస్తు రైతులు వినూత్నంగా తమ నిరసనలను వ్యక్తంచేశారు. రైతులు ట్రాక్టర్ పై ఓ మొసలిని తీసుకొచ్చి సబ్ స్టేషన్ లో వదిలారు. కర్ణాటకలో కరెంట్ కోతలు తీవ్రమయ్యాయి. దీంతో రైతులంతా అల్లాడిపోతున్నారు. పంటలు ఎండిపో... ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరెంట్ ఇవ్వాలని ఆందోళన చేపట్టారు. కరెంట్ కోతలను నిరసిస్తు రైతులు ధర్నా నిర్వహించారు.

ఆలోచించి ఓటు వేద్దాం. వెలుగులలో జీవిద్దాం.

కర్ణాటకలో చీకట్లు... కరెంట్ లేక అవస్థలు పడుతున్న జనాలు

నవంబర్ 04, 2023. ఆర్ టీవీ న్యూస్ నెట్ వర్క్

అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు ఉచితంగా 5గంటలు కరెంట్ ఇస్తామని కర్నాటకలో కాంగ్రెస్ ప్రచారం చేసింది. దీంతో పాటూ 5 గ్యారంటీలు అంటూ ఊదరగొట్టింది. మరి అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ అవన్నీ నెరవేరుస్తోందా అంటే...మాకేమీ కనిపించడం లేదని ఏక కంఠంతో చెబుతున్నారు కర్ణాటక ప్రజలు. కరెంట్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని అంటున్నారు.

బెంగళూరులో ఈ మూడు రోజులు కరంటు కట్

సెప్టెంబర్ 19, 2023. హిందూస్తాన్ టైమ్స్ తెలుగు



కాంగ్రెస్ సర్కార్ పై రైతన్నల కన్నెర్ర

అక్టోబర్ 21, 2023. తెలుగు ఇజం

కర్ణాటక – అరు గ్యారెంటీల పేరుతో రాష్ట్రంలో కొలువు తీరింది కాంగ్రెస్ పార్టీ. వీటిని అమలు చేసేందుకు నానా తంటాలు పడుతున్నారు సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్. ఉచితంగా కరెంట్ ఇస్తామన్నారు. నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తామన్నారు. తీరా చూస్తే కరెంట్ కోతలు విధిస్తుండడంతో సాధారణ వినియోగదారులతో పాటు రైతులు సైతం రోడ్డెక్కారు. ఆందోళనలు, నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు కొనసాగిస్తున్నారు.

కారు గుర్తుకే ఓటేద్దాం
తెలంగాణని గెలిపిద్దాం



భారత రాష్ట్ర సమితి

సాక్షి ఫ్యామిలీ II
హైదరాబాద్
ఆదివారం ॥ 19-11-2023



కెప్టెన్ చాచా నెహ్రూ

మన దేశ తొలి ప్రధాని జవహార్‌లాల్ నెహ్రూకు ఆటలు అంటే అందులోనూ క్రికెట్ అంటే చాలా ఇష్టం. ఇష్టమే కాదు బ్రహ్మాండంగా ఆడతాడని పేరు కూడా. ప్రధాని అయిన తరువాత కూడా క్రికెట్‌పై ఆయన అభిమానం తగ్గలేదు. 1953లో బిహార్, ఉత్తర్‌ప్రదేశ్ వరద బాధితుల కోసం ఢిల్లీలో ఛారిటీ క్రికెట్ మ్యాచ్ జరిగింది. ప్రైమ్ మినిస్టర్ వర్సెస్ వైస్-ప్రెసిడెంట్ క్రికెట్ మ్యాచ్ ఇది. నెహ్రూజీ ప్రైమ్‌మినిస్టర్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించారు. చాలా సంవత్సరాల తరువాత బ్యాట్ చేతుల్లోకి తీసుకోవడం ఒక విశేషం అయితే ప్రొఫెషనల్ ప్లేయర్‌లాగా ఆడడం మరో విశేషం.

పంచభూతాలు కూడా
ఫైనల్ మ్యాచ్ కోసం
ఊపిరి బిగపట్టి
ఎదురుచూస్తున్నాయి.
మరి సోషల్ మీడియా
గమ్మున ఉంటుందా?
అక్కడ సందడే సందడీ. అందులో నుంచి కొంచెం..

వైరల్

నయనానందకర క్రికెట్ చిత్రం

మన దేశంలో సినిమాలకు ఎంత క్రేజ్ ఉందో క్రికెట్‌కు అంతే క్రేజ్ ఉంది. ఈ రెండు క్రేజ్‌లను కలిపితే సూపర్ హిట్టే అనుకుంటూ క్రికెట్ ప్రధానంగా, క్రికెటర్‌ల జీవితకథల ఆధారంగా ఎన్నో సినిమాలు వచ్చాయి. అందులో కొన్ని...

22 యార్డ్స్, 83, 1983, ఆల్ రౌండర్, బియాండ్ ఆల్ బౌండ్రీస్, లగాన్, ఇక్బాల్, దిల్ బోలే హడిప్పా, పాటియాల హౌజ్, ఫెరారీ కీ సవారీ, కై పో చే, ఎంఎస్ ధోనీ: ది అన్‌టోల్డ్ స్టోరీ, అజార్, జెర్సీ, సచిన్: ఏ బిలియన్ డ్రీమ్స్ (డాక్యుమెంటరీ స్పోర్ట్స్ ఫిల్మ్), వరల్డ్ కప్ 2011, హాట్రిక్ (స్పోర్ట్స్ కామెడీ ఫిల్మ్), గాడ్ ఆఫ్ క్రికెట్ (బయోపిక్ స్పోర్ట్స్ ఫిల్మ్), గోల్కొండ హైస్కూల్.


- స్పోర్ట్స్ కామెడీ యాక్షన్ ఫిల్మ్ ఫ్రెండ్షిప్ (2021)లో హర్భజన్ సింగ్ 'భజ్జీ' అనే పాత్రలో నటించాడు.
- వెంకటేష్ నటించిన 'వసంతం' సినిమాలో వీవీఎస్ లక్ష్మణ్ గెస్ట్‌రోల్‌లో కనిపిస్తాడు.



'వసంతం' చిత్రంలో వివిఎస్ లక్ష్మణ్, వెంకటేశ్

యస్... ఏనుగే గెలిపించింది!

'మిత్రులారా ఈ పుస్తకం చదవండి. క్రికెట్‌కు సంబంధించి సకల వివరాలు, విశేషాలు, వినోదాలు, గణంకాలు... ఇలా ఎన్నో తెలుసుకోవచ్చు' అని అభిషేక్ ముఖర్జీ, జాయ్ భట్టాచార్య రాసిన 'గ్రేట్ ఇండియన్ క్రికెట్ సర్కస్' పుస్తకం గురించి గత నెలలో రాజకీయ నాయకుడు, రచయిత శశి థరూర్ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టాడు. దీని ప్రభావమేమో తెలియదుగానీ చాలామంది ఈ పుస్తకంలోని విషయాలను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. అందులో కొన్ని...



- 1971లో భారత్, ఇంగ్లాండ్‌ల మధ్య టెస్ట్ మ్యాచ్ జరుగుతున్నప్పుడు వినాయక చవితి వచ్చింది. లండన్‌లోని స్థానిక భారతీయులు చెస్సింగ్టన్ జూ నుండి బెల్లా అనే మూడేళ్ల ఏనుగును తీసుకువచ్చి స్టేడియం చుట్టూ తిప్పారు. మన జట్టు అద్భుత విజయాన్ని సాధించింది. ఈ ఏనుగు ఆశీస్సుల వల్లే మన జట్టు గెలిచింది అని చాలామంది బలంగా నమ్మారు.
- వన్స్ అపాన్ ఏ టైమ్ ఆస్ట్రేలియాలో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో కపిల్‌దేవ్ షాట్‌కు ఒక సీగల్ చనిపోయింది. (మనస్తాపానికి గురైన కపిల్ ఈ బాధ నుంచి కోలుకోవడానికి గ్లాసు నీళ్లు కావాలని కోరాడని, ఆస్ట్రేలియా కెప్టెన్ ఎలన్ బోర్డర్ తిరస్కరించాడని రచయితలు రాశారు)
- చండీగఢ్‌లో జరిగిన లోకల్ మ్యాచ్‌లో ఒక బ్యాట్స్‌మెన్ (పేరు రాయలేదు) సిక్సర్‌కు ఒక గుర్రం చనిపోయింది.
- తన తోటలో పండించిన హైబ్రిడ్ మ్యాంగోకు మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండుల్కర్ పేరు పెట్టాడు ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఖలీముల్లా ఖాన్. 'ప్రపంచంలో సచిన్‌లాంటి ప్లేయర్ మరొకరు లేరు. అందుకే హైబ్రిడ్ మ్యాంగోకు ఆయన పేరు పెట్టాను' అంటాడు ఖాన్.
- తీహార్ జైలులోని ఒక బ్లాక్‌కు మనోజ్ ప్రభాకర్ పేరు ఉండేది. మ్యాచ్ ఫిక్సింగ్ కుంభకోణంలో మనోజ్ పేరు వినిపించిన తరువాత బ్లాక్‌కు ఆయన పేరును తొలగించారు అధికారులు.



అబ్బే... కవిత్వం కాదండీ!

దిలీప్ వెంగ్‌సర్కార్ నిక్‌నేమ్ కల్నల్. ఈ ఫొటోను చూస్తే కల్నల్ కవిత్వం రాసుకుంటున్నాడేమో అనిపిస్తుంది. అయితే అది నిజం కాదు. ప్లేయింగ్ డేస్‌లో వెంగ్‌సర్కార్ పత్రికలకు కాలమ్ రాసేవాడు. ముంబైలోని వాంఖడే స్టేడియంలో కాలమ్ రాస్తున్నప్పుడు తీసిన ఫొటో ఇది.



అట్లెట్లంటవయ్యా? ఇట్లెట్ల తింటవయ్యా!

1983 క్రికెట్ వరల్ కప్ సమయంలో 'ఇండియా జట్టు గ్రూప్ స్టేజీ దాటి ముందుకు వెళ్లదు' అని రాశాడు విజ్డన్ క్రికెట్ మంత్లీ ఎడిటర్ డేవిడ్ ఫ్రిత్. రాస్తే రాశాడుగానీ ఒక మంగయ్య శపథం కూడా చేస్తూ...'ఈట్ మై వర్డ్స్'లాంటి ఇంగ్లిష్ ఎక్స్‌ప్రెషన్ ఏదో వాడాడు. ఇండియా ప్రపంచ కప్ గెలిచిన తరువాత ఒక పాఠకుడు 'ఇప్పటికీ మీరు మాట మీదే నిలబడతారా?' అని కవ్వించాడు. 'ఏదో మాట వరుసకు అన్నాను లేవయ్యా' అనకుండా మాట మీద నిలబడ్డాడు ఫ్రిత్. మ్యాగజైన్‌లో ప్రచురితమైన వ్యాసం కాగితాన్ని కెమెరా ముందు తిన్నాడు.

అహ్మదాబాద్ పంట పండింది.

ఆదివారం జరగనున్న ఇండియా– ఆస్ట్రేలియా వరల్డ్‌కప్ వన్‌డే క్రికెట్ ఫైనల్స్ సందర్భంగా ఆ నగరంలోని నరేంద్ర మోడీ స్టేడియం జాతీయ, అంతర్జాతీయ విమానాలు అభిమానులతో దిగనున్నాయి. మరి హోటల్ రూమ్‌లు? టికెట్‌లు? ఏవీ దొరకట్లేదు. రేట్లు చూస్తే గుండె గుభేల్స్. ప్రతి విశేషమూ వైరలే.

ఒక రోజు హోటల్ అద్దె లక్షన్నర



'ఆల్ రోడ్స్ లీడ్ టు అహ్మదాబాద్'. క్రికెట్ జ్వరం, క్రికెట్ జలుబు, క్రికెట్ దగ్గు, క్రికెట్ కలవరింతలు, క్రికెట్ స్లీప్ వాక్... ఇవన్నీ ఉన్నవారు లేనివారు కూడా అహ్మదాబాద్‌కు చలో అంటున్నారు. అక్కడ లక్ష మంది పట్టే స్టేడియంలో వరల్డ్ కప్ ఫైనల్స్. ఇండియా వెర్సస్ ఆస్ట్రేలియా. ఎన్నాళ్లకెన్నాళ్లకు.. మనవాళ్లు ఫైనల్స్. ఇది నేరుగా చూడ దగ్గ మేచ్‌యే గాని... టీవీలలో చూడ మ్యాచ్ కాదే... కాదు కాకూడదు అనుకుంటే మరి అహ్మదాబాద్ వెళ్లుట ఎటుల? వెళ్లెను పో అక్కడ ఆశ్రయం పొందుట ఎటుల? పొందెను పో టికెట్ సాధించుట ఎటుల?.. అన్నట్టుగా అందరూ సతమతమవుతున్నారు. అందరి దగ్గరా డబ్బులు ఉన్నాయి. కాని ఫ్లయిట్ టికెట్లు లేవు. ఒకప్పుడు ఢిల్లీ అహ్మదాబాద్ ఫ్లయిట్ టికెట్ మహా అయితే 4000. ఇప్పుడు 25000. అహ్మదాబాద్‌లో అత్యంత ఖరీదైన హోటల్‌లో రూమ్ అరవై వేలు దాకా ఉంటుంది. కాని ఇప్పుడు మామూలు హోటల్‌లో కూడా లక్షన్నర అడుగుతున్నారు. ఇస్తామన్నా దొరకడం లేదు. స్టేడియంలో అడుగు పెట్టడానికి 2000 టికెట్ 34 వేలకు అమ్ముతున్నారు. 2500 టికెట్ 42 వేలు. పదివేల టికెట్ అయితే లక్షా అరవై రెండు వేలు. మన దేశం నుంచే కాదు విదేశాల నుంచి కూడా అభిమానులు నేరుగా అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ అవుతుండటం వల్ల అక్కడ స్ట్రీట్ ఫుడ్డు, రెస్టరెంట్ బిజినెస్, క్యాబ్‌ల వాళ్లు ఆటోల వాళ్లు అందరూ రాత్రికి రాత్రి కుబేరులు అయ్యేలా ఉన్నారు. గుడ్. నగరాలకు ఇలాంటి జ్ఞాపకాలు ఉండాలి.

100 కోట్ల జాతకం ఎలా ఉందో!

చూడండి తమాషా. 'ఆస్ట్రోటాక్' యాప్ ప్రవేశపెట్టి, దేశ విదేశాలలో ఉన్న భారతీయులు ఓలా క్యాబ్ బుక్ చేసుకున్నట్టుగా జ్యోతిష్యుణ్ణి బుక్ చేసుకునేలా చేసి కోట్లు గడించిన ఆ యాప్ ఫౌండర్ పునీత్ గుప్తాకు ఫైనల్స్ జాతకం ఏమిటో కచ్చితంగా తెలియదు. 'రేపు ఇండియాదే గెలుపు. మా ఆస్ట్రోటాక్ జోస్యం నిజం అవుతుంది చూడండి' అనట్లేదు అతడు. 'ఇండియా కనుక కప్పు గెలిస్తే మా యాప్ యూజ్ చేసేవారికి 100 కోట్లు పంచుతా' అంటున్నాడు. 2011లో ఇండియా వరల్డ్ కప్‌లో గెలిచినప్పుడు తాను కాలేజీ చదువులు చదువుతున్నానని, ఇప్పుడు సంపాదించాను కనుక ఆ సంతోషాన్ని 100 కోట్లు పంచి పంచుకుంటానని అంటున్నాడు. ఏమో మన జాతకం ఎలా ఉందోనని ఆస్ట్రోటాక్ యూజర్లు ఆశగా చూస్తున్నారు. ఇతగాడు ఇలాంటి వాగ్దానాలు చేస్తుంటే మనవాళ్లు కప్పు కొడితే ఫలానా బీచ్‌లో బట్టలు విప్పుతానని ఒక హీరోయిన్ హల్‌చల్ చేసింది. ఇక మొక్కులు, పొట్టేళ్లు ఎంతమంది అనుకున్నారో తెలియదు. కమాన్ ఇండియా! జాతకం తిరగరాయి.



పునీత్ గుప్తా

సినిమా



ముత్తు మళ్లీ వస్తున్నాడు

పాతికేళ్ల క్రితం రజనీకాంత్ నటించిన సూపర్ హిట్ చిత్రాల్లో 'ముత్తు' (1995) ఒకటి. రజనీకాంత్ మాస్ యాక్షన్, కామెడీ, చిత్రకథానాయిక మీనాతో 'థిల్లానా.. థిల్లానా..' అంటూ చేసిన డ్యాన్స్ ఆయన అభిమానులతో పాటు ఇతర ప్రేక్షకులనూ ఆకట్టుకున్నాయి. కేఎస్ రవికుమార్ దర్శకత్వంలో రూపొందిన 'ముత్తు' మళ్లీ తెరపైకి రానున్నాడు. డిసెంబర్ 12న రజనీకాంత్ బర్త్ డే సందర్భంగా పది రోజుల ముందు (డిసెంబర్ 2) ఆంధ్ర, తెలంగాణ, రాయలసీమ, కర్ణాటక.. ఈ నాలుగు ప్రాంతాల్లోని థియేటర్లలో 'ముత్తు' మళ్లీ విడుదల కానుంది. ఈ చిత్రానికి సంగీతం: ఏఆర్ రెహమాన్.



● కంగనా రనౌత్, రజనీకాంత్

అనుకోని అతిథి

బాలీవుడ్ నటి కంగనా రనౌత్‌ను సర్‌ప్రైజ్ చేశారు సూపర్ స్టార్ రజనీకాంత్. మాధవన్, కంగనా రనౌత్ ప్రధాన పాత్రల్లో ఏఎల్ విజయ్ దర్శకత్వంలో ఓ సైకలాజికల్ థ్రిల్లర్ మూవీ తెరకెక్కుతోంది. ఈ సినిమా చిత్రీకరణ చెన్నైలో ప్రారంభమైంది. ఈ సినిమా సెట్స్‌ని అతిథిలా సందర్శించారు రజనీకాంత్. ఆ ఫోటోను కంగనా రనౌత్ షేర్ చేశారు. ''మా సినిమా తొలి రోజే గాడ్ ఆఫ్ ఇండియన్ సినిమా తలైవర్ (రజనీకాంత్‌ను ఉద్దేశించి..) మా సినిమా సెట్స్‌కు వచ్చి సర్‌ప్రైజ్ ఇచ్చారు. మేం థ్రిల్ అయ్యాం. మాధవన్ త్వరలోనే సెట్స్‌లో జాయిన్ అవుతారు'' అని పేర్కొన్నారు కంగనా. ఈ సందర్భాన్ని ఉద్దేశిస్తూ..''అద్భుతమైన ప్రారంభం'' అని మాధవన్ ట్వీట్ చేశారు. ఇక హిందీ చిత్రం 'తను వెడ్స్ మను రిటర్న్స్' (2015) తర్వాత మాధవన్, కంగనా రనౌత్ కలిసి నటిస్తున్న చిత్రం ఇదే కావడం విశేషం.

జీబ్రాకి బైబై



● సత్యదేవ్, ధనుంజయ, ఈశ్వర్, ఎస్ఎన్ రెడ్డి

సత్యదేవ్, డాలీ ధనుంజయ హీరోలుగా ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వంలో రూపొందిన క్రైమ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'జీబ్రా'. 'లక్ ఫేవర్స్ ది బ్రేవ్' అనేది ట్యాగ్‌లైన్. ప్రియా భవానీ శంకర్, జెన్నిఫర్ పిసినాటో హీరోయిన్లుగా నటించారు. ఎస్ఎన్ రెడ్డి, ఎస్. పద్మజ, బాల సుందరం, దినేష్ సుందరం నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి, యూనిట్ సభ్యులు బై బై చెప్పుకున్నారు. ''వాస్తవ ఘటనల స్ఫూర్తితో ఈ సినిమాను తెరకెక్కించాం. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో ఈ సినిమాను విడుదల చేస్తాం'' అని చిత్ర యూనిట్ పేర్కొంది. ఈ సినిమాకు సంగీతం: రవి బస్రూర్, సహ–నిర్మాత: శ్రీ లక్ష్మి.

సందేశంతో హెచ్చరిక

అఖిల్ సన్నీ, అజయ్ ఘోష్, సంజయ్ నాయర్, గిడ్డేష్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'పోలీసు వారి హెచ్చరిక'. బాబ్జీ దర్శకత్వంలో బెల్లి జనార్ధన్ నిర్మిస్తున్నారు. ''సంఘ విద్రోహ శక్తుల చేతుల్లో చిక్కుకుని అనాథలు నేరస్తులుగా మారే ప్రమాదం ఉందనే సందేశానికి కమర్షియల్ హంగులు మేళవించి ఈ సినిమా తీస్తున్నాం. 50 శాతం చిత్రీకరణ పూర్తయింది. మూడు పాటలు, రెండు ఫైట్స్‌ను చిత్రీకరించాం. డిసెంబరు కల్లా సినిమా షూటింగ్‌ను పూర్తి చేసేలా ప్లాన్ చేశాం'' అని చిత్ర యూనిట్ పేర్కొంది.



● అజయ్ ఘోష్, అఖిల్ సన్నీ



నన్ను రీప్లేస్ చేస్తారేమో అనుకున్నా! - రాహుల్ విజయ్

రాహుల్ విజయ్, శివానీ రాజశేఖర్, శ్రీకాంత్ ప్రధాన పాత్రధారులుగా, వరలక్ష్మీ శరత్ కుమార్ కీలక పాత్రలో నటించిన చిత్రం 'కోట బొమ్మాళి పీఎస్'. తేజా మార్ని దర్శకత్వంలో 'బన్నీ' వాసు, విద్యా కొప్పినీడు నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 24న విడుదల కానుంది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో రాహుల్ విజయ్ మాట్లాడుతూ– ''ఈ సినిమాలో కానిస్టేబుల్ రవి పాత్రలో నటించాను. ఎస్ఐ రామకృష్ణగా శ్రీకాంత్‌గారు, కానిస్టేబుల్ కుమారిగా శివానీ రాజశేఖర్ నటించారు. శ్రీకాకుళం జిల్లాలో ఉన్న కోట బొమ్మాళి అనే ఊర్లోని పోలీస్‌స్టేషన్‌లో ఏం జరిగింది? అన్నది ఈ సినిమా కాన్సెప్ట్. మలయాళ చిత్రం 'నాయట్టు'కు 'కోట బొమ్మాళి పీఎస్' రీమేక్. అయితే నా పాత్రపై ఏ ప్రభావం ఉండకూడదని 'నాయట్టు' పూర్తి చిత్రం నేను చూడలేదు. తెలుగు ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్లుగా ఈ సినిమా స్క్రీన్‌ప్లే రేసీగా ఉంటుంది. చివరి 20 నిమిషాలు చాలా ఎమోషనల్‌గా ఉంటుంది. ఇక ఈ సినిమాలోని 'లింగిడి..' పాటకు మంచి క్రేజ్ వచ్చింది. ఈ పాటతోనే మరింత మందికి మేం చేరువ అయ్యాం. గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో మా నాన్నగారు (ఫైట్ మాస్టర్ విజయ్) అసిస్టెంట్ ఫైట్ మాస్టర్‌గా, ఫైట్ మాస్టర్‌గా చేశారు. అదే బ్యానర్‌లో నేను హీరోగా చేయడం పట్ల ఆయన హ్యాపీగా ఉన్నారు. అలాగే ఈ సినిమా సమయంలో నాకు ప్రమాదం జరిగి, కాలికి దెబ్బ తగిలింది. దీంతో నాలుగు నెలలు విశ్రాంతి తీసుకోవాల్సి వచ్చింది. ఈ సమయంలో నన్ను రీప్లేస్ చేస్తారేమో? అనుకున్నాను. కానీ 'బన్నీ' వాసు, విద్యాగార్లు నన్ను సపోర్ట్ చేశారు. ఇలాంటి సంస్థలో వర్క్ చేయడం నాకు ఆనందంగా ఉంది. ప్రస్తుతం ఆర్కా మీడియాలో ఓ షో కమిట్ అయ్యాను'' అని చెప్పుకొచ్చారు.

హెల్త్

విపరీతమైన దగ్గు, ఆయాసాలతో వ్యక్తమయ్యే క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మునరీ డిసీజ్

ఇది పొగచూరడం లాంటి ఏవో అడ్డంకులతో, ఊపిరితిత్తుల్లో వచ్చే సమస్యతో, దీర్ఘకాలం పాటు కొనసాగుతూ బాధితుల్ని వేధించే జబ్బు అని పేరును బట్టి తెలుస్తుంది. దగ్గు, ఆయాసంతో వ్యక్తమయ్యే ఈ సమస్య ప్రధానంగా పెద్దవారినే వేధిస్తుంది. అయితే కొన్ని ప్రత్యేక (జన్యు) కారణాలతో చిన్న వయసువారిలో కూడా కనిపించవచ్చు. పొగతాగే అలవాటుతో పురుషుల్లో, ఇంకా కట్టెల పొయ్యి మీద వంటలు చేస్తూ ఉంటే... ఈ కారణంగా మహిళల్లో ఈ జబ్బు కనిపించే అవకాశాలెక్కువ. అసలే దగ్గుతో ఊపిరి సలపనివ్వని ఈ సమస్య, చలి కాలంలోని చల్లటి వాతావరణానికి మరింత పెచ్చరిల్లే అవకాశం ఉంది. దీని పేరే క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మునరీ డిసీజ్. సంక్షిప్తంగా సీఓపీడీ అని పిలిచే ఈ ఆరోగ్య సమస్యపై అవగాహన కోసమే ఈ కథనం.



దగ్గు ప్రధానంగా లక్షణంగా వ్యక్తమయ్యే సీవోపీడీ సమస్య పెద్దల్లో... అందునా 40 ఏళ్లు దాటిన వారిలో ఎక్కువగా కనిపిస్తుంది. సిగరెట్లు, బీడీలూ, చుట్టలూ, హుక్కా కాల్చే వారిలో ఇది మరింత ఎక్కువగా కనిపిస్తుంది. వాతావరణ కాలుష్యాల్లో ఉండే దుమ్మూ, ధూళితో పాటు బొగ్గుగనులు, సిమెంట్, టెక్స్‌టైల్స్, రసాయనాల కాలుష్యం వెలువడే పరిశ్రమల దగ్గర ఉండేవారిలోనూ, ఆభరణాలకు పూతపూసే ఎలక్ట్రోప్లేటింగ్ వంటి కార్ఖానాల్లో పనిచేసేవారిలో కూడా ఇది ఎక్కువ.

కారణాలు..

పొగతాగే అలవాటు ఉన్నవారిలో లేదా నిత్యం కాలుష్యాలకు ఎక్స్‌పోజ్ అవుతున్నవారిలో ఊపిరితిత్తుల్లోకి గాలిని తీసుకెళ్లే శ్వాస నాళాలు వాపునకు గురవుతాయి. దాంతో ఊపిరి సరిగా అందదు. లంగ్స్ నిండుగా, కాస్త బరువుగా ఉన్నట్లు అనిపిస్తుంటుంది. ఛాతీ పట్టేసినట్లుగా ఉంటుంది. ఇక ఆస్తమా ఉన్న వ్యక్తులు సరైన చికిత్స తీసుకొని దాన్ని కంట్రోల్‌లో ఉంచుకోని సందర్భాల్లో... దీర్ఘకాలిక దుష్ప్రభావంగా సీవోపీడీ రావచ్చు.

లక్షణాలు..

సీవోపీడీలో దగ్గు, ఆయాసాలు ప్రధాన లక్షణాలు. అయితే తీవ్రతను బట్టి ఇతరత్రా లక్షణాలు కూడా కనిపిస్తాయి. అలా తీవ్రతను బట్టి ఈ వ్యాధిని నాలుగు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి... గోల్డ్ 1 (మైల్డ్), గోల్డ్ 2 (మోడరేట్), గోల్డ్ 3 (సివియర్), గోల్డ్ 4 (వెరీ సివియర్). ఇక్కడ గోల్డ్ అనేది 'గ్లోబల్ అబ్‌స్ట్రక్టివ్ లంగ్ డిసీజ్' అనే సంస్థకు సంక్షిప్త రూపం. 'గోల్డ్' సంస్థ... సీవోపీడీ మీద పరిశోధనలు చేస్తూ పల్మనాలజిస్టులకు ఎప్పటికప్పుడు సూచనలు అందజేస్తుంది.

సీవోపీడీ అనగానే కేవలం ఊపిరితిత్తుల సమస్య అనే అనుకుంటాం. కానీ బాధితులలో వివిధ అవయవాలకు సంబంధించిన ఇతర సమస్యలూ ఎక్కువే ఉంటాయి. మచ్చుకు... ఆస్టియోపోరోసిస్, హార్ట్ ఫెయిల్యూర్, డయాబెటిస్, కిడ్నీ ఫెయిల్యూర్, కార్పెల్ పల్మొనాలె... మొదలైన సమస్యలతో ఇది కలిసి ఉంటుంది. అందువల్ల ఈ లక్షణాలను గుర్తిస్తూ, చికిత్స అందించాల్సి ఉంటుంది, దీనినే 'సిండమిక్ అప్రోచ్' అంటారు. ఈ నెలలోనే 2024కు సంబంధించిన కొత్త చికిత్స మార్గదర్శకాలను 'గోల్డ్' సంస్థ అందుబాటులోకి తీసుకువచ్చిందని డాక్టర్లు చెబుతున్నారు.



వ్యాధి నిర్ధారణ..

స్పైరోమీటర్ అనే పరికరం సహాయంతో సీవోపీడీని నిర్ధారణ చేస్తారు. దీనితో కొన్ని శ్వాస పరీక్షలు చేసి, సమస్య తీవ్రత ఎంతో తెలుసుకుంటారు. అంటే మైల్డ్, మోడరేట్ లేదా సమస్య తీవ్రం (సివియర్)గా ఉందా అని తెలుసుకుంటారు. ఈ పరీక్షకు ముందరే... బాధితులను వ్యక్తిగతంగా / క్లినికల్‌గా పరీక్షించడంతో డాక్టర్లకు కొంత అవగాహన వస్తుంది. ఇలా చేసే క్లినికల్ పరీక్షల్లో బాధితుల వృత్తి వివరాలూ (ప్రొఫెషనల్ హజార్డ్స్), వారు పనిచేసే చోటు, వారుండే చోట కాలుష్య ప్రభావాలూ, పొగతాగడంలాంటి వారి అలవాట్లు... ఇవన్నీ వ్యాధి నిర్ధారణకు తోడ్పడతాయి.

- ఐఓఎస్ అనే పరికరం ప్రారంభ దశలో ఉన్న సీవోపీడీని గుర్తించడానికి ఉపయోగపడుతుంది.

నివారణ..

పొగతాగే అలవాటు నుంచి దూరంగా ఉండటం / అప్పటికే పొగతాగే అలవాటుంటే వెంటనే మానేయడం మంచి నివారణ. ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్తున్నకొద్దీ అది వాయునాళాలను మరింతగా మూసుకుపోయేలా చేస్తుంది. దాంతో శ్లేష్మం /కళ్లె మరింత ఎక్కువగా పెరుగుతూ పోతుంది. ఫలితంగా ఊపిరితిత్తుల్లో ఆక్సిజన్ మోతాదు బాగా తగ్గి, పనిచేసే శక్తి, సామర్థ్యాలు తగ్గుతాయి.



అపోహ–వాస్తవం

ఈ వ్యాధి ఉన్నవారు ఎడతెరిపి లేకుండా దగ్గుతూ ఉంటారు. దాంతో ఇదో అంటువ్యాధిలా అనిపిస్తుంది గానీ నిజానికి ఇది అంటువ్యాధి కానే కాదు.

చికిత్స.. పేరులోనే దీర్ఘకాలిక సమస్య అని చెప్పే ఈ వ్యాధికి చికిత్స కూడా దీర్ఘకాలికంగానే అవసరమవుతుంది. సీవోపీడీ లక్షణాలు కనిపించినప్పుడు దగ్గు కొద్దిగా ఉన్నప్పుడే డాక్టర్‌ను సంప్రదించాలి. లక్షణాలు పెరిగే దాకా ఆగడం లాంటి నిర్లక్ష్యం చేయకూడదు. చికిత్స ఎంత త్వరగా జరిగితే ఫలితాలు అంత బాగుంటాయి, సీవోపీడీని అంత తేలిగ్గా/సమర్థంగా అదుపు చేయవచ్చు. వాయు నాళాలను వెడల్పు చేసేందుకు పీల్చే మందులైన 'బ్రాంకోడయలేటర్స్' (ఇన్‌హేలర్స్ / నెబ్యులైజర్స్)ను ఉపయోగిస్తారు. వాటిని ఉపయోగించగానే అవి శ్వాసనాళాలను వెడల్పు చేసి మరింత హాయిగా, తేలిగ్గా శ్వాస పీల్చుకోడానికి తోడ్పడతాయి. సీవోపీడీకి దీర్ఘకాలం చికిత్స అవసరం కాబట్టి దగ్గు వంటి లక్షణాలు తగ్గుముఖం పట్టగానే వ్యాధి పూర్తిగా తగ్గినట్లుగా అనుకోకూడదు. లక్షణాలు తగ్గినట్లు కనిపిస్తున్నప్పటికీ డాక్టర్లు సూచించినట్లు ఫాలో అప్‌కు వెళ్తూ చికిత్స పూర్తయ్యేవరకు కొనసాగించాలి.

నాన్ ఫార్మలాజికల్ థెరపీ..

సీవోపీడీతో బాధపడేవారిలో ఊపిరితిత్తుల్లో కఫం పేరుకుపోతుంది. దానిని క్లియర్ చేసే ఉపకరణాలు అందుబాటులో ఉన్నాయి. వాటిని డాక్టర్లు సూచించిన విధంగా వాడాల్సి ఉంటుంది.


హోమ్ ఆక్సిజన్ థెరపీ: ఇది చికిత్సలో మరో ప్రక్రియ. తీవ్రతను బట్టి అవసరం ఉన్నవారికి 19 గంటల పాటు ఇంటి దగ్గరే ఆక్సిజన్ వాడాల్సి ఉంటుంది.

పల్మునరీ రీ–హ్యాబిలిటేషన్:

ఇది చికిత్సలో ఇంకో ప్రక్రియ. తేలిక నుంచి ఓ మోస్తరు వరకు అవసరమున్న వ్యాయామాలు (పర్స్‌లిప్ బ్రీతింగ్), అబ్డామినల్ బ్రీతింగ్‌తో పాటు చిన్న బరువులతో కండరాలను బలంగా చేసే (మజిల్ స్ట్రెంతెనింగ్) వ్యాయామాలు చేయడం అవసరం.



డా॥ విజయకుమార్ చెన్నంశెట్టి
సీనియర్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్




సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 16 సంచిక: 238


SUNDAY Special | ఆదివారం | 19-11-2023



'అపసవ్య ఆహారం' @ రూ.25 లక్షల కోట్లు!

ఏటా చెల్లిస్తున్న భారత్.. టాప్ త్రీలో మనం.. ప్రపంచం చెల్లిస్తున్న 'హిడెన్ కాస్ట్' 12.7 లక్షల కోట్ల డాలర్లు!

- వివరాలు 14లో



కరీంనగర్ ఎవరిది పవర్..?

చాలా చోట్ల బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య పోరు.. కొన్ని స్థానాల్లో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్‌ల త్రిముఖ పోటీ

- వివరాలు 7లో

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | MUMBAI | BANGALORE | CHENNAI | DELHI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



క్రికెట్ 'ప్రపంచాన్ని' గెలిచేందుకు...

నేడు వన్డే వరల్డ్ కప్ ఫైనల్.. ఆస్ట్రేలియాతో భారత్ ఢీ

➤ కోట్లాది మంది క్రికెట్ అభిమానుల ఆశలు, అంచనాలను మోస్తూ ప్రపంచకప్‌లో అప్రతిహత జైత్రయాత్ర కొనసాగించిన భారత జట్టు ఒక్క ఆఖరి పంచ్ కోసం సన్నద్ధమైంది. పది విజయాలతో అజేయంగా నిలిచిన టీమిండియా ఇప్పుడు చివరి మెట్టుపై తమ అద్భుత ఆటను మళ్లీ ప్రదర్శించేందుకు సై అంటోంది. నేడు అహ్మదాబాద్‌లో జరిగే వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో మరో మాజీ విజేత ఆస్ట్రేలియాతో టీమిండియా తలపడనుంది. బలబలాలు, ఫామ్ రోహిత్ సేనను ఫేవరెట్‌గా చూపిస్తుండగా...చివరి వరకు ఓటమిని అంగీకరించని తత్వం, పోరాటపటిమకు చిరునామాలాంటి ఆసీస్ కూడా సత్తా చాటేందుకు సిద్ధమైంది. రోహిత్, కోహ్లి, షమీల అసాధారణ ఆట అభిమానులకు ఆనందం పంచగా... ఇప్పుడు కంగారూలపైనా అదే జోరు కొనసాగించాలని సగటు ఫ్యాన్స్ మనోగతం కోరుకుంటోంది. 1983, 2011లో చాంపియన్‌గా నిలిచిన భారత్ మళ్లీ గెలిస్తే మన ఖాతాలో మూడో వరల్డ్ కప్ చేరుతుంది. గతంలో ఐదు సార్లు ట్రోఫీని అందుకున్న ఆస్ట్రేలియా ఆరో టైటిల్‌పై గురి పెట్టింది. 1 లక్షా 30 వేల మంది అభిమానులతో ఆదివారం నరేంద్ర మోదీ స్టేడియం హోరెత్తడం ఖాయం. -12లో

మీ రాష్ట్రాల్లో ఎక్కడైనా రూ. 2 వేలు పింఛన్ ఇస్తున్నట్లు నిరూపించండి

ముక్కు నేలకు రాస్తా!

కాంగ్రెస్ నేతలకు ముఖ్యమంత్రి కేసీఆర్ సవాల్



- ఇక్కడకొచ్చి రూ.4 వేల పింఛన్ ఇస్తామని చెబుతున్నారు
- మోదీ సొంత రాష్ట్రంలో కూడా 24 గంటల కరెంటు ఇవ్వడం లేదు
- నన్ను చూసి కాంగ్రెస్, బీజేపీలు భయపడుతున్నాయి
- రెండూ ఒక్కటై బొండిగే పిసకాలని చూస్తున్నాయి
- చంద్రబాబుకు చెంచాగిరి చేసిన వాళ్లు తెలంగాణ కోసం కొట్లాడిన కేసీఆర్‌ను తిడుతున్నారంటూ ఫైర్
- ఎన్నికల్లో అభ్యర్థి గుణగణంతో పాటు పార్టీ చరిత్ర చూసి ఓటేయాలని పిలుపు
- చేర్యాల ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్న సీఎం

సాక్షి, సిద్దిపేట: కాంగ్రెస్ నేతలు తెలంగాణకు వచ్చి రూ.4 వేలు పింఛన్ ఇస్తామని చెబుతున్నారని, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా రూ. 2 వేలు పింఛన్ ఇస్తున్నట్లు నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తా అని బీఆర్ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ సవాల్ చేశారు. ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో కూడా 24 గంటల విద్యుత్ ఇవ్వడం లేదని చెప్పారు. తనను చూసి కాంగ్రెస్, బీజేపీలు భయపడుతున్నాయని, అందుకే రెండూ ఒక్కటై ఇక్కడికే పరిమితం చేసి బొండిగే పిసకాలని చూస్తున్నాయన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ గెలిస్తే మహారాష్ట్ర వెళ్తానని భయపడుతున్నాయని పేర్కొన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా చేర్యాలలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ ప్రసంగించారు.

బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసం

'బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసం. ఉన్న తెలంగాణను ముంచిన చరిత్ర కాంగ్రెస్‌ది. 2005, 2006లో తెలంగాణ ఇవ్వాల్సి ఉన్నా ఇవ్వకుండా దోఖా చేసింది. మనం మొండిగా కొట్లాడి సాధించుకున్నాం. పదేళ్లకు ముందు తెలంగాణ.. పదేళ్ల తర్వాత తెలంగాణ ఎట్ల ఉన్నదో ఆలోచన చేయాలి. నేడు పంజాబ్‌ను తలదన్నే విధంగా 3 కోట్ల టన్నుల ధాన్యం పండిస్తున్నాం. బీఆర్ఎస్ గెలిస్తే రైతుబంధు ఎకరానికి రూ.16 వేలు అవుతుంది. కాంగ్రెస్ గెలిస్తే ఉన్నది పోతుంది. కాంగ్రెస్ వస్తే కరెంట్ కోసం పాత రోజులు వస్తాయి. ధరణితో మిగతా 5వ పేజీలో ▶

శనివారం బీజేపీ మేనిఫెస్టో విడుదల సందర్భంగా మాట్లాడుతున్న అమిత్ షా. చిత్రంలో కిషన్‌రెడ్డి, జవదేకర్



బీఆర్ఎస్ సర్కారు అవినీతిపై విచారణ జరిపిస్తాం

ధరణి సహా వివిధ అంశాలపై సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో ఎంక్వైరీ కమిషన్

బీఆర్ఎస్ సర్కారు లోక్‌తంత్రాన్ని లూటీ తంత్రంగా మార్చేసింది: అమిత్ షా

- కేసీఆర్ పాలనలో అంతులేని అవినీతి.. ఆ చిట్టా చాలా పెద్దది
- ప్రజల నుంచి కొల్లగొట్టిన డబ్బును ఎన్నికల్లో ఖర్చు చేస్తున్నారు
- తాంత్రికుల సలహాతో పార్టీ పేరు మార్చిన చరిత్ర కేసీఆర్‌ది
- పాలనలో పూర్తిగా విఫలమయ్యారు.. హామీలు అమలు చేయలేదు
- కాంగ్రెస్ చాలా ఏళ్లు తెలంగాణను అవహేళన చేసింది -2లో
- అధికారం చివర్లో రాజకీయ లబ్ధికోసం ప్రత్యేక రాష్ట్రం ఇచ్చింది

బీజేపీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిన కేంద్ర హోం మంత్రి

హామీలన్నీ అమలు చేసి చూపిస్తామని వెల్లడి

ధరణి బదులు 'మీ భూమి'

- అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో బీజేపీ హామీలు
- భూముల రికార్డులు పారదర్శకంగా ఉండేలా ప్రత్యేక వ్యవస్థ
- అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు, కొత్త రేషన్‌కార్డుల జారీ
- గోవధపై సంపూర్ణ నిషేధం.. ఉల్లంఘిస్తే ఏడేళ్ల దాకా జైలుశిక్ష
- వరి ధాన్యానికి రూ.3,100 మద్దతు ధర
- 'సకల జనుల సౌభాగ్య తెలంగాణ' పేరిట మేనిఫెస్టో విడుదల

2 లో

బీఆర్ఎస్‌కు వీఆర్ఎస్..

- కేసీఆర్ సర్కారును సాగనంపే సమయం వచ్చింది
- గద్వాల, నల్లగొండ, వరంగల్ సభల్లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా

2 లో



హిందువులంతా ఓటుబ్యాంకుగా మారాలి

➤ రాష్ట్రంలో 12 శాతం మంది ఓట్లను బీఆర్ఎస్, ఎంఐఎం నమ్ముకున్నాయి. కాంగ్రెస్ పార్టీ మత పెద్దలను నమ్ముకుంది. ఇక హిందువులు ఓటు బ్యాంకుగా మారి సత్తా చాటాల్సిన సమయం ఆసన్నమైంది. యువకుల బలిదానాలతో పదేళ్ల పాలనలో కేసీఆర్ ప్రజలకు ఏం చేశారు? తెలంగాణ ప్రజలు నమ్మి ఓట్లేస్తే కేసీఆర్ నిండా మోసం చేశారు. డిసెంబర్ 4న కేసీఆర్ మాజీ ముఖ్యమంత్రి కావడం తథ్యం.

- బండి సంజయ్

- వివరాలు 14లో



మూడోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి..

➤ తొమ్మిదిన్నరేండ్ల కిందట ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే కదా. నాడు కాలిపోయే మోటార్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు ఉండేవి. కరెంటు ఎప్పుడు వస్తదో, ఎప్పుడు పోతదో తెలియని దుస్థితి. ఆ దుర్మార్గపు పాలన మళ్లీ మనకు అవసరమా? రైతు కష్టం తెలిసిన రైతుబిడ్డ ముఖ్యమంత్రిగా తొమ్మిదిన్నరేళ్లలో చేసిన మంచిని చూసి, మూడోసారి అధికారం అప్పగిస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుంది.

- కేటీఆర్

- వివరాలు 5లో



రైతుబంధు ఆపాలని ఎక్కడా చెప్పలేదు..

➤ రైతుబంధు పంపిణీని ఆపాలని నేను ఎక్కడా చెప్పలేదు. ఇంకా పెంచాలనే డిమాండ్ చేశాం. ఓటమి భయంతో సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. ఇష్టారాజ్యంగా అసత్యాలు మాట్లాడుతున్న కేసీఆర్ కుటుంబం తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పిన తర్వాతే ఓట్లు అడగాలి. తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమే.

- ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

- వివరాలు 3లో



కేసీఆర్ అవినీతిపై కేంద్రం చర్యలేవి?

➤ కేసీఆర్ అవినీతిపై చర్యలు తీసుకుంటామంటేనే గతంలో బీజేపీలో చేరా. కేసీఆర్ అవినీతిపై ఆధారాలు ఉన్నాయని ప్రతిసారీ మాట్లాడే మోదీ, అమిత్ షా ఎందుకు చర్యలు తీసుకోవట్లేదు? కాళేశ్వరంలో అవినీతి జరిగి, మేడిగడ్డ పిల్లర్లు కుంగినా చర్యలు చేపట్టడం లేదేం? మీరు మీరు (బీజేపీ, బీఆర్ఎస్) ఒక్కటై ప్రజలు, బీజేపీ కార్యకర్తలు, ఉద్యమకారులను పిచ్చోళ్లను చేశారు. అందుకే బీజేపీకి రాజీనామా చేశా.

- విజయశాంతి

- వివరాలు 3లో



కారులోని డబ్బు కట్టలు..

మొయినాబాద్‌లో రూ.7.50 కోట్లు పట్టివేత

- ఆరు కార్లు స్వాధీనం.. అదుపులో 9 మంది
- దీనిపై దర్యాప్తు చేస్తున్న పోలీసులు
- కార్లు పట్టుబడింది ఓ మంత్రి డెయిరీ ఫాం పక్కనే
- ఓ విద్యా సంస్థ చైర్మన్ ఇంట్లోంచి బయటకు వచ్చినట్లు అనుమానం

14 లో

వివరణ.. ఎదురుదాడి

- రాబోయే 10 రోజుల్లో బీఆర్ఎస్ ప్రచార వ్యూహం
- ఇప్పటివరకు జరిగిన ప్రచారం తీరుతెన్నులపై సమీక్ష
- అధినేత కేసీఆర్ ప్రసంగాలు, విపక్షాల మేనిఫెస్టోల ప్రభావంపై అంచనాలు
- భవిష్యత్తు ప్రచార ప్రణాళికపై ముమ్మర కసరత్తు



సాక్షి, హైదరాబాద్: అసెంబ్లీ ఎన్నికల ప్రచార గడువు మరో పది రోజులు మాత్రమే ఉండటంతో భారత్ రాష్ట్ర సమితి ప్రచార తీరుతెన్నులను లోతుగా సమీక్షిస్తోంది. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు గత నెల 15 మొదలుకుని 33 రోజుల వ్యవధిలో 60 నియోజకవర్గాల్లో జరిగిన బహిరంగ సభల్లో ప్రసంగించారు. ప్రజా ఆశీర్వాద సభల పేరిట జరుగుతున్న ప్రచారంలో కేసీఆర్ ప్రసంగ అంశాలు, వాటిపై వస్తున్న ప్రజా స్పందన తదితరాలను పార్టీ అంచనా వేస్తోంది. తద్వారా రాబోయే పది రోజుల పాటు జరిగే మరో 30కి పైగా సభల్లో ఏ తరహా అంశాలను ఎంచుకోవాలనే కోణంలోనూ కసరత్తు జరుగుతోంది. విపక్ష నేతలు వివిధ సందర్భాల్లో చేస్తున్న విమర్శలు, ప్రకటనలు, ప్రసంగాలను క్రోడీకరిస్తూ, వాటిపై వివరణలు, ఖండనలతో పాటు ఎదురుదాడి చేసేలా వ్యూహరచన జరుగుతోంది. పదేళ్ల పాలనలో తమ ప్రభుత్వ పనితీరును చెప్తూ వస్తున్న కేసీఆర్ రాబోయే పది రోజుల్లో ఎదురుదాడి వ్యూహంతో ముందుకెళ్లనున్నట్లు మిగతా 5వ పేజీలో ▶

ఇదండీ సంగతి



మరీ ఇన్ని హామీలా..! గెలవకపోవడమే బెటరనిపిస్తోంది!

భూ చరిత్రలో కొత్తశకం..

అమల్లోకి ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైట్లింగ్ చట్టం..

మారనున్న భూమి హక్కుల చరిత్ర

- 33 ఏళ్లుగా దేశంలో టైట్లింగ్ వ్యవస్థ కోసం ప్రయత్నాలు.. దీన్ని సాకారం చేసిన తొలి రాష్ట్రంగా ఏపీ ప్రభుత్వం రికార్డు
- వివిధ రకాల భూ రికార్డుల స్థానంలో ఇక ఒకే ఒక టైటిల్ రిజిస్టర్
- ఒకసారి యజమానికి టైటిల్ ఇస్తే దానికి ప్రభుత్వానిదే బాధ్యత.. ఇప్పటివరకు భూమి హక్కులపై యజమానులకు గ్యారంటీ లేదు
- కొత్త చట్టంతో ప్రిజెంటివ్ రికార్డు స్థానంలో కన్‌క్లూజివ్ టైటిల్ రికార్డు.. ప్రభుత్వం ఇచ్చిన భూమి హక్కుకు ఇబ్బంది వస్తే ఇన్సూరెన్స్

13 లో

క్లుప్తంగా...

నేడు హైదరాబాద్‌కు నడ్డా

- నారాయణపేట, చేవెళ్లలో బహిరంగ సభలు, మల్కాజిగిరిలో రోడ్‌షో
- రేపు కొల్లాపూర్, ఎల్లారెడ్డి ఎన్నికల ప్రచారంలో కేంద్రమంత్రి గడ్కరీ



సాక్షి, హైదరాబాద్: బీజేపీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా నేడు(ఆదివారం) రాష్ట్రానికి రానున్నారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో సకలజనుల విజయ సంకల్పసభ పేరిట నిర్వహిస్తున్న బహిరంగసభలు, రోడ్‌షోలలో ఆయన పాల్గొంటారు. ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రత్యేక విమానంలో హైదరాబాద్ బేగంపేట ఎయిర్‌పోర్టులో దిగుతారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో నేరుగా నారాయణపేటకు చేరుకుని ఒంటిగంట నుంచి రెండు గంటల దాకా అక్కడి సభలో పాల్గొంటారు. మధ్యాహ్నం మూడు నుంచి నాలుగు గంటల దాకా చేవెళ్ల సభలో పాల్గొంటారు. సాయంత్రం 6.30 నుంచి మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలో జరిగే రోడ్‌షోలలో పాల్గొంటారు. రాత్రి 9 గంటలకు బేగంపేటకు చేరుకుని ఢిల్లీకి తిరుగుప్రయాణమవుతారు. కాగా, సోమవారం (20న) కొల్లాపూర్, ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గాల్లో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రచారం నిర్వహిస్తారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించారు.

30న హైకోర్టుకు సెలవు



సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఈనెల 30న హైకోర్టుకు సెలవు ప్రకటిస్తూ శనివారం రిజిస్ట్రార్ జనరల్ ఉత్తర్వులు జారీ చేశారు. హైకోర్టుతోపాటు జ్యుడీషియల్ అకాడమీ, లీగల్ సర్వీసెస్ అథారిటీ, లీగల్ సర్వీసెస్ కమిటీ, మీడియేషన్ అండ్ ఆర్బిట్రేషన్ సెంటర్‌కు ఈ సెలవు వర్తిస్తుందని చెప్పారు. ఈ సెలవు నేపథ్యంలో డిసెంబర్ 16 (శనివారం)ను పనిదినంగా ప్రకటించారు. న్యాయవాదులు, కక్షిదారులు, కోర్టుల సిబ్బందికి సమాచారం కోసం ప్రకటన విడుదల చేసినట్లు వెల్లడించారు.

విక్రమ్‌గౌడ్‌తో జార్ఖండ్ మాజీ సీఎం బాబులాల్ భేటీ

సాక్షి, హైదరాబాద్: అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఆశించి దక్కకపోవడంతో అసంతృప్తితో ఉన్న మాజీ మంత్రి ఎం.ముఖేశ్‌గౌడ్ కుమారుడు విక్రమ్‌గౌడ్‌తో జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి బాబు లాల్ మరాండి భేటీ అయ్యారు. శనివారం విక్రమ్‌గౌడ్ నివాసానికి వెళ్లిన ఆయన గోషామహల్‌లో బీజేపీ అభ్యర్థి రాజా సింగ్ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. కష్టపడే వారికి బీజేపీలో గుర్తింపు లభిస్తుందని, విక్రమ్ వంటి యువకులు పార్టీకి అవసరమని మరాండి పేర్కొన్నారు. టికెట్ దక్కలేదన్న అలక వీడాలని, కచ్చితంగా పార్టీ విక్రమ్‌గౌడ్‌కు తగిన గుర్తింపు ఇస్తుందని హామీనిచ్చారు. గతంలో తాను గోషామహల్ నియోజకవర్గంలో పర్యటించినప్పుడు ముఖేశ్‌గౌడ్ గురించి చాలా మంది గొప్పగా చెప్పారన్నారు. గోషామహల్‌లో ఎవరు ఎన్ని కుట్రలు చేసినా, ఇక్కడ ఎగరబోయేది బీజేపీ జెండా అని విక్రమ్‌గౌడ్ ధీమా వ్యక్తంచేశారు. బీజేపీ గెలుపు కోసం వంద శాతం కృషి చేస్తానన్నారు.


ఎమ్మెల్యే రాజాసింగ్‌పై మరో కేసు



అబిడ్స్ (హైదరాబాద్): గోషామహల్ ఎమ్మెల్యే, బీజేపీ అభ్యర్థి రాజాసింగ్‌పై మరో కేసు నమోదైంది. అఫ్జల్‌గంజ్ మహారాజ్‌గంజ్ ప్రాంతంలో ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన ప్రసంగంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని మంగళ్‌హాట్ పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తెలిపారు. ఆ ప్రాంతం అఫ్జల్‌గంజ్ పరిధిలోకి వస్తున్నందున త్వరలోనే కేసును అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేయనున్నట్లు వెల్లడించారు.

ఇంత దౌర్భాగ్య పాలన ఎక్కడా చూడలే

టీజేఎస్ చైర్మన్, ప్రొఫెసర్ కోదండరాం



జగిత్యాలటౌన్: రాష్ట్రంలో దౌర్భాగ్యపాలన కొనసాగుతోందని, ప్రజాధనం దోచుకోవడమే లక్ష్యంగా బీఆర్ఎస్ పనిచేస్తోందని టీజేఎస్ చైర్మన్, ప్రొఫెసర్ కోదండరాం అధికార పార్టీపై ధ్వజమెత్తారు. జిల్లాకేంద్రంలో సమితి జిల్లా అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో కోదండరాం పాల్గొని మాట్లాడారు. టీఆర్ఎస్ రాజకీయ పార్టీగా మారిందన్న సీఎం కేసీఆర్ మాటలు మొదట్లో అర్థంకాలేదని, అధికారాన్ని అడ్డం పెట్టుకుని ప్రజాధనాన్ని కొల్లగొట్టడమేనని ప్రజలు ఆలస్యంగా గ్రహించారని తెలిపారు. కేసీఆర్‌ను గద్దె దించడమే టీజేఎస్ లక్ష్యమన్నారు. నిరుద్యోగం పోవాలన్నా, సబ్బండవర్గాలు సంతోషంగా ఉండాలన్నా కేసీఆర్‌ను గద్దె దించడమే ఏకైక మార్గమని, అందుకే కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నామని తెలిపారు. సమావేశంలో నాయకులు కంతి మోహన్‌రెడ్డి, రామగిరి సంతోశ్, అల్లెంకి శ్రీనివాస్, బొజ్జ కనకయ్య, ఉద్యమ నాయకులు బండ భాస్కర్‌రెడ్డి, రాచకొండ శ్రీరాములు, గోవిందుల రాజన్న, ముద్దం ప్రభాకర్, ముస్కు గంగారెడ్డి, బండ శంకర్, పేట భాస్కర్, చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ సర్కార్ అవినీతిపై విచారణ జరిపిస్తాం

- బీఆర్‌ఎస్ సర్కారు లోక్ తంత్రాన్ని లూటీ తంత్రంగా మార్చేసింది: అమిత్‌షా
- వారి అవినీతి చిట్టా చాలా పెద్దది
- ప్రజల నుంచి కొల్లగొట్టిన డబ్బును ఎన్నికల్లో ఖర్చు చేస్తున్నారు
- తాంత్రికుల సలహాతో పార్టీ పేరు మార్చిన చరిత్ర కేసీఆర్‌ది
- కాంగ్రెస్ చాలా ఏళ్లు తెలంగాణను అవహేళన చేసింది
- అధికారం చివర్లో రాజకీయ లబ్ధి కోసం ప్రత్యేక రాష్ట్రం ఇచ్చింది



బీజేపీ మేనిఫెస్టో విడుదల చేస్తున్న అమిత్‌షా. చిత్రంలో లక్ష్మణ్, కిషన్‌రెడ్డి, జవదేకర్, తరుణ్‌ఛుగ్, పొంగులేటి సుధాకర్‌రెడ్డి తదితరులు

గెలవగానే పెట్రోల్ ధరలు తగ్గిస్తాం

పెట్రోల్ ధరల తగ్గింపులో రాష్ట్రం, కేంద్రం కలసి పనిచేస్తే పేదలపై భారం తగ్గుతుంది. కేంద్రం తగ్గించినా కేసీఆర్ ఎందుకు తగ్గించడం లేదు? రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే పెట్రోలియం ఉత్పత్తులపై వ్యాట్‌ను తగ్గిస్తాం.

ఏం చెప్పామో చేసి చూపిస్తాం..

బీజేపీ తెలంగాణ ఎన్నికల మేనిఫెస్టో. ఇది మోదీ గ్యారంటీ. బీజేపీని నెలకొల్పినప్పటి నుంచి నేటి వరకు.. ఎక్కడైనా మా మేనిఫెస్టోలలో పెట్టిన అంశాలను ఐదేళ్లలోపు పూర్తిచేశాం. ఆర్టికల్ 370 రద్దు అయినా, రామమందిర నిర్మాణమైనా, త్రిపుల్ తలాక్ రద్దు అయినా, దీన్ దయాళ్ ఉపాధ్యాయ సూచించిన అంత్యోదయ విధానమైనా..చేసి చూపించాం..

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ధరణి సహా వివిధ అవినీతి, కుంభకోణాల ఆరోపణలపై విచారణ జరిపిస్తామని.. ఇందు కోసం సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి ఆధ్వర్యంలో ఎంక్వైరీ కమిషన్ ఏర్పాటు చేస్తామని బీజేపీ అగ్ర నేత, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రకటించారు. తమ అవినీతి వ్యతిరేక పోరాటం తెలంగాణలో కూడా శక్తివంతంగానే నడుస్తోందన్నారు. బీఆర్ఎస్ సర్కారుపై వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారణ చివరిదశకు చేరినా.. అసెంబ్లీ ఎన్నికలకు ముందు చర్య తీసుకోవడం బీజేపీ సంస్కృతి కాదని పేర్కొన్నారు. విచారణ పూర్తికాగానే తప్పు జరిగిందని తేలిన చోట కచ్చితంగా చర్యలు ఉంటాయని.. అదే విషయాన్ని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చామని చెప్పారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ సర్కారు అన్ని రంగాల్లో విఫలమైందని ఆరోపించారు. శనివారం రాత్రి బీజేపీ మీడియా సెంటర్‌లో 'సకల జనుల సౌభాగ్య తెలంగాణ–2023.. మన మోదీ గ్యారంటీ.. బీజేపీ భరోసా'ట్యాగ్‌లైన్‌తో పార్టీ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోను అమిత్‌షా విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రసంగించారు. వివరాలు ఆయన మాటల్లోనే..

''కేసీఆర్ ప్రభుత్వం అణగారిన వర్గాలు, వెనుకబడిన వర్గాల విరోధి సర్కార్. దళితుడిని సీఎం చేస్తానన్న కేసీఆర్ ఇప్పుడు మూడోసారి మళ్లీ గద్దె ఎక్కేందుకు సిద్ధమవుతున్నారు. 2014లో తెలంగాణ ఏర్పడినపుడు రూ.370 కోట్ల మిగులు బడ్జెట్ ఉన్నది కాస్తా.. ఇప్పుడు రూ.7 లక్షల కోట్ల పైచిలుకు అప్పుల ఊబిలో కూరుకుపోయింది. సాధారణంగా రాష్ట్రాల్లో ప్రాజెక్టులు కడితే వాటి వల్ల ప్రజలకు ఏమేరకు ప్రయోజనం కలుగుతుందని ఆలోచిస్తారు. తెలంగాణలో మాత్రం మరింతగా కమీషన్ల కోసం ప్రాజెక్టుల పరిమాణాన్ని, అంచనా వ్యయాలను భారీగా పెంచారు. ఇది కేసీఆర్ కుటుంబ అవినీతికి తార్కాణం. తాంత్రికుల సలహాతో పార్టీ పేరును మార్చిన చరిత్ర కేసీఆర్‌ది. ప్రజలు ఆలోచించాలి. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ ఖర్చుచేస్తున్న డబ్బంతా ప్రజలదే. తెలంగాణ నుంచి సంపాదించిన డబ్బును కేసీఆర్, కర్ణాటకలో కొల్లగొట్టిన మొత్తాన్ని కాంగ్రెస్ ఖర్చు చేస్తున్నాయి.

అవినీతి చిట్టా పెద్దదే..

కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణలో లోక్‌తంత్రానికి (ప్రజాస్వామ్యం) బదులు లూటీతంత్రంగా, ప్రజాతంత్రం కాస్తా పరివార్ (కుటుంబ పాలన) తంత్రంగా మారిపోయింది. కేసీఆర్ పదేళ్ల పాలనలో జరిగిన అవినీతికి అంతులేకుండా పోయింది. కాళేశ్వరం ప్రాజెక్టు, మద్యం కుంభకోణం, పౌల్ట్రీ దాణా, గ్రానైట్, బైపాస్ రోడ్ల కుంభకోణం, మిషన్ కాకతీయ.. అవినీతి చిట్టా పెద్దదే. కేసీఆర్‌కు కేటీఆర్‌ను సీఎం చేయడం, కుమార్తె కవిత గురించి ఆలోచించడం తప్ప.. ప్రజల అభ్యున్నతి గురించి ఎలాంటి ఆలోచన లేదు. నీళ్లు, నిధులు, నియామకాలు ఉద్యమ నినాదం. కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లలో మునిగింది. పాలమూరు–రంగారెడ్డికి రూ.32,250 కోట్లు ఖర్చుచేసినా పనికాలేదు. నిధులు కేటాయించలేదు. ఉద్యోగాల పరీక్షలు 17 సార్లు వాయిదా పడ్డాయి. రెండు లక్షలకుపైగా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. నిరుద్యోగ యువతకు హామీ ఇచ్చిన రూ.3,016 భృతి అమల్లోకి రాలేదు. కేజీ టు పీజీ ఉచిత విద్య అమలు కాలేదు. 7 లక్షల మంది పేదలకు ఇళ్లు కట్టిస్తామని మాటిచ్చి అమలు చేయలేదు. రైతులకు రుణమాఫీ కాలేదు.

కాంగ్రెస్ తెలంగాణను అవహేళన చేసింది

ప్రధానిగా వాజ్‌పేయి ఉన్నప్పుడు మేం మూడు రాష్ట్రాలిచ్చాం. ఎక్కడా ఏ గొడవా కాలేదు. కానీ ఏళ్లుగా తెలంగాణ డిమాండ్‌ను కాంగ్రెస్ అవహేళన చేస్తూ వచ్చింది. చివరికి ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసం అధికారం చివరిలో తొందర తొందరగా తెలంగాణ ఇచ్చింది. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో బీజేపీకి కీలకపాత్ర ఉంది. పార్లమెంటులో సంపూర్ణ మద్దతు ఇచ్చాం. ఉమ్మడి రాష్ట్రానికి ఇచ్చిన దానితో పోల్చితే 2014 నుంచి మోదీ సర్కారు 160 శాతం ఎక్కువగా తెలంగాణకు కేటాయింపులు చేసింది. సమ్మక్క–సారక్క గిరిజన సెంట్రల్ యూనివర్సిటీ ఇచ్చాం. పసుపుబోర్డు ఇచ్చాం. కృష్ణా జలాల వివాద పరిష్కారానికి చొరవ తీసుకున్నాం. నేషనల్ హైవేలు, వందేభారత్ రైళ్లు ఇచ్చాం. మా హయాంలో ఒక్క కుంభకోణం కూడా లేదు..''అని అమిత్‌షా పేర్కొన్నారు. మేనిఫెస్టో విడుదల కార్యక్రమంలో కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, రాష్ట్ర పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి ప్రకాశ్ జవదేకర్, పార్లమెంటరీ బోర్డు సభ్యుడు కె.లక్ష్మణ్, జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ ఛుగ్, పార్టీ తమిళనాడు సహ ఇన్‌చార్జి పొంగులేటి సుధాకర్‌రెడ్డి, మేనిఫెస్టో కమిటీ కన్వీనర్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

బీసీ సీఎం అన్నందుకే పార్టీ వీడారు

బీజేపీ బీసీ సీఎం నినాదంతో ముందుకు వెళ్తోందని, అందుకే రాజగోపాల్‌రెడ్డి, విజయశాంతి, వివేక్ వంటివారు పార్టీ మారారని అమిత్‌షా చెప్పారు. వాళ్లు పార్టీ మారింది స్వప్రయోజనాల కోసమేనని, వారి కోసం తాము విధానాలను మార్చుకోలేం కదా! అని పేర్కొన్నారు. మేనిఫెస్టో విడుదల సందర్భంగా పలువురు మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు అమిత్‌షా సమాధానమిచ్చారు. కేసీఆర్ అవినీతిపై చర్యలు ఎప్పుడు తీసుకుంటారని ప్రశ్నించగా.. '' కేసీఆర్ అవినీతిపై దర్యాప్తు సంస్థలు యాక్షన్ తీసుకుంటాయి..'' అని సమాధానమిచ్చారు.''తెలంగాణలో కట్టలు కట్టలు డబ్బులు దొరుకుతున్నాయి. వాటిపై కేసీఆర్‌ను, కాంగ్రెస్‌ను ప్రశ్నించాలి. ఆ డబ్బులన్నీ తెలంగాణ ప్రజలవి. వారంతా ప్రశ్నించాలి..'' ఓ ప్రశ్నకు సమాధానంగా వ్యాఖ్యానించారు. అధికారానికి వస్తామని ఎలా చెప్పగలుగుతున్నారని అడగగా.. 'డిసెంబర్ 3 తర్వాత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేదెవరో మీరే చూస్తారు..'' అని చెప్పారు.

అతి త్వరలో ఎస్సీ వర్గీకరణ పూర్తి

- వర్గీకరణ చేసేందుకు ప్రత్యేక కమిటీ
- ఈ సమస్య పరిష్కరించమని ప్రధాని ప్రత్యేకంగా చెప్పారు
- ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ప్రతినిధులకు అమిత్ షా స్పష్టీకరణ

సాక్షి, హైదరాబాద్: ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను త్వరలోనే పూర్తి చేస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ప్రతినిధులకు హామీ ఇచ్చారు. శనివారం సిక్కు విలేజ్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆయన ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ''సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన మాదిగల మహాసభ అనంతరం ఢిల్లీ వచ్చిన తర్వాత ప్రధాని మోదీ వర్గీకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ విషయంలో కాలయాపన చేసే ప్రసక్తే లేదు. వర్గీకరణ ఏ విధంగా చేయాలి.. ఏయే కులాలను ఏ కేటగిరీలో చేర్చాలనే అంశాలను పరిశీలించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తున్నాం''అని అమిత్‌షా చెప్పినట్లు సమాచారం. ఎస్సీ వర్గీకరణ అంశంలో ఎమ్మార్పీఎస్ చేస్తున్న 30 ఏళ్ల ఉద్యమం తనకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని ఈ ఉద్యమంలో న్యాయం ఉందని ప్రధాని మోదీ తనకు చెప్పినట్లు అమిత్‌షా వివరించారని అంటున్నారు. మందకృష్ణ నేతృత్వంలో జరుగుతున్న వర్గీకరణ ఉద్యమానికి బీజేపీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆయన చెబుతున్నారు. అతి త్వరలో ఎమ్మార్పీఎస్ నేతలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు నలుపు రంగు కండువాలు తొలగించి సాధారణ రంగుల కండువాలు వేసుకునేలా వర్గీకరణ ప్రక్రియను పూర్తి చేస్తామంటూ అమిత్‌షా తనదైన శైలిలో వ్యాఖ్యానించినట్లు తెలిసింది.

బీజేపీకి మద్దతిద్దాం: మందకృష్ణ

ఈ క్రమంలో ప్రధాని మోదీని మనం విశ్వసించవచ్చని మందకృష్ణ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ప్రతినిధులకు సూచించినట్లు తెలిసింది. ఇందులో భాగంగా ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి మద్దతు ఇద్దామని వారికి స్పష్టం చేసినట్లు చెబుతున్నారు. ప్రతి ఎమ్మార్పీఎస్ కార్యకర్త, అనుబంధ సంఘ కార్యకర్త ఇంటింటికీ వెళ్లి బీజేపీకి మద్దతు ఇచ్చే అంశాన్ని, వర్గీకరణ కోసం ప్రధాని చేస్తున్న కృషిని వివరించాలని కార్యకర్తలకు మందకృష్ణ హితోపదేశం చేసినట్లు సమాచారం.

బీఆర్‌ఎస్‌కు వీఆర్‌ఎస్

కేసీఆర్ సర్కారును సాగనంపే సమయం వచ్చింది

గద్వాల, నల్లగొండ, వరంగల్ సభల్లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా

- మతపరమైన రిజర్వేషన్లు రద్దుచేసి.. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు పంచుతాం
- బీఆర్ఎస్, కాంగ్రెస్ బీసీ వ్యతిరేక పార్టీలు.. మేం బీసీని సీఎం చేస్తాం
- ఐదేళ్లలో 2.5 లక్షల ఉద్యోగాలిస్తాం
- వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి అభివృద్ధికి రూ.వెయ్యి కోట్లు నిధులిస్తాం
- బీజేపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి

2జీ, 3జీ, 4జీ పార్టీల నుంచి విముక్తి కల్పించాలి

బీఆర్ఎస్, మజ్లిస్, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే. అవి 2జీ, 3జీ, 4జీగా కుటుంబ పార్టీలుగా కొనసాగుతున్నాయి. కేసీఆర్, కేటీఆర్ పార్టీ రెండు తరాల 2జీ.. ఓవైసీ పార్టీ మూడు తరాల 3జీ. కాంగ్రెస్ పార్టీ 4జీ.. నెహ్రూ, ఇందిర, రాజీవ్, ఇప్పుడు రాహుల్‌గాంధీ. ఈ 2జీ, 3జీ, 4జీ పార్టీల నుంచి తెలంగాణకు విముక్తి కల్పించాలి. చందమామపైకి చంద్రయాన్‌ను తీసుకెళ్లిన మోదీకి అవకాశం ఇవ్వాలి.

అవినీతిపై విచారణ జరిపి జైలుకు పంపుతాం

బీఆర్ఎస్ సర్కారు తెలంగాణను అక్రమాలు, ఆక్రమణలు, కుంభకోణాల రాష్ట్రంగా తయారు చేసింది. బీఆర్ఎస్ అంటేనే భ్రష్టాచార్ రాష్ట్ర సమితి. మియాపూర్ భూముల్లో రూ.4 వేల కోట్లు, ఔటర్ రింగ్ రోడ్డులో రూ.3,300 కోట్లు, కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.40 వేల కోట్ల అవినీతి జరిగింది. బీజేపీ అధికారంలోకి వస్తే కేసీఆర్ అవినీతి, కుంభకోణాలపై విచారణ జరిపి జైలుకు పంపడం ఖాయం.





నల్లగొండ సభకు హాజరైన జనం. మాట్లాడుతున్న అమిత్‌షా

సాక్షి ప్రతినిధి, మహబూబ్‌నగర్/ సాక్షి ప్రతినిధి, నల్లగొండ/ సాక్షి, వరంగల్:

తెలంగాణలోని బీఆర్ఎస్ సర్కారు దేశంలోనే అత్యంత అవినీతి ప్రభుత్వమని బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆరోపించారు. ఈ అసెంబ్లీ ఎన్నికలు తెలంగాణ భవిష్యత్తును నిర్ణయించేవని.. బీఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఇచ్చే సమయం వచ్చిందని పేర్కొన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే కేసీఆర్ అవినీతిపై విచారణ జరిపి జైలుకు పంపుతామని పేర్కొన్నారు. మతపరమైన రిజర్వేషన్లు రద్దు చేసి.. వాటిని బీసీ, ఎస్టీ, ఎస్సీలకు పంచుతామని ప్రకటించారు. బీజేపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. శనివారం ఉమ్మడి పాలమూరులోని గద్వాల, నల్లగొండ జిల్లా కేంద్రం, వరంగల్‌లలో జరిగిన బీజేపీ విజయ సంకల్ప సభల్లో అమిత్‌షా ప్రసంగించారు. వివరాలు ఆయన మాటల్లోనే..

''కేసీఆర్ అబద్ధాలతో ప్రపంచ రికార్డు సృష్టించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ రెండు సార్లు అధికారంలోకి వచ్చినా.. ఇచ్చిన హామీ మేరకు దళితుడిని సీఎం చేయలేదు. ధనిక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ నేడు రూ.3 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మారింది. దళితబంధు పథకం పేరుతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు లబ్ధిదారుల వద్ద రూ.లక్ష నుంచి రూ.3లక్షల వరకు వసూలు చేశారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధి జరగాలంటే రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాల్సిందే. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే డబుల్ ఇంజన్ ప్రభుత్వం కావాలా, కేసీఆర్ మోసపూరిత అబద్ధాలు కావాలా అనేది ప్రజలు ఆలోచించాలి. కమలం గుర్తుపై బటన్ నొక్కి బీజేపీ అభ్యర్థులను గెలిపించాలి.

బీజేపీ గెలిస్తే బీసీనే సీఎం

తెలంగాణలో 52 శాతం ఓబీసీలే. 135 బీసీ ఉపకులాలు ఉన్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ బీసీ వ్యతిరేక పార్టీలు. అవి బీసీలకు టికెట్లు ఇవ్వకుండా అన్యాయం చేశాయి. బీసీల గురించి ఆలోచించే బీజేపీ ఎక్కువ మంది బీసీలకు టికెట్లు ఇచ్చింది. రాష్ట్రంలో తన కుమారుడిని సీఎం చేయాలని కేసీఆర్ చూస్తుంటే.. కేంద్రంలో తన కుమారుడిని ప్రధానిని చేయాలని సోనియా గాంధీ ప్రయత్నిస్తున్నారు. అదే బీజేపీ అధికారంలోకి వస్తే మా బిడ్డలో, కొడుకులో, బంధువులో సీఎం, ప్రధాని కారు. ప్రధాని మోదీ ప్రకటించినట్టుగా తెలంగాణలో బీజేపీ గెలిస్తే బీసీనే సీఎం చేస్తాం. తెలంగాణ బడ్జెట్‌లో బీఆర్ఎస్ సర్కారు ఎంబీసీల కోసం రూ.3,300 కోట్లు కేటాయించి.. రూ.77 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. కేంద్రంలోని ప్రధాని మోదీ కేబినెట్‌లో 27మంది బీసీ మంత్రులు ఉన్నారు. ప్రధాని మోదీ కూడా బీసీయే. ఈ ఘనత బీజేపీకే దక్కుతుంది. జాతీయ బీసీ కమిషన్‌కు సర్వాధికారాలు ఇచ్చాం. సవరణ చేయడానికి రాష్ట్రాలకు హక్కు కల్పించాం. జాతీయ స్థాయిలో జరిగే ఎంబీబీఎస్ పరీక్షల్లో బీసీలకు 27శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత బీజేపీదే.

పేపర్ లీకేజీలతో యువత జీవితాలు నాశనం

బీఆర్ఎస్ సర్కారు టీఎస్‌పీఎస్సీ పేపర్ల లీకేజీలతో యువత జీవితాలను నాశనం చేసింది. పేపర్ లీకేజీల వల్ల ప్రవళిక, రహ్మత్‌ల ఆత్మహత్య చేసుకున్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఐదేళ్లలో పారదర్శకంగా 2.5 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తాం.

ఉచితంగా రామమందిర దర్శనం చేయిస్తాం

కాంగ్రెస్ 70 ఏళ్లుగా అయోధ్య రామమందిర నిర్మాణ విషయాన్ని వివాదాస్పదం చేసింది. కానీ మోదీ రామమందిర నిర్మాణాన్ని చేపట్టారు. వచ్చే ఏడాది జనవరి 22న మందిరాన్ని ప్రారంభిస్తాం. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే అందరికీ ఉచితంగా రామమందిర దర్శనం చేయిస్తాం..'' అని అమిత్‌షా ప్రకటించారు. ఈ సభల్లో సీనియర్ నేతలు కె.లక్ష్మణ్, గంగిడి మనోహర్‌రెడ్డి, ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, రావు పద్మ, డాక్టర్ కాశీప్రసాద్, ఇతర బీజేపీ నేతలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు గుణపాఠం చెప్పాలి: డీకే అరుణ

ప్రధాని మోదీ దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ.. ప్రపంచ దేశాల్లో సగర్వంగా తలెత్తుకునేలా చేసిన గొప్ప నాయకుడని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. తెలంగాణను కేసీఆర్ అప్పుల కుప్పగా మార్చారని, బీఆర్ఎస్‌ను గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. కేసీఆర్ కుటుంబం అన్ని వర్గాలను మోసం చేసి, పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. మరోవైపు అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేయడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలకు గుణపాఠం చెబితేనే తెలంగాణకు మేలు జరుగుతుందని వ్యాఖ్యానించారు.

కారు స్టీరింగ్ ఒవైసీల చేతుల్లో..

నిజాం పాలన నుంచి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ తెలంగాణకు స్వేచ్ఛ ప్రసాదిస్తే.. సీఎం కేసీఆర్ ఒవైసీకి లొంగిపోయి విమోచన దినోత్సవం చేయడం లేదు. బీజేపీ అధికారంలోకి వస్తే విమోచన దినాన్ని రాష్ట్ర అవతరణ దినంగా నిర్వహిస్తాం. బీఆర్ఎస్ గుర్తు కారు అయినా.. దాని స్టీరింగ్ ఒవైసి చేతుల్లో ఉంది. ముస్లింలను సంతోషపెట్టేందుకే కేసీఆర్ ప్రయత్నిస్తున్నారు. భద్రాచలంలో రాములవారికి సీఎం పట్టువస్త్రాలు సమర్పించే ఆనవాయితీని మరిచిపోయారు. రాజ్యాంగ విరుద్ధంగా ముస్లింలకు రిజర్వేషన్లు ఇచ్చారు. బీజేపీ వస్తే వాటిని రద్దు చేసి ఓబీసీ, ఎస్టీలకు రిజర్వేషన్లు పెంచుతాం. వాల్మీకుల సమస్యలను కేసీఆర్ కేంద్రం దృష్టికి తీసుకురాలేదు. తెలంగాణలో బీజేపీని గెలిపిస్తే వారి సమస్యను పరిష్కరిస్తాం.

తెలంగాణ అభివృద్ధికి ఐదు లక్షల కోట్లు

రెండు తెలుగు రాష్ట్రాలకు కాంగ్రెస్ అన్యాయం చేసింది. 2004 నుంచి 2014 వరకు కేంద్రంలోని యూపీఏ సర్కారు ఉమ్మడి ఏపీకి రూ.2లక్షల కోట్లు ఇస్తే.. తర్వాతి తొమ్మిదేళ్లలో మోదీ ప్రభుత్వం ఒక్క తెలంగాణ రాష్ట్రానికే రూ.2.5 లక్షల కోట్లు ఇచ్చింది. తెలంగాణలో హైవేల అభివృద్ధికి, సమ్మక్క–సారలమ్మ జాతర, గిరిజన యూనివర్సిటీ, ఎయిర్‌పోర్టు, వందేభారత్ రైళ్లు, రైల్వేస్టేషన్లతోపాటు ఇతర అభివృద్ధి పనులు కలిపితే రూ.ఐదు లక్షల కోట్లు ఇచ్చాం. కేసీఆర్ ప్రభుత్వం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిని పట్టించుకోవడం లేదు. ఇక్కడ ఎలుకలు కొరికి చిన్నారులు చనిపోయిన ఘటనలు జరగడం విచారకరం. కేంద్ర ప్రభుత్వం నుంచి ఎంజీఎంలో మౌలిక వసతుల కల్పనకు, అభివృద్ధి కోసం రూ.వెయ్యి కోట్లు కేటాయిస్తాం.

ధరణి బదులు 'మీ భూమి'

అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో బీజేపీ హామీ

సాక్షి, హైదరాబాద్: తెలంగాణలో తాము అధికారంలోకి వస్తే ప్రజలందరికీ సుపరిపాలన అందిస్తామని, సమర్థవంతమైన పాలనపై దృష్టిపెడతామని బీజేపీ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించింది. భూముల రికార్డులకు సంబంధించి ధరణి స్థానంలో పారదర్శంగా ఉండేలా 'మీ భూమి' వ్యవస్థను తీసుకువస్తామని ప్రకటించింది. ఎస్సీ వర్గీకరణ వేగవంతం చేస్తామని, వెనుకబడిన వర్గాల సాధికారత కోసం అందరికీ చట్టం ఎదుట సమాన గుర్తింపు ఉండేలా చర్యలు తీసుకుంటామని పేర్కొంది. బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా 'సకల జనుల సౌభాగ్య తెలంగాణ' పేరిట దీనిని విడుదల చేశారు. అందులో తెలంగాణను ప్రగతిపథంలో నడిపేందుకు రెండు విభాగాలుగా పది ప్రధాన లక్ష్యాలను, 25 అంశాల కార్యాచరణను బీజేపీ ప్రకటించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 48 ప్రకారం తెలంగాణలో గోహత్యపై సంపూర్ణ నిషేధం అమలుచేస్తామని పేర్కొంది. గోహత్య విషయంలో...నేరం రుజువైతే నేరస్థులకు మూడేళ్లకు తక్కువ కాకుండా ఏడేళ్ల వరకు జైలుశిక్ష, ఒక పశువుకు రూ.50 వేల చొప్పున రూ.5 లక్షల దాకా జరిమానా లేదా రెండూ విధిస్తామని తెలిపింది.

ప్రధాన కార్యాచరణ అంశాలివీ..

- ఏటా సెప్టెంబర్ 17న అధికారికంగా హైదరాబాద్ విమోచన దినోత్సవం నిర్వహణ. పరకాల, బైరాన్‌పల్లిలలో అమరులైన వారిని స్మరించుకుంటూ ఆగస్టు 27ను 'రజాకార్ల దుష్కృత్యాల సంస్మరణ' దినంగా నిర్వహణ.
- రజాకార్లు, నిజాంకు వ్యతిరేకంగా పోరాడి అమరులైన వారి గుర్తుచేసుకునేలా హైదరాబాద్‌లో ఓ స్మారకం, మ్యూజియం ఏర్పాటు.
- అవినీతిపై ఉక్కుపాదం. బీఆర్ఎస్ సర్కారు హయాంలో కాళేశ్వరం, ధరణి, ఇతర అంశాల్లో అవినీతి, కుంభకోణాల ఆరోపణలపై సుప్రీం కోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి నేతృత్వంలో విచారణ కమిషన్ ఏర్పాటు
- ప్రధాని మోదీ ఆలోచనలకు అనుగుణంగా.. 'సబ్ కా సాథ్ – సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ – సబ్ కా ప్రయాస్' నినాదంతో అవినీతి రహిత సుపరిపాలన
- రాష్ట్రంలోని 52% వెనుకబడిన వర్గాల ఆకాంక్షలను నెరవేరుస్తూ, అందరికీ సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధికి బాటలు. రాష్ట్రానికి బీసీ సీఎం.
- ఎస్సీల్లోని అత్యంత వెనుకబడిన వర్గాలకు సాధికారత కల్పించేలా ఎస్సీ వర్గీకరణను వేగవంతం చేయడానికి చర్యలు.
- రాజ్యాంగ నియమాలకు విరుద్ధంగా, మత ప్రతిపాదికన ఇచ్చిన రిజర్వేషన్లను తొలగించి వాటిని వెనుకబడిన వర్గాలు, గిరిజనులకు (జనాభాకు అనుగుణంగా) అందజేస్తాం.
- ద్రవ్యోల్బణం తగ్గించడంతోపాటు సాధారణ ప్రజలకు ఊరట కల్గించేందుకు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఉన్నట్టుగా పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్ తగ్గింపు
- రాష్ట్ర రైతులకు ఎరువుల అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని.. కేంద్రం ఇస్తున్న ఎరువుల సబ్సిడీ (ఎకరానికి రూ.18వేలు) అమలు. చిన్న, సన్నకారు రైతులు ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసేందుకు రూ.2,500 ఇన్‌పుట్ అసిస్టెన్స్.
- ప్రధాని మోదీ ప్రకటించిన జాతీయ పసుపు బోర్డు, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు ద్వారా రాష్ట్రంలోని ఆయా ప్రాంతాల్లో ఉపాధి కల్పనకు బాటలు. మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ ఏర్పాటు.
- వరి ధాన్యానికి రూ.3,100 మద్దతు ధర. తెలంగాణలో ఉత్పత్తయ్యే మొత్తం బియ్యం కొనుగోలుకు చర్యలు
- ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా రైతులకు ఉచిత పంటల బీమా సదుపాయం.
- ఉజ్వల లబ్దిదారులకు ఏడాదికి నాలుగు గ్యాస్ సిలిండర్లు ఉచితం.
- ఆడబిడ్డ భరోసా పథకంతో నవజాత బాలికల పేరిట బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్. వారికి 21 ఏళ్లు వచ్చాక రూ.2లక్షలు పొందవచ్చు.
- డిగ్రీ, ప్రొఫెషనల్ కోర్సుల్లో చేరే విద్యార్థినులకు ఉచితంగా ల్యాప్‌టాప్స్
- స్వయం సహాయక బృందాలకు నామమాత్రపు వడ్డీకే రుణాలు
- యూపీఎస్సీ తరహాలో.. గ్రూప్–1, గ్రూప్–2 సహా టీఎస్‌పీఎస్సీ పరీక్షలు ఆర్నెల్లకోసారి పారదర్శకంగా నిర్వహణ
- ఆసక్తి గల రైతులకు ఆరోగ్యకరమైన ఆవును ఉచితంగా అందిస్తాం
- అర్హత కలిగిన కుటుంబాలకు.. ప్రైవేటు ఆస్పత్రుల్లోనూ ఏడాదికి రూ.10 లక్షల వరకు ఉచిత ఆరోగ్య కవరేజీ. పేద కుటుంబాలకు ఏడాదికోసారి ఉచిత వైద్య పరీక్షలు
- కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా హక్కును పొందేందుకు కేడబ్ల్యూడీ– ll ముందు రాష్ట్ర వాదనలు సమర్థవంతంగా వినిపిస్తాం
- ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రతినెలా 1వ తేదీనే వేతనాలు, పింఛన్లు అందేలా చర్యలు
- వివిధ చట్టాలను ఏకీకృతం, సమన్వయం చేసి ఉమ్మడి పౌరస్మృతి ముసాయిదాను రూపొందించేందుకు కమిటీ
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వనరులను సమన్వయం చేసుకుంటూ.. పేదలందరికీ ఇళ్ల మంజూరు. గ్రామాల్లో అర్హులైన పేదలకు ఇంటి పట్టాలను అందిస్తాం.
- వయోవృద్ధులకు ఉచితంగా అయోధ్య, కాశీ యాత్రలు
- తెలంగాణకు చెందిన ఎన్నారైలు, గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక నోడల్ విభాగం/మంత్రిత్వ శాఖ ఏర్పాటు.

పది ప్రధాన లక్ష్యాలు ఇవీ..

- ప్రజలందరికీ సుపరిపాలన.. సమర్థవంతమైన పాలనపై దృష్టి. ధరణి స్థానంలో పారదర్శకమైన 'మీ భూమి' వ్యవస్థ
- రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ పథకాల సమర్థ అమలుకోసం నోడల్ మంత్రిత్వ శాఖ
- వెనుకబడిన వర్గాల సాధికారత.. అందరికీ చట్టం ఎదుట సమాన గుర్తింపు. అందరికీ సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధికి బాటలు. ఎస్సీల్లోని అత్యంత వెనుకబడిన వర్గాలకు సాధికారత కల్పించేలా ఎస్సీ వర్గీకరణ వేగవంతం
- కూడు–గూడు: ఆహార, నివాస భద్రత. పేదలకు ఇళ్ల పట్టాలు అందజేత. అర్హత కలిగిన కుటుంబాలకు కొత్త రేషన్‌కార్డులు
- రైతే రాజు– అన్నదాతకు అండలం
- నారీశక్తి– మహిళల నేతృత్వంలో అభివృద్ధికి ప్రోత్సాహం
- యువశక్తి–ఉపాధి: అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు 6 నెలల్లోనే భర్తీ
- వైద్యశ్రీ– నాణ్యమైన వైద్య సంరక్షణ చర్యలు, మౌలిక వసతులు, ఇతర సౌకర్యాల కల్పన
- నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు చర్యలు
- ప్రభుత్వ ప్రాజెక్టుల ముసుగులో ఇసుక అక్రమ తవ్వకాలకు పాల్పడే వారిపై, అక్రమ తవ్వకాలకు సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు. నదీ గర్భాల కోత నిరోధానికి కొత్త ఇసుక మైనింగ్ విధానం

క్లుప్తంగా...

తొమ్మిదేళ్లుగా ఫాంహౌస్‌లోనే సీఎం

ఏఐసీసీ మీడియా ఇన్‌చార్జి అజయ్‌కుమార్

సాక్షి, హైదరాబాద్: తొమ్మిదేళ్లలో సీఎం కేసీఆర్ ఫాంహౌస్ నుంచి బయటకు రాలేదని, సచివాలయం నుంచి పాలన చేయలేదని ఏఐసీసీ మీడియా ఇన్‌చార్జి అజయ్‌కుమార్ విమర్శించారు. గాంధీభవన్‌లో శనివారం ఎంపీ జావిద్, ప్రొఫెసర్ జానయ్యతో కలిసి అజయ్ కుమార్ మాట్లాడారు. ప్రస్తుతం తెలంగాణలో ఇస్తున్న విద్యుత్‌ను కూడా కాంగ్రెస్ అధికారంలో ఉన్న ఛత్తీస్‌ఘడ్ నుంచి కొంటున్నారని స్పష్టం చేశారు. ప్రజాస్వామిక పరిపాలన పునరుద్ధరణకు ప్రజా దర్బార్ ఏర్పాటు చేస్తామని జానయ్య వెల్లడించారు.

భట్టి గెలుపు రాష్ట్రానికి అవసరం: రుద్రరాజు



ముదిగొండ: మధిర ఎమ్మెల్యేగా సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్కను గెలిపించడం రాష్ట్రానికి అవసరమని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు అన్నారు. మధిర నియోజకవర్గం ముదిగొండ మండలంలోని పలు గ్రామాల్లో భట్టితోపాటు ఆయన శనివారం ప్రచారం చేశారు. ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మశ్రీ, విజయవాడ నగర అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు తదితరులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రుద్రరాజు మాట్లాడుతూ ప్రతిపక్షనేతగా, ప్రజల గొంతుకగా భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రజాసమస్యలపై కేసీఆర్ ప్రభుత్వాన్ని గడగడలాడించారని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో భట్టి రాష్ట్రంలో చేపట్టిన పీపుల్‌మార్చ్ పాదయాత్రలో ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని పేర్కొన్నారు. ఈ రాష్ట్రానికి భట్టివిక్రమార్క అవసరమని రాహుల్ చెప్పారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆయనకు సముచిత స్థానం దక్కుతుందని తెలిపారు.

అర్ధరాత్రి పోలీసులు నా ఇంటిపై దాడి చేశారు..

సీఈవోకు మధుయాష్కీగౌడ్ ఫిర్యాదు



సాక్షి, హైదరాబాద్: ఎలాంటి సెర్చ్ వారెంట్ లేకుండానే పోలీసులు అర్ధరాత్రి తన ఇంటిపై దాడి చేశారని ఎన్నికల ప్రధానాధికారి(సీఈవో) వికాస్‌రాజ్‌కు ఎల్బీనగర్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి మధుయాష్కీగౌడ్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శనివారం ఆయన సీఈవోను కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉన్నప్పుడు ఏ అధికారి అయినా ఎలక్షన్ కమిషన్ పరిధిలోనే పనిచేయాలని, అయితే ఎల్బీనగర్‌లో పోలీసులు మాత్రం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వారెంట్ లేకుండా అర్ధరాత్రి ఇల్లు, ఆఫీస్‌పై దాడి చేసి భయభ్రాంతులకు గురిచేశారన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపించారు. 'నేను మాజీ ఎంపీని, నాలుగు సార్లు ఎన్నికల్లో పోటీ చేశాను. ఇలాంటి ఘటనలు గతంలో ఎన్నడూ జరగలేదు. సోదాలు చేసినా వనస్థలిపురం ఏసీపీ భీంరెడ్డి, హయత్‌నగర్ సీఐ వెంకటేశ్వర్లుపై చర్యలు తీసుకోవాలి. ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేల ఒత్తిళ్లకు తలొగ్గి పోలీసులు పనిచేస్తున్నారు. ఈ విషయంపై ఈసీఐ, డీజీపీకి ఫిర్యాదు చేస్తా'అని అన్నారు.

కేసీఆర్, హరీశ్‌పై ఈసీకి ఫిర్యాదు చేస్తాం

సాక్షి, హైదరాబాద్: సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీని దోకేబాజీ పార్టీ అని నిందించడం, కాంగ్రెస్ మేనిఫెస్టోను మంత్రి హరీశ్‌రావు 420 అనడంపై టీపీసీసీ ఉపాధ్యక్షుడు నిరంజన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన శనివారం గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఒక పార్టీపై అడ్డగోలు విమర్శలు చేయడంపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఇలాంటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

కేసీఆర్, చంద్రబాబు నాకిందే పని చేశారు..!

పీసీసీ మాజీ అధ్యక్షుడు వీహెచ్

లింగాలఘణపురం: సీఎం కేసీఆర్.. మాజీ సీఎం చంద్రబాబు నా కిందే పని చేశారు.. నేను పీసీసీ అధ్యక్షునిగా ఉన్నప్పుడు వాళ్లిద్దరు కాంగ్రెస్‌లోనే ఉండే.. ఇప్పుడు వేర్వేరు పార్టీలు పెట్టుకున్నారు. ఒకాయన ఇక్కడ ఉన్నడు. చంద్రబాబు అక్కడికి పోయిండు.. అంటూ పీసీసీ మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు వ్యాఖ్యానించారు. ఆయన జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం సిరిపురంలో ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి కోలాటం ఆడి వారందరినీ ఉత్సాహపరిచారు.

కామారెడ్డి భూములపై కేసీఆర్ కన్ను

భిక్కనూరు, రాజంపేట రోడ్డు షోల్లో రేవంత్‌రెడ్డి

- రూ.2 వేల కోట్ల విలువైన భూములను కొల్లగొట్టాలని చూస్తున్నారు
- ఎప్పుడూ గుర్తుకురాని అమ్మ పుట్టిన ఊరు ఇప్పుడు ఎందుకు గుర్తుకు వస్తోందో ఆలోచించాలి
- భూములు మింగే అనకొండల భరతం పడతా.. అండగా నిలవండి



కామారెడ్డి జిల్లా భిక్కనూరు కార్నర్ మీటింగులో మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి

సాక్షి, కామారెడ్డి: 'ఓటుకు రూ.10 వేల చొప్పున రూ.200 కోట్లు ఖర్చుచేసి రెండు లక్షల ఓట్లు కొని, రూ.2 వేల కోట్ల విలువైన భూములను కొల్లగొట్టాలని సీఎం కేసీఆర్ చూస్తున్నాడు. మీ అండతో భూములు మింగే అనకొండల భరతం పడతా. తెలంగాణను దోచుకున్న కేసీఆర్‌ను ఎన్నికల్లో ఓడించాలి..' అని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం కామారెడ్డి జిల్లా భిక్కనూరు, రాజంపేట మండల కేంద్రాల్లో నిర్వహించిన రోడ్ షోల్లో ఆయన మాట్లాడారు. 'గజ్వేల్‌లో భూములను కొల్లగొట్టి అక్కడి రైతులను రోడ్డు పాలు జేసిండ్రు. ఇప్పుడు వాళ్ల కన్ను కామారెడ్డి మీద పడ్డది. పచ్చని పంటలు పండే భూములను కొల్లగొట్టేందుకే వస్తుండ్రు. పాము పాలుపోసి పెంచినోళ్లను కూడా వదలదు. అందుకే మీ భూములను కొల్లగొట్టడానికి వస్తున్న కేసీఆర్‌ను ఓటుతో బండకేసి కొట్టాలి. మన భూములు మన చేతిలో ఉండాలంటే కేసీఆర్‌ను ఓడించాల్సిందే. బీరయ్య అనే రైతు వడ్ల కుప్పమీద చనిపోయినపుడు, వడగండ్ల వానలతో పంటలు దెబ్బతిన్నపుడు గుర్తుకు రాని అమ్మమ్మ ఊరు, అమ్మ పుట్టిన ఊరు.. కేసీఆర్‌కు ఇప్పుడు ఎందుకు గుర్తుకు వస్తోందో ఆలోచించాలి. 40 ఏళ్ల పదవుల్లో ఉన్నపుడు ఏ ఒక్కనాడూ కోనాపూర్ గుర్తుకు రాలేదు. ఇప్పుడు ఓట్లు కావాలనే అమ్మ ఊరు అంటున్నాడు. ఎమ్మెల్యేగా పోటీ చేయాలంటే సిద్దిపేటకో, సిరిసిల్లకో పోవచ్చు. లేదంటే అంత మంచిగ జేసిన అంటున్న గజ్వేల్‌లోనే ఉండొచ్చు. కానీ కామారెడ్డికి రావడంలోనే పెద్ద ప్లాన్ ఉంది. ఇక్కడి భూముల మీద కేసీఆర్, ఆయన కుటుంబం, బంధువులు కన్నేశారు..' అని రేవంత్ ఆరోపించారు.



నిరుద్యోగుల ఉసురుపోసుకుండు...

'తెలంగాణ వస్తే ఉద్యోగాలొస్తాయని చెప్పిన ముఖ్యమంత్రి లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్నాడు. ఉద్యోగాల కోసం నిరుద్యోగులు కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరుగుతున్నారు. కేసీఆర్ కుటుంబంలో కేసీఆర్‌కు, కొడుక్కు, అల్లుడికి, బిడ్డకు, తోడల్లుడి కొడుక్కు ఉద్యోగాలు వచ్చాయి గానీ నిరుద్యోగులకు మాత్రం రాలేదు. మూడోసారి గెలిపించండి అంటూ కొడుకును ముఖ్యమంత్రిని జేసేందుకు కేసీఆర్ తాపత్రయపడుతున్నాడు. మందు తాగించి, పైసలు పంచి ఓట్లు దండుకోవాలని జూస్తున్న కేసీఆర్ పట్ల నిరుద్యోగులు అప్రమత్తంగా ఉండాలి. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 2 లక్షల ఖాళీలను భర్తీ చేస్తాం..' అని చెప్పారు.

అయ్య వీధికుక్క.. కొడుకు పిచ్చికుక్క..

'నేను ఇరవై ఏళ్లుగా ప్రతిపక్షంలో ప్రజల పక్షాన పోరాడి, ప్రజల గొంతుకగా పనిచేశా. కేసీఆర్‌ను నిలదీసినందుకే నన్ను జైలుకు పంపిండు. అయినా వెరవకుండా కొట్లాడుతూనే ఉన్నా. ఇప్పుడు కేసీఆర్, కేటీఆర్‌లకు ఓటమి భయం పట్టుకుని నన్ను కుక్కతో పోల్చారు. తెలంగాణ రాగానే దళితున్ని ముఖ్యమంత్రిని జేసి, తాను కాపలా కుక్కలాగా ఉంటానన్న కేసీఆర్.. దళితున్ని ముఖ్యమంత్రిని చేయకుండా మోసం జేశాడు. కాపలా కుక్కలా ఉండకుండా వీధికుక్కలా కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఆఖరుకు పంజాబ్‌కు వెళ్లి మన పైసలు పంచాడు. కొడుకు కేటీఆర్ పిచ్చికుక్కలా ఎవరిని పడితే వాళ్లను కరుస్తున్నాడు. వీధికుక్కను, పిచ్చికుక్కను పొలిమెరలు దాటేదాకా తరమాల్సిన బాధ్యత కామారెడ్డి ఓటర్లపై ఉంది..' అని రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం హెలికాప్టర్ రాకుండా కుట్ర చేసినా, తన కోసం వేలాది మంది ప్రజలు ఎదురుచూస్తున్నారని, తాను రోడ్డు మార్గాన వచ్చానని చెప్పారు. మూడు గంటలు ఆలస్యంగా వచ్చినా, తన కోసం ఎదురుచూసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సభలో మాజీ మంత్రి షబ్బీర్ అలీ, పార్టీ నేతలు యూసుఫ్‌అలీ, ఈరవత్రి అనిల్, అరికెల నర్సారెడ్డి, నేరెళ్ల శారద, కైలాస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రాష్ట్రానికి ప్రియాంకా గాంధీ

- ఖానాపూర్, ఆసిఫాబాద్‌లలో పర్యటన
- లంబాడీలకు భోజనం వడ్డించి..మహిళలతో కలిసి ఆర్టీసీ ప్రయాణం



సాక్షి, హైదరాబాద్: ఏఐసీసీ అగ్రనేత ప్రియాంకా గాంధీ నేడు (ఆదివారం) రాష్ట్రానికి రానున్నారని టీపీసీసీ వెల్లడించింది. నాందేడ్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో ఉదయం 10–30లకు చేరుకుని..ఖానాపూర్, ఆసిఫాబాద్ ఎస్టీ నియోజకవర్గాల్లో ప్రచారం చేయనున్నారు. ముందుగా ఖానాపూర్‌లో ప్రచార కార్యక్రమంలో పాల్గొని, అక్కడి నుంచి మధ్యాహ్నం 12 గంటలకు ఆసిఫాబాద్‌కు చేరుకుంటారు. 12 గంటల నుంచి 1 వరకు ఆసిఫాబాద్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొని..నాగోబా దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేయనున్నారు. అక్కడ నుంచి లంబాడా తండాలోని మహిళలతో కలిసి ప్రచారం చేయనున్నారు. గిరిజనుల ప్రత్యేక వంటకాలు వండి వారితో కలిసి భోజనాలు చేసిన తర్వాత మహిళలతో కలిసి ఆర్టీసీ బస్‌లో ప్రయాణం చేస్తారు. కాంగ్రెస్ 6 గ్యారంటీలను ప్రజలకు వివరిస్తారు. ప్రియాంక ఆసిఫాబాద్ నుంచి నాందేడ్‌కు మధ్యాహ్నం వెళ్లనున్నారు.

ఉద్యమకారులు కనుమరుగు.. ద్రోహులు వెలుగులోకి..: చాడ



హన్మకొండ: కేసీఆర్ పాలనలో తెలంగాణ ఉద్యమకారులు కనుమరుగు కాగా, ఉద్యమద్రోహులు వెలుగులోకి వచ్చారని సీపీఐ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం హనుమకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎర్రబెల్లి దయాకర్‌రావుతోపాటు మరికొందరు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించారని, ఉద్యమనేత కేసీఆర్‌ను ఇష్టం వచ్చినట్లుగా తూలనాడారని, ఇప్పుడు వారే ప్రభుత్వంలో ముందు వరుసలో ఉన్నారని, ఇలాంటి ఉద్యమద్రోహులకు కేసీఆర్ పెద్దపీట వేశారన్నారు. 2018 ముందస్తు ఎన్నికల సందర్భంగా నిరుద్యోగులకు నిరుద్యోగభృతి ఇస్తామని చెప్పి ఆ తర్వాత మరిచారన్నారు. ప్రపంచంలోనే ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టు కాళేశ్వరం అని గొప్పలు చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం అదే ప్రాజెక్టును నాణ్యతాలోపంతో నిర్మించి దేశానికి, రాష్ట్రానికి అప్రతిష్ఠను తెచ్చిందని ధ్వజమెత్తారు.

రైతు బంధు ఆపాలని ఎక్కడా చెప్పలేదు

- ఓటమి భయంతోనే సీఎం, మంత్రుల అబద్ధాలు: ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- కేసీఆర్ కుటుంబం తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్
- రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమేనని వ్యాఖ్య



సాక్షి, హైదరాబాద్: రైతుబంధు పంపిణీని ఆపాలని తాను ఎక్కడా చెప్పలేదని, కాంగ్రెస్ నేతలెవరూ ఎప్పుడూ అనలేదని కాంగ్రెస్ ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రైతుబంధు ఆపాలని కాదు, ఇంకా పెంచాలనే తాము డిమాండ్ చేశామన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఓటమి భయంతో సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇష్టారాజ్యంగా అసత్యాలు మాట్లాడుతున్న కేసీఆర్ కుటుంబం తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పిన తర్వాతే ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే..

తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమేనని ఉత్తమ్ ధీమా వ్యక్తం చేశారు. రైతులకు ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని తమ మేనిఫెస్టోలో పెట్టామని చెప్పారు. ప్రస్తుత బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల కరెంట్ ఇవ్వడం లేదని, కాంగ్రెస్ అధికారంలో వచ్చిన తర్వాత రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చి తీరుతామని ప్రకటించారు. అలాగే వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని, రైతుబంధు కంటే మిన్నగా రైతు భరోసాను తీసుకొచ్చి రూ.15 వేలు ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

విజయశాంతిని స్వాగతిస్తున్నాం

కాంగ్రెస్ పార్టీలోకి విజయశాంతిని స్వాగతిస్తున్నామని.. ఆమెను పార్టీ ప్రచార, ప్రణాళిక కమిటీ చీఫ్ కోఆర్డినేటర్‌గా హర్షణీయమని ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. విజయశాంతి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని, ఆమె చేరికతో కాంగ్రెస్‌కు మరింత బలం చేకూరిందని పేర్కొన్నారు.

'నామినేషన్ ఆమోదం' పిటిషన్ కొట్టివేత



సాక్షి, హైదరాబాద్: నామినేషన్‌ను ఆమోదించేలా రిటర్నింగ్ అధికారికి ఆదేశాలు జారీ చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు శనివారం కొట్టివేసింది. మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కుందారపు శ్రీకాంత్ తన నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి ఆమోదించినట్లు లేదా తిరస్కరించినట్లు ప్రకటించలేదంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ ఎన్‌వీ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫున న్యాయవాది రాపోలు భాస్కర్ వాదనలు వినిపిస్తూ.. ఈనెల 10న పిటిషనర్ నామినేషన్ దాఖలు చేశారని, రూ.10 వేల డిపాజిట్ కూడా రిటర్నింగ్ అధికారికి చెల్లించారని తెలిపారు. అయినా నామినేషన్‌పై ఆయన ఎలాంటి నిర్ణయం ప్రకటించలేదన్నారు. నామినేషన్‌ను ఆమోదించేలా ఆదేశాలివ్వాలని కోరారు. ఈసీ తరఫున సీనియర్ న్యాయవాది అవినాశ్ దేశాయ్ వాదనలు వినిపిస్తూ.. పిటిషనర్ నామినేషన్ దాఖలు చేయలేదన్నారు. ఈ మేరకు ఈసీ అఫిడవిట్ కూడా సమర్పించిందని, అందులో 10వ తేదీకి సంబంధించిన సీసీటీవీ ఫుటేజీ కూడా ఉందన్నారు. వాదనలు విన్న బెంచ్.. ఈసీ న్యాయవాది వాదనతో ఏకీభవిస్తూ పిటిషన్‌ను కొట్టివేసింది.

కేసీఆర్ అవినీతిపై కేంద్రం చర్యలేవి?

- బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే: విజయశాంతి
- ఆ రెండు పార్టీలు కలసి ప్రజలు, ఉద్యమకారులను పిచ్చివాళ్లను చేశాయి
- బీజేపీలో ఓ నాయకుడిని మొక్కలా నాటారు.. అతడితోనే పార్టీ భూస్థాపితం
- ఎన్నికల ముందు బండి సంజయ్‌ను ఎందుకు తొలగించారని నిలదీత
- టీపీసీసీ ప్రచార, ప్రణాళిక కమిటీ చీఫ్ కో–ఆర్డినేటర్‌గా నియామకం

సాక్షి, హైదరాబాద్: బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటేనని.. అవి తెర ముందు ఒకలా, తెర వెనక మరోలా వ్యవహరిస్తున్నాయని టీపీసీసీ ప్రచార, ప్రణాళిక కమిటీ చీఫ్ కోఆర్డినేటర్, మాజీ ఎంపీ విజయశాంతి ధ్వజమెత్తారు. ఆ రెండు పార్టీలు ఒక్కటై బీజేపీ కార్యకర్తలు, ప్రజలు, ఉద్యమకారులను పిచ్చివాళ్లను చేశాయని.. అందుకే బీజేపీని వీడానని తెలిపారు. శనివారం గాంధీభవన్‌లో ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఏఐసీసీ మీడియా ఇన్‌చార్జి అజయ్‌కుమార్‌లతో కలసి ఆమె మీడియాతో మాట్లాడారు. ''కేసీఆర్ అవినీతిపై చర్యలు తీసుకుంటామంటేనే గతంలో బీజేపీలో చేరాను. నెలలు, ఏళ్లు గడిచినా కేసీఆర్‌పై చర్యలు తీసుకోలేదు. ఉద్యమకారులకు ఇచ్చిన మాటను బీజేపీ అధిష్టానం మర్చిపోయింది. కేసీఆర్ అవినీతిపై ఆధారాలు ఉన్నాయని తెలంగాణకు వచ్చిన ప్రతీసారి మాట్లాడే ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. కాళేశ్వరంలో అవినీతి జరిగి, మేడిగడ్డ పిల్లర్లు కుంగినా చర్యలు చేపట్టడం లేదేం? మీరు మీరు (బీజేపీ, బీఆర్ఎస్) ఒక్కటై ప్రజలు, బీజేపీ కార్యకర్తలు, ఉద్యమకారులను పిచ్చోళ్లను చేశాయి. అందుకే బీజేపీకి రాజీనామా చేశాను..''అని విజయశాంతి పేర్కొన్నారు. బీజేపీ తనను మోసం చేసిందేతప్ప తాను ఎవరినీ మోసం చేయలేదన్నారు. కాంగ్రెస్‌లో చేరి, పాత మిత్రులను కలుసుకోవడం సంతోషకరంగా ఉందని చెప్పారు.



వేణుగోపాల్‌ను కలిసిన విజయశాంతి

ఆ నాయకుడితోనే భూస్థాపితం

బీజేపీలో ఒక నాయకుడిని మొక్క నాటినట్టు నాటారని, ఆ నాయకుడితోనే బీజేపీ పని భూస్థాపితం అవుతోందని విజయశాంతి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ వ్యక్తి మీద పెట్టిన అసైన్డ్ భూముల కేసు ఏమైందో చెప్పాలని నిలదీశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని మార్చాలని ఆ నేత పదేపదే చెప్పారని.. ఎన్నికల సమయంలో రాష్ట్ర అధ్యక్షుడిని మార్చొద్దని చాలా మంది చెప్పినా బీజేపీ అధిష్టానం వినలేదని పేర్కొన్నారు. బండి సంజయ్‌ను మార్చిన తర్వాత బీజేపీ గ్రాఫ్ పడిపోయిందన్నారు. తనను తిట్టే హక్కు బీజేపీ, బీఆర్ఎస్‌లకు లేదని.. తాను డబ్బు, పదవులకు లొంగే వ్యక్తిని కాదని చెప్పారు. తన గురువు అద్వానీ అని, ఆయన విలువైన రాజకీయాలు నేర్పారని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.

టీపీసీసీ ప్రచార, ప్రణాళిక కమిటీ చీఫ్ కో-ఆర్డినేటర్‌గా నియామకం

సాక్షి, న్యూఢిల్లీ: బీజేపీని వీడి కాంగ్రెస్‌లో చేరిన మరునాడే సినీ నటి, మాజీ ఎంపీ విజయశాంతికి ఆ పార్టీ కీలక పదవి అప్పగించింది. ఆమెను టీపీసీసీ ప్రచార, ప్రణాళిక కమిటీ చీఫ్ కో–ఆర్డినేటర్‌గా నియమించింది. ఈ కమిటీకి మరో 15 మందిని కన్వీనర్లుగా ప్రకటించింది. ఈ మేరకు శనివారం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఉత్తర్వులు జారీచేశారు. కన్వీనర్ల జాబితాలో సమరసింహారెడ్డి, పుష్పలీల, మల్లు రవి, ఎం.కోదండరెడ్డి, వేం నరేందర్‌రెడ్డి, ఈరవర్తి అనిల్, రాములు నాయక్, పిట్ల నాగేశ్వర్ రావు, ఒబేదుల్లా కొత్వాల్, రమేశ్ ముదిరాజ్, పారిజాతరెడ్డి, సిద్దేశ్వర్, రామ్మూర్తి నాయక్, అలీబిన్ ఇబ్రహీం మస్కతీ, దీపక్ జాన్ తదితరులు ఉన్నారు.



ఇదిగో నేను తలుపునొద్ద నిలువుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపు తీసిన యెడల, నేను అతని యొద్దకు వచ్చి అతనితో నేనును, నాతోకూడ అతడును భోజనము చేయుదుము.
– క్రైస్తవ ధర్మం

అద్భుత యుగం... అధ్వాన్న శకం!

ఒక అబద్ధం... ఒక అద్భుతం. ఒక ప్రాంత ప్రజాజీవనంలో ఈ రెండూ శత్రుసేనల్లా మోహరించి ఎదురెదురుగా నిలబడితే ఎలా ఉంటుంది? ఫ్రెంచి విప్లవ నేపథ్యకాలంలా ఉండవచ్చు. ఆ సందర్భం మీద చార్లెస్ డికెన్స్ రాసిన అద్భుతమైన నవలను చదువుతున్న అనుభూతి కలగవచ్చు. 'ఎ టేల్ ఆఫ్ టూ సిటీస్'ను తెలుగులోకి అనువదించిన తెన్నేటి సూరి విసిరిన ఈటెల్లాంటి మాటల్లో చెబితే... 'అదొక వైభవోజ్జ్వల మహా యుగం, వల్లకాటి అధ్వాన్న శకం' (ఇట్ వాస్ ది బెస్ట్ ఆఫ్ టైమ్స్, ఇట్ వాస్ ది వరస్ట్ ఆఫ్ టైమ్స్) అనిపించవచ్చు.

ఆంధ్రప్రదేశ్ రాజకీయ–సామాజిక వ్యవస్థలో ఈ రెండు పార్శ్వాలను ఇప్పుడు మనం స్పష్టంగా చూడవచ్చు. ఒక రివల్యూషన్ రెక్క విప్పుతున్న దృశ్యాన్ని చూడవచ్చు. ఒక రాజకీయ రెనిగేడ్‌కు ఇది చివరి యుద్ధకాలం. వాటర్‌లూ! ఆఖరి యుద్ధపు ఆర్తనాదాన్ని కూడా వినవచ్చు. ఈ వారం రోజుల్లో జరిగిన పరిణామాల్లోనూ ఈ విరోధ ఘటనల కొనసాగింపే కళ్లముందు సాక్షాత్కారమైంది. ఓటమి ఖాయమని తెలిసినా మన సీనియర్ మోస్ట్ రాజకీయవేత్త వంచనను వదల్లేదు. అబద్ధాలను ఆపలేదు. మోసాన్ని మీసంలా తిప్పడం మానలేదు. కుట్రలు ఆగలేదు.

అబద్ధ రాజకీయ శక్తి విశ్వరూపం దాల్చి రాళ్లవాన కురిపిస్తున్నా పాలక పార్టీ కూడా వెనక్కు తగ్గడం లేదు. అబద్ధ రాజకీయాల అనుబంధ మీడియా కూడా పాలక పార్టీపై విషపు రాతల విచ్చుకత్తుల్ని విసురుతూనే ఉన్నది. రహదారి గుంతల కోసం దుర్భిణీలేసుకొని వెతుకుతూనే ఉన్నది. అసత్య కథనాల అతుకులబొంతల్ని అచ్చేసి పంచుతూనే ఉన్నది. అయినా అద్భుతం ముందడుగే వేసింది. ఈ వారం మరో మహాద్భుతం. ఫ్రెంచి విప్లవ నినాదాలైన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను సమష్టిగా సంధించి విసిరిన సాధికారతా బాణం మరో ఘనవిజయాన్ని సాధించింది.

అబద్ధ రాజకీయశక్తి ఈ వారం రోజులుగా ఏం చేస్తున్నది? రోడ్ నంబర్ 65, జూబ్లీహిల్స్‌లో విశ్రాంతి మాత్రం తీసుకోవడం లేదు. నిద్రలేని రాత్రులు గడుపుతున్నది. అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా అపవిత్ర రాజకీయ రహస్య భేటీల్లో మునిగితేలుతున్నది. గత ఆదివారం నాడు నగరం నిద్రపోయే సమయంలో ఏపీ ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు తన జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో తెలంగాణ కాంగ్రెస్ నాయకుడు రేవంత్ రెడ్డితో సమావేశమైనట్టు భోగట్టా. ఓటుకు కోట్లు గుమ్మరిస్తూ వీడియో సాక్షిగా ఒకరు, ఆడియో సాక్షిగా ఒకరూ అడ్డంగా దొరికిపోయిన ఇద్దరు సహ నిందితులు లోకకల్యాణం కోసమే కలుసుకున్నారంటే నమ్మగలమా?

కంటికి ఆపరేషన్ కావాలంటూ కోర్టు వారిని నమ్మించి ఆయన మెడికల్ బెయిల్‌పై బయటికొచ్చారు. ఆపరేషన్ విజయవంతంగా ముగిసింది. అందుకు సాక్ష్యంగా ఓ కన్నుకు బ్యాండేజీతో ఒంటికన్ను చూపుతో ఆయన ఫొటోలను కూడా విడుదల చేశారు. కోర్టు వారి అనుమతి ఈనెల 28 దాకా ఉన్నందున అప్పటిదాకా విశ్రాంతి తీసుకోవాలి. ఇతర వైద్య సమస్యలేమైనా ఉంటే పరీక్షలు చేయించుకోవాలి. ఈ క్లాజు ప్రకారం ఆయన ఏఐజీ అనే ఓ ప్రసిద్ధ కార్పొరేట్ ఆస్పత్రిలో పరీక్షలు చేయించుకున్నారు. మెజీషియన్ టోపీలోంచి ఓ కుందేలు పిల్ల చెంగున దూకినట్టుగా ఆస్పత్రి నుంచి ఓ రిపోర్టు కూడా వెలువడింది.

చంద్రబాబుకు గుండెజబ్బు, చర్మవ్యాధి ఉన్నాయనీ, ఇవి పెరగకుండా మూడు నెలలపాటు నిరంతర వైద్య పర్యవేక్షణలో ఉండాలని ఆ రిపోర్టు సూచించింది. ఈ రిపోర్టును రెగ్యులర్ బెయిల్ కోసం కూడా వాడుకున్నారు. మూడు నెలలపాటు జైలుకెళ్లకుండా ఉండటం ఓకే. మరి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రచారం చేసుకోకుండా ఇంట్లో పడుకుంటే ఎలా? ఈ రిపోర్టు శాపంగా మారదా? అందుకే ఆస్పత్రివారు అదే రిపోర్టులో శాపవిమోచన మార్గాన్ని కూడా ఉపదేశించారు. ఆయన ప్రజా జీవితంలో నిక్షేపంగా తిరగొచ్చు. కాకపోతే ఆయన కాన్వాయ్‌లో ఒక అంబులెన్స్, అందులో వైద్యులు ఉండాలంట! అదెంత భాగ్యం? ఓ అంబులెన్స్‌ను ఏర్పాటు చేసుకుంటారు. కావాలంటే అదే ఆస్పత్రివారు సమకూర్చవచ్చు. బారా ఖూన్ మాఫ్. హాయిగా ఎన్నికల ప్రచారం చేసుకోవచ్చు. జైలుకు మాత్రమే వెళ్లకూడదు!

ఈ మెడికల్ రిపోర్టు మీద వైద్యరంగంలోని ప్రముఖులు చాలామంది ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. నిరంతరం వైద్యుల పర్యవేక్షణలో ఉండవలసినంత అవసరం ఆ రిపోర్టు ప్రకారమే లేదని వారు చెబుతున్నారు. సీటీ క్యాల్షియమ్ స్కోర్ అన్నది గుండె జబ్బు పెరుగుదల సూచిక కాదని, కేవలం క్యాల్షియమ్ పెరుగుదలకు మాత్రమే సూచిక అని వారి అభిప్రాయం. సీటీ క్యాల్షియం స్కోర్‌లో బాగా పెరుగుదల ఉన్నట్లయితే సీటీ యాంజియో, లేదా స్ట్రెస్ థాలియమ్ వంటి పరీక్షలతో గుండె జబ్బు తీవ్రత ఏ మేరకు ఉందో తెలుసుకుంటారు. ఫిబ్రవరి 23న చేసిన యాంజియో పరీక్షలో గుండెజబ్బు ఉన్నట్టు గుర్తించినట్టు ఉన్నది. ఒకవేళ అది ప్రమాదకరమైన స్థాయిలో ఉన్నట్లయితే అప్పుడే స్టెంట్‌ను అమర్చడం గానీ, బైపాస్ సర్జరీ చేయడం గానీ చేసేవారు. అటువంటిదేమీ చేయలేదు. 2019తో పోల్చితే ఇప్పుడు క్యాల్షియమ్ పెరిగిందని రిపోర్టులో పేర్కొన్నారు. మరి ఫిబ్రవరి 23 నాడు యాంజియో చేసినప్పుడు క్యాల్షియం స్కోరు ఎంత ఉన్నది? రిపోర్టులో దాన్ని ఎందుకు ప్రస్తావించలేదు? ఆ రోజున కూడా ఇప్పుడున్న స్కోరే ఉన్నదా? అటువంటప్పుడు నాడు అవసరం లేని నిరంతర వైద్య పర్యవేక్షణ ఇప్పుడెందుకు అవసరమవుతున్నది?... ఇత్యాది ప్రశ్నలపై ఇప్పుడు హైదరాబాద్ మెడికల్ సర్కిల్స్‌లో విస్తృతమైన చర్చ జరుగుతున్నది.

అబద్ధాలను వండి వార్చడం యెల్లో మీడియాకూ, వారి పార్టీ అధినేతకూ సహజ లక్షణమనే సంగతి కొత్తగా చెప్పనవసరం లేదు. సాక్షాత్తూ న్యాయస్థానాల్లోనే తప్పుడు సమాచారమివ్వడంలో వారు రికార్డులు సృష్టించారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కోర్టు మెట్లెక్కినప్పటి నుంచి యెల్లో కూటమి ఎన్ని వంకర్లు తిరిగిందో చూస్తూనే ఉన్నాము. తాము తప్పు చేయలేదనే అంశాన్ని వాదించకుండా టెక్నికల్ గ్రౌండ్స్‌పై కేసు కొట్టేయమని దబాయించడాన్ని కూడా చూశాము. న్యాయస్థానాల్లో అబద్ధాలను గెలిపించడం కోసం కోట్ల రూపాయలను వెచ్చించి, ఖరీదైన లాయర్లను పెట్టుకోవడం చూశాము. ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నదని మెడికల్ బెయిల్ సంపాదించి 14 గంటలపాటు ఒక ఆర్గనైజ్‌డ్ రోడ్ షోలో పాల్గొన్న వైనాన్ని కూడా ప్రజలంతా గమనించారు.



బెయిల్‌పై 'విశ్రాంతి'లో ఉన్న బాబు నిశిరాత్రి వేళల్లో కూడా రహస్య రాజకీయాలు చేస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. తెలంగాణ రాజకీయాల్లో కూడా ఆయన వేలుపెట్టిన సంగతి కనిపిస్తూనే ఉన్నది. తన శిష్యుడు పీసీసీ అధ్యక్షుడుగా ఉన్నందువల్ల కాంగ్రెస్‌ను గెలిపించాలనే ఉబలాటంలో ఆయన పెద్ద ఎత్తున నిధులను సమకూరుస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. కాంగ్రెస్ గనక తెలంగాణలో గెలిస్తే అన్ని రకాలుగా తనకు వెసులుబాటుగా ఉంటుందని తనను కలిసిన వారందరితోనూ చెబుతున్నారట!

అదే ఊపుతో ఏపీ పార్టీ వ్యవహారాలను సైతం రహస్య ఎజెండాతో ఆయన నడిపిస్తున్నారు. జనసేనతో పొత్తు కుదిరి ఒక మినీ మేనిఫెస్టోను జాయింటుగా విడుదల చేసిన సంగతి తెలిసిందే. కానీ ఈ పొత్తు ధర్మానికి విరుద్ధంగా జనసేనకు అంతో ఇంతో కేడర్ వున్న నియోజక వర్గాల్లో గొడవలకు దిగేలా పార్టీ కేడర్‌ను ఆయనే రెచ్చగొడుతున్నట్టు సమాచారం. జనసేన టిక్కెట్ ఆశిస్తున్న వారి ఆశలపై ఇప్పటి నుంచే నీళ్లు చల్లాలనేది ఆయన వ్యూహం. తెలంగాణలో జనసేనను బీజేపీ వాళ్లు 8 సీట్లకే పరిమితం చేశారు. ఆంధ్రాలో మహా అయితే ఇంకో నాలుగైదు సీట్లు అదనంగా ఇద్దామని ఆయన భావిస్తున్నట్టు వినికిడి. తెలంగాణలో పోటీ చేస్తున్న ఎనిమిది నియోజక వర్గాల్లో సైతం పవన్ కల్యాణ్ ఇంతవరకు ప్రచారంలో పాల్గొనలేదు. దీన్నిబట్టే ఏపీలో కూడా ఏ డజన్ సీట్లకో పవన్ ఒప్పేసుకోవచ్చునంటూ జనసేన శ్రేణులు కలవరపడుతున్నాయి.



జనతంత్రం
వర్ధెల్లి మురళి

ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు, మహిళల సాధికారత కోసం గత నాలుగేళ్లుగా అడుగులు వేస్తున్న వైఎస్ జగన్ ప్రభుత్వం శుక్రవారం నాడు మరో గొప్ప ముందడుగు వేసింది. 35 లక్షల ఎకరాలకు పైగా వ్యవసాయ భూములపై పేదసాదలకు ప్రభుత్వం ఆ రోజున యాజమాన్య హక్కులను ప్రకటించింది. ఈ దేశంలో సాగుభూముల కోసం జరిగిన పోరాటాలెన్ని? ఆ పోరాటాల్లో అసువులు బాసిన అమర వీరులు ఎన్ని వేలమంది? తెలంగాణా సాయుధ పోరాటం ఫలితంగా పోలీస్ యాక్షన్ జరిగేలోగా పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారు. పోలీస్ యాక్షన్ తర్వాత అందులో సింహభాగం మళ్లీ భూస్వాముల పరమైంది. భూదానోద్యమం పేరుతో ఆచార్య వినోబా భావే కొంత భూమిని తిరిగి రైతులకు ఇప్పించగలిగారు.

1973లో భూ సంస్కరణల చట్టాన్ని అప్పటి ముఖ్యమంత్రి పీవీ నర్సింహారావు కొంత చిత్తశుద్ధితో అమలు చేయడానికి ప్రయత్నించినందువల్ల పేదలకు మేలు జరిగింది. అంతా కలిపి నాటి ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన భూపంపిణీ ఇరవై లక్షల ఎకరాలను దాటలేదు. దేశంలో భూపంపిణీ అత్యంత సమర్థంగా జరిగిన రాష్ట్రంగా పశ్చిమ బెంగాల్ మొదటి స్థానంలో ఉన్నది. జ్యోతిబసు ప్రభుత్వం 35 లక్షల ఎకరాలను పంపిణీ చేసింది. దీని ఫలితంగా ఆ రాష్ట్రంలో 35 సంవత్సరాల పాటు సీపీఎం ప్రభుత్వం రాజ్యం చేసింది. ఈ భూపంపిణీ వెనుక దశాబ్దాల పాటు సాగిన రైతు ఉద్యమాల నేపథ్యం ఉన్నది. బ్రిటీష్ కాలంలో జరిగిన తేభాగా రైతు పోరాటం ఉన్నది. ఇప్పుడు ఏ పోరాటం లేకుండా ఒక రక్తరహిత విప్లవాన్ని వైఎస్ జగన్ ప్రభుత్వం విజయవంతం చేసి, 35 లక్షల ఎకరాలపై పేదసాదలకు యాజమాన్య హక్కులు కట్టబెట్టింది. ఇటువంటి చర్యలు పెత్తందార్లు అస్సలు సహించలేరని నూజివీడు సభలో జగన్ ముందుగానే ఊహించారు. ఆయన ఊహించినట్టే యెల్లో మీడియా నోళ్లు 'వెవ్వెవ్వే' అనడం మొదలుపెట్టాయి. అసైన్డ్ భూములకు హక్కులు కల్పించడం ఏం గొప్ప అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నాయి. భూమి దున్నడం వేరు. దున్నేవాడిదే భూమి కావడం వేరు. ఈ భూప్రపంచం మీద జరిగిన రైతాంగ పోరాటాలన్నింటినీ నడిపించిన రణన్నినాదం – దున్నేవాడిదే భూమి! ఆ నినా దాన్ని సార్థకం చేస్తూ తీసుకున్న ఈ నిర్ణయం ప్రజా సాధికారత దిశలో సాధించిన ఒక గొప్ప విజయం. పెత్తందారీ కుతంత్ర రాజకీయం ఉడికి పోతున్నది. ఏప్రిల్‌లో జరిగే ఆఖరి యుద్ధానికి కుట్రలు రచిస్తున్నది. తొలి గెలుపులతో ఉత్సాహం నింపుకున్న సాధికార శక్తులు అంతిమ విజయం కోసం సర్వసన్నద్ధంగా ఉన్నాయి. ✧

ఆశల పల్లకిలో కాంగ్రెస్, అడ్వాంటేజ్ బీఆర్ఎస్!

తెలంగాణా అసెంబ్లీ ఎన్నికల మీద కాంగ్రెస్ పార్టీ చాలా ఆశలు పెట్టుకున్నది. ఇప్పుడు ఎన్నికలు జరుగుతున్న రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లతోపాటు తెలంగాణాలో కూడా విజయం సాధిస్తే 'ఇండియా' కూటమిలో తన నాయకత్వానికి గౌరవం పెరుగుతుందనీ, ఆత్మవిశ్వాసంతో పార్లమెంట్ ఎన్నికలను ఎదుర్కోవచ్చనీ ఆ పార్టీ వ్యూహం. ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ గెలుపుపై ఎవరికీ పెద్దగా అనుమానాల్లేవు. మధ్యప్రదేశ్‌లో కూడా సులభంగానే గెలుస్తామనే ధీమా ఆ పార్టీలో కనబడింది. నిన్నటి పోలింగ్ సరళిని పరిశీలించిన తర్వాత కాంగ్రెస్ భారీ విజయాన్ని నమోదు చేయవచ్చని పరిశీలకులు కూడా అభిప్రాయపడుతున్నారు. మధ్యప్రదేశ్ పరిస్థితి ఇట్లా ఉంటే ఐదేళ్లకోసారి ప్రభుత్వాన్ని మార్చేసే సంప్రదాయమున్న రాజస్థాన్‌లో కాంగ్రెస్ గెలవడం మాత్రం అనుమానమే!

రాజస్థాన్‌ను కోల్పోతే ఆ లోటును తెలంగాణతో భర్తీ చేసుకోవాలని కాంగ్రెస్ ఆరాటపడుతున్నది. కర్ణాటక ఎన్నికలు, బండి సంజయ్‌ను నాయకత్వం నుంచి తప్పించడం జరిగిన తర్వాత బీజేపీ బలహీనపడినట్టు కనిపించడం కూడా కాంగ్రెస్ ఆశలకు ఊపిరిపోసింది. ఇప్పటికే పదేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌పై సహజంగానే వ్యతిరేకత ఉంటుందనీ, అది తమకు కలిసివస్తుందనీ కూడా కాంగ్రెస్ అంచనా వేసుకున్నది. ఈ ప్రభుత్వ వ్యతిరేకత మీదనే ఆధారపడకుండా ఒక భారీ ఎన్నికల మేనిఫెస్టోను కూడా ప్రకటించింది. గెలుపే లక్ష్యంగా పెట్టుకున్నందువల్ల చేతి గుర్తు మీద వైకుంఠాన్ని చూపడానికి కూడా అది వెనకాడలేదు.

కర్ణాటకలో ఐదు గ్యారెంటీలను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఆరు గ్యారెంటీలను, ఐదు డిక్లరేషన్‌లను, రెండు లక్షల ఉద్యోగాలను, ఇంకా అనేక హామీలను ప్రకటించింది. కర్ణాటకలో ఐదు గ్యారెంటీలు, తెలంగాణలో ఆరు గ్యారెంటీలు, ఏపీలో చంద్రబాబు ఇచ్చిన భవిష్యత్తు గ్యారెంటీ... ఈ గ్యారెంటీ మాటలు మేనిఫెస్టోల్లో కొత్తగా చేరినట్టు కనిపిస్తున్నవి. కాంగ్రెస్ – తెలుగుదేశం మధ్యన ఈ 'గ్యారెంటీ' లింకేదో ఉన్నట్టుగా కూడా కనిపిస్తున్నది. కాంగ్రెస్ లెక్కల ప్రకారం గడిచిన రెండు సంవత్సరాల్లో రాష్ట్ర ఆదాయ – వ్యయాలు దాదాపు సమానంగా ఉన్నాయి.

రైతుబంధు, రైతు బంధు పెంపు కూలీలకు వర్తింపజేయడం, ఆసరా పెన్షన్ల రెట్టింపు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, మహాలక్ష్మి పథకం, ఆరోగ్యశ్రీ బీమా, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్... ఇంత వరకు లెక్కేసినా అదనంగా ఏటా 60 నుంచి 70 వేల కోట్లు అవసరమవుతాయి. రైతులకు రెండు లక్షల రూపాయల రుణ మాఫీ చేస్తే అదే 38 వేల కోట్లు. ఒక్కో ఇంటికి 5 లక్షల చొప్పున పది లక్షల ఇళ్లు కేటాయిస్తే 50 వేల కోట్లవుతుంది. ఇలా ఒకసారి పెట్టే ఖర్చు ఈ రెండు పద్దులకే 88 వేల కోట్లు. ఈ డబ్బంతా ఎక్కడి నుంచి తెస్తారన్న ప్రశ్నకు కాంగ్రెస్ వాళ్లు కూడా చంద్రబాబు భాషలోనే సంపద సృష్టిస్తామని చెబుతున్నారు. ఇంతకు ముందు ఐదేళ్లలో చంద్ర బాబు ఏపీలో అధికారంలో ఉన్నప్పుడు మాయం చేసిన ప్రజాధనం 5 లక్షల కోట్లుగా లెక్క తేలింది. కానీ సృష్టించిన సంపద మాత్రం కనిపించడం లేదు. కాంగ్రెస్ పార్టీ ఈ విషయాన్ని గమనంలో ఉంచుకోవలసింది.

కర్ణాటకకు ఒక తటస్థ బృందాన్ని పంపించి ఐదు గ్యారెంటీల అమలుపై అధ్యయనం చేసి ఇక్కడ ఆ నివేదికను విడుదల చేసి ఉన్నట్లయితే కాంగ్రెస్ పార్టీకి విశ్వసనీయత పెరిగేది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం కర్ణాటక ఐదు గ్యారెంటీల్లో పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చిన పథకం 'శక్తి' మాత్రమే! ప్రభుత్వ బస్సుల్లో మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం పేరే 'శక్తి'. 'అన్న భాగ్య' ఇంకో పథకం. రేషన్ కార్డులున్న కుటుంబాల్లోని వారికి నెలకు 10 కిలోల బియ్యం ఇస్తామన్నది ఎన్నికల గ్యారెంటీ హామీ. ఐతే ఐదు కేజీలను మాత్రం ఇవ్వగలుగుతున్నారు. మరో ఐదు కేజీలకు డీబీటీ ద్వారా నగదు బదిలీ చేయాలని నిర్ణయించారు. ఈ నగదు బదిలీలో జాప్యం జరుగుతున్నదనీ, కొందరికి అందడం లేదనీ ఆరోపణలు వస్తున్నాయి.

ప్రతి మహిళకు నెలకు రెండు వేలు అందజేసే పథకం పేరు 'గృహ లక్ష్మి'. రెండు నెలలు ఆలస్యంగా ప్రారంభించారు. కోటీ ఆరు లక్షల మంది లబ్ధిదారుల్లో 85 నుంచి 90 శాతం మందికి వరసగా మూడు నెలలపాటు నగదు బదిలీ జరిగిందని ప్రభుత్వం ప్రకటించింది. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందజేసే 'గృహజ్యోతి' పథకం మాత్రం కర్ణాటకలో కల్లోలం సృష్టించింది. ఈ పథకం ప్రారంభానికి ముందు రైతుల పంపుసెట్లకు ఏడు గంటల విద్యుత్‌ను ఇచ్చేవారు. ఇప్పుడది నాలుగు నుంచి ఐదు గంటలకు పడిపోయింది. బెంగళూరు నగరంతో సహా పగటిపూట కరెంట్ కట్‌లు పెరిగిపోయాయి. 'గృహజ్యోతి' రాష్ట్రంలో చీకట్లు నింపిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. 'యువ నిధి' పేరుతో నిరుద్యోగ యువతకు నెలకు మూడు వేలు ఇస్తామని మేనిఫెస్టోలో గ్యారంటీ ఇచ్చారు. ఇంకా అది ప్రారంభానికి నోచుకోలేదు.

విద్యుత్ సరఫరా అంశంపై అధికార బీఆర్ఎస్ పార్టీ సవాళ్లను కాంగ్రెస్ పార్టీ సమర్థంగా ఎదుర్కోలేకపోతున్నది. అధికార పార్టీ విసిరిన



'పవర్' ట్రాప్‌లో కాంగ్రెస్ పార్టీ అనవసరంగా చిక్కుకొని నష్టపోయిందనే అభిప్రాయం బలపడుతున్నది. రాష్ట్ర విభజనకు ముందు నుంచే ఉత్తర తెలంగాణ ప్రాంతంలో బలహీనపడిన పార్టీ పెద్దగా పుంజుకున్నట్టు ఇప్పటికీ కనిపించడం లేదు. బీజేపీ ప్రభ తగ్గిన తర్వాత దాని విస్తృతి కొంచెం పెరిగినట్టు కనిపిస్తున్నా... 90 నియోజకవర్గాల్లో మాత్రమే ఆ పార్టీ ప్రధాన పోటీదారుగా ఉన్నది. సాధారణ మెజారిటీకి అవసరమైన యాభై శాతం స్ట్రయిక్ రేటును సాధించినప్పటికీ ఆ పార్టీ అవసరమైన సీట్లకు చాలా దూరంలోనే ఉండిపోతుంది. తాను గట్టిగా పోటీలో ఉన్న నియోజకవర్గాల్లో మూడింట రెండు వంతుల స్ట్రయిక్ రేటు సాధించగలగాలి. ఆ స్థాయి స్ట్రయిక్ రేటును 'వేవ్'గా పరిగణిస్తారు. అటువంటి ప్రభంజనం ఏదీ ఉన్నట్టుగా ఇప్పటి వరకూ ఏ ప్రతిష్ఠాత్మక సర్వే సంస్థ కూడా గుర్తించలేకపోయింది.

అధికార పార్టీకి ఉన్న మరో సౌలభ్యం దానికి మజ్లిస్ మిత్రపక్షంగా ఉండటం! ఊరు మీద ఊరు పడ్డా మజ్లిస్ పార్టీ ఏడు సీట్లకు మాత్రం ఎటువంటి ధోకా ఉండదు. బీఆర్ఎస్‌కు ఓ ఏడు సీట్లు తగ్గినా కూడా మజ్లిస్ తోడ్పాటుతో భర్తీ చేసుకోగలదు. యాభై శాతం స్ట్రయిక్ రేటుతో కూడా ఆ మాత్రం సీట్లను బీఆర్ఎస్ గెలుచుకోగలుగుతుంది. ఇంకో ఆశ్చర్యకరమైన సారూప్యతను కూడా మనం గమనించవచ్చు. రాష్ట్రంలో నలభయ్యేళ్ల లోపు ఓటర్లు ఎంతమంది ఉన్నారో దాదాపుగా అంతే సంఖ్యలో 40 ఏళ్లు దాటిన ఓటర్లు కూడా ఉన్నారు. వివిధ సర్వేల్లో వ్యక్తమవుతున్న అభిప్రాయాల ప్రకారం 40 ఏళ్ల లోపు సమూహంలో ప్రభుత్వ వ్యతిరేకత కనిపిస్తున్నది. మార్పు కావాలన్న అభిప్రాయం ఈ సమూహంలో వినబడుతున్నది. నలభయ్యేళ్లు దాటిన వారిలో ప్రభుత్వ అనుకూలత బలంగా కనిపిస్తున్నది.

ప్రభుత్వ వ్యతిరేక ఓటు కాంగ్రెస్‌తో పాటు ఈసారి బీజేపీ కూడా పంచుకోవలసి ఉంటుంది. బీజేపీ ఓటర్లలో యువతరం ఓటర్లే గణనీయంగా ఉన్నారు. ఇది కూడా కాంగ్రెస్‌కు ప్రతికూలమైన అంశం. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 3 శాతం ఓట్లనే పొందిన కాషాయ పార్టీ ఇప్పుడు డబుల్ డిజిట్ ఓటింగ్ శాతాన్ని నమోదు చేసుకోబోతున్నదని శాస్త్రీయమైన సర్వేల్లో వెల్లడవుతున్నది. వ్యూహాత్మకంగా 25 స్థానాలపై కేంద్రీకరించి పరివార్ శక్తులు చాపకింద నీరులాగా పనిచేసుకుంటున్నాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ పది సీట్లకు తగ్గకుండా గెలవాలనీ, మిగిలిన పదిహేను చోట్ల రెండో స్థానంలోనైనా నిలవాలనీ బీజేపీ గట్టి పట్టుదలతో పనిచేస్తున్నది. ఈ ప్రయత్నాలు ఫలించినంత మేరకు కాంగ్రెస్ బలంలో కోత పడుతుంది. బీసీ వర్గాలకు ఇచ్చిన 34 సీట్ల హామీని కాంగ్రెస్ నిలబెట్టుకోలేక పోవడం కూడా ఒక మైనస్ పాయింట్. బీసీల్లో ఈ పరిణామం ఎటువంటి మార్పును తీసుకొస్తుందో చూడాలి.

కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఆశాభావంతో ఉన్న వాళ్లు కూడా అది గెలిచే నియోజకవర్గాల పేర్లను 45కు మించి చెప్పలేక పోతున్నారు. విద్యావంతులైన నిరుద్యోగ యువత, ప్రభుత్వ ఉద్యోగుల్లో కొంతమేర ప్రభుత్వ వ్యతిరేకత కన్పిస్తున్నది. సోషల్ మీడియాలో వీరు క్రియాశీలకంగా ఉన్నందువల్ల కాంగ్రెస్ టాక్ కొంత గట్టిగా వినిపిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో నియోజకవర్గాల వారీగా పరిస్థితులను బేరీజు వేసుకున్నప్పుడు అధికార పార్టీ విజయానికి ధోకా ఉన్నట్టు కనిపించడం లేదు. కాకపోతే బలమైన ప్రతిపక్షంగా కాంగ్రెస్ ఆవిర్భవించవచ్చు. ఈరోజు వరకున్న పరిస్థితి – అడ్వాంటేజ్ బీఆర్ఎస్!

> అధికార పార్టీ బీఆర్ఎస్‌కు ఉన్న మరో సౌలభ్యం దానికి మజ్లిస్ మిత్రపక్షంగా ఉండటం! ఊరు మీద ఊరు పడ్డా మజ్లిస్ పార్టీ ఏడు సీట్లకు మాత్రం ఎటువంటి ధోకా ఉండదు. బీఆర్ఎస్‌కు ఓ ఏడు సీట్లు తగ్గినా కూడా మజ్లిస్ తోడ్పాటుతో భర్తీ చేసుకోగలదు. యాభై శాతం స్ట్రయిక్ రేటుతో కూడా ఆ మాత్రం సీట్లను బీఆర్ఎస్ గెలుచుకోగలుగుతుంది. ఇంకో ఆశ్చర్యకరమైన సారూప్యతను కూడా మనం గమనించవచ్చు. రాష్ట్రంలో నలభయ్యేళ్ల లోపు ఓటర్లు ఎంతమంది ఉన్నారో దాదాపుగా అంతే సంఖ్యలో 40 ఏళ్లు దాటిన ఓటర్లు కూడా ఉన్నారు. వివిధ సర్వేల్లో వ్యక్తమవుతున్న అభిప్రాయాల ప్రకారం 40 ఏళ్ల లోపు సమూహంలో ప్రభుత్వ వ్యతిరేకత కనిపిస్తున్నది. మార్పు కావాలన్న అభిప్రాయం ఈ సమూహంలో వినబడుతున్నది. నలభయ్యేళ్లు దాటిన వారిలో ప్రభుత్వ అనుకూలత బలంగా కనిపిస్తున్నది.
>
> ప్రభుత్వ వ్యతిరేక ఓటు కాంగ్రెస్‌తో పాటు ఈసారి బీజేపీ కూడా పంచుకోవలసి ఉంటుంది. బీజేపీ ఓటర్లలో యువతరం ఓటర్లే గణనీయంగా ఉన్నారు. ఇది కూడా కాంగ్రెస్‌కు ప్రతికూలమైన అంశం. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 3 శాతం ఓట్లనే పొందిన కాషాయ పార్టీ ఇప్పుడు డబుల్ డిజిట్ ఓటింగ్ శాతాన్ని నమోదు చేసుకోబోతున్నదని శాస్త్రీయమైన సర్వేల్లో వెల్లడవుతున్నది. వ్యూహాత్మకంగా 25 స్థానాలపై కేంద్రీకరించి పరివార్ శక్తులు చాపకింద నీరులాగా పనిచేసుకుంటున్నాయి.

vardhelli1959@gmail.com

శివరాజ్ సింగ్ చౌహాన్ (ఎంపీ సీఎం)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

అక్టోబర్ 13 తర్వాత తొలిసారిగా నేను, నా భార్య సాధన, పెద్దవాడు కార్తికేయ, చిన్నవాడు కునాల్ నలుగురం కలిసి ఎక్కడికైనా వెళ్లామూ అంటే నవంబర్ 17 ఉదయం జైత్ గ్రామంలో ఉన్న మా ఓటు వెయ్యడానికే!

జైత్ బుధ్నీ పరిధిలో ఉంటుంది. పద్దెనిమిదేళ్ల పాటు నేను ఎమ్మెల్యేగా ఉన్న, ఉంటూ వస్తున్న నియోజకవర్గం బుధ్నీ.

ఓటు వేయడానికి వెళుతున్నప్పుడు.. పిల్లలిద్దరూ నవ్వుతూ... "నెల రోజులైంది డాడీ మిమ్మల్ని ఇంత దగ్గరగా చూసి..." అన్నారు!

"అవును శివ్! రాజకీయాలు మనల్నెప్పుడూ ఇంతగా దూరం చేయలేదు..." అంది సాధన! ఆమెలో నవ్వు లేదు. ప్రేమ ఉంది.

మనల్ని మనవాళ్లు మిస్సవుతున్న సంగతిని వాళ్లు చెప్పేవరకు తెలుసుకోలేక పోయామంటే... మనలో ఏదో మిస్సవుతున్నట్లు! ఏమిటది? ప్రేమా? బాధ్యతా? అంత ఆలోచించే టైమ్ లేదు. అసలు అంత టైమ్‌ని మోదీజీ నాకు ఇవ్వలేదు కూడా! నా తలపైకి కైలాశ్ విజయ్ వర్గీయను తెచ్చిపెట్టారు! పార్టీ జనరల్ సెక్రెటరీ ఆయన.

మధ్యప్రదేశ్‌లో బీజేపీ గెలిస్తే ఈసారి సీఎం అయేది నేను కాకపోవచ్చని నాకు గట్టిగా అనిపిస్తోంది. కైలాశ్ విజయ్ వర్గీయ సీఎం అవొచ్చు. అతడు కాకపోతే... ఎనభై ఏళ్ల నాగోడ్, అతడూ కాకపోతే డెబ్బైతొమ్మిదేళ్ల నాగేంద్ర సింగ్. వాళ్లిద్దరూ కాకపోతే... 70 నుంచి 78 ఏళ్ల మధ్య వయసులో ఉన్న 14 మంది ఎంపీలు, కేంద్రమంత్రులలో ఎవరైనా ఒకరు ముఖ్యమంత్రి కావచ్చు. వాళ్లందరినీ మధ్యప్రదేశ్‌కు పంపించి నామినేషన్ వేయించారు మోదీజీ! కర్ణాటకలో యూత్‌ని కంటెస్ట్ చేయిస్తే ఓడిపోయామని ఈసారి సూపర్ సీనియర్స్‌ని దింపారు!

"మోదీజీ ఇలా చేశారేమిటి ఆదిత్యా..." అని అడిగాను జ్యోతిరాదిత్య సింధియాను.

కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేలను చీల్చి బీజేపీలోకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలగొట్టిన మనిషి కనుక అతడికి ఇలాంటివి తెలియకుండా పోవు.

ఆదిత్య నవ్వారు. "మధ్యప్రదేశ్ ప్రజలు పద్దెనిమిదేళ్లుగా శివరాజ్‌ని చూస్తున్నారు.. ఇప్పుడు కైలాశ్‌ను చూపిద్దాం.. కాస్త గాలి మారినట్లు ఉంటుంది..." అని మోదీజీ అనుకుని ఉంటారు చౌహాన్‌జీ..." అన్నారు!



అక్టోబర్ 13 అంటే నోటిఫికేషన్ వచ్చిన రోజు. ఆ ముందు రోజు వరకు సాధన, నేను, కార్తికేయ, కునాల్.. నలుగురం కలిసే డైనింగ్ హాల్లో కూర్చునేవాళ్లం. నలుగురం కలిసే టీవీ చూస్తుండేవాళ్లం. నలుగురం కలిసే పెళ్లిళ్లకు, పిలుపులకు వెళ్లొస్తుండేవాళ్లం. నోటిఫికేషన్ వచ్చాక నేను వాళ్లతో వేరైపోయాను. సాధనకు, పిల్లలకు ఎప్పుడైనా నన్ను చూడాలనిపిస్తే నేనున్న ర్యాలీలకు వచ్చి కలవాల్సిందే. నాకు ఎప్పుడైనా వాళ్లను కలవాలనిపిస్తే ర్యాలీ వేదిక పైనుంచి వాళ్లను చూసుకోవలసిందే!

పోలింగ్ అయ్యాక ఇప్పుడు ఆలోచిస్తే అనిపిస్తోంది... కైలాశ్ విజయ్‌వర్గీయను సీఎంను చేయడానికే నేనీ ర్యాలీలన్నీ తీయలేదు కదా అని!

"ఎక్కువగా ఆలోచించకండి.." అంది సాధన హఠాత్తుగా తన నడకను ఆపి!

"అబ్బే నేనేం ఆలోచించడం లేదు..." అన్నాను... ఆమెతో పాటు నేనూ ఆగిపోయి.

జైత్ గ్రామ మహిళలు కొందరు మా చుట్టూ చేరారు. "మళ్లీ మీరే వస్తారు మామాజీ..." అంటూ వారు నా తలపై చెయ్యి ఉంచి దీవించారు. మధ్యప్రదేశ్ అందరికీ తల్లి అయితే ఆ తల్లికి ఇరవై ఏళ్లకు పైగా నేను సోదరుడిని.

నవ్వుతూ సాధన వైపు చూశాను.

"మళ్లీ మీరే వస్తారు మామాజీ..." అంటే... బుధ్నీకి ఎమ్మెల్యేగా వస్తాననా? మధ్యప్రదేశ్‌కి సీఎంగా వస్తాననా? ఏమని దీవిస్తున్నారు వారు?" అని అడిగాను.

సాధన నవ్వింది.

"ఆలోచించడం లేదన్నారూ... మరి ఇదేమిటి!" అంది... నా చేతిని మృదువుగా తాకుతూ.

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, కార్తీక మాసం, తిథి: శు.షష్ఠి ఉ.7.47 వరకు, తదుపరి సప్తమి తె.5.34 (తెల్లవారితే సోమవారం), నక్షత్రం: శ్రవణం రా.11.52 వరకు, తదుపరి ధనిష్ఠ, వర్జ్యం: రా.3.37 నుండి 5.05 వరకు, దుర్ముహూర్తం: ప.3.54 నుండి 4.42 వరకు, అమృతఘడియలు: ప.2.03 నుండి 3.34 వరకు; రాహుకాలం: సా.4.30 నుంచి 6.00 వరకు, యమగండం: ప.12.00 నుంచి 1.30 వరకు, సూర్యోదయం: 6.09, సూర్యాస్తమయం: 5.21.

మతతత్వ పార్టీలకు అడ్డుకట్ట వేయడమే మజ్లిస్ లక్ష్యం: అసదుద్దీన్ ఒవైసీ



గోల్కొండ (హైదరాబాద్): మతతత్వ పార్టీలకు అడ్డుకట్ట వేయడమే మజ్లిస్ పార్టీ లక్ష్యమని ఆ పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసి పేర్కొన్నారు. శనివారం గోల్కొండ రిసాల బజార్ సాదత్ హోటల్ చౌరస్తా వద్ద మజ్లిస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే ఎన్నికల సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. మజ్లిస్ పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు ఏ పార్టీకి కూడా తొత్తుగా వ్యవహరించలేదన్నారు. ప్రజలకు మేలు కలిగేలా పాలించే పాలక పార్టీకి షరతులతో కూడిన మద్దతివ్వడమే జరిగిందనీ ఏనాడు తన స్వప్రయోజనం కోసం మజ్లిస్ పార్టీ పని చేయలేదని వివరించారు. బీజేపీకి మాత్రం తమ పార్టీ మొదట్నుంచి వ్యతిరేకమేనన్నారు. తమకు బలం ఉన్న స్థానాల్లోనే పోటీ చేస్తామన్నారు. రాష్ట్రంలో బీజేపీకి ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థులే దొరకడం లేదని అందుకే ఇతర పార్టీలను చేర్చుకుని టికెట్‌లు ఇస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. అభ్యర్థులే లేని బీజేపీ తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తామనడం హాస్యాస్పదమన్నారు. నగరానికి దళిత మేయర్‌ను అందించిన ఘనత మజ్లిస్ పార్టీదేనని ఆయన అన్నారు.

వివరణ.. ఎదురుదాడి

▶ మొదటి పేజీ తరువాయి

పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

ప్రచారం ముమ్మరం

పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, మంత్రి హరీశ్‌రావు ఓ వైపు రాష్ట్ర వ్యాప్తంగా రోడ్‌షోలను ముమ్మరం చేస్తున్నారు. మరోవైపు ఎమ్మెల్సీ కవిత, వినోద్ కుమార్ లాంటి నేతలు నిజామాబాద్, కరీంనగర్ తదితర చోట్ల మకాం వేసి క్షేత్ర స్థాయిలో పార్టీ యంత్రాంగాన్ని సమన్వయం చేస్తూనే ప్రచారంలో కూడా పాల్గొంటున్నారు. పార్టీ అభ్యర్థులు కూడా తమ నియోజకవర్గాల పరిధిలోని మున్సిపాలిటీలు, మండలాల వారీగా రోడ్ షో షెడ్యూలుకు అనుగుణంగా ప్రచారాన్ని వేగవంతం చేస్తున్నారు. క్షేత్ర స్థాయిలో స్థానిక కేడర్ ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. ఇక పార్టీలో చేరికల కార్యక్రమాలు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిని దాటుకుని గ్రామ స్థాయిలో జరుగుతున్నాయి.

మేనిఫెస్టోలు, 'నిఘా' నివేదికల మదింపు

విపక్ష పార్టీలతో పాటు అక్కడక్కడా ఆ పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులు స్థానికంగా ప్రకటించిన మేనిఫెస్టోలోని అంశాలు, ఓటరుపై వాటి ప్రభావం లాంటి అంశాలను బీఆర్ఎస్ మదింపు చేస్తోంది. మేనిఫెస్టోలోని లోపాలు, ఇతర అంశాల ఆధారంగా ఓటరు వద్దకు వెళ్లే వ్యూహంపైనా కసరత్తు జరుగుతోంది. మరోవైపు నిఘా సంస్థల నివేదికలతో పాటు సర్వే సంస్థల రిపోర్టులు, వివిధ మార్గాల్లో అందుతున్న సమాచార క్రోడీకరణ జరుగుతోంది. తద్వారా ప్రచార లోపాలను సరిదిద్దుకోవడం, పార్టీ అభ్యర్థులపై వ్యతిరేకత ఉన్న చోట దానిని తటస్థ స్థితి (న్యూట్రలైజేషన్)కి తీసుకురావడం, ఇతర దిద్దుబాటు చర్యలపై వార్ రూమ్‌లు పనిచేస్తున్నాయి. మరోవైపు ప్రధాన మీడియా, సోషల్ మీడియా ద్వారా పార్టీ ప్రచారానికి అవసరమైన కంటెంట్‌పై ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించారు.

'ఒక్క రేషన్‌కార్డూ ఇవ్వలేదు'

సాక్షి, హైదరాబాద్: పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్‌కార్డు ఇవ్వలేదని టీపీసీసీఎస్సీ సెల్ చైర్మన్ ప్రీతం విమర్శించారు. ఆయన శనివారం గాంధీ భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ పథకాలు ఇవ్వరు.. అర్హులకు రేషన్‌కార్డులూ మంజూరు చేయరని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ నగరంలో మెట్రో పిల్లర్లు, బస్టాపుల్లో ప్రజల సొమ్ముతో కేసీఆర్ హోర్డింగులు పెడుతున్నారని ప్రీతం ఆరోపించారు.





చేర్యాల ప్రజా ఆశీర్వాద సభలో అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్. పక్కన జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి. సభకు హాజరైన ప్రజలు

ముక్కు నేలకు రాస్తా!

▶ మొదటి పేజీ తరువాయి

భూ యజమానికి హక్కు కల్పించాం. కానీ కాంగ్రెసోళ్లు ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని అంటున్నారు. అలాంటి వారికి బుద్ధి చెప్పాలి. కాంగ్రెస్ గెలిస్తే మళ్లీ దళారీ రాజ్యం. బ్రోకర్ వ్యవస్థ ఏర్పడుతుంది..'అని కేసీఆర్ హెచ్చరించారు.

తెలంగాణను నంబర్ 1 చేసిందెవరు?

'తెలంగాణ ఉద్యమంలో ఎవ్వడూ లేడు. ఇవాళ వచ్చి మాట్లాడుతుండ్రు కాంగ్రెసోళ్లు. ఎన్కటికి ఎవడో అన్నడట.. 'వంటలన్నీ మీరు వండి తయారు పెట్టండి..యాలకు నేను వచ్చి వడ్డిస్తా అని'. తెలంగాణ కోసం కొట్లాడింది, ప్రాణాలకు తెగించి, పేగులు తెగేదాకా జై తెలంగాణ అని నినదించి తెలంగాణ సాధించినోడు ఎవడు.? సాధించిన తెలంగాణను దేశంలో నంబర్ వన్ చేసింది, 24 గంటల కరెంట్, తాగు, సాగునీరు తెచ్చిందెవరు? సమయానికి వచ్చి వడ్డన చేస్తాం అంటారా? కాకరకాయ, తోకరకాయ, పిచ్చి పోసి గాళ్లం ఉన్నామా?..'అంటూ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

నాడు బచ్చన్నపేటలో ఏడ్చిన: 'నాడు బచ్చన్నపేట గుండా వెళ్తుంటే అందరూ ముసలివాళ్లే ఉండటంతో అపి మాట్లాడా. యువత బతుకు దెరువు కోసం వెళ్లారన్నారు. 9 సంవత్సరాల నుంచి కరువు ఉండటంతో చెరువు ఎండిపోయి చుక్క నీరు లేదని, బతకలేని పరిస్థితి ఉందని చెప్పారు. కృష్ణా, గోదావరి జీవనదుల మధ్య ఉన్న ప్రాంతం ఇంత అన్యాయానికి గురవుతుండటంతో బచ్చన్నపేట చౌరస్తాలో ఏడ్చిన. ఇప్పుడు బచ్చన్నపేట చెరువు ఎప్పుడూ నిండే ఉంటోంది..'అని కేసీఆర్ తెలిపారు.

ఎవరికి పిండం పెట్టాలో మీరు నిర్ణయించాలి: 'రైతులకు 3 గంటల విద్యుత్ చాలని కాంగ్రెస్ వాళ్లు అంటున్నారు. కర్ణాటకలో కాట కలిపిన కాంగ్రెస్.. మనల్ని కూడా కాట కలిపే ప్రయత్నం చేస్తోంది. జనగామలో మొరిగిపోయిన కుక్క ఏం చేసిందో మీకు తెలియాలి. రైఫిల్ పట్టుకుని ఎవడ్రా తెలంగాణ ఉద్యమం చేసేదని కరీంనగర్ మీదకు పోయిండు. ఆ రోజు నుంచి ప్రజలు ఆయనకు (రేవంత్‌రెడ్డి) రైఫిల్ రెడ్డి అని పేరు పెట్టారు. ఆంధ్రోళ్ల బూట్లు మోసుకుంటూ, ఆ రోజు చంద్రబాబుకు చెంచాగిరి చేసిన వాళ్లు మాట్లాడుతున్నారు. తెలంగాణ కోసం కొట్లాడిన కేసీఆర్‌ను తిడుతున్నారు. ఇది మర్యాదనా? వాళ్లకు సిగ్గుండాలి. ఇదే కాదు కేసీఆర్‌కు పిండం పెడతా అంటడు. మనకు తిట్టరాదా? దేశంలో తిట్లు కరువు ఉన్నాయా..? ఇయ్యాల మొదలు పెడితే రేపటి దాకా తిట్టొచ్చు. మనం ఆ పని చేయడం లేదు. మన విషయం చెప్పుకుంటున్నాం. ఎవరికి పిండం పెట్టాలో మీరు నిర్ణయించాలి. మీరు ఆలోచించి ఓటేయాలి..'అని ముఖ్యమంత్రి కోరారు.

ప్రతి గ్రామంలో చర్చ జరగాలి

'75 ఏళ్ల స్వతంత్ర భారత ప్రజాస్వామ్యంలో రావాల్సినంత పరిణితి రాలేదు. ఎన్నికల్లో అభ్యర్థుల గుణగణాలు, పార్టీల చరిత్ర చూడాలి. వాళ్లకు రాష్ట్రాన్ని అప్పగిస్తే ఎటు తీసుకవెళ్తారనే విషయంపై ప్రతి గ్రామంలో చర్చ జరగాలి. అప్పుడే తెలివిగల ప్రభుత్వం వస్తుంది. నిజమైన ప్రజాస్వామ్యం వస్తుంది..'అని కేసీఆర్ అన్నారు. పల్లా అడిగిన హామీలన్నీ గెలిచిన నెలలోపు నెరవేరుస్తానని, కారు గుర్తుకు ఓటు వేసి ఆయన్ను గెలిపించాలని కోరారు.

ప్రచారంలో సొమ్మసిల్లిన ఎమ్మెల్సీ కవిత



రాయికల్(జగిత్యాల): జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ కుమార్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శనివారం మధ్యాహ్నం స్పృహ తప్పి కింద పడిపోయారు. ఈ ఘటన రాయికల్ మండలం ఇటిక్యాలలో ప్రచారం చేస్తుండగా జరిగింది. వెంటనే అక్కడే ఉన్న డాక్టర్ చంద్రశేఖర్‌గౌడ్, డాక్టర్ సంజయ్‌కుమార్ ఆమెకు ప్రథమ చికిత్స చేశారు. డీహైడ్రేషన్‌తోనే కవిత పడిపోయారని తెలిపారు. కొద్దిసేపటికి తేరుకున్న కవిత తిరిగి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అంతకుముందు రాయికల్ మండలంలోని మైతాపూర్, ఇటిక్యాల, తాట్లవాయి, కట్కాపూర్‌లో కవిత మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రధాని మోదీ అడ్డుపడుతున్నారని, అయినప్పటికీ సీఎం కేసీఆర్ మొండిగా ముందుకెళ్తూ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ చాలు అని అనడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు.



ఆర్మూర్ నియోజకవర్గం నందిపేటలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం

- బీజేపీకి ఓటేస్తే మురిగిపోయినట్లే
- కాంగ్రెస్‌కు ఓటేస్తే చెత్త బుట్టలో వేసినట్లే
- కామారెడ్డిలో రేవంత్‌రెడ్డికి డిపాజిట్ రాదు
- నిజామాబాద్ జిల్లా ప్రచార సభల్లో మంత్రి హరీశ్‌రావు

సాక్షి ప్రతినిధి, నిజామాబాద్: కేసీఆర్‌తోనే రాష్ట్రం భద్రంగా ఉంటుందని.. బీజేపీకి ఓటేస్తే మురిగిపోయినట్లేనని, కాంగ్రెస్‌కు ఓటేస్తే చెత్త బుట్టలో వేసినట్లేనని మంత్రి హరీశ్‌రావు అన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా హరీశ్‌రావు శనివారం నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలోని సాటాపూర్, నిజామాబాద్ అర్బన్, ఆర్మూర్ నియోజకవర్గంలోని మాణిక్‌భండార్, నందిపేటల్లో నిర్వహించిన సభల్లో మాట్లాడారు. ఎవరెన్ని కుట్రలు చేసినప్పటికీ బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టడం ఖాయమన్నారు. ఏ సర్వే చూసినా మూడోసారి కేసీఆర్ సీఎం అవుతారని తెలుస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఆగమైనట్లేనన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను నమ్మవద్దన్నారు. కర్ణాటకలో వ్యవసాయ విద్యుత్ రోజుకు 20-30 సార్లు ట్రిప్ అవుతోందన్నారు. ఆ రాష్ట్రంలో హామీలకు గ్యారంటీ ఇచ్చిన రాహుల్, ప్రియాంక పత్తా లేకుండా పోయారన్నారు. రాష్ట్ర కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి పదవి కోసం అరడజను మంది పోటీ పడుతున్నారన్నారు. ఆ పార్టీది సుతి లేని సంసారమన్నారు. రేవంత్ రెడ్డికి రైతులు బిచ్చగాళ్ల లాగా కనిపిస్తున్నారన్నారు. కామారెడ్డిలో రేవంత్ రెడ్డికి డిపాజిట్ రాదని జోస్యం చెప్పారు. బీజేపీ నాయకులు సీఎం కేసీఆర్‌ను తిట్టడం తప్ప అభివృద్ధి గురించి మాట్లాడరన్నారు. రూ.400 ఉన్న గ్యాస్ సిలిండర్ ధరను రూ.1,200 పెంచింది బీజేపీయేనన్నారు. ఆ పార్టీ డకౌట్ అవుతుందని, లేకుంటే ఒకటి రెండు సీట్లు మాత్రమే వస్తాయని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇకపై రూ.400కే వంట గ్యాస్ సిలిండర్ ఇవ్వబోతోందన్నారు. మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపిస్తే అసైన్డ్ భూములకు పట్టాలిస్తామన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కేసీఆర్ ప్రభుత్వం బీడీ కార్మికులకు పింఛన్ ఇస్తోందన్నారు. రైతులకు 11 విడతల్లో రూ.72 వేల కోట్లు రైతుబంధు కింద ఇచ్చామన్నారు.

'బండి' కంటే పెద్ద హిందువును నేనే

• గంగుల కమలాకర్



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న గంగుల

కరీంనగర్: 'బండి సంజయ్ కంటే పెద్ద హిందువును నేనే. బీజేపీ వాళ్లు దేవుడిని రాజకీయాల కోసం వాడుకుంటారు. నేను మాత్రం దేవుడిని గుండెల్లో పెట్టి కొలుస్తా' అని కరీంనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. అవినీతి సొమ్ముతో ఎన్నికల్లో ఓటుకు రూ.20 వేలు ఇచ్చేందుకు బీజేపీ వాళ్లు సిద్ధమయ్యారని, వాళ్లు ఇచ్చే రూ.20 వేలు తీసుకొని కారుగుర్తుకు ఓటెయ్యాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నగరంలోని 44, 45, 26 డివిజన్‌లలో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ పాలనలో పేదల జీవితాల్లో వెలుగులు నిండాయని అన్నారు. ప్రతీ గ్రామానికి సురక్షిత నీరు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. కాంగ్రెస్, బీజేపీ మాయమాటలకు మోసపోవద్దని కోరారు. కరీంనగర్‌లో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమైందన్నారు. రైతులకు పెట్టుబడి సాయం, మద్దతు ధర, సకాలంలో ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచడంతో రాష్ట్రంలో ప్రస్తుతం వ్యవసాయం పండుగలా మారిందని అన్నారు. నాడు కరెంట్ కోసం రోడ్లెక్కితే ప్రస్తుతం 24 గంటల కరెంట్‌తో ప్రజలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. మరోసారి తనను ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఎలాంటి గ్యారంటీలు లేని కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి మోసపోద్దని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ సునీల్‌రావు, పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

మూడోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి

- మంత్రి కేటీఆర్ హామీ
- కామారెడ్డి జిల్లాలోనూ, హైదరాబాద్‌లోనూ ప్రచారం
- కాంగ్రెస్ దుర్మార్గపు పాలన మళ్లీ అవసరమా?
- రూ.15 లక్షల చొప్పున నగదు, 2 కోట్ల ఉద్యోగాలు మర్చిపోయిన మోదీ
- 100 సీట్లలో గెలుపుతో కేసీఆర్ సర్కార్ హ్యాట్రిక్ ఖాయం



బీబీపేటలో మంత్రి కేటీఆర్ రోడ్‌షోకు హాజరైన జనం

సాక్షి, కామారెడ్డి/ నాంపల్లి (హైదరాబాద్): 'తొమ్మిదిన్నరేళ్ల కిందట ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే కదా? అప్పుడు ఎన్ని కష్టాలు పడ్డం. మరిచిపోతమా. కాలిపోయే మోటార్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంటు ఎప్పుడు వస్తదో, ఎప్పుడు పోతదో తెలవదు. దొంగరాత్రి వచ్చిపోయే కరెంటు కోసం ఎంతమంది రైతన్నలు పొలం కాడికి పోయి పాము కాట్లు, తేలు కాట్లు, కరెంటు షాకులతో ప్రాణాలు కోల్పోయిండ్రు. ఆఖరుకు నక్సలైట్లు అనుకుని పోలీసులు కూడా కాల్చి చంపిరి. ఆ దుర్మార్గపు పాలన మళ్ల మనకు అవసరమా? రైతు ప్రభుత్వం కావాల్నా? రాబందు కాంగ్రెస్ కావాల్నా? ఒక్కసారి మనసు తోటి, గుండె లోతుల్లోంచి ఆలోచించుండ్రి. రైతు కష్టం తెలిసిన రైతుబిడ్డ ముఖ్యమంత్రిగా తొమ్మిదిన్నరేళ్లలో చేసిన మంచిని చూసి, మూడోసారి అధికారం అప్పగిస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుంది..'అని రాష్ట్ర మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి, కాచాపూర్ గ్రామాలతో పాటు బీబీపేట మండల కేంద్రంలో, హైదరాబాద్‌లోని నాంపల్లిలో జరిగిన రోడ్ షోల్లో ఆయన ప్రసంగించారు.

కాంగ్రెస్ గెలిస్తే అంధకారమే

'రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం హ్యాట్రిక్ సాధించడం తథ్యం. ఈ ఎన్నికల్లో వంద సీట్లతో అధికారంలోకి రాబోతున్నాం. కాంగ్రెస్ వాళ్లకు 11 సార్లు అవకాశం ఇచ్చినం గదా. మళ్లీ పొరపాటున కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే అంధకారమే. ఎద్దు, ఎవుసం తెలియని సన్నాసుల చేతుల్లో పడితే రాష్ట్రం ఆగమవుతుంది. రైతుబంధు వద్దని, మూడు గంటల కరెంటు చాలని వాళ్లు అంటున్నారు. రూ.50 లక్షలతో దొరికినోడు నీతి మాటలు చెబితే విందామా? కొత్తగా భట్టి విక్రమార్క పట్వారీ వ్యవస్థను తీసుకువస్తామని అంటున్నారు. దీనిపై అప్రమత్తంగా ఉండాలి. తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌కు ఈ ప్రాంతం మీద ప్రేమ ఉంటది గని, రాహుల్ గాంధీకో, మోదీకో ఉంటదా? గడచిన తొమ్మిదన్నరేళ్ళలో కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేడు ఇంటింటికీ అందుతున్నాయి. అభివృద్ధి, సంక్షేమంతో పాటు ఎలాంటి గొడవలు, కర్ఫ్యూలు లేకుండా ప్రశాంతంగా సీఎం ప్రభుత్వాన్ని నడిపారు. డిసెంబర్ 3వ తేదీ తర్వాత కొత్త సంక్షేమ పథకాలు అమలవుతాయి. రైతుబంధు రూ.10 వేల నుంచి రూ.16 వేలకు పెరుగుతుంది. బీడీ కార్మికులందరికీ రూ.5 వేల పింఛన్ ఇస్తాం. అన్నపూర్ణ పథకం ద్వారా సన్న బియ్యం, రూ.4 వందలకే గ్యాస్ సిలిండర్ అందిస్తాం. అలాగే 18 ఏండ్లు నిండిన మహిళలందరికీ రూ.3 వేలు ఇస్తాం. 'అని కేటీఆర్ హామీ ఇచ్చారు.

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మైనార్టీలపై చిన్నచూపు

'అధికారంలోకి వచ్చాక జన్‌ధన్ ఖాతాను తెరిస్తే ధనాధన్ రూ.15 లక్షల చొప్పున నగదు వేస్తామని ఇచ్చిన హామీని మోదీ విస్మరించారు. రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని మాటిచ్చి మరిచిపోయారు. బీజేపీ అధికారంలో ఉన్న ప్రతి రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలపై చిన్నచూపును ప్రదర్శిస్తున్నారు. కానీ తెలంగాణలో కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు సమతూకాన్ని ప్రదర్శిస్తూ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు. రాష్ట్రంలో మైనార్టీలకు తొమ్మిదేళ్ళ కాలంలో రూ.12,780 కోట్ల బడ్జెట్‌ను కేటాయించిన ఘనత కేసీఆర్‌దే. ప్రస్తుతం హైదరాబాద్‌కు మించిన నగరం దేశంలో మరెక్కడా లేదు. రజనీకాంత్, సన్నీ డియోల్ లాంటి బయటి వారికి హైదరాబాద్ గొప్పదనమేమిటో తెలుస్తుంటే, ఇక్కడే ఉండే హైదరాబాద్ గజినీలకు మాత్రం అర్థం కావడం లేదు..' అని కేటీఆర్ ధ్వజమెత్తారు. మూడోసారి బీఆర్ఎస్‌ను గెలిపిస్తే హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఆయా సభల్లో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఎంపీ బీబీ పాటిల్, నాంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి ఆనంద్‌కుమార్ గౌడ్, దాసోజు శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ చూస్తా

చిలకలగూడ: 'నాకు క్రికెట్ అంటే చాలా ఇష్టం. ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నా ఆదివారం జరిగే క్రికెట్ వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌ను చూసేందుకు ప్రయత్నిస్తా. సెమీ ఫైనల్‌లో విరాట్ కోహ్లీ సెంచరీ చేశాడు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ కూడా సెంచరీ సీట్లు సాధించడం ఖాయం. సెమీ ఫైనల్‌లో బౌలర్ షమీ ప్రత్యర్థులను ఓడించినట్లు, సీఎం కేసీఆర్ కూడా ప్రత్యర్థులను ఓడించి హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయం..'అని శనివారం రాత్రి హైదరాబాద్ మైలార్‌గడ్డ వద్ద రోడ్‌షోలో కేటీఆర్ దీమా వ్యక్తం చేశారు.

క్లుప్తంగా...

చీఫ్ సెక్రటరీని తొలగించండి

ఢిల్లీ ఎల్జీని కోరిన సీఎం కేజ్రీవాల్

న్యూఢిల్లీ: ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నరేశ్ కుమార్‌ను బాధ్యతల నుంచి తప్పించాలని ఢిల్లీ లెఫ్టినెంట్ జనరల్(ఎల్జీ)ని సీఎం కేజ్రీవాల్ డిమాండ్ చేశారు. నరేశ్ కుమార్ తన కుమారుడికి చెందిన సాఫ్ట్‌వేర్ కంపెనీకి, ఐఎల్‌బీ అనే సంస్థతో ఎంవోయూ కుదిరేందుకు అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు విజిలెన్స్ మంత్రి అతీషి ఆరోపించారు. ఈ మేరకు నివేదికను ఇటీవల సీఎం కేజ్రీవాల్‌కు అందజేశారు. ఆ నివేదికను కేజ్రీవాల్ శనివారం లెఫ్టినెంట్ జనరల్ వీకే శుక్లాకు పంపారు. అతీషి సిఫారసుల మేరకు ప్రధాన కార్యదర్శి నరేశ్ కుమార్‌ను విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ ఆరోపణలను చీఫ్ సెక్రటరీ నరేశ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. తనకుమారుడికి ఎటువంటి కంపెనీతోను, ఎలాంటి సంబంధంలేదని స్పష్టం చేశారు. ఐఎల్‌బీఎస్ సంస్థ కూడా అతీషి చేసిన ఆరోపణలు నిరాధారాలంటూ ఖండించింది.

కాస్త మెరుగైన ఢిల్లీ వాయు నాణ్యత

కొన్ని ఆంక్షలను సడలించిన కేంద్రం

న్యూఢిల్లీ: ఢిల్లీలో వాయు నాణ్యత కాస్తంత మెరుగవడంతో కేంద్రం కీలక చర్యలు తీసుకుంది. వాయు కాలుష్యం అత్యంత తీవ్రం (సివియర్) నుంచి అతి తీవ్రం (వెరీ పూర్)కు చేరుకుందని వివరించింది. దేశ రాజధాని, చుట్టుపక్కల ప్రాంతాల్లో నిర్మాణ సంబంధ పనులపై నిషేధాన్ని తొలగించింది. కాలుష్యాన్ని వెదజల్లే ట్రక్కుల ప్రవేశానికి అనుమతించింది. గాలి దిశ మారడం, గాలి వేగం పెరగడంతో కాలుష్య తీవ్రత తగ్గినట్లు వివరించింది. ప్రస్తుతం చివరిదైన నాలుగో దశకు సంబంధించి ఎయిర్ పొల్యూషన్ కంట్రోల్ ప్లాన్, గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్(జీఆర్‌ఏపీ)ని అనుసరించి ఢిల్లీలో ఆంక్షలు అమలవుతున్నాయని తెలిపింది. నగరంలోని 24 గంటల సగటు వాయు నాణ్యత సూచీ(ఏక్యూఐ) శుక్రవారం 405 కాగా శనివారానికి అది 319కి తగ్గిపోయిందని పేర్కొంది.

నేరగాళ్ల చేతుల్లోకి కృత్రిమ మేధ

ఆందోళన వ్యక్తం చేసిన రాష్ట్రపతి ముర్ము

న్యూఢిల్లీ: నేరగాళ్లు కృత్రిమ మేధను ఉపయోగించుకుని డీప్‌ఫేక్ వీడియోలు, చిత్రాలను సృష్టిస్తుండటంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి వాటిని దీటుగా ఎదుర్కొనేందుకు సాంకేతికపరమైన నైపుణ్యాన్ని పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలన్నారు. శనివారం రాష్ట్రపతి భవన్‌లో తనను కలుసుకున్న ఐపీఎస్-2022 బ్యాచ్ అధికారులనుద్దేశించి ఆమె మాట్లాడారు. సైబర్ నేరాలు, నేరాలు, డ్రగ్స్ మాఫియా, వామపక్ష తీవ్రవాదం, ఉగ్రవాదం వంటి పలు సవాళ్లను పోలీసు బలగాలు ఎదుర్కొంటున్నాయని చెప్పారు. 'నూతన సాంకేతిక, సోషల్ మీడియా ప్రభావంతో పరిస్థితుల్లో వేగంగా మార్పులు సంభవిస్తున్నాయి. నేరగాళ్లు కృత్రిమ మేధను ఉపయోగించుకున్నారు. దీంతో, డీప్-ఫేక్ వంటి సమస్యలు నేడు మన ముందున్నాయి'అని ముర్ము చెప్పారు. నేరగాళ్లపై పైచేయి సాధించాలంటే పోలీసు అధికారులు సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు.

ఆస్పత్రి లాబీలో కాల్పులు.. ఇద్దరు మృతి

న్యూహాంప్‌షైర్: అమెరికాలోని న్యూహాంప్‌షైర్ రాష్ట్ర రాజధాని కాంకార్డ్‌లోని సైకియాట్రిక్ ఆసుపత్రిలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి జరిపిన కాల్పుల్లో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. పోలీసు బలగాల కాల్పుల్లో నిందితుడు హతమయ్యాడు. కాల్పుల ఘటన ఆసుపత్రి లాబీ వరకే పరిమితం అయిందని, రోగులందరూ సురక్షితంగా ఉన్నారని పోలీసులు తెలిపారు. కాల్పుల సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలికి చేరుకున్నామన్నారు. తమ ట్రూపర్ జరిపిన కాల్పుల్లో అనుమానితుడు చనిపోయాడన్నారు. ఘటనకు దారి తీసిన కారణాలపై దర్యాప్తు జరుపుతున్నామన్నారు. సుమారు 185 పడకలున్న న్యూహాంప్‌షైర్ సైకియాట్రిక్ ఆసుపత్రి రాష్ట్రంలోనే ఏకైక ఆస్పత్రి.

ఓపెన్ ఏఐ సహ వ్యవస్థాపకుడికి ఉద్వాసన

శాన్ ఫ్రాన్సిస్కో: చాట్ జీపీటీకి రూపకల్పన చేసిన ఓపెన్ ఏఐ కంపెనీ సహవ్యవస్థాపకుడు, సీఈవో శామ్ ఆల్ట్‌మన్‌కు ఆ సంస్థ ఉద్వాసన పలికింది. కంపెనీ బోర్డుకు విశ్వాసం కలిగేలా ఆయన వ్యవహరించడం లేదని ఓపెన్ ఏఐ ఒక ప్రకటనలో తెలిపింది. ఓపెన్ ఏఐకి సారథిగా ఆయన సామర్థ్యంపై కంపెనీ బోర్డుకు విశ్వాసం పోయిందని పేర్కొంది. ఆయన స్థానంలో ఓపెన్ ఏఐ చీఫ్ టెక్నాలజీ అధికారిణి మిరా మురాటికి తాత్కాలిక సీఈవో బాధ్యతలను అప్పగిస్తున్నట్లు తెలిపింది. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని ప్రకటించింది.

చెట్టును ఢీకొట్టిన ఎస్‌యూవీ.. ఆరుగురు మృతి

గిరిధ్(జార్ఖండ్): జార్ఖండ్ రాష్ట్రం గిరిధ్ జిల్లాలో ఓ ఎస్‌యూవీ చెట్టును ఢీకొట్టడంతో ఆరుగురు చనిపోగా మరో ముగ్గురు గాయపడ్డారు. ముఫస్సిల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బఘ్మారా సమీపంలో శనివారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో చోటుచేసుకుంది. వీరంతా పెళ్లికి వెళ్లి తిరిగొస్తుండగా ప్రమాదం చోటుచేసుకుందని పోలీసులు తెలిపారు.

స్కూళ్లపై బాంబుల వర్షం



ఇజ్రాయెల్ దాడుల్లో గాజాలో నేలమట్టమైన జబాలియా శరణార్థి శిబిరంలోని భవనాలు.. శిథిలాల కింద బాధితుల కోసం అన్వేషణ

ఇజ్రాయెల్ దాడులు, వందల్లో మృతులు

- ఒకే కుటుంబంలో 32 మంది బలి
- నివాస భవనంపై దాడిలో 26 మంది
- ఖాళీ అవుతున్న అల్ షిఫా ఆస్పత్రి
- దక్షిణ గాజాపైనా ముమ్మర దాడులు
- అక్కణ్నుంచి పశ్చిమానికి వలసలు!
- నెట్, ఫోన్ సేవల పునరుద్ధరణ

ఖాన్ యూనిస్ (గాజా): గాజాలో యుద్ధ తీవ్రత ఏ మాత్రమూ తగ్గుముఖం పట్టడం లేదు. ఇటు వసతుల లేమి, అటు ఇజ్రాయెల్ బాంబింగ్‌తో అక్కడి పాలస్తీనియన్ల పరిస్థితి దుర్భరంగా మారుతోంది. కొద్ది రోజులుగా ఆస్పత్రులను దిగ్బంధిస్తున్న ఇజ్రాయెల్ సైన్యం శనివారం స్కూళ్లపై విరుచుకుపడింది. పాలస్తీనా శరణార్థుల కోసం ఐరాస సంస్థ (యూఎన్‌ఆర్‌డబ్ల్యూఏ) నడుపుతున్న అల్ ఫలా స్కూల్‌పై జరిగిన దాడుల్లో 130 మందికి పైగా మరణించారు. గంటల వ్యవధిలోనే జబాలియా శరణార్థి శిబిరంలో వేలాది మంది తలదాచుకుంటున్న అల్ ఫకూరా స్కూల్‌పై యుద్ధ విమానాలు బాంబుల వర్షం కురిపించడంతో 100 మందికి పైగా మరణించినట్టు సమాచారం. అనంతరం బెయిట్ లాహియాలోని తల్ అల్ జాతర్ స్కూలు భవనం కూడా బాంబు దాడులతో దద్దరిల్లిపోయింది. మూడు ఘటనల్లో వందలాది మంది పౌరులు దుర్మరణం పాలైనట్టు చెబుతున్నారు. ఉత్తర గాజాలో ఓ భవనంపై జరిగిన దాడులకు ఒకే కుటుంబానికి చెందిన 32 మంది బలైనట్టు గాజా ఆరోగ్య శాఖ తెలిపింది. వీరిలో 19 మంది చిన్నారులున్నారని పేర్కొంది. దక్షిణ గాజాలో పెద్ద నగరమైన ఖాన్ యూనిస్ శివార్లలో నివాస భవనంపై జరిగిన దాడిలో కనీసం 26 మంది పౌరులు మరణించగా పదుల సంఖ్యలో గాయపడ్డారు. నగరంలో పశ్చిమ వైపున జరిగిన మరో దాడిలో కనీసం 15 దాకా మరణించారు. మరోవైపు బాంబు, క్షిపణి దాడుల్లో పాలస్తీనా లెజిస్లేటివ్ కౌన్సిల్ భవనం కూడా పాక్షికంగా నేలమట్టమైనట్టు చెబుతున్నారు. ఇజ్రాయెల్ దాడులకు బలైన పాలస్తీనియన్ల సంఖ్య 12 వేలు దాటినట్టు హమాస్ ఆరోగ్య శాఖ తాజాగా వెల్లడించింది. ఇప్పటిదాకా 104 మంది ఐరాస సంస్థల సిబ్బంది కూడా యుద్ధానికి బలవడం తెలిసిందే.

ఇంధన సరఫరా

తాజాగా గాజాలోని అతి పెద్ద ఆస్పత్రి అల్ షిఫాను ఖాళీ చేయిస్తోంది. దాంతో రోగులు, సిబ్బంది, శరణార్థులు వందలాదిగా ఆస్పత్రిని వీడుతున్నారు. ఏ మాత్రమూ కదల్లేని పరిస్థితిలో ఉన్న 120 మందికి పైగా రోగులు, వారిని కనిపెట్టుకునేందుకు ఆరుగురు వైద్యులు, కొంతమంది సిబ్బంది మాత్రమే ప్రస్తుతం ఆస్పత్రిలో మిగిలినట్టు సమాచారం. తిండికి, నీటికి కూడా దిక్కు లేక గాజావాసుల ఆక్రందనలు మిన్నంటుతున్నాయి. ఎక్కడ చూసినా ఆహారం కోసం ఘర్షణలు పరిపాటిగా మారాయి. వారిలో డీహైడ్రేషన్, ఆహార లేమి సంబంధిత సమస్యలు నానాటికీ పెరిగిపోతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వెలిబుచ్చింది. గాజాకు నిత్యావసరాలతో పాటు ఇతర అవ్యవసర సరఫరాలన్నీ నెల రోజులుగా పూర్తిగా నిలిచిపోవడం తెలిసిందే. చలి తీవ్రత పరిస్థితిని మరింత విషమంగా మారుస్తోంది. కాకపోతే గాజాలో రెండు వారాలకు పైగా నిలిచిపోయిన ఇంటర్నెట్, ఫోన్ సేవలు శనివారం తిరిగి మొదలయ్యాయి. దాంతో అక్కడి పాలస్తీనియన్లకు అత్యవసర సేవలను పునరుద్ధరించేందుకు ఐరాస సంస్థలు సమాయత్తమవుతున్నాయి. గాజాకు తాజాగా భారీ పరిమాణంలో ఇంధన నిల్వలు కూడా అందినట్టు అవి వెల్లడించాయి.

నోవా ఫెస్ట్ మృతులు 364 మంది

ప్రస్తుత యుద్ధానికి కారణమైన అక్టోబర్ 7 నాటి హమాస్ మెరుపు దాడిలో ఇజ్రాయెల్‌లో 1,200 మంది దాకా దుర్మరణం పాలవడం తెలిసిందే. ఆ సందర్భంగా దేశ దక్షిణ సరిహద్దు ప్రాంతంలో జరుగుతున్న నోవా మ్యూజిక్ ఫెస్టివల్‌ను హమాస్ మూకలు దిగ్బంధించి విచక్షణారహితంగా కాల్పులకు దిగాయి. ఆ మారణకాండకు 270 మంది బలైనట్టు ఇజ్రాయెల్ అప్పట్లో ప్రకటించింది. కానీ అందులో ఏకంగా 364 మంది మరణించారని ఆ దేశ మీడియా తాజాగా వెల్లడించింది. ఫెస్ట్‌లో పాల్గొన్న ఇజ్రాయెలీల్లో 40 మందికి పైగా మిలిటెంట్లకు బందీలుగా చిక్కినట్టు పేర్కొంది.

పులి మీద పుట్రలా...

ఉత్తర గాజాను ఇప్పటికే దాదాపుగా ఖాళీ చేయించిన ఇజ్రాయెల్ ఇప్పుడిక దక్షిణాదిపై దృష్టి పెట్టింది. దక్షిణ గాజాను కూడా తక్షణం ఖాళీ చేసి పశ్చిమానికి వెళ్లాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. అక్కడ దాడులను ఉధృతం చేస్తోంది. దాంతో దక్షిణ గాజాలోని లక్షలాది మంది పాలస్తీనియన్ల పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడింది. ఇజ్రాయెల్ ఆదేశాల నేపథ్యంలో 10 లక్షలకు పైగా ఉత్తర గాజా వాసులు సర్వం కోల్పోయి చచ్చీ చెడీ దక్షిణానికి వెళ్లడం తెలిసిందే. దాంతో ఆ ప్రాంతమంతా ఒకవిధంగా అతి పెద్ద శరణార్థి శిబిరంగా మారి నానా సమస్యలకు నిలయమై విలవిల్లాడుతోంది. ఇప్పుడు మళ్లీ పశ్చిమానికి వలస వెళ్లాలన్న ఆదేశాలు వారి పాలిట పులిమీద పుట్రలా మారుతున్నాయి.

రాష్ట్ర చరిత్రలోనే అత్యధికం

మధ్యప్రదేశ్‌లో ఏకంగా 76.22 శాతం పోలింగ్

భోపాల్: మధ్యప్రదేశ్ శాసనసభకు ఈసారి జరిగిన ఎన్నికల్లో రికార్డుస్థాయిలో పోలింగ్ నమోదైంది. శుక్రవారం మొత్తం 230 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరగ్గా 76.22 శాతం ఓటింగ్ నమోదైంది. 1956లో మధ్యప్రదేశ్ రాష్ట్రం ఏర్పడ్డనాటి నుంచి చూస్తే ఈ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఇంతటి భారీ స్థాయిలో పోలింగ్ జరగడం ఇదే తొలిసారికావడం విశేషం. ఇంతకాలం 2018 అసెంబ్లీ ఎన్నికల్లో నమోదైన 75.63 శాతమే అధికంగా ఉండేది. శుక్రవారం నాటి పోలింగ్ ఆనాటి రికార్డును తుడిచేసింది. మిగతా జిల్లాలతో పోలిస్తే సివానీ జిల్లాలో అత్యధికంగా 85.68 శాతం పోలింగ్ నమోదైంది. గిరిజనులు ఎక్కువగా ఉండే అలీరాజ్‌పూర్ జిల్లాలో అత్యల్పంగా 60.10 శాతం ఓటింగ్ నమోదైంది. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రలతో సరిహద్దు పంచుకుంటున్న నక్సల్స్ ప్రభావిత బాలాఘాట్ జిల్లాలో 85.23 శాతం పోలింగ్ నమోదైంది.

ఛత్తీస్‌గఢ్‌లో 76.31 శాతం

ఈ నెల ఏడున, 17న రెండు విడతల్లో జరిగిన ఛత్తీస్‌గఢ్ ఎన్నికల్లో 76.31 శాతం పోలింగ్ నమోదైందని శనివారం ఎన్నికల ఉన్నతాధికారి వెల్లడించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో నమోదైన 76.88 శాతం కంటే ఈసారి కాస్తంత తక్కువ పోలింగ్ నమోదైంది. కురుద్ నియోజకవర్గంలో ఏకంగా 90.17 శాతం పోలింగ్ నమోదైంది. బీజాపూర్ నియోజకవర్గంలో అత్యల్పంగా 48.37 శాతం పోలింగ్ నమోదైంది.

కొండ పైనుంచి టన్నెల్‌లోకి రంధ్రం

- నేటి మధ్యాహ్నానికి సిద్ధమవుతుందని అంచనా
- అమెరికన్ ఆగర్ యంత్రం డ్రిల్లింగ్ మళ్లీ మొదలు

ఉత్తరకాశీ: ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో సిల్క్యారా సొరంగం కూలి అప్పుడే ఏడు రోజులైంది. లోపల చిక్కుకున్న 40 మంది కార్మికుల భద్రతపై ఆందోళనలు తీవ్రమవుతుండగా, అధికారులు మరో ప్రత్యామ్నాయాన్ని ముందుకు తెచ్చారు. శుక్రవారం నిలిపివేసిన అమెరికన్ ఆగర్ యంత్రం డ్రిల్లింగ్ పనులను మళ్లీ ప్రారంభించారు. బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్(బీఆర్‌వో) రూపొందించిన తాజా ప్రణాళిక ప్రకారం..సొరంగం నిర్మాణ పనులు సాగుతున్న కొండ పైనుంచి సొరంగంలోకి సమాంతరంగా రంధ్రం చేయాల్సి ఉంది. కొండ పైనుంచి 1,000 నుంచి 11,00 మీటర్ల పొడవైన రంధ్రం చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే పనులు ప్రారంభించాం. రేపు మధ్యాహ్నం కల్లా ఇది సిద్ధమవుతుంది'అని బీఆర్‌వోకు చెందిన మేజర్ నమన్ నరులా చెప్పారు. 'ముందుగా 4-6 అంగుళాల రంధ్రాన్ని తొలిచి లోపల చిక్కుబడిపోయిన వారికి అత్యవసరాలను అందిస్తాం. పరిస్థితులు అనుకూలిస్తే మూడడుగుల వెడల్పుండే రంధ్రాన్ని 900 మీటర్ల పొడవున తొలుస్తాం. దీని గుండా లోపలున్న వారు కూడా బయటకు చేరుకోవచ్చు'అని బోర్డర్ రోడ్స్ డీజీ ఆర్‌ఎస్ రావు చెప్పారు. ప్రధానమంత్రి కార్యాలయం అధికారుల బృందం కూడా ఘటనాస్థలానికి చేరుకుంది. కార్మికులను కాపాడేందుకు నిపుణులు వివిధ రకాలైన అయిదు ప్రణాళికలను సిద్ధం చేసినట్లు ప్రధాని మాజీ సలహాదారు, ప్రస్తుతం ఉత్తరాఖండ్ ప్రభుత్వ ఓఎస్‌డీ భాస్కర్ ఖుల్బే చెప్పారు. ఇలా ఉండగా, శిథిలాల నుంచి డ్రిల్లింగ్‌ను మరింత సమర్థంగా కొనసాగించేందుకు శనివారం ఇండోర్ నుంచి ఒక యంత్రాన్ని తీసుకువచ్చారు. దీనిని కూడా బిగించి, డ్రిల్లింగ్ కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.


డ్రిల్లింగ్ పనులు మళ్లీ మొదలు: శుక్రవారం మధ్యాహ్నం 2.45 గంటల సమయంలో అయిదో పైపును లోపలికి పంపేందుకు డ్రిల్లింగ్ పనులు సాగుతుండగా సొరంగంలో ఒక్కసారిగా పెళ్లుమనే శబ్దం వినిపించింది. దీంతో, వెంటనే పనులను నిలిపివేశామని అధికారులు తెలిపారు. ఈ శబ్దం సహాయక చర్యల్లో నిమగ్నమైన సిబ్బందిలో వణుకు పుట్టించింది. డ్రిల్లింగ్‌ను కొనసాగిస్తే టన్నెల్ మరింతగా కూలే ప్రమాదముందని నిపుణుడొకరు చెప్పారు. మొత్తం 60 మీటర్లకు గాను 24 మీటర్లలో శిథిలాల గుండా డ్రిల్లింగ్ పూర్తయిందన్నారు. ఇలా ఉండగా, సొరంగంలో చిక్కుకుపోయిన కార్మికుల సంఖ్య 41గా తేలినట్లు అధికారులు వివరించారు. బిహార్‌లోని ముజఫర్‌పూర్ జిల్లాకు చెందిన దీపక్ కుమార్ కూడా లోపలే ఉండిపోయారని అన్నారు.

పేలిపోయిన స్టార్‌షిప్ రాకెట్

టెక్సాస్: స్పేస్ ఎక్స్ సంస్థ ప్రయోగించిన స్టార్‌షిప్ రాకెట్ ప్రయోగం విఫలమైంది. ప్రయోగించిన కొద్దిసేపటికే అంతరిక్షంలో పేలిపోయింది. అమెరికాకు చెందిన అపరకుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్ ఎక్స్ శనివారం టెక్సాస్ నుంచి ఈ ప్రయోగం చేపట్టింది. ఎనిమిది నిమిషాల పాటు ప్రయాణించిన అనంతరం రాకెట్ పైభాగం బూస్టర్ నుంచి విజయవంతంగా వేరుపడింది. అనంతరం భూమితో సంబంధాలు తెగిపోయాయి. ప్రత్యక్ష ప్రసారం నిలిచిపోయింది. కొద్దిక్షణాల్లోనే అది పేలిపోయింది. ఇంధనంతో కలిపి ఈ భారీ స్టార్ షిప్ మొత్తం బరువు 5 వేల టన్నులు కాగా వ్యాసం 9 మీటర్లు, ఎత్తు 121 మీటర్లు. ఇదే సంస్థ ఏప్రిల్‌లో మొదటి ప్రయోగం చేపట్టింది. నాలుగు నిమిషాల పాటు ప్రయాణించిన అనంతరం రాకెట్ పేలిపోయింది.

అల్లర్లు, అవినీతిలో రాజస్తాన్ టాప్

కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ విమర్శ



జైపూర్: నేరాలు, అవినీతి, అల్లర్లలో రాజస్తాన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలోనే అగ్రస్థానంలోకి తీసుకెళ్లిందని ప్రధాని మోదీ ఎద్దేవాచేశారు. శనివారం రాజస్తాన్‌లోని భరత్‌పూర్, నాగౌర్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో మోదీ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి గెహ్లోత్‌పై విమర్శలు ఎక్కుపెట్టారు. ' ఓవైపు విశ్వవిజేతగా భారత్ ప్రభవిస్తోంది. మరోవైపు రాజస్తాన్‌లో ఏం జరుగుతోందో మీకందరికీ తెల్సిందే. అల్లర్లు, నేరాల నమోదులో రాజస్తాన్ అగ్రపథంలో దూసుకుపోతోంది. బుజ్జగింపు రాజకీయాల కారణంగా సంఘ విద్రోహ శక్తులు స్వైరవిహారం చేస్తున్నాయి. అందుకే ఈసారి మీకు ఓట్లు వేయబోము అని మెజీషియన్‌కు ఓటర్లు చెప్పేశారు. ఈసారి ఎన్నికల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ అదృశ్యమవుతుంది. డిసెంబర్ మూడున కాంగ్రెస్ మాయమవడం ఖాయం'' అని గెహ్లోత్‌నుద్దేశిస్తూ మోదీ విమర్శించారు. చిన్నతనంలో తండ్రికి సాయపడుతూ గెహ్లోత్ మెజీషియన్‌గా దేశపర్యటన చేసిన సంగతి తెల్సిందే. ఈనెల 25వ తేదీన రాష్ట్రంలో పోలింగ్ జరగనుంది. డిసెంబర్ మూడో తేదీన ఫలితాలు ప్రకటిస్తారు.

వారెక్కడుంటే నేరాలు అక్కడ

' ఎక్కడ కాంగ్రెస్ ప్రభుత్వాలు కొలువుతీరాయో అక్కడ నేరగాళ్లు, ఉగ్రవాదులు, అల్లర్లు పెరిగిపోతున్నాయి. కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలకు పెట్టిందిపేరు. ప్రజల జీవితాలను పణంగా పెట్టేందుకు ఎంతగా దిగజారేందుకైనా కాంగ్రెస్ సిద్ధం. అవినీతి పరాకాష్టకు చేరింది. ఈ ఐదేళ్ల కాంగ్రెస్ హయాంలో మహిళలు, దళితులపై నేరాలు ఎక్కువయ్యాయి. హోలీ, శ్రీ రామనవమి, హనుమాన్ జయంతి.. ఏ పర్వదినమైనా సరే రాష్ట్ర ప్రజలు ప్రశాంతంగా పండుగ జరుపుకున్నదే లేదు. ఎప్పుడూ అల్లరిమూకల దాడులు, ఘర్షణలు, వివాదాలు, కర్ఫ్యూ.. ఇవే రాజస్తాన్‌లో దర్శనమిచ్చాయి. మహిళలు అబద్ధపు రేప్ కేసులు పెడుతున్నారని స్వయంగా సీఎం వ్యాఖ్యానించారు. ఇలాంటి వ్యక్తి మహిళలను రక్షిస్తారా?. ఈయనకు ఒక్క నిమిషమైనా సీఎం కుర్చీలో కూర్చొనే హక్కు ఉందా?'' అని మోదీ మండిపడ్డారు. 'మగాళ్లు ఉన్న రాష్ట్రం కాబట్టే రాజస్తాన్‌లో రేప్‌లు ఎక్కువ అంటూ మంత్రి శాంతికుమార్ ధరివాల్ మాట్లాడతారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసే నేతలు ఉన్నందుకు కాంగ్రెస్ పార్టీ సిగ్గుపడాలి. అసెంబ్లీలో ఇంత దారుణంగా మాట్లాడినా ఈ మంత్రిపై ఎలాంటి శిక్షలు లేవు. ఎందుకంటే సీఎం రహస్యాలు ఈయనకు తెలుసు మరి. పైగా ఈయనకు రివార్డ్‌గా టికెట్ దక్కింది'' అంటూ మోదీ వ్యాఖ్యానించారు.

దళితుడు ఉన్నతాధికారి కావడం ఇష్టం లేదు

'' దళితులపై కాంగ్రెస్ వివక్ష చూపుతోంది. డీగ్ జిల్లాకు చెందిన హీరాలాల్ సమరియా ప్రధాన సమాచార కమిషనర్(సీఐసీ)గా బాధ్యతలు చేపట్టారు. ఆ పదవి స్వీకరించిన తొలి దళితుడు ఆయన. ఈయన ఎంపిక సమావేశాన్ని కాంగ్రెస్ బాయ్‌కాట్ చేసింది. దళిత అధికారి అంతటి ఉన్నతస్థాయికి చేరుకోవడం కాంగ్రెస్‌కు ఇష్టంలేదు. రాష్ట్రంలో నిత్యావసర సరకులు, ఇంధన ధరల పెరుగుదలకు గెహ్లోత్ సర్కారే కారణం. పొరుగు ఉన్న రాష్ట్రాల్లో కంటే రాజస్తాన్‌లో లీటర్ పెట్రోల్ రూ.12 ఎక్కువ ధర. మేం అధికారంలోకి రాగానే ధరలను సమీక్షించి, సవరిస్తాం'' అని మోదీ హామీ ఇచ్చారు.



మీడియాతో మాట్లాడుతున్న ఖర్గే, గెహ్లోత్

దళిత అధికారిని కొట్టిన వ్యక్తికి టికెట్టా?

సిగ్గు చేటంటూ బీజేపీపై ఖర్గే, గెహ్లోత్ ధ్వజం

జైపూర్/జోథ్‌పూర్: దళితుల కోసం పనిచేస్తున్నామని చెప్పుకుంటున్న ప్రధాని మోదీ, దళిత ఇంజినీరింగ్ అధికారిపై దాడికి పాల్పడిన వ్యక్తికి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశమెలా ఇస్తారని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు. మలింగకు టిక్కెట్ ఇవ్వడం ద్వారా రాజస్తాన్ రాజకీయ చరిత్రలో బీజేపీ చీకటి అధ్యాయం లిఖించినట్లయిందని సీఎం అశోక్ గెహ్లోత్ విమర్శించారు. బారి అసెంబ్లీ నియోజకవర్గం సిట్టింగ్ ఎమ్మెల్యే, కాంగ్రెస్‌కు చెందిన గిరిరాజ్ సింగ్ మలింగ విద్యుత్ శాఖ ఇంజినీరింగ్ అధికారిపై దాడికి పాల్పడినట్లు ఆరోపణలొచ్చాయి. దీంతో పార్టీ ఆయనకు టిక్కెట్ నిరాకరించింది. ఆ తర్వాత మలింగ బీజేపీలో చేరడం, ఆ పార్టీ తరఫున ఎన్నికల బరిలోకి దిగడం జరిగిపోయాయి. కాంగ్రెస్ చీఫ్ ఖర్గే, సీఎం గెహ్లోత్ శనివారం జైపూర్‌లోని ఎస్ఎంఎస్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న బాధిత అధికారి హర్షాధిపతి వాల్మీకిని పరామర్శించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. 'మలింగ చేసిన పనిని చూసి అతడిని మేం దూరంగా పెట్టాం. అతడికి టిక్కెట్టివ్వకుంటే ఏమవుతుంది? ఏ పార్టీ కూడా అలాంటి వారికి చోటివ్వరాదు. మరోవైపు, పేదల కోసం ఎంతో చేశామని బీజేపీ చెప్పుకుంటోంది. తనది పేదల పక్షమని ప్రధాని మోదీ స్వయంగా అంటున్నారు. వాస్తవం మాత్రం వేరుగా ఉంది. ఇతరులపై దాడులకు పాల్పడే వారికి మోదీ, అమిత్ షా అవకాశమిస్తున్నారు. మలింగకు బీజేపీ టిక్కెటివ్వడం సిగ్గుచేటు. దీనిని ఖండిస్తున్నాను'అని పేర్కొన్నారు. అనంతరం గెహ్లోత్ మాట్లాడుతూ..'దళిత అధికారిపై దాడిని బీజేపీ ఖండించింది. కానీ, అందుకు కారకుడైన వ్యక్తిని అక్కున చేర్చుకుని, టిక్కెట్టిచ్చింది. అధికారం కోసం బీజేపీ ఎంతకైనా దిగజారుతుందని ఈ ఘటన రుజువు చేసింది. బీజేపీ వైఖరేంటో అర్థమవుతుంది. అది దళిత వ్యతిరేకి. దీనితో రాజస్తాన్ రాజకీయ చరిత్రలో బీజేపీ చీకటి అధ్యాయం లిఖించింది'అని పేర్కొన్నారు. అంతకు సుమారు రెండు గంటలకు ముందు ప్రధాని మోదీ భరత్‌పూర్‌లో జరిగిన ర్యాలీలో రాజస్తాన్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహిళలు, దళితులపై దాడులు పెరిగిపోయాయంటూ చేసిన ఆరోపణలపై వారు పైవిధంగా స్పందించారు. గత ఏడాది మార్చిలో ధోల్‌పూర్ విద్యుత్ శాఖ కార్యాలయంలో ఎమ్మెల్యే మలింగ, అతడి మద్దతుదారులు చేసిన దాడిలో వాల్మీకి, మరో అధికారి తీవ్రంగా గాయపడ్డారు. అప్పటి నుంచి వాల్మీకి ఆస్పత్రిలోనే చికిత్స పొందుతున్నారు. ఘటన అనంతరం ఎమ్మెల్యే మలింగ పోలీసులకు లొంగిపోయారు. ప్రస్తుతం ఆయన బెయిల్‌పై బయటకు వచ్చారు.

స్క్రీన్‌కు అతుక్కుంటే ప్రమాదమే!

- 12 ఏళ్ల చిన్నారుల మెదడు భౌతిక, పనితీరుపై దుష్ప్రభావాలు
- హాంకాంగ్, చైనా, ఆస్ట్రేలియా శాస్త్రవేత్తల అధ్యయనంలో వెల్లడి

న్యూఢిల్లీ: పన్నెండేళ్లలోపు చిన్నారులు ఎక్కువ సేపు స్క్రీన్‌లకు అతుక్కుపోతే మెదడు పనితీరులో మార్పులు చోటుచేసుకుంటున్నాయని శాస్త్రవేత్తల తాజా అధ్యయనం హెచ్చరిస్తోంది. గత 23 సంవత్సరాలపాటు 30,000 మంది చిన్నారుల మెదడు ఇమేజ్‌లను విశ్లేషించి సంబంధించిన సమగ్ర అధ్యయనాన్ని హాంకాంగ్, చైనా, ఆస్ట్రేలియా శాస్త్రవేత్తల బృందం బహిర్గతంచేసింది. చిన్నారుల మెదడు సంక్లిష్ట అభివృద్ధి క్రమంపై 'డిజిటల్' ప్రభావం స్థాయిని లెక్కించేందుకు ఈ అధ్యయనం చేపట్టారు. మెదడు అభివృద్ధి చెందే క్రమంలో కొత్త రకం పనులు చేయాల్సి వచ్చినపుడు న్యూరాన్ల నెట్‌వర్క్ ఏ మేరకు మార్పులకు లోనవుతుందనే అంశాలనూ శాస్త్రవేత్తలు పరిశీలించారు. రీసెర్చ్ కోసం చిన్నారి మెదడు 33 విభిన్న ఇమేజ్‌లను విశ్లేషించారు...

- ఎక్కువ సేపు టీవీ చూడటం, కంప్యూటర్ గేమ్స్ ఆడటంతో 12 ఏళ్లలోపు చిన్నా రుల మెదడు పనితీరు ప్రభావితమవుతోంది
- దీంతో మెదడు పైపొర కార్టెక్స్‌లో నిర్మాణాత్మక మార్పులు జరుగుతున్నాయి
- జ్ఞాపకశక్తి, ప్లానింగ్ సామర్థ్యం, స్పందించే గుణంలో మార్పులు వస్తున్నాయి
- దీంతో స్పర్శ, ఒత్తిడి, వేడి, చల్లదనం, నొప్పి వంటి ఇంద్రియ సంబంధ అంశాలను మెదడు ప్రాసెస్ చేసే విధానంలోనూ మార్పులు కనిపించాయి
- జ్ఞాపకశక్తి, వినడం, భాష వంటి వాటిని గుర్తుంచుకునే మెదడు భాగంలో నిర్మాణాత్మక మార్పులు వచ్చాయి
- దృశ్య సమాచారాన్ని సరిపోల్చే మెద డు భాగంలో భౌతిక మార్పులు కనిపించాయి
- ముఖ్యంగా 'ట్యాబ్'ను వినియోగించే వారి మెదడు పనితీరు, సమస్యల పరిష్కార సామర్థ్యం బాగా తగ్గిపోయాయి.
- మేథస్సు, మెదడు పరిమాణం తగ్గిపోవడానికి వీడియో గేమ్స్, అత్యధిక ఇంటర్నెట్ వినియోగమే కారణమని రీసెర్చ్ వెల్లడించింది.
- డిజిటల్ అనుభవాలు చిన్నారుల మెదడులో మార్పులు తెస్తున్నాయని అధ్యయనం కరస్పాండింగ్ రచయిత, హాంకాంగ్ యూనివర్సిటీకి చెందిన హువాయిలీ చెప్పారు.

జ్ఞానవాపి నివేదికకు మరో 10 రోజుల గడువు

వారణాసి(యూపీ): జ్ఞానవాపి మసీదు ప్రాంగణంలో భారత పురావస్తు శాఖ(ఏఎస్ఐ) శాస్త్రీయ సర్వే నిర్వహించి నివేదిక సమర్పించేందుకు మరో 10 రోజుల గడువును వారణాసి జిల్లా కోర్టు మంజూరుచేసింది. నవంబర్ 17(శుక్రవారం)లోగా సర్వే వివరాలను నివేదించాలని గతంలో ఆదేశించగా మరో 15 రోజుల గడువుకావాలంటూ శుక్రవారం కోర్టును ఏఎస్ఐ తరఫు లాయర్లు అభ్యర్థించారు. టెక్నికల్ రిపోర్ట్ ఇంకా అందుబాటులో లేని కారణంగా గడువును పెంచాలని ఏఎస్ఐ కోరడంతో జిల్లా జడ్జి ఏకే విశ్వేశ్ నవంబర్ 28 వరకు గడువు ఇచ్చారని హిందువుల తరఫు న్యాయవాది మదన్ మోహన్ యాదవ్ వెల్లడించారు. ఆలయ పురాతన పునాదులపైనే 17వ శతాబ్దంలో మసీదు నిర్మించారంటూ దాఖలైన పిటిషన్ విచారణలో భాగంగా కోర్టు ఆదేశాల మేరకు ఏఎస్ఐ సర్వే చేపట్టిన విషయం తెల్సిందే. ఆగస్టు నాలుగో తేదీన నివేదిక సమర్పించాలని మొట్టమొదటిసారిగా కోర్టు ఆదేశించింది. ఆ తర్వాత కేసు విచారణల సందర్భంగా గడువు పొడిగిస్తూ వచ్చారు. తాజాగా గడువును జిల్లా కోర్టు నవంబర్ 28గా నిర్దేశించింది. 'న్యాయం జరగాలంటే సర్వే జరగాల్సిందే' అంటూ వారణాసి కోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను అలహాబాద్ హైకోర్టు సమర్థించడంతో ఈ సర్వే ప్రక్రియకు తొలి అడుగు పడింది.

ఆ బిల్లుల్ని మళ్లీ ఆమోదించిన తమిళనాడు అసెంబ్లీ

చెన్నై: తమిళనాడులో సీఎం స్టాలిన్ ప్రభుత్వం, గవర్నర్ ఆర్ ఎన్ రవికి మధ్య వివాదం ముదిరి పాకాన పడుతోంది. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదంతో పంపిన 10 బిల్లుల్ని ఇటీవల గవర్నర్ తిప్పిపంపారు. ఈ పది బిల్లులకు తమిళనాడు అసెంబ్లీ శనివారం మరోసారి ఆమోదం తెలిపింది. న్యాయ, వ్యవసాయం, ఉన్నతవిద్య వంటి వివిధ శాఖలకు సంబంధించిన బిల్లుల్ని ఈ నెల 13న గవర్నర్ వెనక్కి పంపారు. శనివారం ప్రత్యేకంగా సమావేశమైన అసెంబ్లీ వీటన్నిటికీ మరోసారి ఆమోదం తెలిపింది. ఈ సమావేశం నుంచి ఏఐఏడీఎంకే, బీజేపీలు వాకౌట్ చేశాయి. బిల్లులను ప్రవేశపెడుతూ సీఎం స్టాలిన్ మాట్లాడారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200ను అనుసరించి, అసెంబ్లీ రెండోసారి ఆమోదించి పంపిన బిల్లులపై గవర్నర్ తప్పనిసరిగా ఆమోద ముద్ర వేయాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ పథకాలను అడ్డుకునేందుకే గవర్నర్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బీజేపీయేతర పాలిత రాష్ట్రాలను గవర్నర్ల సాయంతో కేంద్రం లక్ష్యంగా చేసుకుందని ఆరోపించారు. ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్ర చేటు కలిగిస్తాయని పేర్కొన్నారు. తాజాగా అసెంబ్లీ మరోసారి ఆమోదించిన బిల్లుల్లో 2020లో ఆమోదించినవి 2, 2022లో ఆమోదించినవి 6, 2023లో పంపిన 2 బిల్లులు ఉన్నాయి.

మా కోసం మేన్‌ఫెస్టో ఉండదా..

మహిళలకే కాదు పురుషులకూ సంక్షేమం కావాలి.. హక్కుల రక్షణకు చట్టాలొచ్చే వరకూ పోరాడతాం

'మర్ద్' పార్టీ కార్యదర్శి హర్మీత్ సింగ్ వెల్లడి

సాక్షి, హైదరాబాద్: 'ప్రస్తుతం ఎక్కడ చూసినా మహిళాభివృద్ధి, సంక్షేమం గురించే మాట్లాడుతున్నారు. పురుషుల హక్కులు, వారి రక్షణ గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు' అని మేరా అధికార్ రాష్ట్రీయ దళ్ (ఎంఏఆర్‌డీ–మర్ద్) హైదరాబాద్ కార్యదర్శి హర్మీత్‌సింగ్ చెప్పారు. కొంతకాలంగా పురుషులు, కుటుంబ హక్కుల గురించి పోరాడుతున్న ఆ పార్టీ తరఫున ఆయన ఖైరతాబాద్ నియోజకవర్గంలో నామినేషన్ వేశారు. అయితే సాంకేతిక కారణాల వల్ల అది తిరస్కరణకు గురైందని, రానున్న లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి పోటీ చేస్తానని ఆయన చెప్పారు. అంతర్జాతీయ పురుషుల దినోత్సవం (నవంబర్ 19) సందర్భంగా 'సాక్షి'తో హర్మీత్ సింగ్ పంచుకున్న విశేషాలు ఆయన మాటల్లోనే...

సెక్షన్ 498లో సవరణలు చేయాలి


హర్మీత్ సింగ్

జనాభా లెక్కలు, ఓటర్ల గణాంకాల ప్రకారం చూస్తే పురుషులు రానురాను మైనార్టీలుగా మారుతున్నారు. కొంతకాలంగా పురుషులను వేధించడానికి సెక్షన్ 498–ఏ లాంటి చట్టాల్ని మహిళలు అడ్డుపెట్టుకున్నారు. ఇటీవలి ఎన్‌సీఆర్‌బీ గణాంకాల ప్రకారం.. 98% 498–ఏ కేసులు అన్యాయంగా మోపినవే. ఆ చట్టం దుర్వినియోగాన్ని ఆపాలంటే.. అలాంటి ఫిర్యాదు చేసిన వ్యక్తుల్ని కఠినంగా శిక్షించే చట్టాలుండాలి. సెక్షన్ 498లో సవరణలు అంతకన్నా ముఖ్యం.

చట్టాలన్నీ మహిళలకే చుట్టాలా?

చట్టాలన్నీ మగవాళ్లకు వ్యతిరేకంగా ఉన్నాయి. వారి రక్షణకు ఎలాంటి ఏర్పాట్లు లేవు. పురుషులపైనా లైంగిక దాడులు జరుగుతున్నా వాటిపై చర్చ లేదు. ఆత్మహత్యలు సైతం మహిళల కన్నా పురుషుల్లోనే 3 రెట్లు ఎక్కువ. స్కూల్ డ్రాప్ అవుట్స్‌లోనూ అబ్బాయిలే ఎక్కువ. బేటీ పఢావో అన్నట్టు బేటా పడావో లాంటి పథకం ఎందుకు లేదు? పురుషులకు బీపీ, డయాబెటిస్, గుండె జబ్బులు తదితర ఆరోగ్య సమస్యలెన్నో ఉన్నాయి. కానీ మహిళల ఆరోగ్యం గురించి ప్రభుత్వాలకు ఉన్న శ్రద్ధ పురుషుల ఆరోగ్యాలపై లేదు. మహిళల కోసం ఎన్నో కమిషన్స్ ఉన్నాయి.. పురుషులకు అలాంటివేవీ కనపడవు. పురుషుడే కుటుంబానికి పెద్ద దిక్కై కష్టపడతాడు. తనని రక్షించడం అంటే కుటుంబాన్ని రక్షించినట్టే. మహిళలతో సమానంగా పురుషుల హక్కుల రక్షణకు చట్టాలు వచ్చేవరకూ పోరాడతాం.


గాసిప్ టైమ్

కదలని ఎర్రదండు

తమ బలమేంటో వారికి బాగా తెలుసు. అయినా బింకానికి పోతారు. తాము లేకుంటే ఎవరూ గెలవలేరంటారు. తాము ఓడినా పరవాలేదు.. ప్రత్యర్థులు గెలవొద్దన్నది వారి మాట. పొత్తుల కోసం ప్రయత్నించిన ఎర్రదండు పార్టీల్లో.. ఒక పార్టీ కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుని ఒక్క సీటులో పోటీ చేస్తోంది. మరో ఎర్ర పార్టీ ఏకంగా 19 స్థానా ల్లో పోటీకి దిగింది. కానీ ఎక్కడా ఆ పార్టీ హ డావుడి కనిపించట్లేదు. అలాగని జాతీయ నేత లెవరైనా ఎన్నికలు జరుగుతున్న తెలంగాణ మినహా.. మిగిలిన నాలుగు రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో నిమగ్నమయ్యారా? అంటే అదీ లేదు. ఇక్కడ పార్టీకి చెందిన రెండు వామపక్షాల నేతలు పోటీలో ఉన్నారు. దీంతో వారు సొంత నియోజకవర్గానికే పరిమితమయ్యారు. రాష్ట్రంలో వారి అలకిడే లేకుండా పోయింది. వామపక్షాల పరిస్థితి చూస్తుంటే.. స్వయంగా గెలవలేరు... కానీ లేస్తే మనిషిని కాదన్నట్లుంది పరిస్థితి.. మరోవైపు ప్రధాన పార్టీల ఎన్నికల హడావుడి జోరుగా సాగుతుంటే.. వామపక్ష అభ్యర్థులు ఎక్కడా కనిపించడం లేదు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి కె.రాహుల్

ఉద్యమాల ఖిల్లాగా పేరొందిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజ ఈ ఎన్నికల్లో ఎటువైపు నిలుస్తుందనేది ఆసక్తికరంగా మారింది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత జరిగిన 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్ వైపు ఏకపక్షంగా నిలిచిన ఈ జిల్లాలో ఈసారి చాలా నియోజకవర్గాల్లో హోరాహోరీ పోరు, కొన్నిచోట్ల త్రిముఖ పోటీ నెలకొంది. క్షేత్రస్థాయిలో అధికార బీఆర్ఎస్‌కు కొంత అసంతృప్తి, ప్రతికూలతలు ఎదురవుతున్నాయి. అయితే ప్రచారపర్వం వేగం పుంజుకుంటే తమకే పరిస్థితి అంతా అనుకూలమవుతుందన్న ఆశాభావం అధికార పార్టీ నాయకులు, కార్యకర్తల్లో ఉంది. గత ఎన్నికల్లో ఈ ఉమ్మడి జిల్లా పరిధిలో ఒకేఒక్క సీటును గెలిచిన కాంగ్రెస్ ఈసారి కచ్చితంగా 'గతం కంటే ఎక్కువ' ఫలితం సాధించే పరిస్థితులున్నాయి. ఇక జిల్లాలో బీజేపీ ప్రదర్శన ఎలా ఉండబోతోందన్నది ఆసక్తికరంగా మారింది. మొత్తంగా ఇక్కడి 13 అసెంబ్లీ స్థానాల్లో మెజారిటీ సీట్లు సాధించి బీఆర్ఎస్ వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి హ్యాట్రిక్ సాధిస్తుందా? ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ మళ్లీ పూర్వవైభవం సాధిస్తుందా?.. బీజేపీ పుంజుకునేందుకు ఈ ఎన్నికలు దోహదపడతాయా? లేక రాజకీయ విశ్లేషణలు, అంచనాలకు అతీతంగా 'హంగ్' ఫలితం వచ్చేలా ప్రజలేమైనా తీర్పునివ్వబోతున్నారా అన్న వాదనల నడుమ 'సాక్షి' క్షేత్రస్థాయి రిపోర్ట్ ఇది..


కరీంనగర్

'అభివృద్ధి'కే నా తొలి ఓటు..



అభివృద్ధి చేసే వారికి నా మొదటి ఓటు. రైతులతో పాటు నిరుద్యోగులకు అండగా ఉండే పార్టీకి ఓట్లేసి గెలిపించుకుంటాం. యువత ఓటింగ్‌తో రాష్ట్రంలో, దేశంలో మార్పు రావాలి. డబ్బుకు మద్యానికి లొంగకుండా నిజాయితీగా ఓటు వేస్తాం. – మీస మౌనిక, తిమ్మాపూర్, మానకొండూరు

అందరికీ న్యాయమేది?



ప్రస్తుత ప్రభుత్వంలో పలు లోటుపాట్లున్నాయి. తెలంగాణ సాధించుకున్నా..అనుకున్న స్థాయిలో అభివృద్ధి జరగలేదు. నిరుద్యోగులకు ఉద్యోగాలు రాక అల్లాడిపోతున్నారు. కేవలం రైతుల సంక్షేమమే కాదు. అన్ని వర్గాలకు న్యాయం జరగాలి. – పెద్ది మహేశ్వర్‌రెడ్డి, జగిత్యాల

రైతులు హ్యాపీ



కేసీఆర్ పాలన బాగుంది. నాకు రైతుబంధుతో పాటు, మా అమ్మకు వృద్ధాప్య పింఛన్ సకాలంలో వస్తోంది. గతంలో ఎన్నో ప్రభుత్వాలు మారినా రైతులకు మేలు చేయలేదు. ప్రస్తుత పాలనలో రైతులు సంతోషంగా ఉన్నారు. –పెట్టం సాంబయ్య, మాణిక్యాపూర్, హుస్నాబాద్

రామగుండం | గండం దాటేదెవరు?

ఆల్‌ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ టికెట్‌పై గెలిచిన కోరుకంటి చందర్ ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరి పోటీలో ఉన్న ఈయనపై అధికార పార్టీపై ఉన్న వ్యతిరేకత, ఆరోపణలు ప్రతికూల ప్రభావం చూపొచ్చని అంటున్నారు. నాలుగుసార్లు పోటీచేసి ఓడిపోయారనే సానుభూతి రాజ్‌ఠాకూర్ (కాంగ్రెస్)కు అనుకూలంగా మారొచ్చునంటున్నారు. కాంగ్రెస్ వేవ్ పనిచేస్తే గెలిచే అవకాశాలున్నాయని చెబుతున్నారు. బీజేపీ తరఫున పోటీలో ఉన్న సంధ్యారాణి.. గతంలో బీఆర్ఎస్‌లో ఉన్నందున ఓటింగ్‌పై కొంత ప్రభావం చూపే అవకాశాలున్నాయి. మాజీ ఎమ్మెల్యే, ఆర్టీసీ మాజీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

మానకొండూరు (ఎస్సీ) | గెలిచేదెవరు?

ఇక్కడ కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు వీస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగభృతి, డబుల్ బెడ్‌రూం ఇళ్ల హామీని నామ్‌కే వాస్తే అమలు చేయడం, దళితబంధు, బీసీబంధు సరిగ్గా అమలుకాకపోవడం వంటి సమస్యలను ప్రస్తావిస్తున్నారు. రెండుసార్లు గెలిచి హ్యాట్రిక్ కోసం ప్రయత్నిస్తున్న రసమయి (బీఆర్ఎస్)పై స్థానికంగా కొంత వ్యతిరేకత ఉందని చెబుతున్నారు. సత్యనారాయణ (కాంగ్రెస్) గతంలో పీఆర్పీ, టీడీపీ నుంచి మొత్తంగా మూడుసార్లు పోటీ చేసి ఓడారు. గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఆరేపల్లి మోహన్‌కు మంచిపేరే ఉన్నా.. ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరి.. ఇప్పుడు బీజేపీలో చేరి పోటీలో నిలిచారు.

ఎవరిది పవర్..?

- చాలా చోట్ల బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య ముఖాముఖి పోరు
- కొన్ని స్థానాల్లో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ మధ్య త్రిముఖ పోటీ
- గత ఎన్నికల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్‌కు ఒకే ఒక్క సీటు
- ఈ ఎన్నికల్లో గణనీయంగా బలం పెంచుకునే అవకాశాలు
- గత ఎన్నికల ఫలితాలే పునరావృతమన్న ధీమాలో బీఆర్ఎస్

పెద్దపల్లి | అసంతృప్తి లొల్లి

పెద్దపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లలో కొందరు మనోహర్‌రెడ్డి (బీఆర్ఎస్)కి వ్యతిరేకంగా పనిచేస్తున్నట్టు తెలుస్తోంది. దాంతో కాంగ్రెస్‌కు అనుకూలంగా పరిస్థితులు చక్కబడుతున్నాయని, ఈ ఎన్నికల్లో విజయరమణారావు గెలిచే అవకాశాలు మెరుగయ్యాయనే అభిప్రాయం వ్యక్తమౌతోంది. బీజేపీ నుంచి కొత్త అభ్యర్థిగా బరిలో దిగిన డి.ప్రదీప్‌రావు తన బలాన్ని కూడగట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు. బీఎస్పీ నుంచి పోటీచేస్తున్న మహిళా అభ్యర్థి మహిళా ఓటర్లను ప్రభావితం చేసే అవకాశాలున్నాయి.

వేములవాడ | ఎవరికో 'రాజన్న' అండ!

సిట్టింగ్ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ పౌరసత్వం కేసు కారణంగా ఈసారి బీఆర్ఎస్ టికెట్ లభించలేదు. గతంలో రమేశ్‌పై నాలుగుసార్లు పోటీచేసి ఓటమి పాలైన మున్నూరుకాపు సామాజికవర్గానికి చెందిన ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. వెలమ సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు చెల్మడ లక్ష్మీ నరసింహారావు (బీఆర్ఎస్), మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు కుమారుడు వికాస్‌రావు (బీజేపీ) ఇక్కడ పోటీలో ఉన్నారు. బీసీ–కురుమ సామాజికవర్గానికి చెందిన తుల ఉమ (ఉమ్మడి కరీంనగర్ జెడ్పీ మాజీ చైర్‌పర్సన్)పేరును బీజేపీ ప్రకటించీ.. బీఫామ్ ఇవ్వకపోవడంతో ఆమె మనస్తాపానికి గురయ్యారు. దీంతో బీజేపీకి రాజీనామా చేసి మళ్లీ సొంతగూడు బీఆర్ఎస్‌కు చేరుకున్నారు. గతంలో నాలుగుసార్లు ఓడారనే సానుభూతి పనిచేస్తే ఆది శ్రీనివాస్ గెలిచే అవకాశాలున్నాయనే ప్రచారం సాగుతోంది. ఈసారి ఈ నియోజకవర్గంలో త్రిముఖ పోటీ నెలకొంది.


కేటీఆర్


కేకే మహేందర్‌రెడ్డి

సిరిసిల్ల | నల్లేరుపై నడకేనా!

నియోజకవర్గాన్ని బాగా అభివృద్ధి చేసినందున ఇక్కడ కేటీఆర్ (బీఆర్ఎస్) గెలుపు దాదాపుగా ఖరారైందనే చెప్పాలి. నియోజకవర్గంలో కేటీఆర్ తరచూ పర్యటిస్తున్నా ఎక్కువగా సామాన్య ప్రజలను కలుసుకునే అవకాశం లేకుండా ద్వితీయశ్రేణి నాయకులు అడ్డుకుంటున్నారనే విమర్శలున్నాయి. ఐదేళ్లలో ఇక్కడున్న 114 గ్రామాల్లో మూడోవంతు కూడా ఆయన పర్యటించ లేదని అంటున్నారు. గతంలోనూ కేటీఆర్‌తో పోటీ చేసి ఓడిన మహేందర్‌రెడ్డి (కాంగ్రెస్) ఈ ఎన్నికల్లో గట్టి పోటీనే ఇస్తారనే చెబుతున్నారు. ఇక్కడ బీజేపీ అభ్యర్థి రాణిరుద్రమ స్థానికేతురాలు కావడంతో అంతగా ప్రభావం చూపించకపోవచ్చని అంచనా.

మంథని | గెలుపుపై మథనం

ఇక్కడ శ్రీధర్‌బాబు (కాంగ్రెస్), పుట్ట మధు (బీఆర్ఎస్) మధ్యే ప్రధాన పోటీ నెలకొన్నా శ్రీధర్‌కు ఒకింత మొగ్గ కనిపిస్తోందని అంటున్నారు. శ్రీధర్‌కు వ్యక్తిగత ఇమేజ్ కలిసి వచ్చే అవకాశం కనిపిస్తుండగా, అందరితో కలవకపోవడం, కొంత అహం ప్రదర్శించడం వంటివి ప్రతికూలంగా మారొచ్చునంటున్నారు. పుట్ట మధు సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణ, స్థానికంగా అందుబాటులో ఉండడం, పోటీలో ఒక్కడే బీసీ అభ్యర్థి కావడంతో పరిస్థితులు అనుకూలించవచ్చనే చర్చ సాగుతోంది. బీజేపీ నుంచి చందుపట్ల సునీల్‌రెడ్డి పోటీలో ఉన్నారు.


గ్రౌండ్ రిపోర్ట్
ఉమ్మడి కరీంనగర్

జగిత్యాల | త్రిముఖ పోటీతో గజిబిజి

ఎమ్మెల్యే సంజయ్ (బీఆర్ఎస్), జీవన్‌రెడ్డి (కాంగ్రెస్) మధ్య ముఖాముఖి పోటీ జరగనుంది. కంటి డాక్టర్‌గా సంజయ్‌కు మంచి పేరే ఉన్నా, ప్రభుత్వ వ్యతిరేకత పనిచేస్తే ప్రతికూలంగా మారొచ్చునంటున్నారు. ఎమ్మెల్సీగా జీవన్‌రెడ్డికి ఇంకా రెండేళ్ల పదవీకాలం ఉన్నందున ఆయనను తప్పక గెలిపించాల్సిన అవసరం లేదనే అభిప్రాయంతో కొందరున్నారు. జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి బీజేపీ నుంచి పోటీలో ఉన్న డాక్టర్ భోగ శ్రావణి బీసీ పద్మశాలి. ఇక్కడ ఈ వర్గం ఓట్లు ఎక్కువున్నాయి. ఆమెకు ఈ ఓట్లు అధికంగా పడితే ఊహించని ఫలితం రావొచ్చునంటున్నారు.

చొప్పదండి (ఎస్సీ) | ఎవరికో ఓట్లు దండి!

నియోజకవర్గ అభివృద్ధిలో రవిశంకర్ (బీఆర్ఎస్) వెనుకబడ్డారనే అభిప్రాయం వ్యక్తమౌతోంది. 2014లో అప్పటి ఎమ్మెల్యే శోభ తీసుకొచ్చిన నిధులు, అభివృద్ధి పనులతోనే ఆయన నెట్టుకొస్తున్నారనే విమర్శలున్నాయి. ఎమ్మెల్యేపై ప్రజల్లో వ్యతిరేకత సత్యం (కాంగ్రెస్)కు సానుకూలంగా మారొచ్చునంటున్నారు. గత ఎన్నికల్లో బీజేపీ తరఫునే పోటీచేసిన శోభకు డిపాజిట్ కూడా దక్కలేదు. ఈసారి పోటీలో ఉన్న ఆమె ఏ మేరకు సానుకూలత సాధిస్తారనేది చూడాల్సి ఉంటుందంటున్నారు. ఈ నియోజకవర్గంలో 1999 నుంచి చూస్తే.. ఎవరూ రెండోసారి ఎన్నికైంది లేదు.

హుస్నాబాద్ | ఏ పార్టీకి జిందాబాద్?

ఇక్కడ ప్రభుత్వ వ్యతిరేకత ప్రభావంతో వి.సతీశ్‌కుమార్ (బీఆర్ఎస్)కు ప్రతికూల పరిస్థితి ఉందని చెబుతున్నారు. ఇక్కడ కాంగ్రెస్‌కు కొంత సానుకూలత పెరగడంతో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌కు విజయావకాశాలు మెరుగయ్యాయని అంటున్నారు. గౌడ, ఇతర వర్గాలు ఎక్కువగా ఉండడం బీసీ ఓటింగ్ కాంగ్రెస్‌కు అనుకూలంగా మారే అవకాశాలున్నా యని చెబుతున్నారు. 2009లో గెలిచిన ప్రవీణ్‌రెడ్డికి ఈసారి కాంగ్రెస్ టికెట్ దక్కకపోవడంతో అసంతృప్తితో ఉన్నారు. ప్రవీణ్ నుంచి ప్రభాకర్‌కు పూర్తి సహకారం అందితే గెలుపునకు ఢోకా ఉండదనే అభిప్రాయం వ్యక్తమౌతోంది. బీజేపీ టికెట్‌పై బొమ్మ శ్రీరాంచక్రవర్తి పోటీ చేస్తున్నారు.


ఈటల రాజేందర్


పాడి కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్ | ఎవరికో జీ హుజూర్!

ప్రధానంగా పోటీ ఈటల (బీజేపీ), కౌశిక్‌రెడ్డి (బీఆర్ఎస్) మధ్యే కనిపిస్తోంది. ఏడాదిన్నర క్రితం జరిగిన ఉప ఎన్నికల్లో ఈటలకు ఇక్కడి ఓటర్లు పూర్తి అండగా నిలిచారు. ప్రజలకు ఏ కష్టమొచ్చినా ఆయన బాసటగా నిలుస్తారనే పేరుంది. ఐతే ఈ ఎన్నికల్లో ఆయన గజ్వేల్ నుంచి కూడా పోటీచేస్తుండడంతో రెండుచోట్లా గెలిస్తే దీనిని వదులుకుంటారా అన్న చర్చ ప్రభావం చూపొచ్చంటున్నారు. కౌశిక్‌రెడ్డి కొంత దురుసుగా వ్యవహరిస్తారనే పేరున్నా, ఇటీవల ఆయనలో మార్పు కనిపిస్తోందని చెబుతున్నారు. కాంగ్రెస్ నుంచి కొత్త అభ్యర్థి వొడితెల ప్రణవ్ పోటీలో ఉన్నారు.

కరీంనగర్ | పోటీ బరాబర్

కరీంనగర్ ఫలితంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. వరుసగా మూడుసార్లు గెలిచి హ్యాట్రిక్ సాధించి, మంత్రిగా అభివృద్ధి కార్యక్రమాలతో, ప్రజలకు అందుబాటులో ఉంటారనే పేరొందిన కమలాకర్, బీజేపీ ఎంపీగా, పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శిగా ఉన్న బండి సంజయ్ మధ్య ద్విముఖ పోటీ నెలకొంది. మంత్రి అనుయాయులు, ద్వితీయ శ్రేణి నాయకుల పనితీరు, అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణల మధ్య, వరుసగా నాలుగోసారి కమలాకర్ విజయం సాధిస్తారా లేదా అన్న చర్చ సాగుతోంది. ఇటీవల సంజయ్ క్రమంగా పుంజుకుంటున్నారనే వాదన వినిపిస్తోంది. బీసీ సీఎం నినాదం, త్వరలోనే ఇక్కడ జరగబోయే మోదీ సభ, తదితరాలు ఆయనకు కలిసొచ్చే అవకాశాలుగా కనిపిస్తున్నాయి. ఇక్కడ ముస్లిం ఓటింగ్ గణనీయంగా ఉన్నందున ఆ ఓట్లు కాంగ్రెస్‌కు పడితే పరిస్థితిలో మార్పు వచ్చి సంజయ్‌కు అనుకూలంగా మారొచ్చునంటున్నారు. కాంగ్రెస్ నుంచి పురుమల్ల శ్రీనివాస్ పోటీలో ఉన్నారు.


గంగుల కమలాకర్


బండి సంజయ్

ధర్మపురి (ఎస్సీ) | గెలుపు కోసం హోరాహోరీ

వరుసగా ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా ఉన్న కొప్పుల ఈశ్వర్ (బీఆర్ఎస్)పై సౌమ్యుడు అనే ముద్ర ఉన్నా.. సుదీర్ఘకాలం పాటు కొనసాగుతుండడంతో పాటు ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత ప్రభావం చూపే అవకాశముందని అంచనా వేస్తున్నారు. దళితబంధు, బీసీబంధు వంటివి సరిగా అమలుకాకపోవడం, మంత్రితో సన్నిహితంగా ఉండే ద్వితీయశ్రేణి నాయకులు, అనుయాయుల వైఖరి, వారిపై ఆరోపణలు ప్రతికూలంగా మారతాయని అంటున్నారు. దీంతో కాంగ్రెస్ పుంజుకునే అవకాశముందని, వరుసగా మూడు, నాలుగుసార్లు ఓడడంతో లక్ష్మణ్‌కుమార్‌పై సానుభూతి పవనాలు వీస్తున్నాయని చెబుతున్నారు. బీజేపీ అభ్యర్థి ఎస్.కుమార్‌కు వనరుల కొరత ఇబ్బందిగా మారినట్టు తెలుస్తోంది. పోటీకి దరఖాస్తు చేసుకోకపోయినా చివరి నిముషంలో అభ్యర్థిత్వం ఖరారు కావడంతో ఉన్నంతలో పార్టీ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.

బీఎస్పీ చీల్చే ఓట్లతో ఎవరికి నష్టం ?

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) పోటీలో ఉంది. వీటిలో పెద్దపల్లి, వేములవాడ, రామగుండం, హుజూరాబాద్‌లో ప్రధాన పార్టీల అభ్యర్థుల గెలుపోటములను శాసించే స్థాయిలో గణనీయమైన ఓట్లను సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీఆర్ఎస్ లేదా కాంగ్రెస్ ఓట్లను చీల్చడం ద్వారా ఇక్కడ ఫలితాన్ని వీరు ప్రభావితం చేసే అవకాశాలున్నాయి.

కోరుట్ల | ఏ ఓటు మొగ్గు ఎట్లా?

ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు కుమారుడు సంజయ్ బీఆర్ఎస్ నుంచి బరిలో నిలిచారు. గతంలో విద్యాసాగర్‌రావుపై పోటీచేసిన నర్సింగరావు (కాంగ్రెస్) ఈసారీ పోటీలో ఉన్నారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ (బీజేపీ) కూడా బరిలో నిలవడంతో త్రిముఖ పోటీ నెలకొంది. విద్యాసాగర్‌రావు గతంలో చేసిన అభివృద్ధి ఆయన కుమారుడు సంజయ్ గెలుపునకు దోహదపడొచ్చునని చెబుతున్నారు. ముస్లిం ఓట్లు చీలి కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు పడే అవకాశాలున్నాయని అంటున్నారు. పూర్తిగా మైనారిటీలు కాంగ్రెస్ వైపు మొగ్గితే ఫలితం మరోలా ఉండొచ్చునంటున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులిద్దరూ వెలమ సామాజికవర్గానికి చెందడంతో, మున్నూరుకాపు సామాజికవర్గానికి చెందిన అర్వింద్‌కి బీసీ ఓటింగ్ ఉపయోగపడితే కొంత మార్పు రావొచ్చునని చెబుతున్నారు.

జంగ్ తెలంగాణ

తుమ్మల గెలుపుతో ఏపీ రాజకీయాల్లో మలుపా?


కొమ్మినేని శ్రీనివాసరావు

ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కొద్ది రోజుల క్రితం ఒక కీలక ప్రకటన చేశారు. ఖమ్మంలో తన గెలుపు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కూడా మలుపు అవుతుందన్నారు. ఖమ్మం సరిహద్దు గ్రామాల నుంచి, ఖమ్మం నుంచి వచ్చిన టీడీపీ అభిమానుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. అంతకుముందు కూడా ఆయన ఖమ్మం టీడీపీ ఆఫీస్‌కు వెళ్లి తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. అలాగే ఇప్పుడు ఏకంగా టీడీపీ కార్యకర్తల సమావేశంలో ప్రసంగించి తన రాజకీయ ప్రస్థానం గురించి మాట్లాడారు. తనకు ఎన్టీ రామారావే మంత్రి పదవి ఇచ్చారని, కేసీఆర్‌కు కూడా తానే చంద్రబాబు కేబినెట్‌లో మంత్రి పదవి ఇప్పించానని చెప్పారు. కేసీఆర్ తనకు పదవి ఇచ్చేదేంటని ప్రశ్నించారు. తనకు పదవులు ముఖ్యం కాదంటూనే తాను చేసిన సేవల గురించి కూడా చెప్పుకొచ్చారు. తన మెడలో వేసుకున్న పచ్చ కండువాను చూపుతూ, దీనివల్లే తాను పైకి వచ్చానన్నారు. ఇలాంటి విషయాలు ఎన్ని చెప్పినా ఫర్వాలేదు.. కానీ ఆయన గెలిస్తే ఏపీ రాజకీయాలపై ఎందుకు ప్రభావం పడుతుంది? అక్కడ ఎందుకు మలుపు వస్తుంది? అన్నదాని గురించి వివరించి ఉంటే బాగుండేది.

కాంగ్రెస్ సభల్లో టీడీపీ జెండాలు

తెలంగాణ ఎన్నికల్లో టీడీపీ పోటీచేయకుండా దూరంగా ఉంది. దాంతో ఆ పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ తనదారి తాను చూసుకున్నారు. కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడం కోసమే అలా చేశారని ఆయన రహస్యం చెప్పేశారు. దానిని నిజం చేస్తూ తుమ్మల మరికొందరు ప్రకటనలు చేయడం, టీడీపీ జెండాలు కూడా మెడలో వేసుకుని సభల్లో పాల్గొంటున్నారు. పీసీసీ అధ్యక్షుడు, చంద్రబాబుకు శిష్యుడుగా పేరొందిన రేవంత్ రెడ్డి కూడా టీడీపీవారు మద్దతు ఇస్తే స్వాగతిస్తామన్నారు. అలాగే చంద్రబాబును ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కొన్నిసార్లు పొగుడుతూ తన స్వామి భక్తి చూపుతున్నారు. కోదాడలో జరిగిన కాంగ్రెస్ ర్యాలీలో కూడా టీడీపీ జెండాలు కనిపించాయి. ఇలా ఆయా చోట్ల ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ టీడీపీవారు కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబుకు ధైర్యం ఉంటే ఆయన ఓపెన్ గానే కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చి ఉండొచ్చు. గతసారి కాంగ్రెస్, సీపీఐ, తెలంగాణ జనసమితితో పొత్తు పెట్టుకుని చంద్రబాబు ప్రచారం చేశారు. రాహుల్ గాంధీతో చెట్టాపట్టాలేసుకుని తిరిగారు. అయినా జనం ఆదరించకపోవడంతో ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గాలికి వదిలివేశారు.

బీజేపీ కన్నెర్ర చేస్తుందని..

2023 తెలంగాణ ఎన్నికల్లో కొత్త వ్యూహంతో ఎన్నికల్లో పోటీచేయకుండా చంద్రబాబు కాంగ్రెస్‌కు పరోక్షంగా సహకరిస్తున్నారు. నేరుగా కాంగ్రెస్‌కు అండగా ఉన్నానని చెబితే బీజేపీ ఎక్కడ కన్నెర్ర చేస్తుందో అన్న భయం కావచ్చు. తెలంగాణలో బీఆర్ఎస్ కాకుండా కాంగ్రెస్ గెలిస్తే తనకు ప్రయోజనం ఉంటుందని ఆయన ఆశిస్తున్నారు. ఒకవేళ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఇక్కడ చక్రం తిప్పి, ఏపీ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలన్నది ఆయన ఆలోచన అని చాలా మంది భావిస్తున్నారు. మరోవైపు తన మిత్రుడో లేక వైసీపీ నేతలు విమర్శిస్తున్నట్లు ఆయన దత్తపుత్రుడో కానీ జనసేన అధినేత పవన్ కల్యాణ్ బీజేపీతో కలిసి పోటీ చేస్తున్నారు. అంటే అటు బీజేపీతో కూడా రాయబారం జరపడానికి ఏర్పాటు చేసుకున్నారన్నమాట. ఈ విన్యాసాలు ఎన్ని చేసినా ఆయన ఇష్టం. కానీ తుమ్మల చేసిన ప్రకటనను పరిశీలిస్తే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కనుక, ఏపీలో టీడీపీకి ఉపయోగపడతామని చెబుతున్నట్లు అనుకోవాలా? రాష్ట్ర విభజన తర్వాత తుమ్మల టీడీపీలో ఓడిపోయి రాజకీయంగా వెనుకబడితే కేసీఆర్ ఆయనను దగ్గరకు తీసి ఎమ్మెల్సీని చేసి మంత్రి పదవి ఇచ్చారు. పాలేరు నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికకు అభ్యర్థిని చేసి గెలిపించారు. కానీ సాధారణ ఎన్నికల్లో తుమ్మల ఓడిపోయారు. ఆ తర్వాత బీఆర్ఎస్‌లో ఆయన హవా తగ్గింది. దాంతో ఆయన అసంతృప్తి చెంది కాంగ్రెస్ జెండా కప్పుకున్నారు.

నాడు కేసీఆర్‌ను ఆకాశానికి ఎత్తి...

తుమ్మల పదవులపై ఆసక్తి లేదంటూనే తనను ఆదరించిన బీఆర్ఎస్‌ను కాదని ఖమ్మం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా రంగంలో దిగారు. గత ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో ఒకటి తప్ప అన్ని స్థానాల్లో కాంగ్రెస్ గెలిచింది. దానిని కూడా దృష్టిలో ఉంచుకునే తుమ్మల కాంగ్రెస్‌లోకి జంప్ చేసి ఉండాలి. ఇక్కడ ఒక సంగతి చెప్పాలి. 2018 ఎన్నికల సమయంలో తుమ్మల టీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేసినప్పుడు కేసీఆర్‌ను ఆకాశానికి ఎత్తుతూ ప్రసంగించిన వీడియో వింటే ఆశ్చర్యం కలుగుతుంది. కేసీఆర్ తెలంగాణను పచ్చని బంగారు రాష్ట్రంగా మార్చారంటూ గంభీరంగా ప్రసంగించారు. ఇప్పుడు అదే తుమ్మల కేసీఆర్ పాలన అంత దరిద్రపు పాలన చూడలేదని అంటున్నారు. అంతేకాదు, 2018లో టీడీపీ, కాంగ్రెస్, సీపీఐ, జనసమితి పార్టీల కూటమిని మాయ కూటమిగా అభివర్ణించారు. తెలంగాణ అభివృద్ధికి, ప్రత్యేకించి ఖమ్మం అభివృద్ధిని అడ్డుకుంటున్న పార్టీగా టీడీపీని, అప్పట్లో ఏపీ ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబును విమర్శిస్తూ మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఏడు మండలాలను, భద్రాచలం చుట్టుపక్కల ఉన్న ఐదు పంచాయతీలను అన్యాయంగా లాక్కున్న పార్టీ టీడీపీ అని ఆయన ధ్వజమెత్తారు. ఖమ్మం ప్రాజెక్టులకు వ్యతిరేకంగా 30 లేఖలు రాసిన సీఎం చంద్రబాబు అని ఆ రోజున ఆరోపించారు. ఈ రోజేమో టీడీపీ వల్లే తాను అది సాధించాను.. ఇది సాధించాను అంటూ స్పీచ్‌లు ఇస్తున్నారు. అదేదో చెప్పుకుంటే సరే అనుకుంటే, ఇప్పుడు ఏకంగా తన గెలుపు ఏపీ రాజకీయాలకు మలుపు అవుతుందని అంటున్నారు. అంటే ఏమిటి అర్థం? ఏపీలోని జగన్ ప్రభుత్వాన్ని తామంతా కలిసి ఇబ్బంది పెడతామని చెబుతున్నారా? గతంలో ఎన్టీ రామారావుకు వ్యతిరేకంగా కుట్ర చేసి ఆయనను పదవీచ్యుతుడిని చేసి చంద్రబాబుతో కలిసి అందలం ఎక్కిన అనుభవాన్ని గుర్తు చేసుకుని అలా ఏపీలో మళ్లీ చేయాలని ఆలోచిస్తున్నారా? తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందో, రాదో తెలియక ముందే తుమ్మల వంటి సీనియర్లు ఇలా మాట్లాడితే ఎలా విశ్లేషించాలి? కాంగ్రెస్‌లో చేరిన మాజీ టీడీపీ నేతలు వ్యూహాత్మకంగానే చంద్రబాబుతో సంబంధాలు కొనసాగిస్తూ, భవిష్యత్తు ఏపీ ఎన్నికల్లో ఆయనకు సహకరించాలని, అక్కడి వైసీపీ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని అనుకుంటున్నారన్న అభిప్రాయం కలుగుతుంది. టీడీపీ అప్పట్లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పెట్టిన పార్టీ. ఎన్టీఆర్ తన అల్లుడు చంద్రబాబు కాంగ్రెస్ నుంచి రాగానే, కొన్ని బాధ్యతలు అప్పగించి చివరికి ఆయన తన కొంప తానే ముంచుకున్నారు.

ఇతర రాష్ట్రాల రాజకీయాల్లో వేలు పెడితే...

కొంతకాలం క్రితం వరకు కాంగ్రెస్ అంటేనే తుమ్మలకు పడేది కాదు. వారితో ఖమ్మం జిల్లాలో అనేక రాజకీయ పోరాటాలు చేశారు. చివరికి తానే కాంగ్రెస్‌లో చేరిపోయారు. ఆయన తన సొంత రాజకీయం కోసం ఏమైనా చేసుకోవచ్చు. కానీ ఇతర రాష్ట్రాల రాజకీయాల్లో కూడా వేలుపెడతామని చెబితే ఆయనకే నష్టం వాటిల్లే అవకాశం ఉంటుంది. పైగా చంద్రబాబుతో కాంగ్రెస్ కుమ్మక్కయిన సంగతి ఇట్టే తెలిసిపోతుంది. దీనివల్ల అంతిమంగా కాంగ్రెస్‌కు నష్టం జరుగుతుందో, లాభం జరుగుతుందో కానీ, ఇప్పటికైతే తుమ్మల చేసిన ప్రకటన ద్వారా వైసీపీ ప్రభుత్వం అప్రమత్తమవ్వాల్సిన అవసరాన్ని తెలియచేసింది. ఎన్టీఆర్ మాదిరి జగన్ అమాయకపు రాజకీయ నేత కాదు. ఆయన ఇప్పటికే అనేక దక్కాముక్కీలు తిన్న నేత. చంద్రబాబు వేసిన అనేక కుట్రలను ఛేదించిన నాయకుడు. తిరుగులేని ఆధిక్యంతో 151 సీట్లను గెలిచి ఏపీలో పాలనా పగ్గాలు చేపట్టిన ముఖ్యమంత్రి. తాను ఇచ్చిన హామీలను నెరవేర్చిన శూరుడు. చంద్రబాబో, తుమ్మలో, మరొకరో వేసే ఎత్తుగడలను జగన్ తేలికగానే తిప్పికొట్టగలరని వేరే చెప్పనవసరం లేదు.

వారసులకు 'హోం' సిక్

రాజకీయాల్లో ఉనికి చాటుకోని హోం మంత్రుల వారసులు

ఆ కుటుంబాల నుంచి చట్టసభకు ఎంపిక కాని తర్వాతి తరం

చిలుకూరి అయ్యప్ప



హోం మినిస్టర్... ముఖ్యమంత్రి తర్వాత అంతటి ప్రాధాన్యత ఉన్న పదవి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కీలక నేతలకే హోం మినిస్టర్‌గా అవకాశం దక్కింది. అప్పట్లో ఆ పదవి చేపట్టిన వారిలో దాదాపు తెలంగాణకు చెందిన వారే అత్యధికులు. కాలక్రమేణా ప్రాధాన్యతల్లో మార్పుల నేపథ్యంలో లా అండ్ ఆర్డర్ విభాగం ముఖ్యమంత్రి వద్ద ఉంటున్నప్పటికీ ఆ పోస్టు పవర్ మాత్రం తగ్గలేదు. అలాంటి కీలక పదవి చేపట్టి విజయవంతంగా ప్రస్థానం సాగించినప్పటికీ... వారి తర్వాతి తరం మాత్రం రాజకీయంగా ఒడిదుడుకుల్లోనే కొనసాగుతోంది. గత మూడు దశాబ్దాల చరిత్ర పరిశీలిస్తే హోం మంత్రులుగా పనిచేసిన నేతల కుటుంబాల నుంచి వచ్చిన తర్వాత తరం ఇంకా రాజకీయంగా ఓనమాలు నేర్చే స్థాయిలోనే ఉంది.

- ఎన్టీఆర్ మంత్రివర్గంలో హోంమంత్రిగా పట్లోళ్ల ఇంద్రారెడ్డి పనిచేశారు. టీడీపీ నుంచి బయటికొచ్చిన తర్వాత రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఆయన భార్య పి.సబితారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మంత్రివర్గంలో చేరారు. తొలిదఫాలో గనులు, భూగర్భ వనరులు, జౌళి శాఖ మంత్రిగా... రెండోసారి వైఎస్ సీఎం అయ్యాక హోం మంత్రిగా కొనసాగారు. 2018 ఎన్నికల్లో మహేశ్వరం నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేసి బీఆర్ఎస్‌లో చేరారు. ఆ తర్వాత మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆమె కుమారుడు కార్తీక్‌రెడ్డి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి 2014 పార్లమెంటు ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంటు స్థానం నుంచి పోటీచేసి ఓటమిపాలయ్యారు. ఆ తర్వాత నుంచి ఆయనకు మరో అవకాశం రాలేదు.

ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ఆర్ మంత్రివర్గంలో కుందూరు జానారెడ్డి హోంమంత్రిగా పనిచేశారు. ఆయన తనయుడు రఘువీర్‌రెడ్డి గత ఎన్నికల్లో టికెట్ ఆశించినా అవకాశం దక్కలేదు. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో జానారెడ్డి చిన్నకుమారుడు జయవీర్‌రెడ్డి కాంగ్రెస్ తరఫున నాగార్జునసాగర్ అసెంబ్లీ బరిలో నిలిచి తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.

- ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు మంత్రివర్గంలో హోం మంత్రిగా ఎలిమినేటి మాధవరెడ్డి కొంతకాలం కొనసాగారు. ఆ తర్వాత పోర్ట్ ఫోలియో మారి పంచాయతీరాజ్ మంత్రిగా వ్యవహరించారు. మందుపాతర పేలిన ఘటనలో ఆయన మరణించడంతో భార్య ఉమా మాధవరెడ్డి రాజకీయాల్లోకి వచ్చారు. ఆమె కూడా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది కొంతకాలం మంత్రిగా పనిచేశారు. కానీ ఆ తర్వాత ఆ కుటుంబం నుంచి చట్టసభల్లోకి వారసులెవరూ రాలేదు. కానీ ఆమె కుమారుడు సందీప్‌రెడ్డి స్థానిక సంస్థల్లోకి ఎంట్రీ ఇచ్చి యాదాద్రి భువనగిరి జిల్లా జెడ్పీ చైర్మన్‌గా ఉన్నారు.

- చంద్రబాబు మంత్రివర్గంలో చక్రం తిప్పిన నేత తూళ్ల దేవేందర్‌గౌడ్. బాబు మంత్రివర్గంలో హోం మంత్రిగా పనిచేశారు. ఆయన కుమారుడు వీరేందర్‌గౌడ్ ఉప్పల్ అసెంబ్లీ స్థానం నుంచి, చేవెళ్ల పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ప్రస్తుత ఎన్నికల్లో బీజేపీ తరఫున పోటీ చేస్తారనే ప్రచారం జరిగినా, ఆయనకు అవకాశం దక్కలేదు.

- కేసీఆర్ మంత్రివర్గంలో అనూహ్యంగా చోటు దక్కించుకుని రెవెన్యూ శాఖ మంత్రిగా, హోంమంత్రిగా కొనసాగుతున్న మహమూద్ అలీ కూడా తనయుడు ఆజాం అలీని ప్రత్యక్ష రాజకీయాల్లో దింపే ప్రయత్నం చేశారు. మలక్‌పేట అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి బరిలో దింపేందుకు ప్రయత్నించినప్పటికీ ఆయన ప్రయత్నాలు విఫలమైనట్లు సమాచారం.

- తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత కేసీఆర్ తొలి మంత్రివర్గంలో హోంమంత్రిగా నాయిని నర్సింహారెడ్డి కొనసాగారు. ఆయన 2018 ఎన్నికల్లో అల్లుడు శ్రీనివాస్‌రెడ్డిని ముషీరాబాద్ అసెంబ్లీ సెగ్మెంటు నుంచి బరిలో నిలిపేందుకు తీవ్ర ప్రయత్నాలు చేసి భంగపడ్డారు.

ఎలక్షనుండగానే ఇల్లు చక్కబెట్టుకునేదెవరంటే...?

''దీపముండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలంటారు. ఏవైనా డిమాండ్లుంటే ఎలక్షన్ టైమ్‌లోనే సాధించుకోవాలంటారు. ఇది సాధ్యమేనా స్వామీ'' అంటూ ఎలక్షనానందస్వామిని అమాయకంగా అడిగాడు ఓటరు.

''దీపముండగానే చక్కబెట్టుకోవడం అందరికీ కుదర్దు. కేవలం కొంతమంది గడుసు రెండోశ్రేణి నాయకులకూ, సిచ్యువేషన్‌ను డబ్బులా మార్చుకోగలిగే సామర్థ్యమున్న కొందరు ఫ్ర్యాడ్ అనుచరులకే సాధ్యమవుతుంది నాయనా. ఇదెలాగో చెప్పాలంటే రోబో సినిమాలోని కొన్ని సన్నివేశాల్ని ఉదాహరణగా చూపాల్సి ఉంటుంది...''అంటూ ఓటరు ముఖం మీద రింగులు తిరుగుతుండగా, వాడి మనోఫలకం మీద రోబో సినిమా స్క్రీన్ ఆవిష్కృతమయ్యేలా మహిమ చూపారు. ఆ సీన్లకు తగిన వ్యాఖ్యాన ప్రవచనాలిలా వాక్రుచ్చారు స్వామీ ఎలక్షనానందన అలియాస్ స్వామీ సలక్షణానంద.

''ఓ అతి కష్టమైన, సంక్లిష్టమైన ప్రసవాన్ని చాలా ఈజీగా చేసేస్తాడు రోబో చిట్టి. దాంతో సనా పాత్రధారిణి ఐశ్వర్యారాయ్ రోబో చిట్టికి ఓ ముద్దిస్తుంది. అదే ముద్దు మళ్లీ మరోసారి కావాలనుకుంటాడు రోబో.

అంటే అర్థమేమిటీ? రోబో చిట్టిలాంటి వాడే అభ్యర్థి. అతడు కోరుకునే ఓటు ఐశ్వర్యరాయ్ ముద్దంత విలువైనదీ, బలమైనదీ!! అందుకే అర్ధరాత్రీ అపరాత్రీ అనేది కూడా చూడకుండా ఆమె దగ్గరకు వెళ్లి మళ్లీ ఇమ్మంటాడు. ఒకసారి ఐశ్వర్యరాయ్ ముద్దంతటి మధురమైన ఓటుకు అలవాటు పడ్డాక...అభ్యర్థి మళ్లీ మళ్లీ అదే కావాలంటూ అభ్యర్థిస్తుంటాడు. కాబట్టే వాణ్ణి అభ్యర్థి అంటారని తాత్పర్యం నాయనా.

ఇక అభ్యర్థులు...మామూలు మనుషులకు అంత తేలిగ్గా దొరకరు. వాళ్లు మన దగ్గరకు వచ్చినప్పుడే, మన అవసరం వాళ్లకు ఉన్నప్పుడే...కోపముంటే కడిగేయాలీ, కోర్కెలు అడిగేయాలి. వాళ్లూ అప్పటికప్పుడు తీర్చలేరు. కానీ కనీసం హామీ అయినా దొరుకుతుంది కదా. ఇక్కడ సినిమా సీన్లో ఐశ్వర్య తనను కుట్టిన దోమను తీసుకురమ్మని కోరుతుంది.

వెంటనే రంగంలోకి దిగుతాడు రోబో చిట్టీ. 'రోబో వెడలె మురుగు వాసనలకు ముక్కుపుటాల దరగ...'అన్నట్లుగా కొండ మీది కోతి కోసం బయల్దేరినట్టు, మురిక్కాల్వ నాలాల దగ్గర...సదరు సనాను కుట్టిన దోమ కోసం వెతుకుతూ అనేక అగచాట్లు పడతుంటాడు చిట్టి.

సరిగ్గా ఇక్కడ రెండోశ్రేణి నాయకులూ, అభ్యర్థి అవసరాన్ని డబ్బుగా మార్చుకోగల సమర్థులైన అనుచరవర్గం లాంటి దోమల్లా వచ్చేస్తాయి. తమ గొంతెమ్మ కోర్కెలనవి ఇలా అడుగుతాయి.

'మేము నీ వెంట రావాలంటే మా మూడు డిమాండ్స్ తీర్చాలి. ఒకటి... మాకు ఏబీ నెగెటివ్ గ్రూపు రక్తం కావాలి. అదెంతో యమ్మీ...మరెంతో టేస్టీ' తీరుస్తాడు చిట్టీ. అంటే... ఇక్కడ అభ్యర్థి కూడా డబ్బు రూపంలో కొం(డం)త ముట్టజెబుతాడన్నమాట.

''మా శత్రువుల్లాంటి మస్కిటో రిపెల్లెంట్స్ అన్నీ బ్యాన్ చేయాలి''ఇది దోమల మరో కోరిక. వెంటనే సాధ్యం కాని వాటిని అలా అబయెన్స్‌లో పెట్టి...ఇంకో కోరిక ఏమిటని అడగాలి.

''మమ్మల్ని జాతీయ పక్షిగా డిక్లేర్ చేయాలి'' అడుగుతాయి దోమలు. అంటే తామేమిటి, తమ సామర్థ్యమేమిటి, తమ అర్హత ఏమిటనేది కూడా తెలియకుండా తామూ కొన్ని కోర్కెలడుగుతారు అనుచరవర్గం. అప్పుడు కూడా మన రోబో చిట్టీలాగే అభ్యర్థులు ఏం చేస్తారూ...''ఎగరగలిగినప్పటికీ మీరు పక్షులు కాదు. కాబట్టి...మిమ్మల్ని 'జాతీయ కీటకాలు'గా ప్రకటిస్తాం లే''అనేలాంటి హామీ ఏదో ఇచ్చేస్తారు. అంటే నేను ఎన్నికయ్యాక చిన్నాచితకా పదవుల్ని ఇస్తానంటూ ప్రామిస్‌లు అన్నమాట. అలా వారిని దారికి తెచ్చుకుంటారు. ఎందుకంటే రేపు ఎలక్షన్ రోజున గ్రౌండులెవెల్లో ఇంటింటికీ తిరుగుతూ, ఓటరును పట్టుకుని బ్యాలెట్‌బాక్స్ దగ్గరికి తేవాల్సినవాడు వాడే కదా. అందుకే వాణ్ణి 'నువ్వే నా ప్రధాన జాతీయ/ అంతర్జాతీయ అనుచరుడం'టూ కీర్తించి, ఉబ్బించి పని జరుపుకుంటారు. ఇలా ఎలక్షనుండగానే చక్కబెట్టుకోగలిగేదీ, చక్కబడేది అలాంటి కొందరు తెలివైన వాళ్లు మాత్రమే.

కానీ...తన హామీలను తీర్చడానికి కోడ్‌ను సాకుగా చూపి, ఎన్నికయ్యాక తీరుస్తాననే భ్రాంతి-భరోసా మాత్రం ఇస్తారు. తీరా సదరు అభ్యర్థి గెలిచినా...ఎప్పటిలాగే అంగలార్చేలా ఏడిపిస్తూ, తన డిమాండు చెప్పుకోడానికి అభ్యర్థి మళ్లీ దొరక్క నిజమైన దోమల్లా ఆవలకు తోలేసేది, తోసేసేది ఆ ఒక్కణ్ణే!

ఆ ఒకేఒక్కడు మరెవరో కాదు... ఓటరే నాయనా''ముగించారు స్వామీజీ.



షుగర్ & పెప్పర్
..:: యాసీన్

షాదాబ్‌లో బిర్యానీ.. ఎంజే మార్కెట్‌లో ఐస్‌క్రీం..

- రుచి చూసిన రాష్ట్ర ఐటీ మంత్రి కేటీఆర్
- ప్రొటోకాల్ సెక్యూరిటీ లేకుండానే పాతబస్తీలో పర్యటన



చార్మినార్: రాష్ట్ర ఐటీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు శుక్రవారం రాత్రి ఉన్నట్టుండి పాతబస్తీలో సందడి చేశారు. ఎలాంటి ప్రొటోకాల్ సెక్యూరిటీ లేకుండా ఆ ప్రాంతంలో పర్యటించి స్థానికులను ఆశ్చర్యపరిచారు. మదీనాలోని షాదాబ్ హోటల్‌కు వచ్చిన ఆయన ముందుగా ఇరానీ ఛాయ్ ఆర్డర్ ఇచ్చారు. ఆర్డర్ తీసుకుంటున్న వెయిటర్ కేటీఆర్‌ను గుర్తుపట్టి సార్.. ఆప్ మినిస్టర్ సాబ్ హై.. నా (సార్.. మీరు మినిస్టర్ గారు కదా..) అంటూ ప్రశ్నించే లోపే అందరి దృష్టి ఇటువైపు పడింది. వెంటనే స్పందించిన హోటల్ యాజమాన్యం కేటీఆర్‌ను ఏసీ రూంకు తీసుకెళ్లి అక్కడ బిర్యానీ ఆర్డర్‌ఇచ్చారు. బిర్యానీ రుచిచూసిన అనంతరం ఆయన ఇరానీ ఛాయ్ తాగారు. హోటల్ సిబ్బందితోపాటు పలువురు కస్టమర్లు కేటీఆర్‌తో సెల్ఫీలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడున్నవారిని ఆయన ఆప్యాయంగా పలకరించారు. 'చికెన్ బిర్యానీ తిన్నారా.. ఇక్కడ భలే ఉంటుంది కదా, బిర్యానీ..'అంటూ ఇద్దరు చిన్నారులతో మంత్రి ముచ్చటించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు అక్కడికి చేరుకుని కేటీఆర్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. అంతకుముందు మొజంజాహీ మార్కెట్‌లోని ఐస్‌క్రీం రిఫ్రెష్‌మెంట్ ఏరియాలోకి వెళ్లి ఐస్‌క్రీం తిన్నారు. ఎన్నికల ప్రచారంలో క్షణం తీరిక లేకుండా తిరుగుతున్న కేటీఆర్ శుక్రవారం రాత్రి అకస్మాత్తుగా పాతబస్తీలో కాసేపు కాలక్షేపం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికలలో తమపార్టీ విజయం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు.

జంగ్ తెలంగాణ పంచతంత్రం

పతుల కోసం సతుల ఆరాటం

- వారి గెలుపు కోసం ముమ్మర ప్రచారం
- రాజస్తాన్‌లో ఏడుగురు అభ్యర్థులకు ఇద్దరు భార్యలు

సాక్షి, న్యూఢిల్లీ: రాజస్తాన్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. గెలుపే లక్ష్యంగా పైచేయి సాధించేందుకు అభ్యర్థులు పడరాని పాట్లు పడుతున్నారు. ప్రచారపర్వంలో కేవలం అభ్యర్థులు మాత్రమే కాకుండా వారి కుటుంబసభ్యులు సైతం ప్రజల మద్దతు కూడగట్టుకొనేందుకు ఇల్లిల్లూ తిరుగుతున్నారు. దక్షిణ రాజస్తాన్‌లోని ఉదయ్‌పూర్‌తో పాటు మేవాడ్, వగడ్ ప్రాంతాలలోని రాజ్‌సమంద్, చిత్తోడ్‌గఢ్, దుంగార్‌పూర్, బాన్స్‌వాడా, ప్రతాప్‌గఢ్‌ల్లోని 28 అసెంబ్లీ స్థానాల్లో పోటీలో ఉన్న అభ్యర్థుల్లో ఏడుగురికి ఇద్దరు భార్యలున్నారు. వారంతా భర్తల గెలుపు కోసం ప్రచారంలో బిజీగా ఉన్నారు.

ప్రతాప్‌గఢ్‌లో బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులకు ఇద్దరేసి భార్యలున్నారు. ఈ అభ్యర్థుల భార్యలిద్దరూ ఇటీవల జరిగిన కర్వా చౌత్ పండుగను కలిసి ఉత్సాహంగా జరుపుకున్నారు. అంతేగాక ఇటీవల దాఖలు చేసిన నామినేషన్ పత్రాల్లోనూ ఈ ఏడుగురు అభ్యర్థులందరూ తమ ఇద్దరు భార్యల గురించి పేర్కొన్నారు. వీరిలో ఉదయ్‌పూర్ జిల్లాలోని వల్లభ్‌నగర్ అసెంబ్లీ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థి ఉదయ్‌లాల్ డాంగి, ఖేర్వారా నుంచి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ దయారామ్ పర్మార్, ఝూడోల్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి హీరాలాల్ దరంగి, ప్రతాప్‌గఢ్ జిల్లాలోని ప్రతాప్‌గఢ్ అసెంబ్లీ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థి హేమంత్ మీనా, కాంగ్రెస్ అభ్యర్థి రాంలాల్ మీనాల భార్యలు పోలింగ్ తేదీ సమీపిస్తుండడంతో ప్రజల మధ్యకు వెళ్లి తమ తమ భర్తలకు అనుకూలంగా మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు. అంతేగాక వగడ్ ప్రాంతంలోని బాన్స్‌వాడా జిల్లా గర్హి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థి కైలాశ్ చంద్ర మీనా, ఘటోల్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి నానాలాల్ నినామాకు కూడా ఇద్దరేసి భార్యలు ఉన్నారు. హిందూ వివాహ చట్టం ప్రకారం ఒక వివాహం మాత్రమే చెల్లుబాటు అయినప్పటికీ, రాజస్తాన్ గిరిజనులలో బహుభార్యత్వం ఆచారం ఇప్పటికీ కొనసాగుతోంది.

సాక్షి, న్యూఢిల్లీ:

రాజస్తాన్‌లో హోరాహోరీ తలపడుతున్న అధికార కాంగ్రెస్, బీజేపీ గెలుపోటములను మాయావతి సారథ్యంలోని బీఎస్పీ మరోసారి ప్రభావితం చేసేలా కనిపిస్తోంది. దాంతో పోలింగ్ మరో పది రోజుల్లోకి వచ్చిన వేళ రాష్ట్రంలో రాజకీయం రసకందాయంలో పడింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఏకంగా 30 అసెంబ్లీ స్థానాల్లో గెలుపోటములను బీఎస్పీ ప్రభావితం చేసింది. ఏకంగా 6 స్థానాలను దక్కించుకుంది. ఈ ఎన్నికల్లో ఏకంగా 60 స్థానాలే లక్ష్యంగా పావులు కదుపుతోంది.

ఏం 'మాయ' చేయనుందో...!

కుల సమీకరణలతో...

- రాజస్తాన్ ఓటర్లలో 18 శాతం మంది ఎస్సీలు, 9 శాతం మంది ముస్లింలున్నారు. దాంతో ఉత్తర్ ప్రదేశ్‌లో మాదిరిగానే ఇక్కడ కూడా దళిత-ముస్లిం ఫార్ములానే బీఎస్పీ నమ్ముకుంది.
- గత ఎన్నికల్లో ఇదే ఫార్ములాతో బీఎస్పీ 6 అసెంబ్లీ స్థానాలు నెగ్గడమే గాక 4 శాతం ఓట్లు రాబట్టింది.
- బీఎస్పీ ప్రభావం చూపిన మరో 30 స్థానాల్లో బీజేపీ ఏకంగా 17 స్థానాలను అతి తక్కువ మెజారిటీతో కాంగ్రెస్‌కు కోల్పోయింది.
- మరో మూడింట స్వతంత్రులు గెలిచారు. ఈ దెబ్బకు బీజేపీ అధికారాన్నే కోల్పోవాల్సి వచ్చింది.
- ఆ 17 స్థానాల్లో బీజేపీ గెలుచుంటే ఆ పార్టీ బలం 73 నుంచి 90 స్థానాలకు పెరిగేది.
- 100 సీట్లు నెగ్గిన కాంగ్రెస్ 83కు పరిమితమయ్యేది. బీజేపీకి ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశాలు మెరుగ్గా ఉండేవి.

రాజస్తాన్‌లో కీలకంగా మారిన మాయావతి పార్టీ

2018లో 30 స్థానాల్లో బీఎస్పీ ప్రభావం, ఆరింట గెలుపు



ఈసారి కూడా...

- ఈసారి కూడా రాష్ట్రంలో 200 సీట్లకు గాను ఏకంగా 183 చోట్ల బీఎస్పీ బరిలో దిగింది. మిషన్-60 లక్ష్యంతో దూసుకెళ్తోంది.
- ఆ 60 స్థానాల్లో బలమైన సోషల్ ఇంజనీరింగ్ చేసింది. ఈ విషయంలో పార్టీ నిపుణుడైన రామ్‌జీ గౌతమ్ వ్యూహాలను అమలు చేస్తోంది.
  - ధోల్‌పూర్, భరత్‌పూర్, కరౌలీ, సవాయి మధోపూర్, దౌసా, ఆళ్వార్, సికర్, ఝుంఝును, ఛురు, హనుమాన్‌గఢ్, గంగానగర్, బార్మేర్, జాలోర్, నగౌర్, జైపూర్ రూరల్ జిల్లాల్లోని 60 నియోజకవర్గాలపై ప్రధానంగా దృష్టి పెట్టి ప్రచారం చేస్తోంది.
  - ఈ నెల 17 నుంచి 20 వరకు మాయావతి భరత్‌పూర్, అల్వార్, ఖేత్రి జిల్లాల్లో ఏకంగా 8 బహిరంగ సభల్లో పాల్గొననున్నారు.
- దాంతో గాలి తమకు మరింత అనుకూలంగా మారుతుందని బీఎస్పీ అభ్యర్థులు అంటున్నారు.

బీజేపీ గుండెల్లో రె'బెల్స్'

2018లో రాజస్తాన్‌లో పుట్టి ముంచిన వైనం • ఈసారీ బరిలో తిరుగుబాటు అభ్యర్థులు



రాజస్తాన్‌లో తిరుగుబాటు నేతలు బీజేపీకి దడ పుట్టిస్తున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీకి తీవ్ర నష్టం చేసిన చరిత్ర వారిది! ఆ ఎన్నికల్లో చివరి క్షణంలో పార్టీ మొండి చేయి చూపడంతో ఆగ్రహించి డజను మంది నేతలు స్వతంత్రులుగా బరిలో దిగారు. తాము ఓడటమే గాక బీజేపీ అభ్యర్థులను కూడా ఓడించి కాంగ్రెస్ నెత్తిన పాలు పోశారు. అదే సమయంలో 2018లో కాంగ్రెస్ టికెట్ ఆశించి భంగపడి తిరుగుబాటు అభ్యర్థులుగా పోటీ చేసిన 13 మందిలో ఏకంగా 12 మంది విజయం సాధించడం విశేషం. పైగా ఫలితాలు వెలువడగానే వారంతా కాంగ్రెస్ గూటికే చేరుకున్నారు. అలా నికరంగా ఆ పార్టీకి పెద్దగా నష్టమేమీ జరగలేదు. ఈసారి కూడా రెండు పార్టీల నుంచీ రెబెల్స్ రంగంలో ఉన్న నేపథ్యంలో వారు ఎవరికి చేటు చేస్తారోనన్న చర్చ జరుగుతోంది...!

రాజస్తాన్‌లో 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 830 మంది స్వతంత్రులు పోటీ చేశారు. వారిలో 13 మంది కాంగ్రెస్, 12 మంది బీజేపీ నేతలున్నారు. పార్టీ టికెట్ దక్కకపోవడంతో వారు తిరుగుబావుటా ఎగరేశారు. కాంగ్రెస్ రెబెల్స్‌లో ఏకంగా 12 మంది గెలవడమే గాక ఆ వెంటనే కాంగ్రెస్‌లో చేరారు. ఈసారి వారిలో 10 మందికి సీఎం అశోక్ గహ్లోత్ కాంగ్రెస్ టికెట్లు కూడా ఇప్పించారు. మరోవైపు 12 మంది బీజేపీ రెబల్స్‌లో ఒక్కరు కూడా నెగ్గలేదు. కుల్‌దీప్ ధన్‌ఖడ్, దేవీసింగ్ షెకావత్, ధన్‌సింగ్ రావత్, హేమ్‌సింగ్ భడానా వంటి పెద్ద నాయకులు కూడా రెండో స్థానంతో సరిపెట్టుకున్నారు. కాకపోతే ఈ 12 మందీ తమ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులందరినీ ఓడించారు. అలా రెబెల్స్ దెబ్బకు బీజేపీ బాగా నష్టపోయింది. బీజేపీకి 73 సీట్లు రాగా కాంగ్రెస్ 100 స్థానాల్లో నెగ్గడం తెలిసిందే. 2013లో కూడా కాంగ్రెస్ రెబెల్స్‌లో చాలామంది నెగ్గగా బీజేపీ తిరుగుబాటు అభ్యర్థుల్లో అత్యధికులు ఓటమి చవిచూశారు. ఈసారి కూడా రాష్ట్రంలో ఏకంగా 737 మంది స్వతంత్ర అభ్యర్థులు అసెంబ్లీ ఎన్నికల బరిలో ఉన్నారు. వీరిలో బీజేపీ, కాంగ్రెస్ టికెట్లు ఆశించి భంగపడ్డ వారూ పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. మొత్తమ్మీద 18 మంది బీజేపీ రెబెల్స్, 14 మంది కాంగ్రెస్ రెబెల్స్ స్వతంత్రులుగా పోటీ చేస్తున్నారు. వీరి ప్రభావం ఆ పార్టీలపై ఎలా ఉంటుందన్నది ఫలితాల అనంతరమే తేలనుంది. రాష్ట్రంలో నవంబర్ 25న పోలింగ్ జరగనుంది. ఫలితాలు మిగతా 4 రాష్ట్రాలతో పాటు డిసెంబర్ 3న వెల్లడవుతాయి.

– సాక్షి, నేషనల్ డెస్క్

మియో వర్సెస్ 'రక్షక్'

రాజస్తాన్‌లోని ఆళ్వార్‌లో మతపరమైన చీలిక... కాంగ్రెస్, బీజేపీలపై ఓటర్లలో భిన్న స్పందన

రాజస్తాన్‌లోని ఆళ్వార్ జిల్లా ఆవుల స్మగ్లింగ్, సంబంధిత హింసాకాండతో గతంలో చాలాసార్లు వార్తల్లో నిలిచింది. మత ఘర్షణలు కూడా అక్కడ పరిపాటి. ఈ నేపథ్యంలో ఆవులను కాపాడేందుకు అక్కడ కొన్నేళ్లుగా గో రక్షకులు కూడా తెరపైకి రావడంతో పరిస్థితి కాస్తా ముదురు పాకాన పడింది. స్థానిక మియో ముస్లింలు ఆవులను లక్ష్యంగా చేసుకున్నారన్నది వారి ఆరోపణ. కానీ ఆవుల స్మగ్లింగ్, వధతో తమకు ఎలాంటి సంబంధమూ లేదని ముస్లింలు వాదిస్తున్నారు. నవంబర్ 25న రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్, బీజేపీల పట్ల వారిలో భిన్న స్పందన వ్యక్తమవుతోంది. నిత్యం తమపై బురదజల్లడం బీజేపీ నైజమని మియో ముస్లింలు ఆవేదన వ్యక్తం చేస్తుండగా కమలం పార్టీయే రాష్ట్రానికి ఆశా కిరణమన్నది గో రక్షకుల అభిప్రాయంగా కన్పిస్తోంది.


బీజేపీ అలా.. కాంగ్రెస్ ఇలా...!

మియో ముస్లింలకు ప్రధానంగా పశు పోషణే జీవనాధారం. అభివృద్ధి, మెరుగైన ఉపాధి లభిస్తే తప్ప తమ జీవితాల్లో మార్పు రాబోదన్న నిశ్చితాభిప్రాయం వారి మాటల్లో ప్రతిఫలిస్తోంది. ఈ ముస్లిం ప్రాబల్య గ్రామాలు చాలావరకు వెనకబడే ఉన్నాయి. రోడ్ల వంటి మౌలిక వసతులు, స్కూళ్ల తదితర సదుపాయాలకు దూరంగా ఉండిపోయాయి. బీజేపీ నిత్యం తమను దోషుల్లా చిత్రిస్తుందన్నది వారి ప్రధాన ఆవేదన. ''అందుకే మా జీవితాలను ఎంతో కొంతం మెరుగు పరుస్తుందని పోయిన ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటేశాం. కానీ ఐదేళ్లయినా ఏ మార్పూ లేదు'' అంటూ మొహమ్మద్ రఫీక్ వాపోయాడు. ''ఓ 30 ఏళ్ల క్రితం దాకా మతపరమైన సమస్యలేవీ పెద్దగా ఉండేవి కాదు. హిందువులు, మేం కలసిమెలసి బతికేవాళ్లం. కానీ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం మొదలయ్యాక పరిస్థితులు బాగు చేయలేనంతగా పాడయ్యాయి'' అని అన్సారీ అనే వృద్ధుడు ఆవేదన వెలిబుచ్చాడు.

గూండాలన్నా పట్టించుకోం!

ఇక గో రక్షకుల వాదన మరోలా ఉంది. సనాతన ధర్మంలో గోవును మాతగా పూజించడం సంప్రదాయం. వాటికి అవమానం, ప్రాణాపాయం జరిగితే ఊరుకునేది లేదు'' అని ఒక గో రక్షక్ స్పష్టం చేశారు. ''నేను ఎనిమిదేళ్లుగా గో రక్షక్‌గా ఉంటున్నా. మాపై దొంగలు, బందిపోట్లు అని ముద్ర వేశారు. గూండాలని కూడా నిందిస్తున్నారు. అయినా దేనికీ భయపడేది లేదు'' అని చెప్పుకొచ్చారు. ''ఆవుల స్మగ్లర్లు పోలీసుల సమక్షంలోనే మాపై దాడులకు దిగుతున్నా అడ్డుకునే దిక్కు లేదు. ఎప్పుడు ఏ కారును ఆపినా ఆవుల కళేబరాలే కన్పిస్తున్నాయి. మేమెలా సహించేది?'' అని ప్రశ్నించారాయన. ముస్లిం సంతుష్టీకరణతో కూడిన పేరు గొప్ప సోదరభావం తమకు అక్కర్లేదని మరో గో రక్షక్ స్పష్టం చేశారు. మత రాజకీయాలు 'వారికి' అలవాటేనని ఆరోపించారు. పరిస్థితిని చక్కదిద్దాలంటే బీజేపీ రావాల్సిందేనని అభిప్రాయపడ్డారు.

– సాక్షి, నేషనల్ డెస్క్



కాంగ్రెస్‌పై అసంతృప్తి

అయితే కులమతాలతో నిమిత్తం లేకుండా ఆళ్వార్ ప్రజల్లో చాలామంది కాంగ్రెస్ పాలన పట్ల పెదవి విరుస్తున్నారు. ముఖ్యంగా తమ ప్రాంతంలో ఎలాంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలూ జరగలేదన్నది వారి ప్రధాన ఆరోపణ. కాంగ్రెస్ నేతల మాటలు చేతల్లో ఎక్కడా కన్పించలేదని వారు వాపోతున్నారు. "అందుకే కాంగ్రెస్‌కు మరోసారి ఓటేయాలని లేదు. అలాగని చూస్తూ చూస్తూ మమ్మల్ని అడుగడుగునా అనుమానించి అవమానిస్తున్న బీజేపీకి ఓటేయలేం. మా పరిస్థితి అయోమయంగానే ఉంది" అని స్థానిక ముస్లిం యువకుడొకరు చెప్పుకొచ్చారు. ఈ నేపథ్యంలో ఈసారి మియో ముస్లింలు ఎవరికి ఓటేస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

సాక్షి
హైదరాబాద్
ఆదివారం । 19 । నవంబర్ । 2023



బిగ్ సండే



అహ్మదాబాద్ వెళ్తున్నా..

సెమీ ఫైనల్ మ్యాచ్‌లో చూసిన హిట్టింగ్ ఇంకా మర్చిపోకముందే ఫైనల్ మ్యాచ్ వచ్చేసింది. ప్రత్యక్షంగా మ్యాచ్‌ను తిలకించడానికి అహ్మదాబాద్ వెళుతున్నాను. ఈసారి కప్ సాధిస్తాం అనడంలో ఎలాంటి సందేహం లేదు. రోహిత్ శర్మ సారథ్యంలో ఇండియన్ క్రికెట్ టీం అన్ని విభాగాల్లో దూకుడుగా ఉంది. వరల్డ్ కప్ ప్రారంభంలో రోహిత్ శర్మను కలిసి ఆల్ ది బెస్ట్ చెప్పాను. వన్డేల్లో 50వ సెంచరీ పూర్తి చేసుకున్న విరాట్ కోహ్లీని అభినందించే అవకాశం లభించింది

– విక్టరీ వెంకటేశ్, టాలీవుడ్ నటుడు



ప్రపంచ కాలంగా ఎదురుచూస్తున్న ఉద్విగ్న ఘట్టానికి టీమ్ ఇండియా ఒక్క అడుగు దూరంలోనే ఉంది. భారత క్రికెట్ చరిత్రలో ముచ్చటగా మూడోసారి వరల్డ్ కప్ ట్రోఫీని ముద్దాడటానికి మరో అద్భుతమైన అవకాశం మన ముంగిట్లోకొచ్చింది. లీగ్ దశలో పరాజయమే లేకుండా విజయ పరంపరతో దూసుకెళుతున్న భారత జట్టు.. అదే దూకుడుతో ఫైనల్ మ్యాచ్‌లోనూ వీర విజృంభణతో దూసుకెళ్లి.. గెలుపు తీరాలను చేరుకుంటుందని నగరవాసులు ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. నేడు అహ్మదాబాద్ జరిగే వన్ డే ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్, ఆస్ట్రేలియా జట్లు తలపడనున్న నేపథ్యంలో సిటీలో క్రికెట్ అభిమానులు క్షణ.. క్షణం ఊపిరి సలపని వీక్షణంలో మునిగిపోనున్నారు. వరల్డ్ కప్ మనదేననే ధీమా వ్యక్తంచేస్తున్నారు. ట్రోఫీని భారత్ కైవసం చేసుకుంటే.. సంబరాలకు అవసరమైన సరంజామాను సిద్ధం చేసుకుంటున్నారు. – సాక్షి, సిటీబ్యూరో

నేడు తలపడనున్న భారత్, ఆస్ట్రేలియా జట్లు

- నగరం.. క్షణ క్షణం.. ఉత్కంఠభరితం
- రిసార్టులు, బార్‌లు, రెస్టారెంట్లలో భారీ స్క్రీన్‌ల ఏర్పాటు
- గేటెడ్ కమ్యూనిటీల్లో సామూహిక వీక్షణలు
- మళ్లీ దీపావళి వచ్చిందా అనేలా టపాసుల విక్రయాలు
- మూగబోనున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారం
- ట్రోఫీని ముద్దాడే అరుదైన క్షణాల కోసం ఉవ్విళ్లు
- కప్ గెలిస్తే అపురూపంగా మురవనున్న ప్రతి ఇల్లూ

మ్యాచ్ రసవత్తరంగా ఉంటుంది..



ఈ రోజు మ్యాచ్ రసవత్తరంగా ఉంటుంది. భారత్ అన్ని విభాగాల్లో పటిష్టంగా ఉంది. ముఖ్యంగా టాప్ ఆర్డర్, బౌలింగ్‌లో అద్భుతమైన ప్రదర్శన చేస్తోంది. ముందుగా బ్యాటింగ్ చేయాలా.. బౌలింగ్ చేయాలా అన్నది పిచ్‌పై ఆధారపడి ఉంటుంది. 2003లో ఆస్ట్రేలియాతో ఓడిపోయాం. ఈసారి గెలిచి ప్రపంచ కప్‌ను అందుకుంటుంది. ప్రచారంలో ఉంటూనే తీరికవేళ మ్యాచ్‌ను తిలకిస్తాను. – మహమ్మద్ అజహరుద్దీన్, భారత మాజీ కెప్టెన్

తీన్‌మార్ డే!

మూడోసారి కప్ ఖాయం.. ఫైనల్ మ్యాచ్ చూసేందుకు సిటీ సిద్ధం

అహ్మదాబాద్ వేదికగా నేటి వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించేందుకు విద్యార్థులు, ఉద్యోగులూ, వ్యాపారులూ, సెలబ్రిటీలు తదితర క్రికెట్ క్రీడాభిమానులంతా సిద్ధమయ్యారు. ముఖ్యంగా రిసార్ట్స్, బార్లు, రెస్టారెంట్లతో పాటు పలు పబ్లిక్ ప్లేస్‌లలో భారీ లైవ్ స్క్రీనింగ్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ రోజు పెళ్లి చేసుకోబోతున్న ఓ నూతన జంట తమ వివాహ మంటపంలో వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారాన్ని ఏర్పాటు చేయనున్నామని సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేయడం గమనార్హం. విల్లాలు, పలు గ్రేటెడ్ కమ్యూనిటీల్లోనూ సామూహిక విక్షణకు ఇప్పటికే అన్ని సిద్ధమయ్యాయి. ఇదే సమయంలో ఆదివారం ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి యువకులు దూరంగా ఉన్నారని ఓ రాజకీయ నాయకుడు చెప్పారు. దీపావళి మళ్లీ జరుగుతుందా అనేంతలా బాణాసంచాలు అమ్ముడుపోయాయని నగరానికి చెందిన ఓ టపాసుల వ్యాపారి ఆశ్చర్యం వ్యక్తం చేశారు.



ఒత్తిడిని జయించిన తీరు అద్భుతం..

లీగ్ దశ నుంచి ఒత్తిడిని జయిస్తూ మన భారత క్రీడాకారులు ప్రదర్శించిన క్రీడా నైపుణ్యాలు ఎంతో స్ఫూర్తి నింపాయి. ఎలాంటి తడబాటు లేకుండా క్రికెట్ ఫేవరెట్ టీంలను సైతం చిత్తు చేయడం కప్‌ను సాధిస్తామని చెప్పకనే చెప్పారు. బ్యాటింగ్‌లో అత్యుత్తమ ప్రదర్శనతో పాటు బౌలింగ్‌లో దూసుకుపోతున్న తీరు చూస్తూ ప్రతీ భారతీయుడు ఇప్పటికే విజయాన్ని ఖాయం చేసుకున్నారు. భారత క్రికెట్ ఆటగాడిగానే కాకుండా క్రికెట్‌కు అతిపెద్ద అభిమానిగా మరోసారి వరల్డ్ కప్ భారత ఒడిలో చేరుతుందని నమ్మకంగా ఉన్నాను.

– ప్రజ్ఞాన్ ఓజా, భారత క్రికెటర్



రోహిత్ శర్మదే కీలక పాత్ర..



ఈసారి వరల్డ్ కప్ కచ్చితంగా భారత్‌దే. ఇందులో ఎలాంటి సందేహం లేదు. భారత్ టాస్ గెలిస్తే బ్యాటింగ్ ఎంచుకుంటుందని అనుకుంటున్నాను. ఈ రోజు ఆటలో రోహిత్ శర్మ కీలకపాత్ర పోషించనున్నారు. ప్రారంభ ఓవర్లలో తను వేసే పరుగుల పునాది విజయానికి బాటలా నిలుస్తుంది. మంచి ఫామ్‌లో ఉన్న విరాట్ కోహ్లీ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వంద శాతం విజయానికి చేరువలో ఉన్నాం. క్రికెట్ చరిత్రలో మరోసారి భారత్‌ను సగర్వంగా సువర్ణాక్షరాలతో లిఖించే సమయం ఆసన్నమైంది. జై హింద్.

– తరుణ్, సినీ నటుడు

ఈసారి వేరే లెవెల్..



వరల్డ్‌కప్‌లో గతంలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లు వేరు. ఈ రోజు జరగనున్న మ్యాచ్ వేరే లెవెల్. ఈసారి భారత బృందం ఆటతీరు అందరి మనసులను గెలుచుకుంది. అలాగే కప్ నెగ్గి మరోసారి భారత క్రికెట్ క్రీడా శక్తిని ప్రపంచానికి చూపించనుంది. రోహిత్ శర్మ కెప్టెన్సీ కనిపించని అద్భుత శక్తిని తలపిస్తుంది. దానికి తగ్గట్టుగా క్రీడాకారుల పోరాట పటిమ ప్రతీ భారతీయుడికి గర్వకారణంగా నిలుస్తుంది.

– సంతోష్, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్

2011 విజయం పునరావృతం..



ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసిన క్షణాలు నిజం కానున్నాయి. ఒక భారత క్రీడాభిమానిగా భారత త్రివర్ణ పతాకాన్ని పట్టుకుని సెల్యూట్ కొట్టడానికి ఎదురుచూస్తున్నాను. మరోసారి మహ్మద్ షమీ బౌలింగ్ మెరుపులు, కోహ్లీ, గిల్, రోహిత్, అయ్యర్ హిట్టింగ్ చూడాలని ఆశగా ఉన్నాను. ధోనీ ఆధ్వర్యంలోని 2011 విజయం మళ్లీ రోహిత్ శర్మ వ్యూహాలతో పునరావృతం అవుతుందని ఆశిస్తున్నాను.

– రాం రెడ్డి, క్రికెట్ అభిమాని, అల్వాల్



గంపగుత్తగా గాలం

ఓట్ల కోసం పార్టీల వ్యూహ ప్రతివ్యూహాలు

- పోలింగ్ సమీపిస్తుండటంతో కొత్త ఎత్తుగడలు
- అప్రమత్తమంగా బూత్ కమిటీలు
- ఉద్యోగ, కార్మిక, కాలనీ, యూనియన్లపై దృష్టి
- వలస కార్మికులు, ఉద్యోగుల ఓట్లపై ప్రత్యేక గురి
- గ్రేటర్ సహా శివారు జిల్లాల్లో 9,752 పోలింగ్ కేంద్రాలు
- మొత్తం ఓటర్లు 1.08 కోట్ల మంది
- వలస ప్రజలు 5 లక్షల మందికి పైగా ఉంటారని అంచనా

సాక్షి, మేడ్చల్ జిల్లా: అసెంబ్లీ ఎన్నికల పోలింగుకు సమయం సమీపిస్తోంది. మరో 11 రోజులు మాత్రమే మిగిలి ఉంది. ఈలోగా ఓటర్లను మరింత ఆకర్షించేందుకు పార్టీలు రకరకాల వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ఇప్పటికే అభ్యర్థులు తమదైన శైలిలో అనుయాయులను రంగంలోకి దింపారు. ఎలాగోలా ఓటర్లను బుట్టలో వేసుకునే పని మొదలు పెట్టారు. ఒకవైపు పార్టీ బూత్ కమిటీ సభ్యులను అప్రమత్తం చేస్తూనే.. మరోవైపు గంపగుత్త ఓట్ల వేటలో పడ్డారు. కుల, మత, ఉద్యోగ, కాలనీ, కార్మిక, కర్షక, అపార్టుమెంట్లు.. ఇలా రకరకాల కమిటీలు, సంఘాలపై దృష్టి సారించారు. ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి ఓట్ల శాతం పెంపుపై అంచనా వేసుకుంటున్నారు.

బూత్ కమిటీల పటిష్టతతో..

బస్తీలు, వార్డులు, డివిజన్లలో ప్రచారంలో దూసుకుపోతున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు తాజాగా పోలింగ్ బూత్ కమిటీలపై దృష్టి సారించారు. ఏయే పోలింగ్ బూత్‌ల పరిధిలో ఎవరెవరు పని చేస్తున్నారు. వారికి ఎలాంటి వనరులు సమకూర్చాలనే పలు అంశాలపై లోతైన పరిశీలనకు శ్రీకారం చుట్టారు. ఒక్కో నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య ఆధారంగా పోలింగ్ బూత్‌లు ఉండగా, బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్, పార్టీలు బూత్ కమిటీల నియామకం పూర్తి చేశాయి. ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో వంద ఓట్లకు ఒక కమిటీ ఏర్పాటు చేశారు. 10 నుంచి 15 మంది తగ్గకుండా పార్టీల నాయకులు, కార్యకర్తలను కమిటీల సభ్యులుగా చేర్చారు. వీరు ప్రతిరోజు బూత్ పరిధిలోని ఓటర్లను గుర్తించాలి. పోలింగ్ రోజు ఓటర్లను తీసుకొచ్చే బాధ్యత వీరికే అప్పగించేందుకు కసరత్తు చేస్తున్నారు. గ్రేటర్‌తోసహా నగర శివారు మేడ్చల్– మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల్లో 9,752 పోలింగ్ కేంద్రాల పరిధిలో 1,08,78,339 మంది ఓటర్లున్నారు. వీరిలో అధిక శాతం ఓట్లు తమ పార్టీకే వేసేలా పార్టీలు నిమగ్నమయ్యాయి. ఇందులో వలస ప్రజలు, కార్మికులు, ఉద్యోగులు 5 లక్షల మందికిపైగా ఉండవచ్చని అంచనా.



ఎత్తుగడల్లోనూ వ్యూహాలు..

- ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన రోజుకు నేటికి నేతలు రాజకీయ ఎత్తుగడలను మారుస్తున్నారు. తాజాగా కుల,మత సంఘాలు, రకరకాల యూనియన్ల వైపు దృష్టి సారిస్తున్నారు. కులాల వారీగా ఉన్న సంఘాలు కొన్ని ప్రాంతాల్లో లక్ష్య సాధన కోసం చురుగ్గా పని చేస్తున్నాయి. వాటి ప్రభావం ఆయా ప్రాంతాల్లో బలంగా పని చేస్తుందని కొందరు అభ్యర్థులు విశ్వసిస్తున్నారు.
- గ్రేటర్ సహా మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల పరిధిలోని చిన్న తరహా, భారీ పరిశ్రమల్లో లక్షలాది కార్మికులు, ఉద్యోగులు పని చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. వీరి ఓట్లు ప్రధాన పార్టీల అభ్యర్థుల గెలుపోటములను ప్రభావితం చేయనుండటంతో.. ప్రభుత్వ, ప్రైవేటు, ఉద్యోగ సంఘాలతో ప్రధాన పార్టీల నేతలతో పాటు అభ్యర్థులు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి గంపగుత్తగా ఓట్లను రాబట్టే యత్నాలకు శ్రీకారం చుట్టారు.

ఓటర్లను ప్రభావితం చేసే వారికి ఫోన్లు


అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి క్షేత్ర స్థాయిలో బూత్ కమిటీలపైనే అభ్యర్థులు ఎక్కువ భారం మోపుతున్నారు. ఇంటింటికీ వెళ్తున్న కమిటీ సభ్యుల నుంచి రోజువారీ నివేదికలను ప్రధాన పార్టీలు తెప్పించుకుంటున్నాయి. ఏ రోజుకారోజు ఓటర్ల మనోగతం, ఆయా ప్రాంతాలు, బస్తీలు, పట్టణాల స్థానిక పరిస్థితులను సమీక్షిస్తున్నారు.అవసరమైతే కలిసిన ఓటర్ల ఫోన్ నంబర్లనూ సేకరిస్తున్నారు. వీలైతే అభ్యర్థితోనూ మాట్లాడిస్తున్నారు. కొందరు అభ్యర్థులు మెజార్టీ లక్ష్యంగా ఓటర్లను ప్రభావితం చేసే వ్యక్తులతో ఫోన్లల్లో మాట్లాడిస్తూ.. ఎన్నికల ప్రచారాన్ని కొత్త పుంతలు తొక్కిస్తున్నారు.

గ్రేటర్, శివారు జిల్లాల్లో పోలింగ్ కేంద్రాలు, ఓటర్లు ఇలా..

జిల్లా పేరు	పోలింగ్ కేంద్రాలు	ఓటర్ల సంఖ్య
హైదరాబాద్	3,986	45,36,852
రంగారెడ్డి	3,369	35,22,420
మేడ్చల్–మల్కాజిగిరి	2,397	28,19,067
మొత్తం	9,752	1,08,78,339

పొగ.. సెగ!

సాక్షి, సిటీబ్యూరో: రాజకీయ పార్టీల ఎన్నికల ప్రచారం హోరెత్తుతోంది. అన్ని పార్టీల నాయకులు ఎడాపెడా హామీల వర్షం కురిపిస్తున్నారు. అనేక రకాల వాగ్దానాలతో ఎన్నికల మేనిఫెస్టోలను విడుదల చేస్తున్నాయి. అన్ని వర్గాలను ఆకట్టుకొనేందుకు ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నాయి. రకరకాల ప్రలోభాలతో ఓటర్లను ఆకర్షిస్తున్నాయి. కానీ.. దైనందిన జీవితంలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యల పరిష్కారం దిశగా ఏ పార్టీ మేనిఫెస్టో పెద్దగా దృష్టి సారించడం లేదు. గ్లోబల్ సిటీగా అభివృద్ధి చెందుతున్న గ్రేటర్‌లో వాహన కాలుష్యం తారెత్తిస్తోంది. రోజురోజుకూ భారీగా పెరుగుతున్న వ్యక్తిగత వాహనాల వినియోగం కారణంగా ప్రమాదకరమైన కాలుష్య కారకాలు విడుదలవుతున్నాయి. పర్యావరణ నిపుణులు, సామాజికసంస్థల అంచనాల మేరకు గ్రేటర్‌లో ప్రతి రోజు సుమారు 1500 టన్నులకు పైగా కాలుష్యకారకాలు వాహనాల నుంచి విడుదలవుతున్నాయి. ఢిల్లీ, బెంగళూరు వంటి నగరాల కంటే హైదరాబాద్‌లోనే వాహన కాలుష్యం ఆందోళన కలిగిస్తోందని నిపుణులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. సుమారు కోటికి పైగా జనాభా ఉన్న హైదరాబాద్ మహా నగరంలో నిత్యం దాదాపు 80 లక్షల వాహనాలు రోడ్డెక్కుతున్నాయి. 15 ఏళ్లు దాటిన కాలుష్య కారక వాహనాలు సైతం లక్షల సంఖ్యలో ఉన్నాయి. ప్రజా రవాణా సదుపాయాలు విస్తరణకు నోచుకోకపోవడంతో వ్యక్తిగత వాహనాల వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. మరోవైపు కాలం చెల్లిన వాహనాలను కట్టడి చేయకపోవడంతో కాలుష్య కారకాలు గణనీయంగా పెరుగుతున్నాయి.



ప్రజా రవాణా విస్తరించాలి

ఢిల్లీ, ముంబై, బెంగళూరు వంటి నగరాల్లో ప్రజా రవాణా సదుపాయాలు పెరిగాయి. అదే సమయంలో హైదరాబాద్‌లో సిటీబస్సుల సంఖ్య తగ్గుముఖం పట్టింది. మెట్రో రైళ్ల సంఖ్య ఇంకా పెరగాలి. ప్రస్తుతంప్రయాణికుల అవసరాలకు తగిన విధంగా సర్వీసులు అందుబాటులో లేవు. రోడ్డు రవాణా కనెక్టివిటీ లేకపోవడంతో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత వాహనాలపై ఆధారపడాల్సి వస్తోంది. ప్రజా రవాణా పెరిగితే కాలుష్యం తగ్గుతుంది. – లుబ్నా సార్వత్, సామాజిక కార్యకర్త



వివిధ ప్రాంతాల్లో గాలిలో సూక్ష్మధూళి కణాల తీవ్రత పీఎం 2.5, పీఎం 10 ఇలా ఉంది.

ప్రాంతం	పీఎం 2.5	పీఎం 10
బొల్లారం	54	112
హెచ్‌సీయూ	31	89
కొంపల్లి	37	69
పాశమైలారం	58	123
సనత్‌నగర్	55	–
ఉప్పల్	28	84
కోకాపేట్	67	137
ఖైరతాబాద్	31	78
జూపార్క్	42	133
జూబ్లీహిల్స్	27	77

టాప్‌గేర్‌లో సొంత వాహనాలు..

ఔటర్‌ను దాటి హైదరాబాద్ విస్తరిస్తోంది. వందల కొద్దీ కొత్త కాలనీలు, నివాస సముదాయాలు, గేటెడ్ కమ్యూనిటీలు వినియోగంలోకి వస్తున్నాయి. ఇందుకనుగుణంగా రవాణా సదుపాయాలు మాత్రం విస్తరించడం లేదు. దీంతో ప్రతి ఒక్కరు సొంత వాహనంపైనే ఆధారపడాల్సి వస్తోంది. నగరంలో సుమారు 80 లక్షల వాహనాలు ఉంటే వాటిలో 50 లక్షల వరకు ద్విచక్ర వాహనాలే ఉన్నాయి. మరో 25 లక్షలకు పైగా కార్లు వినియోగిస్తున్నారు. ఇవి కాకుండా ఆటోలు, లారీలు, బస్సులు, వివిధ రకాల వస్తు రవాణా వాహనాలు అన్నీ కలిసి మరో 5 లక్షలకు పైగా ఉన్నట్లు అంచనా. 70 శాతం కాలుష్యానికి కారణం వ్యక్తిగత వాహనాలే కారణం. వీటిలో సుమారు 8 లక్షలకు పైగా కాలం చెల్లిన వాహనాలే ఉన్నట్లు అంచనా. ఆర్టీసీలోనూ కాలం చెల్లిన బస్సులు వందల సంఖ్యలో ఉన్నాయి. వస్తు రవాణా వాహనాల్లో చాలా వరకు కాలం చెల్లినవే. వీటితో అత్యంత ప్రమాదకరమైన కాలుష్య కారకాలు విడుదలై గాలిలో కలుస్తున్నాయి. దీంతో గాలి నాణ్యత దారుణంగా దెబ్బతింటోంది.

ప్రమాద ఘంటికలు ఇలా..

గాలిలోని సూక్ష్మ ధూళికణాలు (పార్టిక్యులర్ మేటర్) డేంజర్ బెల్స్ మోగిస్తున్నాయి. శ్వాసకోస వ్యాధులకు కారణమయ్యే పీఎం 2.5, పీఎం 10 ప్రమాదకరమైన స్థాయికి చేరుకున్నట్లు నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఢిల్లీ, బెంగళూరు వంటి నగరాల కంటే పీఎం స్థాయిలు హైదరాబాద్‌లో గణనీయంగా పెరిగినట్లు పేర్కొంటున్నారు.

నందీశ్వరా.. గెలిపించు!



కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ కాలనీలోని శివాలయంలో ఉన్న నందీశ్వరుడి చెవిలో తన మనసులోని మాట చెబుతున్న శేరిలింగంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ.



బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రాత్రి నగరంలోని నాంపల్లి నియోజకవర్గంలో, గోషామహల్‌లోని బేగంబజార్ ఛత్రి చౌరస్తా, సికింద్రాబాద్ సీతాఫల్‌మండి మైలార్‌గడ్డ, తుకారాంగేట్ ప్రాంతాల్లో నిర్వహించిన రోడ్డు షోల్లో మంత్రి కేటీఆర్ పాల్గొని మాట్లాడారు.

బుజ్జాయీ.. జయం మనదే!



ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం బందారీ లేఅవుట్‌లోని ఓ ఫ్లాట్‌కు వెళ్లి.. చిన్నారిని ఎత్తుకుని లాలిస్తున్న కూకట్‌పల్లి బీఆర్ఎస్ అభ్యర్థి కేపీ వివేకానంద్.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

■ జనవరి, మార్చి, ఏప్రిల్ పరీక్షల్లో 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, పీజీ 100% పాస్ గ్యారంటీ. ఫెయిలైతే రీకౌంటింగ్ సౌకర్యం ద్వారా పాస్. ఫైన్‌తో అడ్మిషన్స్ కలవు. Ph: 6305979755 [H-793433]

MUSIC & DANCE

■ Piano, Singing, Guitar, Violin, Flute, Harmonium, Keyflute, Keyboard, Veena, Sitar, DrumsKit, Saxophone, Ph: 9246341990 Whatsapp [HA-193335]

Real Estate

COMMERCIAL

■ Financial Dist 25,000 sft Leased Space for Sale 6% Return. A Grade Building, Fully Furnished Must See! Loan Available, Value for Money Call: 9966557533. [HA-788003]

FLAT FOR SALE

■ LB Nagar, Mansoorabad, Himapuri Colony, Road No-6, 1531 Sft 3BHK Flat for Sale, Wood work Done, Car parking 95 Lakhs. Cont: 9848342003 [H-793533]

■ Ghatkesar LIG Colony, 1BHK, 515 sft, 2nd Floor, 8Yrs. Old, Getting Rent Rs. 4000/- 24 Hrs Water for Sale, Rs. 15 Lakhs. 9247266245 [H-793552]

■ OU Colony, Lanco Hills Road, Aditya Athena, Gated Community, North Facing, 3BHK New Flat, 12th Floor, 2435 Sft, Ready to Occupy, with All Amenities, 2 Car Parking. Ph: 9398810295 [HA-784]

■ 3 Bed Room Flats for Sale 400 Yards land [6 Flats only] East Facing Masabtank Cell: 9849306939 [HA-06669]

■ Amberpet Nr. 6No' Busstop 2.5BHK 3yrs Old W/F 1150 sft, 5th Floor (all amnts) Car Parking 24hrs security CC surveillance. Ph: 9391596339 [HA-606]

■ Newly Constructed 3BHK flat 1,415 sft E/W Ready to occupation @ Hanuman nagar near TKR Engg College, Karman ghat, Lift, Generator Ph: 9391021558 [HA-1780]

■ 3BHK Flat for sale, Semi Furnished 2 Car Parking at PSR Pride Near Canton Row House, Kompally. Cont: 6302561690 [H-189448]

■ 1 BHK Flat for sale Malkajgiri Vishnupuri colony Modular Kitchen, Fully Interior 3rd Floor No Lift, Only 20 Lakhs. Ph: 9618033817 [H-788209]

■ 29 Lacks Only in Prime Location East & West Facing Proposed Flats for sale, Car Parking. Get Monthly Rent 20,000/- Ph: 9502937289 [H-189447]

■ 3BHK Premium Land Lord Flats for sale in Gated Community Project Kondapur Budget 1.58Cr to 2.4Cr. Buyers Only Call us: 9705777791 [HA-1781]

HOUSE FOR SALE

■ హయత్ నగర్, మునగనూరు బ్యాంక్ కాలనీలో 200 గజాలు S/F 1600 sft. కొత్త ఇల్లు అమ్మకానికి కలదు. కేవలం 99 లక్షలు మాత్రమే. ఫోన్ : 9849688626 [HA-1770]

■ New House for sale 2BHK Shadnagar bypass Road 140sq.yards ready to move, @46,00,000 Lakhs. 7780577647 [H-189442]

LAND FOR SALE

■ Clear Title Dry Agricultural Land two acres for sale Pothepally village, Veldanda Mandal, Kalwakurthy Divison, Nagarkurnool District. Single Payment Transaction. No Brokers serious buyers with Available funds may send their offer on Whatsapp. documents will be shown to shortlisted buyer Contact: 8712202596 [HA-95600]

SHOP FOR SALE

■ సికింద్రాబాద్, తాజ్‌మహల్ హోటల్ ప్రక్కన, న్యూ బిజినెస్ మార్కెట్ ఏరియా ప్యాట్నీ బజార్ లో, 170 చ॥ అడుగుల షాపులు అమ్మకం లేదా రెంట్‌కు కలవు. మొబైల్ షాప్/మీసేవ/ ఐసేవ/ ట్రావెల్ ఏజెన్సీ/ జ్యూవలరీ షోరూం/ ఆఫీసులకు అనుకూలం. Ph: 8885870000, 9849123696 [HA-12538]

PLOT FOR SALE

■ విజయవాడ హైవేకి 4 కి.మీ దూరంలో HMDA పరిధిలో 121 గజాల ప్లాట్ 11.4 లక్షలకే. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8639545438 [H-793491]

PLOT FOR SALE
@ దిల్‌సుఖ్‌నగర్-త్యాగరాజపురి కాలనీ
400 (200+200) గజాల E/F Plot అమ్మకం కలదు.
200 గజాలు కూడా ఇవ్వబడును.
Ready for constructions
చుట్టూ కాంపౌండ్ వాలు కలదు.
వివరాలకు
8008082424
9347555631

■ గజం కేవలం 3000/- మాత్రమే. రామోజీ ఫిలింసిటీ, ఇండస్ట్రియల్ పార్క్ దగ్గరలో అన్ని డెవలప్‌మెంట్స్‌తో ప్లాట్లు అమ్మకానికి కలవు. Ph: 8919577389 [HA-8101]

■ ముంబై హైవే, కంకోల్ టోల్‌గేట్ DTCP చ.గ. రూ.9500/- & ఫాం ప్లాట్స్ రూ.5,500/- నారాయణఖేడ్ రూ.6 లక్షలు 605 చ.గ రైతు బంధు, బీమా వర్తిస్తుంది. ఫోన్: 9291474747 [HA-1794]

■ HMDA/RERA.Buy 200 sq.yards Plot get 500sft House FREE @ Shamshabad, Kothur, Bank Loan. Rs.39 Lakhs. Ph: 8328077801 [HA-0254]

■ Farm Land New Venture Each Farm Site 5 Guntas (605 yds) 2km Warangal Highway, 50km From Uppal, 60ft BT Road Face, Nr. Yadadri Temple, Raigiri, RRR. Lanching Offer 3801/-yd (Fix) Ph: 8309610166 [HA-12546]

■ Diwali Dhamaka Offer:Mumbai High way Facing, DTCP &RERA Approved, Residential Villa Plots @ SADASHIV PET, Clear title, Resale Assurance, Agents welcome Ph :9381832150 [HA-843]

■ HMDA/DTCP/RERA Villa Plots for sale @Adiballa 27K/yd, Tharamathipet 26K/yd, Nandi-Vanaparthy 11K/Yd, Kadalhal 19K/yd. 8919129676 [H-189446]

■ HMDA & RERA Villa Plots @ TCS Adibatla ORR Exit No.-12 on 100 feet Road Facing ICICI Bank Loans Spot Reg. Ph: 8096007555 [HA-10974]

■ Manikonda Panchavati Colony Semi-Commercial 400 Sq.Yad N/F Plot&300 Sq. Yad Residential East &South Corner Plot For Sale. Contact:(9 AM-10 PM) Ph:9246546336. [HA-4279]

TO-LET

■ Mettuguda, Near Metro Station, Main Road, 2BHK (980 sft) 1st floor, N/F, Flat for Office/ Resi. Carparking. Cont: 8125809598 [H-189450]

■ Paradise Circle - Shyam Towers 2nd Floor 2200 SFT, With 30 Sitters For Corporate/Software Office's And Etc.. Contact: 9000077499 [H-193289]

Services

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-788202]

ASTROLOGY

■ అదృష్ట మంత్రం దురదృష్ట మంత్రం దైవ శక్తిని మనవ శరీరం మీద ప్రాణ ప్రతిష్ఠ చేసే అదృష్టమతం. నవగ్రహాల మాత్రమే దేవుళ్ళు అని చెప్పే జ్యోతిష్యం వాస్తు. బర్త్ టైం మస్ట్.10-11AM ✆ 86880 66126 [B-786409]

BORE WELLS

■ Saidurga Borewells 4.5 6.5 Drilling & Flesing wanted lady receptionist, Electrician, helpers 9849120160 [H-193288]

BUSINESS SERVICE

BUSINESS OFFER

■ బాలక్రిష్ణ జ్యూవెల్లర్స్ బంగారం వస్తువులు ఆర్డర్‌పై చేయబడును. బంగారం పై అప్పు ఇప్పించబడును. గ్రాము 4350 రూ॥, క్రెడిట్ కార్డు స్వైప్ చేయబడును షరతులు వర్తిస్తాయి. Ph:9704517420 [H-193334]

■ పెట్టుబడి పెట్టండి, అధిక, లాభాలు పొందండి, మాది అతిపెద్ద సూపర్ మార్కెట్, కిరాణా, బియ్యం, రైస్ మిల్లుల బిజినెస్, పార్ట్‌నర్స్ కావలెను, అన్ని బిజినెస్‌కి మంచి లాభాలు, సంవత్సరానికి రెట్టింపు లాభం, రిటైర్డైన వారు, ఫైనాన్స్ ఇన్వెస్ట్ వారు, కొత్త వ్యాపారం వారు, బిజినెస్‌లో ఆసక్తి గల వారు డైరెక్ట్ Ph: 8008251356 [HA-1561]

■ నెలవారీ రాబడి కావాలా? మీ స్వంత ఫారెక్స్ ట్రేడింగ్ ఖాతా నుండి పొందండి సురక్షితంగా మరియు సురక్షితం సంప్రదించండి Cont: 8125746262 [H-793608]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు — జోన్ సెంటర్స్

సాక్షి క్లాసిఫైడ్స్
3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9912225453	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9010213322
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు : 6-3-1091, సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453

ప్రణీత్ గ్రూప్ నుంచి ఇక్సోరా ప్రాజెక్ట్



సాక్షి, సిటీబ్యూరో: ప్రముఖ నిర్మాణ సంస్థ ప్రణీత్ గ్రూప్ మరో నూతన ప్రాజెక్ట్‌తో నగరవాసుల ముందుకొచ్చింది. జీఎస్‌టీయూలోని హైదర్‌నగర్‌లో ఇక్సోరా పేరుతో ప్రీమియం హైరైజ్ అపార్ట్‌మెంట్‌కు శ్రీకారం చుట్టింది. ఈమేరకు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో శనివారం ప్రాజెక్ట్ బ్రోచర్‌ను సంస్థ ఆవిష్కరించింది. ఈ సందర్భంగా ప్రణీత్ గ్రూప్ ఎండీ నరేంద్ర కుమార్ కామరాజు మాట్లాడుతూ..8.31 ఎకరాలలో నాలుగు టవర్లలో మొత్తం 1,504 అపార్ట్‌మెంట్లను నిర్మిస్తున్నామని చెప్పారు. 1,305 నుంచి 3,130 చదరపు అడుగుల మధ్య ఫ్లాట్ల విస్తీర్ణాలుంటాయని తెలిపారు. అన్ని అత్యాధునిక వసతులుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు దినేష్ రెడ్డి సప్పిడి, ఆదిత్య కామరాజు, నర్సిరెడ్డి సప్పిడి, సందీప్ రావు మాధవరం, కేవీఎస్ నర్సింగరావు పాల్గొన్నారు.

సుమధురపై రెరా చర్యల ఉపసంహరణ

సాక్షి, సిటీ బ్యూరో: నిర్మాణ సంస్థ సుమధుర ఇన్‌ఫ్రాకాన్‌పై తెలంగాణ స్టేట్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (టీఎస్-రెరా) చర్యలు ఉపసంహరించుకుంటున్నట్లు టీఎస్-రెరా తెలిపింది. రెరాలో నమోదు చేయకుండా గార్డెన్ బై బ్రూక్స్ అనే ప్రాజెక్ట్‌లో ఫ్లాట్లను విక్రయిస్తున్నట్లు వెబ్‌సైట్‌లో అడ్వర్టయిజింగ్ చేస్తున్నారని ఈ నెల 15న టీఎస్-రెరా సుమధుర సంస్థకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. థర్డ్ పార్టీ ఛానల్ పార్ట్‌నర్లు, బ్రోకర్లు, ఏజెన్సీలు తమ దృష్టికి తీసుకురాకుండానే ఆన్‌లైన్ పోర్టళ్లలో ప్రాజెక్ట్‌ను అడ్వర్టయిజ్ చేశారని సుమధుర యాజమాన్యం టీఎస్-రెరాకు సమాధానం ఇచ్చింది. ఈమేరకు రెరా సెక్రటరీ చర్యలను ఉపసంహరించుకున్నారు. దీంతో సుమధుర గ్రూప్ కంపెనీకి సంబంధించి ఇక ఎలాంటి అభ్యంతరాలుండవు.

LIC HFL — LIC HOUSING FINANCE LTD — With you, for your dream home

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

201, 2వ అంతస్తు, క్రిషి సఫైర్, సౌత్ బ్లాక్, సర్వే నం.88, మాదాపూర్, హైటెక్ సిటీ మెయిన్ రోడ్, హైదరాబాద్ - 500081

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ **LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, (LIC HFL)** అధీకృత అధికారియగు దిగువ సంతకందారు దిగువ తెలిపిన రుణగ్రహీతలు/ తనఖాదారులకు డిమాండ్ నోటీసు జారీ చేసి సదరు నోటీసులలో పేర్కొన్న చెల్లించవలసిన బకాయి మొత్తం తిరిగి చెల్లించాల్సిందిగా కోరారు. అయితే రుణగ్రహీతలు/ తనఖాదారులు సదరు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద మరియు సెక్షన్ 14 క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువ తెలిపిన ఆస్తులను **భౌతికంగా స్వాధీనం** చేసుకున్నారు.

క్ర. సం.	లోన్ నం./ రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత పేరు	ఆస్తి చిరునామా మరియు ఫ్లాట్ విస్తీర్ణం/ UDS భూమి	రిజర్వు ధర	బయానా (రిజర్వు ధరలో 10%) తనిఖీ తేది & సమయం	బ్యాంక్ వివరాలు (బయానా బదిలీ చేయవలసిన ఖాతా నంబర్)
1	లోన్ A/c Nos: 711600001697 & 711600003481 పేరు: శ్రీ బుట్టి శ్రీనివాస్	LIG-44, సర్వే నం.675, 676/ఎ, 676/బి, 677/ఎ, 677/బి, 678, 692, 693, 703, 704/ఎ, 704/బి, 691/ఎ మరియు బి, 1187, రామకృష్ణ కాలనీ GP నుస్తులాపూర్ రెవెన్యూ గ్రామం తిమ్మాపూర్ మండలం కరీంనగర్ జిల్లా రిజిస్ట్రేషన్ కరీంనగర్ (రూరల్) సబ్‌రిజిస్ట్రార్స్ తిమ్మాపూర్ జిల్లా ప్రజాపరిషత్ కరీంనగర్‌లోని నం.5-22/సి/7, విస్తీర్ణం: 150.00 చ.గజాలు లేదా 126.00 చ.మీటర్లు, ప్లింత్ ఏరియా: 1137.40 గ్రౌండ్‌ఫ్లోర్ కలిగిన నివాస ఇల్లు యావత్తు మరియు **సరిహద్దులు:** ఉత్తరం: ఫ్లాట్ నం.LIG-43, దక్షిణం: ఫ్లాట్ నం.LIG-45, తూర్పు: ఫ్లాట్ నం.LN-04, పశ్చిమం: 33 అడుగుల వెడల్పు రోడ్డు.	రూ. 29,61,000/-	EMD రూ. 2,96,100/- తనిఖీ: 25 నవంబర్, 9 & 16 డిసెంబర్, 2023 ఉ.11 గం. మరియు సా. 5 గం. మధ్య	ఖాతా నంబర్:- HFLESEHYWA01697 IFSC కోడ్:- UTIB0CCH274 ఆస్తి ఐడి:- SEHYWA01697

ఇ-వేలం వెబ్‌సైట్	https://www.auctionbazaar.com
టెండర్/ సీల్డ్ బిడ్ దాఖలుకు చివరి తేది	21/12/2023 సా.05.00 గం. లోగా (ఆన్‌లైన్ విధానంలో మాత్రమే)
ఇ-వేలం తేది మరియు సమయం	22/12/2023 మ.12.00 గం. నుండి మ.01.00 గం. వరకు

పైన తెలిపిన సదరు ఆస్తులు/ ప్రాపర్టీస్ యొక్క ఇ-వేలం అమ్మకం కొరకు ఈ బహిరంగ ప్రకటనకు (SARFAESI, చట్టం 2002 మరియు అందులోని నియమ నిబంధనల ప్రకారం) తదుపరి "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అదే" ప్రాతిపదికపైన సదరు ఆస్తుల కొనుగోలుకు సీల్డు కవర్/లు లేదా ఆన్‌లైన్ విధానంలో LIC HFL ఆఫర్లు కోరుతోంది.

వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు దిగువ తెలిపిన విధంగా ఉన్నాయి

1. ఇ-వేలం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు అక్కడ ఏమి ఉన్నదో అదే"** ప్రాతిపదికపైన మరియు ఎటువంటి సహాయం లేని ప్రాతిపదికపైన జరుగుతుంది మరియు "ఆన్‌లైన్"లో నిర్వహించబడుతుంది. ఇ-వేలం LIC - హౌసింగ్ ఫైనాన్స్ ఆమోదిత ఇ-ఆక్షన్ సర్వీస్ ప్రొవైడర్ **"మెసర్స్ అర్హ ఇమార్ట్ ప్రైవేట్ లిమిటెడ్"** ద్వారా నిర్వహించబడుతుంది. కాగోరు బిడ్డర్లు పోర్టల్ **https://auctionbazaar.com**లో తమ పేర్లు తప్పక నమోదు చేసుకొని మరియు వారి యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందవలెను. కాగోరు బిడ్డర్లు ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణను సర్వీస్ ప్రొవైడర్ **AUCTIONBAZAAR.COM** నుండి ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ పొందవలెను. హెల్ప్‌లైన్ నం. **+91-9603716999, +91-8370969696**, ఇ-మెయిల్ ఐడీలు: **contact@auctionbazaar.com, support@auctionbazaar.com**
2. ఇ-వేలం అమ్మకం SARFAESI చట్టం/రూల్స్ 2002లో నిర్దిష్టపరిచిన నిబంధనలు మరియు దిగువ/వెబ్‌సైట్‌లో తెలిపిన నియమ నిబంధనలకు లోబడి ఉంటుంది, కాగోరు/పాల్గొనే బిడ్డర్లచే దాఖలు చేయబడే ఆఫర్/బిడ్ దాక్యుమెంట్లలోని నిబంధనలకు లోబడి కూడా ఉంటుంది.
3. ప్రతీ బిడ్డరు ఆన్‌లైన్ ఇ-వేలంలో పాల్గొనే నిమిత్తం అతను/ఆమె సొంత ఇ-మెయిల్ చిరునామా కలిగి ఉండవలెను. ఒకసారి కాగోరు బిడ్డరు LICHFL యొక్క అధీకృత అధికారి సమక్షంలో అర్హత పొందిన టెండరుదారుగా అధికారికంగా నమోదైతే, దాక్యుమెంట్ దాఖలు చేయడం ద్వారా ఇ-వేలం బిడ్డింగ్ ప్లాట్‌ఫారం ద్వారా పాల్గొనుటకు అతను/ఆమె ఆసక్తిని తెలియజేయవలసి ఉంటుంది. ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ నుండి అతను/ఆమె లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ సేకరించుకొనుట టెండరుదారు/ఆన్‌లైన్ బిడ్డరు యొక్క పూర్తి బాధ్యత.
4. పైన తెలిపిన ఆస్తుల కోసం ప్రతి ఆస్తికి విడిగా పైన తెలిపిన రిజర్వు ధర కంటే తక్కువకు విక్రయించబడవు. సదరు డిపాజిట్/లు గెలుపొందిన బిడ్డరు/ల విషయంలో సర్దుబాటు చేయబడును. లేనట్లయితే వాపసు చేయబడును. సదరు బయానా డిపాజిట్/లుపై ఎటువంటి వడ్డీ రాదు. గెలుపొందిన బిడ్డరు చెల్లింపులు చేయడంలో విఫలమైతే లేదా ఏ విధంగా అయినా సీల్డ్ టెండరు/వేలం నియమ నిబంధనలను పాటించడంలో విఫలమైతే, ఇదివరకే డిపాజిట్ చేసిన మొత్తం స్వాధీనం చేసుకోబడుతుంది మరియు అతను/ఆమె ఆస్తి స్వాధీనం చేసుకోబడిన మొత్తంపై ఎటువంటి క్లెయిమ్‌ను కలిగి ఉండరు.
5. టెండర్లు తెరిచిన తరువాత రిజర్వు ధర కంటే తక్కువ కాకుండా తమ బిడ్లను దాఖలు చేసిన కాగోరు బిడ్డర్లకు అధీకృత అధికారి సంపూర్ణ విచక్షణ మేరకు బిడ్డింగ్ మొత్తాన్ని పెంచుకునేందుకు ఒక అవకాశం ఇవ్వబడుతుంది.
6. గెలుపొందిన బిడ్డరు/లు అమ్మకానికి సంబంధించి అధీకృత అధికారిచే ఆఫర్ అంగీకారం పొందిన మీదట వెంటనే ఇదివరకే చెల్లించిన బయానాను సర్దుబాటు చేస్తూ అమ్మకం ధరలో 25% మొత్తాన్ని డిపాజిట్ చేయవలెను. విఫలమైతే బయానా డిపాజిట్ స్వాధీనం చేసుకోబడుతుంది. అమ్మకం ధరలోమిగిలిన 75% మొత్తం అధీకృత అధికారి ఏకైక విచక్షణపై అమ్మకం నిర్ధారించిన తేది నుండి 15 రోజులలోగా చెల్లించవలెను. నిర్దేశిత కాలవ్యవధిలోగా మిగిలిన మొత్తం డిపాజిట్ చేయడంలో విఫలమైతే, డిపాజిట్ చేసిన మొత్తం స్వాధీనం చేసుకోబడుతుంది. అధీకృత అధికారి స్వాధీనం చేసుకునేందుకు గెలుపొందిన బిడ్డరుకు ఎటువంటి తదుపరి నోటీసు ఇవ్వవలసిన అవసరం లేదు.
7. **ప్రతీ బిడ్ కోసం బిడ్డింగ్ ఇంక్రిమెంట్ కనీసం రూ.15000/- (పదిహేను వేల రూపాయలు మాత్రమే) లేదా రూ.15000/- (పదిహేను వేల రూపాయలు మాత్రమే) ఇంక్రిమెంట్ గుణకాలలో నిర్ణయించబడింది.**
8. బిడ్డర్లు "caveat emptor" (కొనుగోలుదారు జాగ్రత్త) సూత్రానికి లోబడి ఉండవలెను మరియు సంస్థ లేదా సెక్యూర్డ్ ఆస్తి యొక్క ఏవేని తాకట్టు రుణభారాలు, చట్టబద్ధ బకాయిలు, ఆస్తిపన్ను ఎరియర్స్, ఆదాయపన్ను, ఎక్సైజ్ సుంకం, లేబర్ బకాయిలు, విద్యుత్ మరియు నిర్వహణ బకాయిలు మొ॥ వాటిని కనుగొనేందుకు తమ సొంత తగు జాగ్రత్త వహించవలసిందిగా సూచించబడుతున్నారు. గెలుపొందిన బిడ్డరు అన్ని ఔట్ గోయింగ్ అనగా మున్సిపల్ పన్నులు, నిర్వహణ/ సొసైటీ చార్జీలు, విద్యుత్ చార్జీలు, నీటి చార్జీలు, స్టాంప్ సుంకం, రిజిస్ట్రేషన్ చార్జీలు (వర్తిస్తే) లను, అమ్మకం ధర కాకుండా సంబంధిత ఆస్తులకు సంబంధించిన అన్ని అవుట్ గోయింగ్‌తో సహా ఏవేని మరియు అన్ని ఇతర అనుషంగిక చార్జీలు, వ్యయమును భరించవలెను.
9. గెలుపొందిన బిడ్డరు రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంప్ సుంకం, పన్నుల వంటి అమ్మకం సర్టిఫికేట్‌పై చెల్లించదగు చార్జీలు/ఫీజులు లేదా అతను/ఆమె పేరున బదిలీ చేసిన సెక్యూర్డ్ ఆస్తిని వదిలి చెల్లించదగు ఏవేని ఇతర సుంకాలను భరించవలెను.
10. అమ్మకం సర్టిఫికెట్ గెలుపొందిన బిడ్డరు పేరున మాత్రమే మరియు పూర్తి/అమ్మకం ధర అందిన తరువాత మాత్రమే జారీ చేయబడుతుంది.
11. ఇ-వేలం అమ్మకం నియమనిబంధనల ప్రకారం పైన తెలిపిన ఆస్తుల కొనుగోలు కోసం కాగోరు బయ్యర్/కొనుగోలుదారును వారు తీసుకురావచ్చని రుణగ్రహీత/లు, తనఖాదారు/లు మరియు గ్యారంటార్/లకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
12. ఆస్తి/ ఒరిజినల్ ఆస్తి దాక్యుమెంట్ల భౌతిక తనిఖీ కోసం ముందస్తు అపాయింట్‌మెంట్‌పై పైన తెలిపిన తేదీలలో ఏర్పాటు చేయబడును. క్ర.సం.1 క్రింద ఉన్న ఆస్తి తనిఖీ కోసం సంప్రదించండి మొబైల్ నం.లు: 9959993479 మరియు 9347065888
13. ఎటువంటి కారణం లేదా ముందస్తు నోటీసు లేకుండా టెండరు అమ్మకాన్ని/ వేలాన్ని రద్దుచేయుటకు/ అంగీకరించుటకు/ తిరస్కరించుటకు/ మార్పుచేయుటకు / మాడిఫైచేయుటకు/ వాయిదావేయుటకు LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ హక్కు కలిగి ఉంది. అమ్మకం LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా దాని అధీకృత అధికారిచే నిర్ధారణకు లోబడి ఉంటుంది.
14. అధీకృత అధికారి ఉత్తమ పరిజ్ఞానం మరియు సమాచారం మేరకు ఆస్తిపై ఎటువంటి ఇతర తాకట్టు రుణభారాలులేవు. అమ్మకానికి ఉంచిన ఆస్తికి సంబంధించి ప్రభుత్వానికి లేదా ఎవరికైనా ఏవేని చార్జీ, లీన్ మరియు తాకట్టు రుణభారం, ఆస్తి పన్ను లేదా ఏవేని ఇతర బకాయిలకు LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ బాధ్యత వహించదు.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనలు మరియు ఆస్తుల యొక్క పూర్తి వివరణ కోసం ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "మెసర్స్ అర్హ ఇమార్ట్ ప్రైవేట్ లిమిటెడ్" మరియు వెబ్‌సైట్ https://lichousing.auctionbazaar.com రిఫర్ చేయండి.

తేది: 19.11.2023
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి
LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, హైదరాబాద్

IDBI BANK

CIN: 65190MH2004GOI148838

ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్
3వ అంతస్తు, డి.నం.5-9-89/1 మరియు 2, చాపెల్ రోడ్, హైదరాబాద్-500001, తెలంగాణ. www.idbibank.in, ఇమెయిల్: sachin.harale@idbi.co.in

అమ్మకం ప్రకటన

స్థిరాస్తుల అమ్మకం కోసం అమ్మకం ప్రకటన

అనుబంధం-IV-A (రూల్ 8 (6) మరియు రూల్ 9 (1)కి నిబంధనలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ('రూల్స్')లోని రూల్ 8(6) మరియు 9(1)కు నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ('చట్టం') క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన

IDBI బ్యాంక్ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ చార్జ్‌వేసిన దిగువ వివరించబడిన స్థిరాస్తులు IDBI బ్యాంక్ లిమిటెడ్ అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనంలోకి తీసుకోబడినవని మరియు రుణగ్రహీత మెసర్స్ గోల్కొండ ఫుడ్స్ అండ్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు గ్యారంటార్లు అంటే ఎస్/శ్రీ ఎం. కిషోర్ వర్మ, వి. విజయసారథి మరియు తోట శ్రీనివాస్ నుండి IDBI బ్యాంక్ లిమిటెడ్‌కు చెల్లించవలసిన బకాయి రూ.93,80,71,643.34తో పాటు కాంట్రాక్చువల్ రేటు వంతున జూన్ 1, 2023 నుండి వర్తింపుతో దానిపై ఖర్చులు, చార్జీలు మరియు తదుపరి వడ్డీ మరియు చక్రవడ్డీని రాబట్టుకునేందుకు సదరు ఆస్తులు **"ఎక్కడ ఎలా ఉన్నవి", "అక్కడ అలాగే"** మరియు **"అక్కడ ఏమున్నవో అవే"** ప్రాతిపాదికన డిసెంబర్ 7, 2023న (దిగువ ఇవ్వబడిన సవివరమైన షెడ్యూలు ప్రకారం) విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(ల)కు మరియు గ్యారంటార్(ల)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

ముఖ్యమైన తేదీలు	
బిడ్ డాక్యుమెంట్ అమ్మకం తేది	నవంబర్ 20, 2023 నుండి
తనిఖీ తేది	ముందస్తు అభ్యర్థనతో ప్రతీ పనిరోజు నవంబర్ 19, 2023 నుండి డిసెంబర్ 5, 2023 వరకు ఉ.10.30 గం. నుండి సా.5.00 వరకు
బిడ్ దాఖలుకు చివరి తేది	డిసెంబర్ 5, 2023
బిడ్లు తెరుచుట	డిసెంబర్ 6, 2023
ఇ-వేలం తేది మరియు సమయం	డిసెంబర్ 7, 2023 ఉ.11.00 గం. నుండి

వివరాలు

మిశ్రమ ఆస్తి వివరణ:
మహబూబ్‌నగర్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు ఉప-జిల్లా పరిధిలోని మహబూబ్‌నగర్ జిల్లా, మహబూబ్‌నగర్ టౌన్ మరియు మున్సిపాలిటీ, వెంకటేశ్వర కాలనీ/ లక్ష్మీనగర్ కాలనీ వద్దగల వార్డు నం.7, బ్లాక్ నం.5, సర్వే నం.239/1/ఎఎ (యెనుగొండ గ్రామం) లోని **5897 చ.గజాల** విస్తీర్ణం గల, మున్సిపల్ నం.7-5-108/8 కలిగిన గ్రౌండ్‌ఫ్లోర్ మరియు రెండు పై అంతస్తులుతో పాటు టిన్‌షెడ్ కట్టడాలు కలిగిన అనంత లక్ష్మీనరసింహ గార్డెన్స్‌కు చెందిన భూమి మరియు భవనం యావత్తు మరియు సరిహద్దులు:- ఉత్తరం: ఇతరుల భూమి/ రోడ్డు, దక్షిణం: వి. రామకృష్ణ తండ్రి స్వర్గీయ అనంతరాఘవ చారి భూమి (ఇ.నం.7-5-108/1), తూర్పు: 30 అడుగుల రోడ్డు, పశ్చిమం: వి. కృష్ణమాచారి భూమి.

పైన తెలిపిన మిశ్రమ ఆస్తి మూడు భాగాలుగా విభజించబడింది. వాటికి సంబంధించిన రిజర్వు ధరలు మరియు బయానాలు దిగువ ఇవ్వబడినవి:

ఆస్తి భాగాల వివరణ	రిజర్వు ధర (రూ.లక్షలు)	బయానా (రూ.లక్షలు)
భాగం A: మిశ్రమ ఆస్తి యొక్క దక్షిణంవైపు పోర్షన్ మహబూబ్‌నగర్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు ఉప-జిల్లా పరిధిలోని మహబూబ్‌నగర్ జిల్లా, మహబూబ్‌నగర్ టౌన్ మరియు మున్సిపాలిటీ, వెంకటేశ్వర కాలనీ/ లక్ష్మీనగర్ కాలనీ వద్దగల వార్డు నం.7, బ్లాక్ నం.5, సర్వే నం.239/1/ఎఎ (యెనుగొండ గ్రామం) లోని మున్సిపల్ నం.7-5-108/8 కలిగిన అనంత లక్ష్మీనరసింహ గార్డెన్స్‌కు చెందిన మిశ్రమ ఆస్తి 5897 చ.గజాల మొత్తంలో సుమారు **2482 చ.గజాల** విస్తీర్ణం గల భూభాగంలో ఉన్న గ్రౌండ్‌ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు కలిగిన ప్రధాన ఫంక్షన్‌హాల్ భవనంతో పాటు అనుబంధ కట్టడాలు యావత్తు మరియు సరిహద్దులు:- ఉత్తరం: అనంత లక్ష్మీనరసింహ గార్డెన్స్‌కు చెందిన మిశ్రమ ఆస్తి భాగం B, దక్షిణం: వి. రామకృష్ణ తండ్రి స్వర్గీయ అనంతరాఘవ చారి భూమి (ఇ.నం.7-5-108/1), తూర్పు: 30 అడుగుల రోడ్డు, పశ్చిమం: వి. కృష్ణమాచారి భూమి.	560.00	28.00
భాగం B: మిశ్రమ ఆస్తి యొక్క మధ్య పోర్షన్ మహబూబ్‌నగర్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు ఉప-జిల్లా పరిధిలోని మహబూబ్‌నగర్ జిల్లా, మహబూబ్‌నగర్ టౌన్ మరియు మున్సిపాలిటీ, వెంకటేశ్వర కాలనీ/ లక్ష్మీనగర్ కాలనీ వద్దగల వార్డు నం.7, బ్లాక్ నం.5, సర్వే నం.239/1/ఎఎ (యెనుగొండ గ్రామం) లోని మున్సిపల్ నం.7-5-108/8 కలిగిన అనంత లక్ష్మీనరసింహ గార్డెన్స్‌కు చెందిన మిశ్రమ ఆస్తి 5897 చ.గజాల మొత్తంలో సుమారు **1708 చ.గజాల** విస్తీర్ణం గల భూభాగంలో ఉన్న గ్రౌండ్‌ఫ్లోర్, మొదటి అంతస్తు మరియు రెండవ అంతస్తు కలిగిన అతిథిగృహం భవనంతో పాటు అనుబంధ కట్టడాలు యావత్తు మరియు సరిహద్దులు:- ఉత్తరం: అనంత లక్ష్మీనరసింహ గార్డెన్స్‌కు చెందిన మిశ్రమ ఆస్తి భాగం C, దక్షిణం: అనంత లక్ష్మీనరసింహ గార్డెన్స్‌కు చెందిన మిశ్రమ ఆస్తి భాగం A, తూర్పు: 30 అడుగుల రోడ్డు, పశ్చిమం: వి. కృష్ణమాచారి భూమి.	318.00	16.00
భాగం C: మిశ్రమ ఆస్తి యొక్క ఉత్తరంవైపు పోర్షన్ మహబూబ్‌నగర్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు ఉప-జిల్లా పరిధిలోని మహబూబ్‌నగర్ జిల్లా, మహబూబ్‌నగర్ టౌన్ మరియు మున్సిపాలిటీ, వెంకటేశ్వర కాలనీ/ లక్ష్మీనగర్ కాలనీ వద్దగల వార్డు నం.7, బ్లాక్ నం.5, సర్వే నం.239/1/ఎఎ (యెనుగొండ గ్రామం) లోని మున్సిపల్ నం.7-5-108/8 కలిగిన అనంత లక్ష్మీనరసింహ గార్డెన్స్‌కు చెందిన మిశ్రమ ఆస్తి 5897 చ.గజాల మొత్తంలో సుమారు **1707 చ.గజాల** విస్తీర్ణం గల భూభాగంలో ఉన్న భవనంతో పాటు అనుబంధ కట్టడాలు యావత్తు మరియు సరిహద్దులు:- ఉత్తరం: ఇతరుల భూమి/ రోడ్డు, దక్షిణం: అనంత లక్ష్మీనరసింహ గార్డెన్స్‌కు చెందిన మిశ్రమ ఆస్తి భాగం B, తూర్పు: 30 అడుగుల రోడ్డు, పశ్చిమం: వి. కృష్ణమాచారి భూమి.	290.00	15.00

నియమ నిబంధనల సంగ్రహం :

1. ఆసక్తిగల బిడ్డర్లు PAN కార్డు (తప్పనిసరి) ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్, ఓటర్ ఐడి కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ మొ॥వంటి KYC దాక్యుమెంట్లు (ఫొటో ఐడెంటిటీ మరియు చిరునామా రుజువులు)తో పాటు చెల్లింపు రుజువును పైన తెలిపిన చిరునామాలోని అధీకృత అధికారికి స్వయంగా దాఖలు చేయాలి. ఆన్‌లైన్‌లో దాఖలు చేసి వేలంలో పాల్గొనే దరఖాస్తు పరిశీలించబడదు మరియు తిరస్కరించబడును. అవశ్యకమైన దాక్యుమెంట్లు మరియు ఫిల్లింగ్ ఫార్మాట్స్‌తో పాటు బిడ్‌ను పైన తెలిపిన చిరునామాలోని అధీకృత అధికారి (AO) ని సంప్రదించి స్వయంగా దాఖలు చేయాలి. బయానా (EMD)ను IDBI Bank Ltd పేరున అకౌంట్ నం.00234915010026, IFSC కోడ్: IBKL0000002, బ్రాంచ్ పేరు: IDBI Bank Limited, Basheerbagh Branchకు RTGS ద్వారా మాత్రమే చెల్లించాలి. ఆసక్తిగల బిడ్డర్లచే చెల్లించబడిన బయానా మొత్తానికి వడ్డీ ఇవ్వబడదు. బిడ్ వేయడం ద్వారా ఇ-వేలంలో బిడ్డరు పాల్గొనకపోతే బయానా స్వాధీనం చేసుకోబడుతుంది. బిడ్లు తెరిచిన తేదీ నుంచి 3 నెలల వరకు అగ్రశ్రేణిలో ఉన్న ముగ్గురు బిడ్డర్ల యొక్క బయానా AO వద్ద ఉంచుకోబడుతుంది.
2. **అస్తుల ప్రతీ భాగాలు అంటే భాగం నం.లు A, B లేదా C కోసం అందిన బిడ్లతో పోల్చితే ఆస్తి అన్ని భాగాలు (అంటే అన్ని భాగాల కోసం బిడ్లు అంటే A, B మరియు C) కోసం అందిన మిశ్రమ బిడ్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.**
3. **ఆస్తి ప్రతీ భాగాల కోసం ఇండివిడ్యువల్ బిడ్లు అందిన విషయంలో, భాగం A మరియు భాగం B అమ్మకం కూడా ఒకే వేలంలో విజయవంతమైతేనే భాగం C సఫలీకృత బిడ్డరుకు మాత్రమే భాగం C అమ్మకం నిర్ధారించబడుతుంది. భాగం A మరియు భాగం B ఒకే వేలంలో ఏకకాలంలో విక్రయించబడకపోతే, భాగం Cకి మాత్రమే అమ్మకం నిర్ధారించబడదు మరియు భాగం C రద్దు చేయబడుతుంది.**
4. ఈ తేదీ నాటికి (చట్టబద్ధమైనవి లేదా ఇతరత్రా) చెల్లించవలసిన ఏవేని బకాయిల కొరకు మరియు ఇప్పటికి బకాయిగా ఉన్న వాటికి కూడా, గెలుపొందిన బిడ్డరు పేరున ఆస్తుల బదిలీ తరువాత ప్రభావితమయ్యే బకాయిలతో సహా AO బాధ్యత వహించరు మరియు గెలుపొందిన కొనుగోలుదారు మాత్రమే ఆస్తి బకాయిలకు బాధ్యత వహించాలి. వాటికి సంబంధించిన సమాచారం అందజేయుటకు IDBI ఎలాంటి బాధ్యత వహించదు. గెలుపొందిన బిడ్డరు స్థిరాస్తుల బదిలీ కొరకు స్టాంప్ సుంకం, రిజిస్ట్రేషన్, ఖర్చులు, పన్ను లయబిలిటీలు, ఏవైనా ఉంటే వాటి కొరకు అవసరమైన అన్ని ఖర్చులు మొదలైన వాటిని భరించాలి.
5. స్థిరాస్తులలో ఏవేని పొరపాట్లు / వదిలివేసిన వాటికి / తేడా ఉన్నవాటికి / తక్కువగా ఉన్న మొ॥వాటికి లేదా ఏవేని అనుమతులు మొదలైనవి పొందేందుకు లేదా చట్టబద్ధంగా ఏర్పాటు చేయబడిన ఏదైనా అథారిటీకి గల బాకాయిలకు ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ మరియు AO బాధ్యత వహించరు మరియు ఈ అమ్మకం ప్రకటనలో ఏదేని పొరపాటు, సరిగా లేనిదానికి లేదా వదిలివేసిన దానికి AO బాధ్యత వహించరు.
6. ఎట్టి కారణం(లు) తెలియజేయకుండానే ఏదైనా లేదా అన్ని బిడ్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు AOకు హక్కు కలదు. అన్ని బిడ్లు తిరస్కరించబడితే, చట్టంలో నిర్దేశించిన విధంగా ఏవేని విధానాల ద్వారా ఆస్తులు విక్రయించేందుకు AOకు హక్కు కలదు.
7. అమ్మకం యొక్క సవివరమైన నియమనిబంధనల కోసం IDBI బ్యాంక్ వెబ్‌సైట్ అంటే www.idbibank.in లో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. ఏదేని స్పష్టీకరణ కోసం ఆసక్తిగల పార్టీలు సంప్రదించగలరు: శ్రీ సచిన్ ఎస్.హరాలే, DGM (టెలిఫోన్: 040-67694111, ఇ-మెయిల్: sachin.harale@idbi.co.in) మరియు శ్రీమతి డి.వి.కృష్ణకుమారి, AGM (టెలిఫోన్: 040-66746030, ఇ-మెయిల్: dv.krishnakumari@idbi.co.in).
8. ఇ-వేలం మద్దతు కోసం సంప్రదించగలరు: శ్రీ ధరణికృష్ణ, మొబైల్: 99481 82222, ఇ-మెయిల్: telangana@c1india.com, వెబ్‌సైట్: https://www.bankeauctions.com, C1 India Pvt. Ltd, ఉద్యోగ్ విహార్, ఫేజ్-2, గల్ఫ్ పెట్రోకెమ్ బిల్డింగ్ నం.301, గుర్గావ్, హర్యానా - 122015

తేది: నవంబర్ 18, 2023, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి

■ మా బిజినెస్‌లో ప్రతి 45 రోజులకి 10 లక్షల టర్నోవర్ కలదు. లక్ష నుండి పెట్టుబడులు కావలెను. మంత్లీ రిటర్న్స్. ఫోన్: 9381867282 [HA-14121]

■ స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి. లేదా ఏజెంట్‌గా జాయిన్ కావటానికి సంప్రదించండి. ఫోన్: 9000543747 [HA-12520]

■ Promote Raw milk pot curd veg fruits Grocery FMCG & Get profit share 25% zero Investment, Best franchisee offer. Req promoters/ Investors. Ph: 6302160728 [H-793489]

CC CAMERA

■ బ్రాండెడ్ కంపెనీ 4CC కెమెరా సెట్ కేవలం 9999/- విత్ వారంటీ & ఇంటర్ కాంసిస్టమ్, బయోమెట్రిక్ అటెండెన్స్ సిస్టమ్, వెహికల్ GPS. ఫోన్: 9849251185. [H-788479]

DEALERS

■ Milk Sales Agent & Executives for Buffalo Milk are Required In Twincities Call: KRSNA A2milk Farms Ph: 9502152124 [H-193283]

INSURANCE

■ కోటి రూ॥లు మొత్తం మెచ్యూరిటీ కొరకు, కోటి రూ॥ల తక్షణమే ఇన్సూరెన్స్ కొరకు ప్రతిరోజు 300/- రూ॥లు చొప్పున పొదుపు చేయండి. పెన్షన్, పిల్లల మనీబ్యాక్ LIC పాలసీల కొరకు, కరోనా రక్షక్ హెల్త్ పాలసీ కొరకు, శ్రీరామ్ చిట్స్ & డిపాజిట్ కొరకు సంప్ర: 9246351657. WWW.LICSAMRAT.COM [HA-12543]

PERSONAL CARE

CHANGE OF NAME

■ I, Maheswara Rao S/o. Rangaiah, R/o. H.No.3-32, Yedugundla padu, Maddipadu (M), Prakasam Dist. AP. 523262. Changed my Name to MANDUVA UMA MAHESWARA RAO. [H-788006]

■ I, Sanvasi Lavanya D/o Sanvasi Narsi Reddy, R/o H.No.20-18/31, Chiluka Nagar, Uppal, Medchal, Hyd-39, Changed my name as per Aadhar Card Valapu Reddy Jyoshna. [H-793490]

■ I, PRATHAPAGIRI JAYAPRADA W/o PRATHAPAGIRI THIRUMALA RAO, R/o H.No. 2-1-75, 1 ST Floor, Jayaprada Nilayam, Widia Colony, Miyapur, Rangareddy, Pin: 500049, Telangana, India. Submit that my name in my husband's passport is wrongly mentioned as JAYA THIRUMALA RAO. But my correct name in proof is PRATHAPAGIRI JAYAPRADA For All Record Purposes. [HA-885]

■ I, Vutukuri Saraswathi W/o: Vutukuri Sambasivarao R/o: H.no. 6-3-1192, Block-A, Flat no.104 Kundhanbagh Apartment Begumpet. Changed my name to VUTUKURI LAKSHMI SARASWATI [H-788005]

■ I, Syeda Muntaz Sultana D/o Abdul Hameed R/o. H.No.8-3-162/A/102 Sanjay Nagar, Yousufguda, Hyderabad, Telangana changed my name from Syeda Muntaz Sultana W/o Syed Zaheer to Syeda Mumtaz Sultana at all places [HA-06912]

MARRIAGE SERVICES

■ మీ జీవితాంతం తోడుంటారనుకున్న మీ జీవిత భాగస్వామి దూరమయ్యారని చింతించకండి. మళ్లీ మీ జీవితంలో వెలుగులు నింపడానికై అన్ని కులాల 1వ, 2వ వివాహ సంబంధాలకై సంప్ర॥ 8341220970 [K-1185740]

■ వివాహములు, అన్ని శుభకార్యములు, వ్రతములు, హోమాలు/అపర కర్మలు చేయబడును. LN శర్మ పురోహితులు.(M/F) హెల్పర్స్ కావలెను. ఫోన్: 9573054226, 9618915396 [HA-30604]

OLD AGE HOME

■ ఈశ్వర్ హోం కేర్ సర్వీస్ Govt Reg: 357765 24గం॥ వృద్ధులు, పేషెంట్ల సేవకు, బేబికేర్, ఇంటి/వంటపనికి పని మనుషులను మీ ఇంటికి పంపబడును. 8374551099/ 8977641099 [H-793516]

■ వృద్ధులకు, బెడ్‌పేషెంట్స్‌కు, దీర్ఘ వ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24గం॥ వైద్య, భోజనం వసతి ఉప్పల్, ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036. [H-793483]

■ ఒమేగా హోంకేర్ వంట/ఇంటి పనిచేయుటకు, వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను 24గం॥లు చూసుకొనుటకు మీ ఇంటికే కేర్‌టేకర్స్‌ని పంపబడును. హైదరాబాద్. Ph: 8977639664/ 8977639665 [H-793653]

TOURS & TRAVELS

■ 10/12 పంచారామాల యాత్ర 30th॥ "20/1/24 రామేశ్వరం, కన్యాకుమారి 10రో॥, 22యా", "29/2/24. 8జ్యోతిర్లింగాలు, 5 ద్వారకలు, సముద్రంలో శివలింగాలు (గుజరాత్, భావ్‌నగర్) 17రో॥, 30యా॥ భాస్కరరావు Ph:9848486847 [HA-12525]

■ శ్రీలంక శక్తి పీఠం - రామాయణ యాత్ర(6రో) 36K, సింగపూర్-మలేషియా (6రో) 69K, దుబాయ్(5రో) 69K, బాలి (5రో) 69K, వియత్నాం - కంబోడియా - థాయిలాండ్ (9రో) 99K. Ph: 7399664466 [H-793551]

Wanted

■ P/Fటైం డైరెక్ట్ జాబ్స్: ఇంట్లో కుర్చోని రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, DTP టైపింగ్, యాంకర్లు, హెల్పర్లు, డ్రైవర్లు, కలెక్షన్ బాయ్స్, సూ॥వైజర్, మేనేజర్లు. Age: 16-72 Yrs, జీ: 15-20 K, ఫ్రీ హాస్టల్ @ 9703821343 [H-788153]

■ అన్నపూర్ణ హోమ్‌కేర్ పెద్దవారికి సేవ చేయుటకు, పేషెంట్ కేర్, కేర్ టేకర్స్, ఆయాలు, స్త్రీ/పురుషులు కావలెను. జీతం : 16000/- 30000/- రూమ్ + భోజన సౌకర్యం కలదు. ఫోన్ : 9390427694 [H-788849]

■ Pest Control ఆఫీస్‌లో పనిచేయుటకు అనుభవం గల టెక్నీషియన్స్, హెల్పర్స్ కావలెను. స్పాట్ జాయినింగ్. Near By Bowenpally. 8466959595 [HA-189622]

■ జీవితాంతం ఎక్కువ సంపాదన ఏ పెట్టుబడి లేకుండా కావాలంటే LIC ఏజెంట్‌గా చేరండి. 10th పాస్ అయి ఆడ/మగ పార్ట్/ఫుల్ టైం పనిచేయుటకు సంప్ర: 9246351657 [HA-12542]

■ ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. Age: 30 సం॥లోపు. సికింద్రాబాద్. Ph: 9705575608/ 8886024602 [H-793654]

■ Regal Quartz కంపెనీలో హైదరాబాద్ నందు పనిచేయుటకు 2 సం॥ అనుభవం గల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వివరాలకు సంప్ర॥ ✆ 91000 66736. [O-192014]

■ రామకృష్ణ గ్రూప్ (TS.No-1) Hyd శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/ పేషెంట్ల సేవకు, వంట/ఇంటిపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం 15-21వేలు, ఏజెంట్లకు 5వేల కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9515119570/ 9515108830 [H-793524]

■ ప్రముఖ ఇన్సూరెన్స్ కం॥లో పార్ట్ టైం అడ్వైజర్ కావలెను. కమీషన్ ఆధారంగా. హౌస్‌వైఫ్స్,రిటైర్డ్ వారు, చిట్స్ ఏజెంట్స్ మొదలయిన వారు సంప్ర. Age: 30-75. Call: 9849248282 [HA-189623]

■ Urgent Req: ప్రముఖ కార్పొరేట్ కం॥లో వర్క్ చేయుటకు మార్కెటింగ్ ఆఫీసర్ (M/F) & (F) టెలికాలర్స్ కావలెను. నో టార్గెట్, ఫిక్స్‌డ్ సాలరీ + ఇన్సెంటివ్స్, Age: 18-30yrs, Qly: 10th- డిగ్రీ డైరెక్ట్ కంపెనీ జాబ్ సంప్ర: 7386481188 [H-788004]

■ వంట, ఇంటి పనికి, పిల్లలను, వృద్ధులను, పేషెంట్స్‌ని చూసుకోవడానికి, కేర్‌టేకర్స్, ఆయాలను మీ ఇంటి వద్దకు పంపబడును 20-40 సం. స్త్రీ/పు వర్కర్స్ కావలెను. ఫోన్ : 6309807798, 9121099519 [H-788214]

■ మల్కాజిగిరిలో జ్యూట్ / కాన్వాస్ బ్యాగుల కోసం అనుభవజ్ఞులైన లేడీ టైలర్లు కావాలి. శిక్షణ + నెలనెలా జీతం + బస్‌పాస్ 9063771065 [HA-95620]

■ ట్రైనింగ్ కం జాబ్: SSC/Inter 18-25 సం॥ల వయస్సు గల యువతీ యువకులకు కంప్యూటర్ మెషిన్ పై శిక్షణ ఇచ్చి ఉద్యోగం ఇవ్వబడును. బెస్ట్ ఐడియాస్ అడ్వర్టైజింగ్, దిల్‌సుఖ్‌నగర్. ఫోన్: 9963999123, 040-29887188 [H-793375]

■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, దోస్త్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ:18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244 [B-1206681]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376 [H-788206]

■ ప్రముఖ వి.ఐ. కంపెనీలో వర్క్ ఫ్రం హోమ్ అవకాశం 120 మందికి కలదు. ఇంటర్, డిగ్రీ, P.G స్టూడెంట్స్, వర్కింగ్, రిటైర్డ్ ఎంప్లాయీస్, గృహిణులు అర్హులు. సంప్ర ✆ 80082 09082 [B-1021]

■ ఓల్డ్ ఏజ్ హోమ్‌లో పనిచేయుటకు ఆయాలు, వార్డ్‌బాయ్స్, కార్ డ్రైవర్స్ కావలెను. మంచి జీతం, ఉచిత భోజన వసతి కలదు. Ph: 9014933808/ 8919389586 [H-788846]

■ రాఘవ ఆటో ఫైనాన్షియర్స్‌కు (HYD) బ్రాంచ్ ఇంచార్జెస్/టెలీకాలర్స్ (M/F) కావలెను. Q: ఇంటర్/ డిగ్రీ, వయస్సు: 21-35 లోపు జీతం : 14000/ 15000 కంప్యూటర్ నాలెడ్జ్ మస్ట్. Ph: 7995255564/82 [HA-860]

■ సిటీలో ఫీల్డ్ అసిస్టెంట్లు, కౌన్సిలింగ్, రిపోర్టర్స్, సూపర్ వైజర్, మేనేజర్, టెలికాలర్ సిటింగ్ జాబ్, బైక్ కలెక్షన్ బాయ్స్, డాటా ఎంట్రీ, టూటర్, Age: 18-72, జీ॥ 18-25K, నో టార్గెట్, M/F 9492409802, SecBad [H-788350]

■ అమీర్ పేట్: ప్రముఖ రియల్ ఎస్టేట్ కం॥లో పని చే॥ Exp/గల (M/F) మార్కెటింగ్ చేయుటకు టెలికాలర్స్, టీం లీడర్స్ కా. మంచి జీతం+కమీషన్ VRS, LIC, Chits,Rtd emp, హౌస్‌వైఫ్స్. Ph: 9000200538, 9989048886 [H-193236]

■ ప్రముఖ దినపత్రికకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 16,000/-, 26 రోజులు + TA, DA/EPF, ESI సౌకర్యం కలదు. Ph: 7702229840, 9951092491 [HA-14044]

■ రామకృష్ణ గ్రూప్ (AP&TS No-1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/ పేషెంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ 12/24 గం॥ డ్యూటీ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం 15-21వేలు, ఏజెంట్లకు 5000/- కమీషన్/ వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. Ph: 9133271122/ 9281452763 [H-793528]

■ Wanted Tele Callers, Marketing Executives, Field Executives, Digital Mktg, Data Providers, Cook & Office Boy for a Real Estate Company at Attapur. Call: 7032471624. [HA-12547]

■ Required Receptionist & liaison Officer with exp and good Communication skills Any degree, Work place Hyderabad. Company: PVC Projects. Call: 040 23338080, 8309961452, Email: adm.vineela@gmail.com [H-788476]

■ Urgent Required for Security guards location falaknuma, Hyd. 10th Pass, 12 hrs, Sal: 17,500, Food & Uniform, ESI, PF. PH: 9989187157 [H-793492]

■ Wanted Civil Engineers For Waterproofing Works. Call: 8790508663 [HA-6911]

■ Required Sr Accountant a Retired Bank Manager having Knowledge in Accounts Tally, GST & IT Filing, Salary Rs 30-35 K, Contact: 9000215191, mail:raaviconstructions@yahoo.in [H-788001]

■ VRP India Pvt Ltd, Marketing Exe, Lady Tele Callers, Sight & Production Engineer. Hayathnagar to Malkpur Buses is Avbl @ 9948080022, 9492357538 [HA-12539]

■ Required Female Telecallers for US based company. Location Midhani X Roads. Excellent English. Contract based Job from Nov. 27, 2023 to Apr. 15, 2024. Night Shift only. Ph: 7337098998 & 7993468447 [HA-6853]

■ REQUIRED CIVIL CONTRACTORS IRP Infra Tech Pvt Ltd, a leading telecom infrastructure company, is looking for CIVIL CONTRACTORS to execute Civil Foundation works for Telecom Towers and Solar Structures in various parts of Andhra Pradesh. Interested contractors can apply by E-mail to: civilirp23@gmail.com or contact us at: 79812 72969, 91604 42234 [OA-297]

FACULTY TEACHER

■ బి.ఏ ఇంగ్లీష్ టీచర్ I-X, హిందీ పండిట్ I-V మరియు సెక్యూరిటీ కావలెను. ది నోట్ బుక్ స్కూల్ పిల్లర్: 179 అత్తాపూర్. Ph: 7207888177 [HA-12541]

■ Wanted Telugu Teacher urgently for a High school at Charminar area. For details Cont: 8099816357 / 9052653175. [H-793618]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

దైవ సన్నిధానంలో ప్రత్యేక పూజలు



ఫిలింనగర్: విశాఖ శ్రీ శారదా పీఠపాలిత ఫిలింనగర్ దైవ సన్నిధానంలో విశాఖ శ్రీ శారద పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహా స్వామి పుట్టిన రోజు సందర్భంగా పాలకమండలి ప్రధాన కార్యదర్శి పరుచూరి గోపాలకృష్ణ, కోశాధికారి కాజా సూర్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు విశేషంగా రుద్ర, నవగ్రహ మంత్ర, సహిత ఆయుష్య హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. పరుచూరి గోపాలకృష్ణ మాట్లాడుతూ స్వామీజీ హిందూ ధర్మ పరిరక్షణకు ఆలయ అభివృద్ధికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చి దిశా నిర్దేశం చేస్తున్నారని వారికి పాలక మండలి పక్షాన కృతజ్ఞతా పూర్వక నమస్కారాలు తెలియజేశారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

నేడు ఉమెన్ ఈఎన్‌టీ స్పెషలిస్టుల మీట్

లక్డీకాపూల్: నగరంలో మొట్టమొదటి సారిగా లేడీ ఈఎన్‌టీ స్పెషలిస్టుల మీట్ జరగబోతుంది. ఆదివారం బంజారాహిల్స్‌లోని రాడిసన్ బ్లూ హోటల్‌లో ఏర్పాటు చేసిన ఈ మీట్‌కు దేశవ్యాప్తంగా 176 మంది ఉమెన్ ఈఎన్‌టీ వైద్య నిపుణులు హాజరుకానున్నారు. ఒక ప్రత్యేక కార్యక్రమంగా పేర్కొనే ఈ మీట్‌లో లేడీ ఈఎన్‌టీ ఫ్యాకల్టీలు ఒటోరినో లారిన్జాలజీలో చోటు చేసుకున్న తాజా పరిణామాలపై చర్చించనున్నారు. అదే విధంగా ఈఎన్‌టీ వైద్య విధానాల్లో ప్రస్తుత పురోగతిపై కూడా వీరు సమీక్షించనున్నారు.

వేటికవే ప్రత్యేకం..

- ఓటర్లకు గులాబీలతో స్వాగతం
- పోలింగ్ కేంద్రంలో పూర్తిగా యువ సిబ్బంది
- ఖైరతాబాద్‌లో 12... జూబ్లీహిల్స్‌లో 11

ఆకట్టుకోనున్న ఆదర్శ పోలింగ్ కేంద్రాలు





బంజారాహిల్స్: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనది. ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకునేలా ఎన్నికల సంఘం వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోంది. ఎప్పటికప్పుడు ప్రతి ఎన్నికల్లోనూ ఏదో ఒక ప్రత్యేకతను చాటుకుంటూ ఓటర్లను విశేషంగా ఆకర్షిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి నియోజక వర్గంలోనూ ఆకట్టుకునే విధంగా ప్రత్యేకతను చాటుతూ ఆదర్శ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించిన నేపథ్యంలో ఖైరతాబాద్ నియోజక వర్గ పరిధిలో ఐదు ఆదర్శ పోలింగ్ కేంద్రాలు, ఐదు మహిళా పోలింగ్ కేంద్రాలు, ఒక దివ్యాంగుల పోలింగ్ కేంద్రం, మరొకటి యువతకు ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. నియోజక వర్గ పరిధిలో మొత్తం 12 పోలింగ్ స్టేషన్లు వేటికవే ప్రత్యేకతను చాటుకోనున్నాయి. ఇక జూబ్లీహిల్స్ నియోజక వర్గంలో ఐదు ఆదర్శ పోలింగ్ స్టేషన్లు, ఐదు మహిళా పోలింగ్ స్టేషన్లు, ఒక దివ్యాంగుల పోలింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఈ పోలింగ్ బూత్‌లకు ఆకట్టుకునే రీతిలో ముఖద్వారాలను ఏర్పాటు చేసి పూలతో అలంకరించనున్నారు. ఆవరణ లోపల రంగురంగుల బెలూన్లతో ముస్తాబు చేస్తారు. ఓటర్లు పోలింగ్ బూత్‌లోకి అడుగు పెట్టగానే ఆహ్లాదకర వాతావరణం కనిపిస్తుంది. రిసెప్షన్ ఏర్పాటు చేస్తారు. సంప్రదాయ దుస్తుల్లో మహిళలు ఓటర్లకు ఎదురెళ్లి ఘనంగా స్వాగతం పలికారు. గులాబీపూలు ఇచ్చి ఓటు వేయడానికి వచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతారు. ఇలా మహిళా పోలింగ్ స్టేషన్లలో పూర్తిగా మహిళలు విధులు నిర్వహిస్తారు. యువతకు కేటాయించిన పోలింగ్ బూత్‌లలో యువత పూర్తిగా పోలింగ్ విధుల్లో ఉంటారు.

ఆకర్షణగా ఆదర్శ పోలింగ్ కేంద్రాలు..

ఆహ్లాదకరమైన వాతావరణంలో ఓటర్లు ఓటేసేలా ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజక వర్గాల పరిధిలో ఐదు చొప్పున ఆదర్శ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. పోలింగ్ కేంద్రంలోకి ఓటరు అడుగు పెట్టగానే కొత్త అనుభూతి కలిగేలా వీటిని ముస్తాబు చేయనున్నారు. గతంలో నియోజక వర్గానికి ఒకటి మాత్రమే ఏర్పాటు చేయగా ఇప్పుడు వాటిని ఐదుకు పెంచారు.

దివ్యాంగులు, యువతకు..

ప్రతి నియోజక వర్గంలో దివ్యాంగులు, యువతకు ఒక్కో పోలింగ్ కేంద్రాన్ని అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. దివ్యాంగులు, యువతకు ఓటర్లు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దివ్యాంగ పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగులే సిబ్బందిగా విధులు నిర్వహించనున్నారు. యువత కోసం ఏర్పాటు చేస్తున్న వాటిలో యువ ఉద్యోగులే విధులు నిర్వహించనున్నారు.

ఖైరతాబాద్‌లో ఆదర్శ పోలింగ్ కేంద్రాలివీ..

- నారాయణగూడ కేశవ మెమోరియల్ సైన్స్ కాలేజీ...
- ఖైరతాబాద్‌లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ ఎగ్జామినేషన్ హాల్
- బంజారాహిల్స్ రోడ్ నెం. 14లోని శ్రీ వెంకటేశ్వరనగర్ టీఎస్ స్టడీ సర్కిల్
- జూబ్లీహిల్స్ రోడ్ నెం. 72లోని ప్రశాసన్ నగర్ పట్టు పురుగుల కార్యాలయం
- జూబ్లీహిల్స్ రోడ్ నెం. 25లోని ఓబుల్ రెడ్డి స్కూల్

మహిళా పోలింగ్ స్టేషన్లు

- కింగ్ కోఠి భవన్స్ న్యూసైన్స్ కాలేజీ
- హిమాయత్‌నగర్ గౌతం మోడల్ స్కూల్
- సోమాజిగూడ రాజ్‌భవన్ రోడ్డులోని శ్రీ రవి శంకర్ విద్యామందిర్
- బేగంపేట ఉమానగర్ సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజీ
- బంజారాహిల్స్ రోడ్ నెం. 14 డీఏవీ పబ్లిక్ స్కూల్

దివ్యాంగుల పోలింగ్ స్టేషన్లు

- బంజారాహిల్స్ రోడ్ నెం. 2 కమలాపురి కాలనీలోని రిచ్‌మండ్స్ స్కూల్
- యువత పోలింగ్ కేంద్రం
- ఫిలింనగర్ రోడ్ నెం. 7లోని ఎమ్మార్సీ కాలనీ జీహెచ్ఎంసీ కమ్యూనిటీ హాల్

కాయా పండా... ఆశా..దోశా





ఓట్ల వేటలో నేతలు అలిసిపోయారు...ఇలా ఓట్ల ఆకలి తీర్చుకుంటూ కెమెరా కంటికి చిక్కారు. ఖైరతాబాద్ నియోజక వర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఫిలింనగర్‌లో దుర్గా భవానీనగర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్ దోశ తింటూ కనిపించారు... మరో వైపు కాంగ్రెస్ అభ్యర్థి పి. విజయారెడ్డి ప్రతాప్‌నగర్ ప్రచారంలో అరటి పండ్లు తింటూ కనిపించారు. – బంజారాహిల్స్

ఖైరతాబాద్ గులాబీ శ్రేణుల్లో ఫుల్‌జోష్



బంజారాహిల్స్ రోడ్ షోలో ఖైరతాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్‌తో మంత్రి కేటీఆర్

జంగ్ తెలంగాణ 2023

బంజారాహిల్స్: ఖైరతాబాద్ నియోజక వర్గంలో గులాబీ శ్రేణులు ఫుల్ జోష్‌లో ఉన్నాయి. శుక్రవారం రాత్రి నియోజక వర్గ పరిధిలోని బంజారాహిల్స్, ఖైరతాబాద్ ప్రాంతాల్లో మంత్రి కేటీఆర్ నిర్వహించిన రోడ్‌షోకు విశేష స్పందన రావడంతో పార్టీ శ్రేణులు నూతనోత్సాహంతో ఉరకలేస్తున్నాయి. మంత్రి ప్రసంగానికి ముస్లింలు ఫిదా అయ్యారు. మూడోసారి అధికారంలోకి రాగానే 24 గంటలు మంచినీటి సరఫరా జరుగుతుందని చేసిన కేసీఆర్ ప్రకటన వల్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. కాంగ్రెస్, బీజేపీలను తూర్పారబడుతూ కేటీఆర్ చేసిన ప్రసంగంతో యువత కేరింతలు కొడుతూ కరతాళ ధ్వనులతో హర్షం ప్రకటించారు. ఖైరతాబాద్ నియోజక వర్గ అభివృద్ధి ముందుకు సాగాలంటే దానం నాగేందర్‌ను మరోసారి గెలిపించుకోవాలని మంత్రి మరోమారు స్పష్టం చేశారు. ఇటు జహీరానగర్ చౌరస్తాలోనూ, అటు ఖైరతాబాద్ బడా గణేష్ చౌరస్తాలో రోడ్‌షోకు జనం పోటెత్తడంతో మంత్రి కూడా అభ్యర్థి దానం నాగేందర్‌ను అభినందించారు. భారీ సంఖ్యలో విచ్చేసిన జనాన్ని ఉద్దేశించి మంత్రి మరింత ఉత్సాహంగా మాట్లాడారు. గడువు ముగిసినా ప్రజలను చూసిన ఆయన మరింతగా నగరాభివృద్ధిపై ప్రసంగాన్ని కొనసాగించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే కారు గుర్తుకే ఓటేద్దామంటూ అందరితో పలుమార్లు చెప్పించారు.

సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం



- ఖైరతాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి విజయారెడ్డి
- పలు ప్రాంతాల్లో పాదయాత్ర
- నీరాజనాలు పలికిన ప్రజలు



వెంకటేశ్వరకాలనీ: దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడతానని ఖైరతాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పి. విజయారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆమె వెంకటేశ్వరకాలనీ డివిజన్ పరిధిలోని పంజగుట్ట ప్రతాప్‌నగర్, పంజాపహడ్, ఉప్పర్ బస్తీ ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించారు. పీజేఆర్ శిష్యులు, ఆయనతో అనుబంధం ఉన్న వారంతా విజయారెడ్డిని కలిసి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. స్థానిక కమ్యూనిటీ హాల్ స్థలాన్ని వేలం వేయాలని ఏకంగా కలెక్టర్ నిర్ణయం తీసుకోగా స్థానిక కమిటీ అడ్డుకోవడంతో ఆగిపోయిందని అక్కడ కమ్యూనిటీ హాల్ నిర్మించడంలో స్థానిక ప్రజాప్రతినిధులు పూర్తిగా విఫలమయ్యారని తాను గెలవగానే మొదటి ప్రాధాన్యతగా కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చారు. పంజాపహడ్ ప్రాంత వాసులకు ఇళ్ళపట్టాలు ఇప్పిస్తామని మభ్యపెట్టి తమ చుట్టూ తిప్పుకున్నారని ఇప్పటిదాకా వారి సమస్య అలాగే ఉందని ఆరోపించారు. బస్తీల్లో సమస్యలు పేరుకుపోయాయని డిసెంబర్ 3 తర్వాత ఒక్కో సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సమస్యల విషయంలో పీజేఆర్ తరహాలోనే తాను కూడా రాజీలేని పోరాటం చేస్తానని వెల్లడించారు. ఈ సందర్భంగా బస్తీవాసులు ఆమెకు ఘన స్వాగతం పలికి తమ ఇళ్లల్లోకి ఆహ్వానించారు. మహిళలు హారతులిచ్చి స్వాగతం పలికారు.





పంజగుట్ట ప్రతాప్‌నగర్, పంజాపహడ్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి పి. విజయారెడ్డి

నగరంలో నిజాం రుచులు



నిజామీ రుచులను ప్రారంభిస్తున్న ఏఎన్ రెస్టారెంట్స్ ఎండి జాన్వీ నారంగ్

బంజారాహిల్స్: నగరవాసులకు నిజాం రుచులను అందించేందుకు బంజారాహిల్స్ రోడ్ నెం.12లోని ఏఎన్ ప్యాలెస్‌లో ప్రత్యేక ఫుడ్ ఫెస్టివల్‌ను ఏర్పాటు చేసినట్లు ఏఎన్ రెస్టారెంట్స్ ఎండి జాన్వీ నారంగ్ తెలిపారు. శనివారం ఏఎన్ ప్యాలెస్‌లో ఏర్పాటు చేసిన హైదరాబాదీ ఫుడ్ ఫెస్టివల్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాత నగరంలో ఇప్పటికీ నిజామీ రుచులు కొన్ని చోట్ల లభిస్తున్నాయని ట్రెడిషనల్ నిజామీ రుచులను కొత్త నగరవాసులకు అందించేందుకు ఈ ఫుడ్‌ఫెస్టివల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బిర్యానీ వంటకాలతో పాటు ఖుర్బానీకా మీఠా, పాయ, ధమ్‌కా చికెన్, హలీంలతో పాటు 28 రకాల వంటకాలు ప్రదర్శించారు. నెల రోజుల పాటు ఈ ఫుడ్ ఫెస్టివల్ కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

స్వేచ్ఛగా ఓటు వినియోగించుకోవాలి



రహమత్‌నగర్: ఓటు హక్కును ప్రజలు స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సర్కిల్ 19 ప్రాజెక్ట్ అధికారిణి జానకి విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్ట్ పరిధిలోని శ్రీరాంనగర్‌లో శనివారం ఇంటింటికి వెళ్లి పోలింగ్ స్లిప్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు రాజ్యాంగం ప్రసాదించిన వరమని, దీనిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. అంగన్వాడీ టీచర్లు అనిత, రజిత, ధనలక్ష్మీ పాల్గొన్నారు.

వలస కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలి

హిమాయత్‌నగర్: ముంబైతో సహా వివిధ రాష్ట్రాల్లో ఉన్న వలస కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ముంబై తెలంగాణ బహుజన పోరం నాయకులు, మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొక్కెర భూమన్న మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం బషీరాబాగ్ దేశోద్ధారక భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వలస కార్మికులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని, వారి పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో 20 లక్షలకు పైగా వలస కార్మికులు ఉన్నారని, వారిలో ఎక్కువ మంది ముంబైలో నివసిస్తున్నారన్నారు. రాజకీయ పార్టీలకు ఎన్నికల సమయంలో మాత్రమే వారు గుర్తుకు వస్తారన్నారు. ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి వారిని తీసుకువస్తున్నారని, తర్వాత వారి సమస్యలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నల్గొండ, మహబూబ్‌నగర్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల నుంచి ముంబైకి ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశా రు. త్వరలో ఎమ్మెల్సీ కవితతో పాటు బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నేతలను కలిసి వినతిపత్రాలు అందజేస్తామన్నారు. సమావేశంలో నాయకులు ఇటుక రాజు మాదిగ, చుక్క అంజయ్య, సి.రవీందర్, కొమ్ము అంజయ్య, జి.శేఖర్, సి.హెచ్.గణేష్ ముదిరాజ్, మూలవాసి మాటాజ్, తెలంగాణ ఉద్యమకారుల పోరం ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మతోన్మాద శక్తుల ఓటమే ధ్యేయం



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ సుధాకర్

లిబర్టీ: శాసన సభ ఎన్నికల్లో తటస్థంగా ఉండాలని ఆమ్‌ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ నిర్ణయించింది. ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో మతాన్ని మతోన్మాద శక్తులను ఓడించేందుకు క్రియాశీలక భూమిక పోషించాలని నిర్ణయించింది. ఆమ్‌ఆద్మీ పార్టీ కేంద్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశమై ఈ పర్యాయం తెలంగాణ ఎన్నికల్లో ప్రత్యక్షంగా పాల్గొనకుండా బీజేపీ, ఎంఐఎం పార్టీలను ఓడించాలని పార్టీ శ్రేణులను ఆదేశించినట్లు తెలంగాణ ఆమ్‌ఆద్మీ పార్టీ కన్వీనర్ డాక్టర్ డి.సుధాకర్ వెల్లడించారు. శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మతోన్మాద శక్తులను వ్యతిరేకంగా వచ్చే ఎన్నికల్లో క్రియాశీలక భూమిక పోషిస్తామన్నారు. ప్రజాదరణతో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు ఉచిత విద్యుత్ తాగునీరు, విద్య, వైద్యం అందిస్తూ దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. 2024లో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రధానమంత్రి అభ్యర్థిగా అరవింద్ కేజ్రీవాల్ అవుతారనే భయంతోనే బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేసి కేసులు నమోదు చేస్తుందని ఆరోపించారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మతోన్మాద పార్టీలను ఓడించి అభ్యుదయ సామ్యవాద లౌకిక అభ్యర్థులకు ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆమ్‌ఆద్మీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మాగంటి అనుచరుడి వీరంగం?



యువకుడిపై దాడి చేస్తున్న తన్నుఖాన్

శ్రీనగర్‌కాలనీ: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అనుచరుడు, బీఆర్ఎస్ పార్టీ నేత తన్ను ఖాన్ ఎన్నికల వేళ వివాదంలో చిక్కుకున్నారు. ఆయన నలుగురు యువకుల్ని కొట్టిన వీడియో శనివారం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇప్పటికే కొద్ది వారాల క్రితం మాగంటి గోపీనాథ్ పీఏ సైతం ఇలా రోడ్డుపై ఓ వ్యక్తిని చితకబాదడం పెద్ద సంచలనంగా మారిన విషయం తెలిసిందే. తాజాగా తన్నుఖాన్ కొట్టిన ఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితుల నుండి ఎలాంటి ఫిర్యాదు లేకపోవడంతో పోలీసులు స్పందించలేదు. కానీ అంతర్గతంగా దీనిపై విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. అసలు తన్నుఖాన్ ఆ ఇద్దరు వ్యక్తులను ఎందుకు కొట్టాడన్న విషయం తెలియరాలేదు. అయితే..వీడియో ఇప్పటిది కాదని, చాలా నెలల క్రితంది అని కూడా చెబుతున్నారు. ఎన్నికల వేళ ప్రతిపక్ష పార్టీ నేతలు కావాలనే ఈ వీడియోను వైరల్ చేశారని మాగంటి వర్గీయులు ఆరోపిస్తున్నారు. మరోవైపు రౌడీషీటర్ అయిన తన్నుని ఎన్నికల నిబంధనల ప్రకారం ఎందుకు బైండోవర్ చేయలేదని ప్రతిపక్షాలు సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించాయి. సీపీ ఈ విషయంలో స్పందించి చర్యలు తీసుకోవాలని కోరాయి. ఇక దీనిపై పోలీసులు నేరుగా ఎలా స్పందిస్తారో చూడాలి.

యాదాద్రి విగ్రహ మార్పిడిపై సీబీఐ విచారణ జరిపించాలి

హిమాయత్‌నగర్: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి విగ్రహ మార్పిడిపై సీబీఐ విచారణ జరిపించాలని అఖిల భారత హిందూ మహాసభ ఉపాధ్యక్షులు రవిరంజన్ సింగ్ డిమాండ్ చేశారు. ఆలయ నిర్మాణం తర్వాత పాత విగ్రహాన్ని తీసివేసి కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేశారని, పాత ఆలయంలో ఉన్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి రాతి విగ్రహాన్ని ఎక్కడ ఉంచారో రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. శనివారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో న్యాయవాది డి.హెచ్.ఉపాధ్యాయ, జగదీశలతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. అతి పురాతనమైన శ్రీలక్ష్మీనరసింహస్వామి రాతి విగ్రహాన్ని తొలగించి పూతలు పూసిన కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేశారని ఆరోపించారు. తాము యాదగిరిగుట్టను సందర్శించినప్పుడు ఈ అనుమానం వచ్చిందన్నారు. మెరుగులు దిద్దిన విగ్రహాన్ని ఏర్పాటు చేయడంలో ఆంతర్యం ఏమిటని, దీనిపై ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేస్తున్నామన్నారు. ఇప్పటికే యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో విగ్రహ మార్పిడిపై ఫిర్యాదు చేశామన్నారు. సీబీఐచే విచారణ జరిపితేనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థికి రూ. లక్ష విరాళం



దానం నాగేందర్‌కు రూ.లక్ష విరాళం అందజేస్తున్న తన్నీరు మేఘన

ఫిలింనగర్: నగరంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఫ్యాషన్ డిజైనర్‌గా పని చేస్తున్న ఓ యువతి బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు రూ.లక్ష విరాళాన్ని అందజేసి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశారు. ఫిలింనగర్‌లోని ఛత్రపతి శివాజీనగర్ బస్తీకి చెందిన తన్నీరు రాములు కుమార్తె తన్నీరు మేఘన ఫ్యాషన్ డిజైనర్‌గా పని చేస్తున్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నగరాభివృద్ధి జరగడంతో పాటు ఫ్యాషన్ రంగం కూడా ఎంతో అభివృద్ధి చెందిందని దీంతో యువతకు కూడా పెద్ద ఎత్తున అవకాశాలు వచ్చాయని మరోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు తన వంతు సాయంగా తన రెండు నెలల జీతం రూ.లక్షను పార్టీకి విరాళంగా అందిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

26న వనభోజన మహోత్సవం



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న హనుమంత రెడ్డి ..

పంజగుట్ట: గ్రేటర్ రాయలసీమ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఈ నెల 26న ఆదివారం మియాపూర్ ఎక్స్ రోడ్డు వద్ద ఉన్న నరేన్ గార్డెన్స్‌లో వనభోజన మహోత్సవం నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ వ్యవస్థాపక వర్కింగ్ ప్రెసిడెంట్, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఎ.హనుమంత రెడ్డి తెలిపారు. శనివారం పంజగుట్ట లోని అసోసియేషన్ కార్యాలయంలో వనభోజన మహోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. నెల్లూరు, ప్రకాశం, కర్నూలు, కడప, చిత్తూరు, అనంతపురం జిల్లాలకు చెందిన సుమారు 15 లక్షల మంది గ్రేటర్ రాయలసీమ వాసులు నగరంలో నివాసముంటున్నట్లు తెలిపారు. అందరినీ సంఘటితం చేసేందుకు రాయలసీమ సంస్కృతి, సాంప్రదాయాలను ముందుతరాలకు అందించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 150 మంది జంటలతో రుద్రాభిషేకం నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తదనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ రంగాల్లో సేవ చేసిన వారికి, ప్రతిభ కనబర్చిన వారికి రాయలసీమ రత్నం బిరుదులు ఇస్తామన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణ రెడ్డితో పాటు హైకోర్టు న్యాయమూర్తులు, ఐఏఎస్, ఐపీఎస్, సినీ, రాజకీయ, పారిశ్రామిక ప్రముఖులు హాజరుకానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాఘవ్, కమిటీ సభ్యులు సుబ్రహ్మణ్యం రెడ్డి, సురేందర్ రెడ్డి, ధర్మతేజ, భరత్ కుమార్, మధుసుధన్ రెడ్డి, కోశేశ్వర్ రెడ్డి, సుబ్బురెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మధుసూదన్ చౌదరి, రఘునాథ రెడ్డి పాల్గొన్నారు.

హామీలు నమ్మి మోసపోవద్దు

లిబర్టీ: రాజకీయ పార్టీలు ఇస్తున్న హామీలు వాగ్దానాలు, హామీలు నమ్మి మోసపోవద్దని బీసీ దళ్ జాతీయ అధ్యక్షులు దుండ్రు కుమారస్వామి బీసీలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో గెలవాలన్న ఆలోచనతో పలు రాజకీయ పార్టీలు హామీలు వాగ్దానాల వర్షం కురిపిస్తున్నాయని వాటికి ఆకర్షితులై బీసీలు మోసపోతే మళ్లీ ఐదేళ్లు బానిస బతుకులు తప్పవన్నారు. రాష్ట్ర కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీతో పాటు ఇతర రాజకీయ పార్టీలు ఆచరణ సాధ్యం కాలనీ హామీలు ఇస్తున్నాయన్నారు. ఈ హామీల అమలుకు ఏ విధంగా ఆర్థిక వనరులు సమీకరించుకుంటాము ఎప్పటిలోగా అమలు చేస్తామని స్పష్టంగా ప్రకటించలేకపోతున్నాయన్నారు. బీసీ ముఖ్యమంత్రి పేరుతో బీజేపీ బీసీల జపం చేస్తుందన్నారు. సమావేశంలో సాయి, నవ్య, చరణ్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

దశాబ్దాల సమస్యలు పరిష్కరించా

- ఖైరతాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్
- జోరుగా ఎన్నికల ప్రచారం
- అభివృద్ధిని చూసి ఓటేయాలని వినతి



గౌతంనగర్‌లో బస్తీవాసులతో మాట్లాడుతున్న దానం

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్ 18 బస్తీల్లో తన ఐదేళ్ల పదవీ కాలంలో రూ. కోట్లు వెచ్చించి కొత్తగా సీసీ రోడ్లు వేయడమే కాకుండా ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపానని ఖైరతాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన ఫిలింనగర్‌లోని మాగంటి కాలనీ, గౌతంనగర్, భగత్‌సింగ్ కాలనీ, దుర్గా భవానీనగర్, బాబు నాయడు నగర్, వినాయకనగర్ బస్తీల్లో పర్యటించారు. స్థానికులతో మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రోడ్లు, డ్రైనేజీ మంచినీటి సమస్యలను పరిష్కరించిన ఘనత తమకే దక్కుతుందన్నారు. స్థానికులు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, గృహలక్ష్మి, తదితర పథకాలకు దరఖాస్తు చేసుకోగా ప్రతి దరఖాస్తుదారుడు లబ్ధి పొందాడని వచ్చే నెల నుంచి వాటి పంపిణీ కార్యక్రమం చేపడతామన్నారు. ఇందులో భాగంగానే కేసీఆర్ భరోసాపై విస్తృతంగా ప్రచారం చేశారు. స్థానికులు వందల సంఖ్యలో నాగేందర్‌కు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు.



మాగంటి కాలనీలో..



పారిశుద్ధ్య కార్మికులతో ఫిలింనగర్‌లో..



దుర్గా భవానీనగర్‌లో...

“ భావోద్వేగాలపరంగా చూస్తే ఇది చాలా పెద్ద క్షణం అనడంలో సందేహం లేదు. ఫైనల్ మ్యాచ్ ప్రాధాన్యత ఏమిటో నాకు బాగా తెలుసు. కఠోర శ్రమ తర్వాత ఇక్కడి వరకు వచ్చాం. అయితే ఈరోజు ఎంతో ప్రత్యేకమనే ఆలోచనను పక్కన పెట్టి నాతో పాటు మిగతా సహచరులంతా ఆటపై మాత్రమే దృష్టి పెట్టడం అవసరం. మ్యాచ్ గెలిస్తే మంచిదే కానీ అనవసరంగా ఒత్తిడి పెంచుకోను. ఈ ప్రయాణాన్ని బాగా ఆస్వాదించా. కీలక సమయాల్లో ఒత్తిడిని అధిగమించి బాగా ఆడటం ముఖ్యం. డ్రెస్సింగ్ రూమ్‌లో కూడా ప్రశాంతంగా ఉండేందుకే ప్రయత్నిస్తున్నాం. మ్యాచ్ రోజున పిచ్‌ను చూసిన తర్వాతే ఏం చేయాలనేది నిర్ణయిస్తాం. 2011లో నాకు ఏం జరిగిందనేది ఇప్పుడు అనవసరం. కానీ ఈ వయసులో ఫైనల్ మ్యాచ్‌కు సారథిగా వ్యవహరించడం సంతోషంగా ఉంది. ఇది సాధ్యమవుతుందని నేనెప్పుడూ ఊహించలేదు. **–రోహిత్ శర్మ, భారత కెప్టెన్**

ఆరంభంలో మా ఆట తర్వాత మేం అన్నీ సమీక్షించుకొని విజయాల బాట పట్టాం. అది మాలో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. ప్రత్యర్థికి సవాల్ విసరాలంటే మా అత్యుత్తమ దశలోనే ఉండాల్సిన అవసరం లేదు. మేం విజయానికి దారులు వెతుక్కోగలం. ఇప్పుడు ఆడుతున్నవారెవరూ అప్పుడు లేరు కాబట్టి 2003 గురించి ఆలోచన అనవసరం. అయితే మైదానంలో 1 లక్షా 30 వేల మంది ప్రేక్షకులు ఉంటారని, వారంతా భారత్‌కే మద్దతిస్తారని మాకు తెలుసు. ఓటమి లేకుండా దూసుకుపోతున్న అలాంటి జట్టును నిలువరించి స్టేడియాన్ని నిశ్శబ్దంగా మార్చాలని కోరుకుంటున్నాం. అదే జరిగితే అంతకు మించిన సంతృప్తి ఉండదు. **–ప్యాట్ కమిన్స్, ఆస్ట్రేలియా కెప్టెన్**

44 వన్డేల్లో భారత జట్టుకు రోహిత్ శర్మ కెప్టెన్‌గా వ్యవహరించిన మ్యాచ్‌లు. ఇందులో భారత్ 34 మ్యాచ్‌ల్లో గెలిచింది. 9 మ్యాచ్‌ల్లో ఓడింది. ఒక మ్యాచ్ రద్దయింది.

14 వన్డేల్లో ఆస్ట్రేలియా జట్టుకు కమిన్స్ కెప్టెన్‌గా వ్యవహరించిన మ్యాచ్‌లు. ఇందులో ఆస్ట్రేలియా 11 మ్యాచ్‌ల్లో గెలిచింది. 3 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది.

చక్ దే ఇండియా...

నేడు వన్డే ప్రపంచకప్ ఫైనల్
ఆస్ట్రేలియాతో భారత్ ‘ఢీ’

మూడో టైటిల్‌పై టీమిండియా గురి

ఆరో ట్రోఫీ వేటలో ఆసీస్

హోరాహోరీ పోరుకు సర్వం సిద్ధం

మధ్యాహ్నం 2 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్, హాట్ స్టార్‌లలో ప్రత్యక్ష ప్రసారం



రోహిత్ మెరుపు ప్రదర్శనలు... కోహ్లి అద్భుత బ్యాటింగ్ విన్యాసాలు... శ్రేయస్, రాహుల్ దూకుడు... షమీ వికెట్ల వరద... జడేజా ఆల్‌రౌండ్ ప్రదర్శన... గత పది మ్యాచ్‌లలో ఇవన్నీ అభిమానుల మనసుల్లో ముద్రించుకుపోయాయి... ఇప్పుడు మరొక్కసారి ఇలాంటి ఆట కావాలి... టోర్నీ ఆసాంతం చూపించిన ఎదురులేని ప్రదర్శనను ఇంకోసారి చూపించి మరెప్పటికీ మరచిపోలేని చిరస్మరణీయ జ్ఞాపకంగా మిగల్చాలి.

ఏకంగా పది విజయాలు... ప్రపంచకప్ లీగ్ దశలో తొమ్మిది మంది ప్రత్యర్థులపై తిరుగులేని ఆధిపత్యం... సెమీఫైనల్లోనూ అదే జోరు... ఇంత అసాధారణ ఆటతో టీమిండియా ఫైనల్ చేరుతుందని ఎవరూ ఊహించలేదు. కానీ రోహిత్ శర్మ బృందం దానిని చేసి చూపించింది. ఒక్క ఓటమి లేకపోవడమే కాదు...అసలు లోపమే లేని దుర్భేధ్యమైన ఈ జట్టు విశ్వ విజేతగా నిలవాలి.

ఒకరు, ఇద్దరో కాదు... భారత జట్టులో ఒకరికి తీసిపోని విధంగా మరొకరి ప్రదర్శన కొనసాగింది. ఏ ఒక్క ఆటగాడిపైనో ఆధార పడకుండా సమష్టితత్వంతో జట్టు విజయాలు అందుకుంది... అదే ఇప్పుడు జట్టు బలం... ఎవరూ విఫలమైనా నేనున్నానంటూ జట్టు కోసం తర్వాతి ఆటగాళ్లు సిద్ధమయ్యారు. ఇదే ఆట ఇప్పుడు ప్రపంచకప్ గెలిపించాలి... కోట్లాది అభిమానుల ఆశలను నిజం చేయాలి.

అయితే ఎదురుగా ఉన్నది మామూలు జట్టు కాదు... ఐదుసార్లు విశ్వవిజేతగా నిలవడం మాత్రమే కాదు... అంగుళం అవకాశం లేని చోట నుంచి కూడా అవకాశాలు సృష్టించుకొని ప్రత్యర్థిని పడగొట్టగల నైపుణ్యం ఉన్న ఆస్ట్రేలియా... ఈ టోర్నీలోనూ ఆరంభంలో తడబడిన ఆ జట్టు తర్వాత తనేంటో చూపించింది... ఒత్తిడి అనే పదానికి అర్థం తెలియని కంగారూలను భారత్ అడ్డుకోవాలి.

చివరగా... ప్రతీకారం అనే మాటకు క్రికెట్ భాషలో అర్థం తీసుకుంటే అదే ప్రత్యర్థిని అదే తరహా వేదికపై అదే స్థాయిలో ఓడించాలి... అలా చూస్తే 2003లో ఆస్ట్రేలియా చేతిలో ఫైనల్లో ఓడిన భారత్‌కు 20 ఏళ్ల తర్వాత దక్కిన అవకాశమిది... ఆసీస్‌ను పడగొట్టి మూడోసారి భారత్ విశ్వవిజేతగా నిలవాలని, మైదానంలో లక్ష మంది అభిమానుల సమక్షంలో రోహిత్ శర్మ జట్టు ప్రపంచకప్‌ను సగర్వంగా ఎత్తుకోవాలని యావత్ భారతం ఆశిస్తోంది.

అహ్మదాబాద్: వన్డే వరల్డ్ కప్–2023 ఆఖరి సమరానికి రంగం సిద్ధమైంది. 45 రోజుల్లో 48 మ్యాచ్‌ల తర్వాత ఇప్పుడు జగజ్జేతను తేల్చే తుది పోరుకు సమయం వచ్చేసింది. సొంతగడ్డపై అసంఖ్యాక అభిమానుల ఆశల పల్లకిని మోస్తూ మూడో టైటిల్‌పై దృష్టి పెట్టిన భారత జట్టు ఫైనల్లో భారీ అంచనాలతో బరిలోకి దిగుతోంది. నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా జరగనున్న ఈ మ్యాచ్‌లో ఫేవరెట్‌లలో ఒకటిగా భావించిన మరో టాప్ జట్టు ఆస్ట్రేలియాతో భారత్ తలపడనుంది. బలాబలాలు, ఫామ్ దృష్ట్యా సహజంగానే భారత్ వైపే మొగ్గు కనిపిస్తుండగా... నాకౌట్ మ్యాచ్‌లలో తమ ఆటను రెట్టింపు స్థాయికి తీసుకెళ్లే ఆసీస్ కూడా సర్వసన్నద్ధమైంది. ఇరు జట్ల మధ్య జరిగిన లీగ్ మ్యాచ్‌లో భారత్ విజయంతో పైచేయి సాధించినా... ఆరంభ దశలో ఆసీస్ కూడా పదునైన బౌలింగ్‌తో ఆధిపత్యం చూపించగలిగిందనేది వాస్తవం. అన్ని రకాలుగా హోరాహోరీగా సాగే అవకాశం ఉన్న ఈ పోరును గెలిచే వరల్డ్ చాంపియన్ ఎవరనేది మరికొన్ని గంటల్లో తేలిపోనుంది.

అదే జట్టుతో...

టోర్నీలో తొలి నాలుగు మ్యాచ్‌ల తర్వాత భారత్ తమ తుది జట్టును మార్చింది. గత ఆరు మ్యాచ్‌లలో అదే టీమ్ ప్రత్యర్థి జట్లను ఓడించింది. ఫలితాలు అద్భుతంగా రావడంతో పాటు ప్రతీ ఆటగాడు తనదైన రీతిలో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. కాబట్టి తుది జట్టును మార్చాల్సిన అవసరమే రాలేదు. బ్యాటింగ్‌లో విరాట్ కోహ్లి 711 పరుగులతో శిఖరాన ఉండగా, రోహిత్ శర్మ ఏకంగా 125 స్ట్రయిక్‌రేట్‌తో 550 పరుగులు చేశాడు. ఆరంభంలో తడబడిన శ్రేయస్ అయ్యర్ ఆ తర్వాత చెలరేగి 526 పరుగులు సాధించాడు. డెంగీ జ్వరం కారణంగా తొలి రెండు మ్యాచ్‌లకు దూరమైనా... ఆ తర్వాత కూడా నాలుగు అర్ధ సెంచరీలు సాధించి వందకు పైగా స్ట్రయిక్‌రేట్‌తో ఆడుతున్న శుబ్‌మన్ గిల్ కూడా రోహిత్‌కు సరైన ఓపెనింగ్ జోడీగా నిలిచాడు. కేఎల్ రాహుల్ కీలక దశలో తన విలువేమిటో చూపించగా... సూర్యకుమార్ కూడా అవకాశం దక్కితే చెలరేగిపోగలడు. ఇలాంటి టాప్–6 బ్యాటింగ్ దళంతో టీమిండియా విజయంపై అంచనాలు పెంచుతోంది. ఆ ఆర్డర్‌ను నిలువరించడం ఆసీస్‌కు అంత సులువు కాదు. అందరూ వికెట్లు తీయగల సామర్థ్యం ఉన్న ఐదుగురు బౌలర్ల బృందంతో టీమిండియా మరింత బలంగా ఉంది. ఆస్ట్రేలియాతో లీగ్ మ్యాచ్ ఆడని షమీని ఆ జట్టు ఫైనల్లో ఏమాత్రం ఎదుర్కోగలదనేది చూడాలి. బుమ్రా, సిరాజ్ కూడా ఆరంభంలో ప్రత్యర్థిని కట్టిపడేయగలరు. ఇక రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్ విసిరే స్పిన్ ప్రశ్నలకు ఆసీస్ వద్ద జవాబు దొరకడం కష్టమే.



ఓపెనర్లే బలం...

వరల్డ్ కప్ తొలి రెండు మ్యాచ్‌లలో ఓడి పేలవంగా కనిపించిన ఆస్ట్రేలియా ఆ తర్వాత ఒక్కసారిగా తమదైన శైలిలో పుంజుకుంది. వరుసగా ఎనిమిది విజయాలు సాధించిన ఆ టీమ్ కూడా ఫైనల్‌కు అన్ని విధాలుగా సన్నద్ధమైంది. టాప్–3లో డేవిడ్ వార్నర్, ట్రవిస్ హెడ్, మిచెల్ మార్ష్‌లు ఒకే తరహాలో విధ్వంసకర బ్యాటింగ్ చేయగల సమర్థులు కావడం జట్టు ప్రధాన బలం. పవర్‌ప్లేలోనే వీరు తమ ఆటతో మ్యాచ్ గమనాన్ని శాసించగలరు. పరిస్థితి మారితే జట్టును ఆదుకునేందుకు తర్వాతి స్థానాల్లో స్పిన్‌ను సమర్థంగా ఎదుర్కోగల స్టీవ్ స్మిత్, లబుషేన్ ఉన్నారు. కనీసం 30 ఓవర్లు దాటాక క్రీజ్‌లోకి వస్తే మ్యాక్స్‌వెల్ మరింత ప్రమాదకరంగా మారిపోగలడు. అయితే గత కొంత కాలంగా కొన్ని మ్యాచ్‌లలో అనూహ్యంగా కుప్పకూలిన రికార్డు కూడా ఆసీస్‌కు ఉంది. దక్షిణాఫ్రికాతో సెమీస్‌లో కూడా ఆ జట్టు బ్యాటింగ్ బలహీనతలు బయట పడ్డాయి. దాంతో అంత ఆసీస్ అభేద్యమైన జట్టేమీ కాదని తేలిపోయింది. ఫైనల్లో దీనిని ఆ జట్టు సవరించుకోవాలి. బౌలింగ్‌లో హాజల్‌వుడ్ మాత్రమే ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచగలుగుతున్నాడు. కమిన్స్ కీలక సమయాల్లో వికెట్లు తీసినా... ఆరంభంలో గతి తప్పి భారీగా పరుగులిచ్చే స్టార్క్ నియంత్రణ పాటించాల్సి ఉంది. ఆడమ్ జంపా స్పిన్ భారత్‌లాంటి జట్టుపై ఏమాత్రం పని చేస్తుందనేది చూడాలి. ఓవరాల్‌గా భారత్‌తో పోలిస్తే ఆసీస్ కాస్త వెనుకబడే ఉంది. కానీ అసలు సమయాల్లో తమలోని పోరాటపటిమను చూపించే తత్వమే ఆ జట్టు బలం.

పిచ్, వాతావరణం

సాధారణ బ్యాటింగ్ పిచ్. పూర్తిగా అటు బ్యాటింగ్‌కు గానీ, ఇటు బౌలింగ్‌కు కానీ ఏకపక్షంగా స్పందించని పిచ్ ఇది. నిలదొక్కుకుంటే చక్కగా పరుగులు రాబట్టవచ్చు. బౌలర్లూ ప్రభావం చూపించేందుకు అవకాశం ఉంది. భారత్, పాకిస్తాన్ మ్యాచ్ ఇదే పిచ్‌పై జరిగింది. మ్యాచ్ రోజు వర్ష సూచన లేదు. ఫైనల్‌కు సోమవారం రిజర్వ్ డే ఉంది.

తుది జట్ల వివరాలు (అంచనా)

భారత్: రోహిత్ (కెప్టెన్), గిల్, కోహ్లి, అయ్యర్, రాహుల్, సూర్యకుమార్, జడేజా, షమీ, బుమ్రా, కుల్దీప్, సిరాజ్.

ఆస్ట్రేలియా: కమిన్స్ (కెప్టెన్), వార్నర్, హెడ్, మార్ష్, స్మిత్, లబుషేన్, మ్యాక్స్‌వెల్, ఇన్‌గ్లిస్, స్టార్క్, హాజల్‌వుడ్, జంపా.

104 వన్డే ప్రపంచకప్ టోర్నీల చరిత్రలో (1975–2023) ఆస్ట్రేలియా ఆడిన మొత్తం మ్యాచ్‌లు. ఇందులో 77 మ్యాచ్‌ల్లో ఆస్ట్రేలియా గెలిచింది. 25 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఒక మ్యాచ్ ‘టై’ అయింది. ఒక మ్యాచ్ రద్దయింది.

94 వన్డే ప్రపంచకప్ టోర్నీల చరిత్రలో (1975–2023) భారత్ ఆడిన మొత్తం మ్యాచ్‌లు. ఇందులో 63 మ్యాచ్‌ల్లో భారత్ గెలిచింది. 29 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఒక మ్యాచ్ ‘టై’ అయింది. ఒక మ్యాచ్ రద్దయింది.

13 వన్డే ప్రపంచకప్ టోర్నీల చరిత్రలో భారత్, ఆస్ట్రేలియా జట్లు ముఖాముఖిగా 13 సార్లు తలపడ్డాయి. భారత్ 5 మ్యాచ్‌ల్లో, ఆస్ట్రేలియా 8 మ్యాచ్‌ల్లో గెలుపొందాయి. అహ్మదాబాద్‌లో ఈ రెండు జట్ల మధ్య మూడు మ్యాచ్‌లు జరిగాయి. 2 మ్యాచ్‌ల్లో భారత్, 1 మ్యాచ్‌లో ఆస్ట్రేలియా గెలిచాయి. అహ్మదాబాద్‌లోనే జరిగిన 2011 ప్రపంచకప్ క్వార్టర్ ఫైనల్లో ఆస్ట్రేలియాపై భారత్ గెలిచి సెమీఫైనల్ చేరింది.

8 ఇప్పటి వరకు జరిగిన 12 వన్డే ప్రపంచకప్ టోర్నీల ఫైనల్స్‌లో ఎనిమిది సార్లు తొలుత బ్యాటింగ్ చేసిన జట్టు విజేతగా నిలిచింది. నాలుగు సార్లు ఛేజింగ్ చేసిన జట్టు చాంపియన్‌గా నిలిచింది. ఆస్ట్రేలియా జట్టు 3 సార్లు తొలుత బ్యాటింగ్ చేసి.. 2 సార్లు ఛేజింగ్‌లో... భారత జట్టు ఒకసారి తొలుత బ్యాటింగ్ చేసి, మరొకసారి ఛేజింగ్‌లో గెలిచింది.

3 గత మూడు వన్డే ప్రపంచకప్ టోర్నీ టైటిల్స్‌ను ఆతిథ్య జట్లే సొంతం చేసుకున్నాయి. 2011లో భారత్, 2015లో ఆస్ట్రేలియా, 2019లో ఇంగ్లండ్ జట్లు విజేతగా నిలిచాయి.

359 వన్డే ప్రపంచకప్ క్రికెట్ టోర్నీ ఫైనల్స్‌లో నమోదైన అత్యధిక టీమ్ స్కోరు. భారత జట్టుతో జొహానెస్‌బర్గ్‌లోని వాండరర్స్ స్టేడియంలో జరిగిన 2003 ప్రపంచకప్ ఫైనల్లో తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా 50 ఓవర్లలో 2 వికెట్లకు 359 పరుగులు చేసింది. ఈ మెగా ఈవెంట్ ఫైనల్స్‌లో అత్యల్ప స్కోరు చేసిన జట్టుగా పాకిస్తాన్ నిలిచింది. 1999 ప్రపంచకప్ ఫైనల్లో ఆస్ట్రేలియాతో లార్డ్స్ మైదానంలో తొలుత బ్యాటింగ్‌కు దిగిన పాకిస్తాన్ 39 ఓవర్లలో 132 పరుగులకు ఆలౌటైంది. ఓవరాల్‌గా 12 ప్రపంచకప్ ఫైనల్స్‌లో 300 అంతకంటే ఎక్కువ స్కోరు చేసిన ఏకైక జట్టుగా ఆస్ట్రేలియా నిలిచింది.

ఇటు ఫైనల్... అటు జిగేల్!

ఆట మొదలవ్వాలంటే ముందు టాస్ పడాలి. కానీ ఈ టాస్ కంటే ముందు కనువిందు చేసే విన్యాసాలెన్నో నరేంద్ర మోదీ స్టేడియాన్ని ఆద్యంతం రంజింపచేసేలా భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ప్రత్యేక ఏర్పాట్లు, అరుదైన ఘట్టాలు ఆవిష్కరించనుంది.

అహ్మదాబాద్: భారత్, ఆస్ట్రేలియాల మధ్య నేడు నరేంద్రమోదీ స్టేడియంలో జరిగే ఫైనల్ పోరు వికెట్లు, మెరుపులతోనే కాదు... మిరుమిట్లు, వెలుగుజిలుగులతో నెక్స్ట్ లెవెల్ వినోదాన్ని పంచేందుకు సిద్ధమైంది. ఆటకుముందే ఎయిర్‌షో, ఆట మధ్యలో లేజర్ షో, సంగీత విభావరి ఆఖర్లో కనివినీ ఎరుగని రీతిలో బాణాసంచా మిరుమిట్లు ఆకాశానికి పందిరి పరచనుంది.

వైమానిక ‘షో’కులద్దుకొని

ఆట ప్రారంభానికి ముందు ఎంతో హంగామా మైదానంలో నడువనుంది. నేలని టాస్ నాణెం ముద్దుపెట్టుకుంటే... నింగిని ఎయిర్ షో సెల్యూట్ చేస్తుంది. భారత వైమానిక దళానికి చెందిన ‘ది సూర్యకిరణ్ ఏరోబాటిక్’ టీమ్ ఆకాశంలో విన్యాసాలతో అలరించనుంది. తొమ్మిది ప్రత్యేక ఫైటర్లతో పది నిమిషాల పాటు ఈ ఎయిర్ షో ప్రేక్షకుల్ని ఆకట్టిపడేయనుంది. దీనికి సంబంధించి శుక్ర, శని వారాల్లో రిహార్సల్స్ కూడా పూర్తిచేశారు.

చాంపియన్ కెప్టెన్లకు సలామ్



ఇంతకుముందెపుడు జరగని విధంగా... ప్రపంచ కప్ చరిత్రలోనే నిలిచిపోయే మధురఘట్టానికి చాంపియన్ కెప్టెన్లు విశిష్ట అతిథులు కానున్నారు. 1975, 1979, 1983, 1987, 1992, 1996, 1999, 2003, 2007, 2011, 2015, 2019... ఈ పన్నెండు ప్రపంచకప్‌ల విజయసారథులకు విశేషరీతిలో బ్లేజర్లు, జ్ఞాపికలతో సత్కరించే కార్యక్రమం జరుగనుంది.



ప్రీతమ్ గానాబజానా

‘ధూమ్’ సిరీస్‌లకే ధూమ్ మచాలేతో సినీప్రియుల్ని వెర్రెక్కించిన ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ప్రీతమ్ ఆధ్వర్యంలో 500 పైచిలుకు కళాకారులతో నిర్వహించబోయే ఆటపాట స్టేడియాన్ని హోరెత్తించనుంది. భారతీయ సంప్రదాయ నాట్యం, నృత్యరీతులు, డాన్సులు జేజేలు పలికే విధంగా కళాకారుల బృందం రిహార్సల్స్‌లో చెమటోడ్చింది.

లేజర్ షో...డ్రోన్ వీజువల్ వండర్స్

దేనికదే సాటి అన్నచందంగా ఇన్నింగ్స్ బ్రేక్‌లో లేజర్ షో లైటింగ్ విన్యాసాలు ఆకాశాన్ని రంగులమయం చేయనుంది. అలాగే డ్రోన్ వీజువల్ వండర్స్‌తో నింగిలో ప్రపంచకప్‌ను ఆవిష్కృతం చేసే షోపై అందరి దృష్టి పడింది.

తారలు, తారాజువ్వలు

స్టేడియంలో బాలీవుడ్, మాలీవుడ్, టాలీవుడ్ ఇలా ప్రతీ సినీ పరిశ్రమకు చెందిన తారలు స్టేడియంలో ప్రత్యేక ఆకర్షణ కానుండగా... ఆకాశంలో బాణాసంచా వెలుగులు, తారాజువ్వలతో చేసే హంగామా కృత్రిమ చుక్కల్ని చూపనున్నాయి.



6000 మందితో భద్రత

పెద్ద స్టేడియం కావడం... ఫైనల్ పోరు జరగడం... లక్ష పైచిలుకు ప్రేక్షకులండటం... అతిరథమహారథులంతా విచ్చేయనుండటంతో నరేంద్రమోదీ స్టేడియమే కాదు... అహ్మదాబాద్‌పై కూడా డేగకన్ను వేశారు. గుజరాత్ ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. ‘రాష్ట్ర పోలీసులు, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, హోంగార్డ్స్, ఇతర సాయుధ బలగాలు కలుపుకొని 6000 పైచిలుకు సిబ్బందితో మోదీ స్టేడియాన్ని పహారా కాస్తున్నారు. మూడు వేల మంది అయితే స్టేడియం లోపలే అప్రమత్తంగా ఉంటారు.

గతం గురించి ఆలోచన అవసరం లేదు

గౌతమ్ గంభీర్

పన్నెండేళ్ల క్రితం (2011) ఫైనల్ ముందు రోజు ఏప్రిల్ ఫూల్స్ డేలో ఉన్నాం. బస చేసిన తాజ్ మహల్ హోటల్‌లో ఆటగాళ్లందరం నచ్చిన ఫుడ్ తింటూ సరదాగా గడిపాం. జోక్‌లతో ఆ రాత్రి గడిపాం. చక్కగా నిద్రపోయాం. ఏప్రిల్ 2న వాంఖెడే స్టేడియంలోకి దిగగానే లోపల, బయట ఓ వేడుకే కనిపించింది. ఆటగాళ్లయితే ప్రశాంతంగా ఉన్నారు. మెగా ఫైనల్‌లా కాకుండా మాకిది మరో మ్యాచ్ అన్నట్లుగానే మైండ్‌సెట్ చేసుకున్నాం. కోచ్ గ్యారీ కిర్‌స్టెన్, కెప్టెన్ ధోనిలకు ఈ విషయంలో థ్యాంక్స్ చెప్పాలి. ఒత్తిడి పెంచకుండా ఉత్సాహంగా కేవలం మరో మ్యాచ్ కోసమే ఆడుతున్నట్లుగా సీన్ క్రియేట్ చేశారు. నిజానికి క్వార్టర్ ఫైనల్లోనే ఆస్ట్రేలియాను ఓడించడంతోనే ఇక ఏ జట్టునైనా కంగుతినిపిస్తామన్న నైతిక బలం వచ్చేసింది. అందుకేనేమో సెమీఫైనల్లో పాకిస్తాన్‌పై ఫైనల్లో శ్రీలంకపై కొండంత ఒత్తిడున్నా దాన్ని అధిగమించాం. కప్‌ను జయించాం. ఇక ఇప్పుడు అహ్మదాబాద్‌లో పూర్తిగా భిన్నమైన టీమిండియా ఫైనల్ పోరుకు సిద్ధమై ఉంది. ఆస్ట్రేలియా ఎదురుగా ఉంది. రోహిత్ శర్మ నాయకత్వ పటిమకు ఇది సవాల్! భారత్ బ్యాటింగ్ ఆర్డర్ అత్యంత పటిష్టమే కాదు ప్రత్యర్థి బౌలర్లకు దుర్భేధ్యంగా తయారైంది. ఇలాంటపుడు ఆస్ట్రేలియా చేతిలో ఎదురైన 2003 ఫైనల్ ఓటమి గురించి ఆలోచించాల్సిన పనిలేదు. పైగా ఇప్పటి శిక్షణ బృందంలో ఆనాడు ఫైనల్ ఆడిన రాహుల్ ద్రవిడ్ ఉండటం టీమిండియాకు సానుకూలాంశం. లోపాలను సరిదిద్ది, ఎత్తుగడలకు పదునుపెట్టడంలో ద్రవిడ్ మేధస్సు ఉపయోగపడుతుంది. ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియంలో ప్రేక్షకుల మద్దతు కొండంత బలమవుతుంది. ఇక ఆస్ట్రేలియా విషయానికొస్తే... పూర్తిస్థాయి పేస్ దళం. స్లో వికెట్ అయినా రాణించగల సత్తా ఆసీస్ పేస్ బౌలర్లకు ఉంది. అలాగే లెగ్ స్పిన్నర్ ఆడమ్ జంపా రూపంలో నాణ్యమైన స్పిన్నర్ కూడా అందుబాటులో ఉండటం... అతనీ ప్రపంచకప్‌లో నిలకడగా రాణిస్తుండటంతో అతని పాత్ర కూడా అంతిమ సమరంలో కీలకం కానుంది. వన్డే ప్రపంచకప్ ట్రోఫీని అందుకుంటే ఆ ఆనందం ఎలా ఉంటుందో విరాట్ కోహ్లి, అశ్విన్‌లకు తెలుసు. గత రెండు ప్రపంచకప్‌లలో రోహిత్ శర్మ, షమీ ట్రోఫీని అందుకోవడానికి రెండు విజయాల దూరంలో ఉండిపోయారు. ఈసారి మాత్రం ఒక్క విజయం సాధిస్తే ట్రోఫీని ఎత్తుకుంటామన్న సంగతి వారికి కూడా తెలుసు.

లెక్‌లెర్క్‌కు పోల్ పొజిషన్



లాస్‌వేగస్ (అమెరికా): ఫార్ములావన్ సీజన్‌లోని 21వ రేసు లాస్‌వేగస్ గ్రాండ్‌ప్రి క్వాలిఫయింగ్ సెషన్‌లో ఫెరారీ జట్టు డ్రైవర్లు చార్లెస్ లెక్‌లెర్క్, కార్లోస్ సెయింజ్ జూనియర్ మెరిశారు. క్వాలిఫయింగ్‌లో లెక్‌లెర్క్ అందరికంటే వేగంగా ల్యాప్‌ను 1ని:32.726 సెకన్లలో ముగించి అగ్రస్థానంలో నిలిచి పోల్ పొజిషన్ సంపాదించాడు. తద్వారా ప్రధాన రేసును లెక్‌లెర్క్ తొలి స్థానం నుంచి ప్రారంభిస్తాడు. ఈ సీజన్‌లో లెక్‌లెర్క్‌కిది ఐదో పోల్ పొజిషన్ కావడం విశేషం. కార్లోస్ సెయింజ్‌కు రెండో స్థానం దక్కినా ప్రధాన రేసులో అతను కొత్త కారుతో బరిలోకి దిగనుండటంతో అతనిపై 10 గ్రిడ్‌ల పెనాల్టీని విధించారు. ఫలితంగా అతను 12వ స్థానం నుంచి రేసును మొదలుపెడతాడు. ఈ సీజన్‌లో 17 విజయాలు సాధించి జోరు మీదున్న వెర్‌స్టాపెన్ మూడో స్థానం పొందాడు. అయితే సెయింజ్‌పై 10 గ్రిడ్‌ల పెనాల్టీ పడటంతో వెర్‌స్టాపెన్ రెండో స్థానం నుంచి రేసును ఆరంభిస్తాడు.

సెమీస్‌లో ఓడిన బోపన్న జోడీ



టురిన్ (ఇటలీ): పురుషుల టెన్నిస్ సీజన్ ముగింపు టోర్నీ ఏటీపీ ఫైనల్స్ డబుల్స్ విభాగంలో రోహన్ బోపన్న (భారత్)–మాథ్యూ ఎబ్డెన్ (ఆస్ట్రేలియా) జోడీ పోరాటం ముగిసింది. శనివారం జరిగిన సెమీఫైనల్లో బోపన్న–ఎబ్డెన్ ద్వయం 5–7, 4–6తో గ్రానోలెర్స్ (స్పెయిన్)–జెబలాస్ (అర్జెంటీనా) జోడీ చేతిలో ఓడిపోయింది. 79 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో బోపన్న జంట 11 ఏస్‌లు సంధించి, ఐదు డబుల్ ఫాల్ట్‌లు చేసి, తమ సర్వీస్‌ను రెండుసార్లు కోల్పోయింది. సెమీస్‌లో ఓడిన బోపన్న–ఎబ్డెన్ జోడీకి 3,22,000 డాలర్ల (రూ. 2 కోట్ల 68 లక్షలు) ప్రైజ్‌మనీ లభించింది. ఓవరాల్‌గా ఈ సీజన్‌లో బోపన్న–ఎబ్డెన్ జోడీ 21 టోర్నీలు ఆడింది. . ఏడు టోర్నీల్లో ఫైనల్‌కు చేరి రెండు టోర్నీల్లో టైటిల్ సాధించి, ఐదు టోర్నీల్లో రన్నరప్‌గా నిలిచింది.

సాక్షి పెళ్ళిచూపులు
13
ఆదివారం 19-11-2023

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



రెడ్డీస్ ఉచిత పెళ్లి చూపులు. కోట్ల ఆస్తులు కల్గి, Govt/Pvt.ఉద్యోగాలు చేస్తున్న రెడ్డి వరులకు రెడ్డి వధువులు (ఇతర వధువులు) కావలెను (no age limit). Call: 9392001961 [HA-14048]

క్రిస్టియన్ మాల/M.Tech/Govt.Asst. ఇంజినీర్/జెన్కో/14 Lakhs PA/ 6'ఎత్తు/29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9966760501 [HA-14134]

క్రిస్టియన్ మాదిగ/కట్నం ప్రసక్తి లేదు/ B.Tech/Govt. సబ్ ఇంజినీర్/ఎలక్ట్రికల్ Dept/ 90,000/-PM/5'11" ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9963410191 [HA-14134]

మున్నూరు కాపు/M.Tech, (JNTU)/ Govt. AEE/ ఇరిగేషన్ Dept/15 Lakhs. PA/5'9" ఎత్తు/30 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9912280929 [HA-14134]

యాదవ/కట్నం ప్రసక్తి లేదు/B.Tech/ C.Govt. మెకానికల్ ఇంజినీర్/ రైల్వే/ 80,000/-PM/5'10" ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 7075953400, 7842467951 [HA-14134]

క్రిస్టియన్ మాల/కట్నం ప్రసక్తి లేదు/28/ 5'10"/ B.Tech / Govt.AE/ఎలక్ట్రికల్ Dept/1 Lakh. PM/అందమైన వరునికి వధువు కావలెను. Ph: 6309258463 [HA-14134]

SC మాల/1990/5'8"/B.Tech/SWE/ 2 Lakhs PM/ వెల్ సెటిల్డ్ గల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9949919285 [HA-14048]

డైవర్సీ: 2వ పెళ్ళి 39yr Govt ఎంప్లాయ్ 2,50,000/-(pm) వెల్ సెటిల్డ్, కుల ప్రసక్తి లేని వెల్ సెటిల్డ్ వరుడుకి అందమైన వధువు కావలెను. (పిల్లలు ఉన్నా OK) సంప్ర: 9959815362 [H-793615]

మాదిగ 32/5'.9" B. TECH MBA Govt. Job (DRDO) 15-L P/A Well Settled వరుడికి తగిన వధువు కావలెను. ఫోన్: 6281925716. [HA-12544]

SC మాల & క్రిస్టియన్/ కట్నప్రసక్తి లేదు/ M.Tech, IT/ C.Govt. A.E.E/ ట్రాన్స్‌కో/ 14 Lakhs. PA/ 5'8" ఎత్తు/ 28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9676995093 [H-14049]

యాదవ: B.Tech (EEE)/ C.Govt. మేనేజర్/ SBI/ 85000/- PM/ 5'8" ఎత్తు/ 28 సం॥ల వరునికి వధువు కావలెను. కట్నప్రసక్తి లేదు. Ph: 9515755529 [H-14049]

పాటిల్ (మరాఠి): 35/ 5'5"/ B.Tech (మెకానికల్ ఇంజినీర్)/ Pvt. ఎంప్లాయి/ 7 Lakhs. P.A వరునికి తగిన వధువు కావలెను. సంప్ర: 9290166706, 9346522841 [H-14049]

గౌడ: B.Tech/ C.Govt. డిప్యూటీ మేనేజర్/ DRDL/ 90,000/- PM/ 6' ఎత్తు / 28 సం॥ల అందమైన వరునికి అందమైన వధువు కావలెను. Ph: 7032058965 [H-14049]

SC మాల: కట్నప్రసక్తి లేదు / M.Tech/ Govt. గ్రేడ్-I ఆఫీసర్/ ఇరిగేషన్ Dept/ 1,50,000/- PM/ 5'10" ఎత్తు/ 30 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 8897389698 [H-14049]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: kcreddy43@gmail.com, Facebook.com/kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/ B.Tech / BIG Business *1995/ 5'10"/200Cr *1995/5'9"/500Cr *1990/6'/ 1000Cr *1989/5'11"/500Cr. * Cont: K.C. Reddy- Hyd- Ph: 9347807015/9849321309

Reddy/B.Tech/(DAIICT)/MBA(IIM) 1996 /5'6" / 40L/yr/20Cr * IIT / 1994/5'9"/1Cr/yr *BITS/IIM(MBA)/1994/5'11" / 50L/yr/20Cr. * Cont: K.C. Reddy-9347807015

Reddy/B.Tech/NIT/MBA ISB HYD, MBA USA (GOIZUETA Business School) Studying Most Brilliant Boy 1993/5'11"/100Cr Only For Reddys. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015

Reddy/B.Tech (Business) 1995/6'/150Cr *1994/5'10"/100Cr *1997/5'11"/100Cr * 1997/6'/400Cr *1995/5'8"/250Cr. * Cont: K.C. Reddy /Ph: 9849321309/ 9347807015

Reddy/ Business/ B.Tech / 1991/6'/80Cr *1988/5'8"/200Cr * 1994/5'11"/150Cr *1995/ 5'10"/80Cr *1994/5'11"/250Cr. * Cont :K.C. Reddy/Ph:9849321309/9347807015

Reddy/Business/B.Tech/MBA/1995/6'/100 Cr *1991/5'11"/200Cr *1990/6'/1000Cr *1989/ 5'11"/500Cr *2001/5'8"/1000Cr * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9347807015

Reddy/MBBS/MD/DM/MCH *1995/ 5'10"/ 400Cr*1994/5'10"/75Cr *1993/ 5'10"/50Cr *1989/5'9"/30Cr *1990/ 5'11"/100Cr. * Cont: K.C. Reddy / Ph: 9849321309/9347807015

Reddy/USA Doctor *1990 / 6' / 50Cr *1991/5'10"/ *1989/5'9"/* 1992/5'11"/ *1998/5'8" *1995/5'8" *Cont: K.C. Reddy- Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/B.Tech (IIT)/MS/USA *1995/5'7"/ 300K * 1991/5'10"/200Cr *1995/6'/200 K/20Cr *1992/5'11"/400K *1992/6'/330K. *Cont : K.C. Reddy -Mar-Bureau-Hyd. Ph: 9347807015

Reddy/B.Tech/MS/H1/USA *1991/5'11"/ 200Cr *1994/5'10"/150Cr *1997/5'9"/60Cr * 1995/5'9"/50Cr *1991/5'7"/60Cr. * Cont : K.C.Reddy-Hyd- Ph:9849321309/ 9347807015

వరుడు కావలెను

Reddy/ Divorcee / Most Beautiful/ MBA/Vice President to a Company/ Rich Family/1979/5'2"/ * Cont: K.C. Reddy- Hyd Ph: 9347807015

Reddy/ MBBS / MD / Most Beautiful/ 1999/5'4"/200Cr *1994/5'6"/100Cr *1995 /5'3"/50Cr (The only Daughter). * Cont: K.C. Reddy-Hyd- Ph: 9347807015

Reddy/B.Tech/(NIT) Most Beautiful /1998/5'3"/70L/yr/Rich Family/ * M.Sc/ 2000/5'5"/100Cr (The only Daughter) * Cont: K.C. Reddy- Ph: 9347807015

Reddy/Divorcee/ MBBS/MD/1991/5'2"/ 40Cr *B.Tech/1993/10Cr *1988/5'6"/30Cr *1985/5'5"/400Cr *MD/1994/5'5"/50Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015

Reddy/B.Tech/1994/5'5"/15 Cr * 1994/ 5'6"/ 100Cr * 1995/5'8"/100Cr *MS/ 1994/ 5'3"/ 200Cr *1999/5'8"/15Cr. *Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015/ 9849321309

Reddy/B.Tech/1996/ 5'7" / 50Cr *1995/ 5'5"/120Cr *1995/5'5"/70Cr *1993/ 5'3"/ 500Cr *1997/5'4"/150Cr. * Cont: K.C. Reddy-Hyd-Ph: 9849321309/9347807015

Reddy/ B.Tech/1996 / 5'4"/30Cr * 1998/ 5'5"/ 100Cr *1996/5'7"/40Cr *1995/ 5'7"/ 10Cr *1998/5'4"/30Cr. *Cont: K.C. Reddy- Hyd- Ph: 9849321309/ 9347807015

Reddy/B.Tech/1993/5'6"/50Cr *1990/5'4"/ 50Cr *1992/5'4"/25Cr *1996/5'5"/100Cr/ 1993/5'7"/100Cr. * Cont: K.C. Reddy-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/ B.Tech/ 1992 / 5'3 1/2"/40Cr/ *BA/1988/5'3"/200Cr *B.Tech/1990/ 5'3"/ 50Cr *1987/5'5"/100Cr. * Cont: K.C. Reddy. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/H1/USA *1994/5'4"/10 Cr *1997/5'5"/10Cr *1997/5'8"/12Cr *1998/ 5'4"/30Cr *1996/5'5"/15Cr. *Cont: K.C. Reddy-Hyd-Ph: 9849321309/ 9347807015

[P-531]

వైశ్య(డైరెక్ట్) 52/5'3 లేట్ మ్యారేజ్ B.A.,B.L. బిజినెస్ చేస్తున్న వెల్‌సెటిల్డ్ వరునికి వధువు కావలెను. (1లేదా 2వ మ్యారేజి) A.P., W.G.Dist., తణుకు. సంప్ర: 93812 12746. [P-1871]

కమ్మ 56Y, 5'10H, Fair, NRI Doctor ఇక్కడే స్థిరపడిన అతనికి ఏ బాదర బంధీ లేని అందమైన చదువుకున్న 45 సం॥లోపు ఇంట్లో ఉండిపోయే యువతి కావలెను. CNB Ph : 80746 87749 [V-1162484]

రెడ్డి 5'.3", 35yrs, PhD, Govt Teacher, Well Settled. Own House, డిగ్రీ చదివిన అందమైన అమ్మాయి కావలెను. Any Cast. ఫోన్: 6300255702. [HA-12545]

రెడ్డి 28/6'/B.Tech, C.Govt Officer & 30 / 5'8"/ B.Tech (Civil) Govt Engineer Seeks Bride Any Degree. Cont: 9391198332 [HA-788152]

రెడ్డి 28/5'10"/B.Tech, Business, 200 Cr & 27/5'8"/ BBM 500Cr, బిజినెస్ 3 Cr Seeks Bride Any Deg. Cont: 9391198332 [HA-788152]

Brahmin 5'7", 49yrs, Govt Employee, Divorcee with out issue, Wanted any Vegetarian Bride Preferably Brahmin. Ph: 8125609415 [HA-12545]

★

రెడ్డి/40/Dip in Radiology/5'8"/MRI Technologist / London/48L *35/MBA/Senior Assistant/ రెవిన్యూ TS/5'8"/HYD *34/Dip in మెకానికల్/5'9"/sale & old Cars/RR *28/BE Comp/5'8/Software/HYD/16L *35/B.com/Pvt Emp/6L/ HYD రెడ్డి అబ్బాయిలకు తగిన రెడ్డి అమ్మాయిలు కావలెను. సం॥ "శుభమస్తు" DSNR, Hyd. S.రాములు గౌడ్. 8790690309 [H-793385]

రెడ్డి/లేట్ మ్యారేజ్/30y/నెలకు లక్ష రూపాయల ఆదాయం. HYD లో సొంత ఇల్లు కోట్ల ప్రాపర్టీ గల హైదరాబాద్ వరుడికి ట్విన్ తెలంగాణ వధువు కావలెను. డైవర్సీ/విడో Ok కుల, కట్న ప్రసక్తి లేదు డైరెక్ట్ ఫోన్: 7989079290 [HA-793432]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి LLB, 5' 7", Dy Manager, 20 L P/A, 25 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 27, 5' 11", 105 K, H1, 30 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 29, 5' 11", Data Engineer, 13 L P/A, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 11", Sr Analyst, 50 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి Citizen, BS, 24, 5' 9", Data Analyst, 85 K, 25 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru, M Tech (IIIT), 26, 5' 3", SWE, 30 L P/A, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BS, 24, 5' 5", Analyst, 75 K, H1, USA, Rich Family, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru, BE (NIT), MBA, 26, 5' 5", SWE, 12 L P/A. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి Business, BE (BITS), 30, 5' 7", 40 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 27, 5' 9", Apple, 125 K, 50 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 26, 5' 11", PG Doctor, Hyd, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorcee Business, MBBS, MD, 36, 6', 100 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 26, 5'4", SWE, 9.4 L P/A, 3 Crores, Hyd, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 8", Data Engineer, 110 K, H1, USA, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 26, 5' 4", PG Doctor, 15 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, MBBS, MD, 32, 5' 2", PG Doctor, 40 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

మున్నూరు కాపు: 31Y/5.8/Qly:డిగ్రీ, జీతం:50,000/-P.M, 1 కోటి ఆస్తి కలిగిన వరుడికి తగిన వధువు కావలెను. కుల ప్రసక్తి లేదు, నో బ్రోకర్స్. సెల్: 94401 22661. [L-781143]

క్రిస్టియన్ మాల 40, 6ft, ప్రైవేట్ జాబ్ వరుడికి వధువు కావలెను. కులం, కట్నం పట్టింపులేదు. విడోయర్స్, డైవర్సీస్ వారు కూడా, నో బ్రోకర్స్, జెన్యూన్. సెల్ : 95509 13919 [Y-784389]


★★

కుల పట్టింపు లేదు, ఆర్య వైశ్య 32, 5'.6", MBA, 70 వేలు, 1.5 Cr ఆస్తి గల వరుడుకి తగిన వధువు కావలెను. ఫోన్: 8639798537. [P-771189]

కులం శెట్టిబలిజ 2nd మ్యారేజ్, వయస్సు-64 H:5.8, గవర్నమెంట్ ఎంప్లాయి రిటైర్, ఏబాధ్యత లేకుండా వరుడికి 50-55 సం॥లోపు వధువు కావలెను. కుల ప్రసక్తి లేదు.✆ 77949 11019 [R-1151819]

O.C వయస్సు 50 బిజినెస్ వెల్‌సెటిల్ వరుడుకు 45 టు 50 అందమైన O.C వెల్‌సెటిల్ వధువు కావలెను. (డైరెక్ట్) సంప్రదించండి: 9490878646 [P-772929]

వరుడు కావలెను



కులపట్టింపు లేదు: 42yr/5'4"/ ఎంప్లాయ్ Govt 1లక్ష (PM), 5Cr ప్రాపర్టీ డైవర్సీ వెల్ సెటిల్డ్ గల అందమైన వధువుకి వరుడు కావలెను. 1వ, 2వ పిల్లలు ఉన్నా OK అర్జెంటు మ్యాచ్ సంప్ర: 7286031653 [H-793615]

డైవర్సీ: 2వపెళ్లి కుల పట్టింపు లేదు 39yrs Govt ఎంప్లాయ్ 2,00,000/- (pm) వెల్ సెటిల్డ్, ఫ్యామిలీ బిజినెస్ + సొంత ఇల్లు + కార్ అందమైన వధువుకు వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర: 9133715309 [H-793615]

కాపు/ డైవర్సీ /31y / 5'4"/ M.Tech/ 1.6 L PM/Own Plots & 6 Acers ఫాం ల్యాండ్/గల ఏకైక వధువుకు వరుడు కావలెను. Ph: 6309344166 [H-793532]

కుల పట్టింపు లేదు/విడో/46y / GST Officer/ 1L PM/ సొంత విల్లా 20 ఎ॥ ల్యాండ్/ కోట్ల ప్రాపర్టీ గల Well Settled గల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 7207586729 [H-793532]

రెడ్డి/విడో/50y/Fair/ఒంగోలు/Govt.Job/Own House Rents Well Settled ఏ బాదర బందీలేని అందమైన ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను (పిల్లలున్నా OK) Ph: 7997175138 [H-793532]

రెడ్డి/24y / BE / SWE / 90K PM/ Hyd/ Own Plots & Own House గల సాంప్రదాయ కుటుంబపు వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9553652167 [H-793532]

రెడ్డి/27y / 5'5" / డిగ్రీ/B.Tech / 2.5 L PM / Job in USA గల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9848226983 [H-793532]

వడ్డెర/M.Sc / Agri / Govt.AE / అగ్రికల్చర్ Dept / 50,000/-PM / 5'5" ఎత్తు /25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618008271 [HA-14134]

SC హిందూ మాల/B.Tech/C.Govt. Asst. మేనేజర్/కెనరా బ్యాంక్/60,000/-PM/ 5'5"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9966760501 [HA-14134]

SC హిందూ మాదిగ/B.Tech/Govt. Asst.Exq. ఇంజినీర్/మిషన్ భగీరథ/1 Lakh PM / 5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9963410191 [HA-14134]

SC మాల/B.Tech/C.Govt. క్లర్క్ & క్యాషియర్ / SBI / 45000/-PM / 5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [HA-14134]

క్రిస్టియన్ మాల/25 / 5'3" / B.Tech/ C. Govt. ఆఫీసర్/ఇన్‌కమ్‌టాక్స్ Dept/ 60,000/-PM / అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 6309258463 [HA-14134]

రెడ్డి/2nd మ్యారేజ్: కుల, మత, ఆస్తి ప్రసక్తి లేదు/వయసు: 30, ఎత్తు: 5'4"/బిజినెస్‌లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం OK) Ph: 9515673252 [HA-14048]

ST ఎరుకల/33Y/5'4"/M.Pharm, 80,000/-PM, తండ్రి ఎరుకల తల్లి మాల కులానికి చెందిన వధువుకు ఎరుకల/మాల/CNB మంచి ఉద్యోగం గల వరుడు కావలెను. డైరెక్ట్ Ph: 9121480206, 8374715348 [HA-14048]

రజక/B.Tech /C.Govt.మేనేజర్/SBI Bank / 65,000/-PM / 5'4"ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. 7013449343 [HA-14048]

CNB వెలమ 36/ 5'4"/ 10th (ఇల్లరికం) Any ప్రైవేట్ జాబ్ Any Cast - CNB Ph: 9391198332 [H-788152]

రెడ్డి 26/5'5" / M.Tech, V.Fair, 10 Cr ప్రాపర్టీ India or USA SWE, Govt. & Business also. Cont: 9391198332 [H-788152]

కమ్మ: 50yr/ కులపట్టింపు లేదు/ 2nd మ్యారేజ్, Govt ఎంప్లాయ్ 80K (PM), వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ బిజినెస్ & సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర: 9492081545 [H-793615]

రెడ్డి: 45yr/ కులపట్టింపు లేదు/ఫెయిర్/ Govt ఎంప్లాయ్ 50K (PM), వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ, స & 2సొంత ఇళ్ళు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర: 8374802603 [H-793615]

రెడ్డి/35yr/5'4"/కుల పట్టింపు లేదు/1st మ్యారేజ్/ ఫెయిర్/ MA B.Ed/Govt.ఎంప్లాయ్ 65K (PM) వెల్ సెటిల్ ఫ్యామిలీ & సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం OK) సంప్ర: 8008474869 [H-788848]

కుల పట్టింపు లేదు/వయసు: 37yrs/ఎత్తు 5'8" గవర్నమెంటు జాబ్, 1 Lakh జీతం కలిగిన అందమైన అమ్మాయికి వరుడు కావలెను. పిల్లలున్నా OK. Ph: 8019954482 [H-788848]

రెడ్డి/విడో/ 54Y/Kurnool లో సొంత ప్లాట్లు/ Hyd లో సొంత బిజినెస్, రెంట్స్/మంచి ఆస్తి గల వధువుకి కుల, ఆస్తి ప్రసక్తి లేని వరుడు కావలెను. (అర్జెంట్) (ఇల్లరికం OK) (నో బ్రోకర్స్) 7799083500, 7386660643 [H-788848]

రెడ్డి/(కుల పట్టింపు లేదు)30y/5'3"ఎత్తు/ పెద్ద ప్రాపర్టీ కలిగి తండ్రి లేని వధువుకు 1వ లేదా 2వ వరుడు కావలెను (ఆస్తి పట్టింపు లేదు) Photos whatsapp send me. 9885492498 [H-788848]

బ్రాహ్మణ/24/5'3"/B.Sc *27/5'4"/MBA *30/ 5'3"/ B.Sc *27/5'2"/ఇంటర్ *32/5'2"/ ఇంటర్ వధువులకు వరులు కావలెను. జాబ్/ బిజినెస్ / పురోహితులకు త్వరగా కుదుర్చబడును. Ph: 7842635086 [H-788848]

వైశ్య/56y/విడో/5.3/టైల్స్ బిజినెస్/Rs. 1,00,000/సొంత ఇల్లు/రెంట్స్ Rs. 50,000 /పిల్లలు లేని ఒంటరి వధువుకి వరుడు కావలెను /కుల ప్రసక్తి లేదు. ఫోన్: 6281731720. [H-793386]

కాపు నాయుడు/విడో/60y/ప్రభుత్వ ఉన్నత ఉద్యోగి/రిటైర్డ్/రెంట్ హౌస్ గల ఒంటరి వధువుకు/కులప్రసక్తి లేని స్నేహ స్వభావం గల వరుడు కావలెను. ఫోన్: 8977079749. [H-793386]

బ్రాహ్మణ/విడో/58y/Very Fair/స్వయం/సొంత ఇల్లు/ కమర్షియల్ బిల్డింగ్ & రెంట్/వసిపాలు/ఏ బాదరబందీలేని సంప్రదాయ కుటుంబానికి చెందిన వెల్ సెటిల్డ్ వధువుకి స్నేహస్వభావం గల వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. ఫోన్: 7095845789. [H-793386]

కాపు 45y/కుల పట్టింపు లేదు Govt ఎంప్లాయ్/ 1.2 లక్ష (PM), వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ & 4 సొంత ఇళ్ళు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర: 7095282404. [H-793386]

రెడ్డి/53y/విడో /డిగ్రీ/ VRS/సొంత బిజినెస్/ 5 ఎకరాలు ల్యాండ్/ సొంత ఇల్లు గల వధువుకి కుల ఆస్తి పట్టింపు లేని వరుడు కావలెను. ఫోన్: 9703982351. [H-793386]

మాదిగ/25/5'.4" Govt. Job B. TECH MBA 10-L P/A Well Settled అమ్మాయికి తగిన వరుడు కావలెను. ఫోన్: 6281925716. [HA-12544]

IInd Match/42/5'.4" సెంట్రల్ Govt. Job 10-L P/A Own House, ND (Issues) అందమైన వధువుకు అర్థము చేసుకునే (భర్త) వరుడు కావలెను. ఫోన్: 7702195227. [HA-12544]

మాల 26/5'.4" B. TECH MBA Well Settled SWE Job. 9L P/M (Own House) అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 9390933661. [HA-12544]

సెకండ్ సంబంధాలు *39 ప్రొఫెసర్, *51, డాక్టరేట్, బిజినెస్, *58, గృహిణి, *36, డాక్టర్, రెడ్డి, *53 కమ్మ, జాబ్, *48, కాపు, *58, సింగిల్. ఫోన్: 6304826162 (అన్ని వయస్సుల Matches చూస్తాము). [HA-12545]

రజక: B.Sc/Govt. A.E.O/ అగ్రికల్చర్ Dept/ 40,000/- pm/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను Ph: 7075953400, 7842467951 [H-14049]

SC మాదిగ & క్రిస్టియన్/ M.Tech(EEE)/ C.Govt. డిప్యూటీ మేనేజర్/ 65000/- PM/ 5'4" ఎత్తు/ 26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9676995093, 9703978131 [H-14049]

CNB/ కాపు: లేట్ మ్యారేజ్/45/ 5'1"/ MBBS/ 2 Lakhs pm అందమైన వధువుకు తగిన డాక్టర్/ Govt. ఎంప్లాయి వరుడు కావలెను. Ph: 9247217621 [H-14049]

ఆర్యవైశ్య: 21Y & 23Y& 25Y& 27Y& 29Y& 31Y& 33Y& 35Y& 37Y& 38Y& 39Y& 41Y& 42Y& 44Y& 46Y& 48Y& 50Y& 52Y& 54Y& 56Y& 58Y& 60Y& 61Y& & 63Y/జి. సుప్రజాగుప్తా "మాసేవా" (Since: 1998) Ph/ WA: 9291503949 [H-14049]

యాదవ: ఏకైక కుమార్తె /B.Tech/ Govt. RWS. ఇంజినీర్/ 60,000/- (pm)/ 5'4" ఎత్తు/ 26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9963757612 [H-14049]

రెడ్డి 26/5'5"/MD. (Gynic) & 24/ 5'5"/ MD (Radiology) Seeks PG Doctor or Business. Cont:9391198332 . [H-788152]

వేదికలు



ధృవ మ్యారేజెస్. అన్ని కులాల వారికి 1/2/విడో/డైవర్స్ తగిన సంబంధాలు చూడబడును. 22 నుండి 60 సం॥ వారికి. 9949395407 [H-189438]

మాల, మాదిగ స్పెషల్. IAS, IPS, IFS, IRS, గ్రూప్ I, II, PG, డాక్టర్స్, బ్యాంక్ PO, Govt. ఆఫీసర్స్, USA, UK. Ph: 7396915712 [HA-14131]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14133]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Anil, Ph: 7093969457/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14133]

Kamma, Kapu, Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14133]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Anil, Ph: 7093969457/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14133]

Padmashali పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14133]

ఫాస్ట్ సెటిల్‌మెంట్ కుల పట్టింపు లేని అన్ని కులముల వారికి 1st, IInd సంబంధములు చూడబడును Pvt/SWE/Govt/బిజినెస్ AP+TS సంబంధములు కుదుర్చబడును. ఫోన్: 8897091964. [HA-12544]

వెరిఫైడ్ ట్రస్టెడ్ హై/రిచ్/ఎలైట్ సాఫ్ట్‌వేర్, డాక్టర్, బిజినెస్, NRI, ఉన్నత మ్యాచెస్ మాత్రమే ప్రత్యేకముగా చూడబడును. రిజిస్ట్రేషన్ కోసం వాట్సప్. ఫోన్: 9014842542. [HA-12545]

మధుర మ్యారేజెస్ రెడ్డి కాపు మరియు BC ఇతర కులాల 1వ, 2వ, డాక్టర్స్, ఇంజినీర్స్, Govt, NRI సాఫ్ట్‌వేర్ బిజినెస్ మరియు మీరు కోరిన సంబంధాలు చూపబడును. ఫోన్: 8179241956. [HA-12545]

Fast Settelment-పెళ్లి సంబంధాలు-అన్ని కులాలు-అన్ని ప్రాంతాలు. సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, అబ్రాడ్ VIPవారికిPersonal Service చేస్తాము. పూర్ణ మాట్రిమోని,తిరుపతి, Cont: 7093722724. [T-1969]

ఫ్రీ రిజిస్ట్రేషన్ యాప్‌ని డౌన్లోడ్ చేసుకొని మీకు నచ్చిన పెళ్ళి సంబంధం మీరే చూసుకోండి. www.rohinimarriagelines.com ✆ 94418 29644, 98490 58673, 94407 85888 (W) [B-950]

★

Free Registration బ్రాహ్మణ మరియు అన్ని కులాల SWE, Govt., Doctors, MNC Matches, Late & 2nd Matches కై సంప్రదించండి: 9704656103, 9533608887 (Whatsapp) [HA-663]

★★

ఐసిత మ్యారేజ్ బ్యూరో నమ్మకానికి నిదర్శనం క్రిస్టియన్ సంబంధములు చూడబడును. విదేశీ, గవర్నమెంట్, ఎం.బి.బి.ఎస్. సంబంధాలు చూడడం మా ప్రత్యేకత. సంప్ర: 8790135437 [P-772928]

భూ చరిత్రలో కొత్తశకం

అమల్లోకి ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైట్లింగ్ చట్టం

మారనున్న భూమి హక్కుల చరిత్ర

- 33 ఏళ్లుగా దేశంలో టైట్లింగ్ వ్యవస్థ కోసం ప్రయత్నాలు.. దీన్ని సాకారం చేసిన తొలి రాష్ట్రంగా ఏపీ ప్రభుత్వం రికార్డు
- వివిధ రకాల భూ రికార్డుల స్థానంలో ఇక ఒకే ఒక టైటిల్ రిజిస్టర్



ఈ చట్టం అమలైతే అన్ని రకాల భూముల రికార్డుల స్థానంలో ఒకే ఒక టైటిల్ రిజిస్టర్ వస్తుంది. వ్యవ సాయ భూమి, వ్యవసాయేతర భూమి, ఆ భూమి ఏ శాఖదైనా, ఏ వ్యక్తిదైనా, ఏ భూమైనా సరే దాని హక్కుదారు ఎవరనేది ఒకే రిజిస్టర్‌లో ఉంటుంది. వేర్వేరు రికార్డుల్లో ఉన్న పేర్లలో పలు వ్యత్యాసాలు, తేడాలు, తప్పులు, ఇతర సమస్య లన్నీ కొత్త చట్టం వస్తే పరిష్కారమ వుతాయి. ఈ టైటిల్ రిజిస్టర్‌నే చట్ట పరంగా కన్‌క్లూజివ్ రికార్డు అని పిలుస్తారు. అదే తుది రికార్డు కింద లెక్క. ప్రస్తుతం ఉన్నవన్నీ ప్రిజెంటివ్ రికార్డులు మాత్రమే. వాటిని ఎవరైనా తమదని చెప్పి కోర్టుకు వెళ్లే అవకాశం ఉంటుంది. ఒకసారి కన్‌క్లూజివ్ రికార్డు తయారైతే దానిపై ఎవరూ అభ్యంతరం చెప్పడానికి ఆస్కారం ఉండదు.

సాక్షి, అమరావతి: దేశంలోనే మొట్ట మొదటిసారిగా వైఎస్ జగన్ ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైట్లింగ్ చట్టంతో ఏపీలో భూముల చరిత్రలో కొత్త శకం నమోదు కానుంది. భూ యజమానులకు భరోసా ఇచ్చే ఈ చట్టాన్ని తేవడానికి దేశంలోని పలు రాష్ట్రాలు చాలా ఏళ్లుగా చేసిన ప్రయత్నాలు సఫలం కాలేదు. వైఎస్ జగన్ ప్రభుత్వం మాత్రం రాష్ట్రంలో దీన్ని సాధ్యం చేసి చూపించింది. అత్యంత సంక్లిష్టమైన భూ హక్కుల చట్టం తెచ్చిన మొట్ట మొదటి రాష్ట్రంగా చరిత్ర సృష్టించింది. వైఎస్ జగన్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 2019 జులైలో ల్యాండ్ టైట్లింగ్ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపింది. పలు మార్పుల తర్వాత ఇటీవలే దానికి కేంద్రం ఆమోద ముద్ర వేసింది. వాస్తవానికి అన్ని రాష్ట్రాల్లో ల్యాండ్ టైట్లింగ్ చట్టం తేవాలని కేంద్ర ప్రభుత్వం చాలా సంవత్సరాలుగా చెబుతోంది. ఈ ఆలోచనలను అందిపుచ్చుకుని దాన్ని ఆచరణలోకి తీసుకు రావడంలో ఆంధ్రప్రదేశ్ సఫలీకృతమైంది. గత నెల అక్టోబర్ 31వ తేదీ నుంచి ఏపీ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్–2023 అమల్లోకి వచ్చింది. ప్రస్తుత వ్యవస్థలో భూమి హక్కులకు సంబంధించి రాష్ట్రంలో 30కిపైగా రికార్డులున్నాయి. గ్రామ స్థాయిలో 1బీ, అసైన్‌మెంట్, ఈనాం వంటి 11 రిజిస్టర్లు ఉన్నాయి. అయితే, చట్టపరంగా ఏదీ కూడా తుది రికార్డు కాదు. ఈ రికార్డుల్లో పేరున్నా వేరే వాళ్లు అది తనదని అప్పీల్ చేసుకునే అవకాశం ఉంది. భూ యజమానికి తన భూమి తనదనే పూర్తి భరోసా లేదు. టైట్లింగ్ చట్టంలో భూ యజమానులకు తమ భూములపై భరోసా వస్తుంది.

భూ యజమాని హక్కులకు పూచీ ప్రభుత్వానిదే

- టైటిల్ రిజిస్టర్‌లో నమోదైన వివరాలకు ప్రభుత్వం పూర్తి బాధ్యత వహిస్తుంది. ప్రస్తుతం రికార్డులో ఉన్న వివరాలకు ప్రభుత్వ గ్యారంటీ లేదు. 1బిలో ఉన్నా, అడంగల్‌లో ఉన్నా, ఆర్ఎస్ఆర్‌లో ఉన్నా ప్రభుత్వ గ్యారంటీ ఉండదు. ఈ గ్యారంటీ లేకపోవడాన్నే ప్రిజెంటివ్ రైట్స్ అనేవారు. 1బిలో ఉన్న పేరుపైన ఎవరైనా కోర్టుకు వెళ్లి అది తప్పని నిరూపించే వరకు అది కరెక్ట్ అని భావించేవారు.
- టైటిలింగ్ చట్టం కింద రూపొందిన రిజిస్టర్ ప్రకారం ప్రిజెంటివ్ రికార్డు వ్యవస్థ స్థానంలో టైటిల్ గ్యారంటీ వ్యవస్థ వస్తుంది. పాత రికార్డులేవీ చెల్లవు. భూమి హక్కుల చరిత్ర కొత్తగా మొదలవుతుంది. ఒకసారి టైటిల్ రిజిస్టర్‌లో పేరు వచ్చిన తర్వాత ఏదైనా నష్టం జరిగిందని భూ యజమాని నిరూపించుకోగలిగితే బీమా సైతం ఇస్తారు. భూమి హక్కులకు ఇబ్బంది కలిగితే టైటిల్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని చట్టంలో పేర్కొన్నారు.

వివాదాల పరిష్కారానికి ట్రిబ్యునళ్ల వ్యవస్థ

- భూములకు సంబంధించి ఏవైనా వివాదాలు ఉంటే వాటిని ప్రత్యేకంగా వివాదాల రిజిస్టర్‌లో నమోదు చేస్తారు. ఎటువంటి అభ్యంతరాలు లేని పేర్లే టైటిల్ రిజిస్టర్‌లో ఉంటాయి. వివాదం ఉన్న భూముల వివరాలను వివాదాల రిజిస్టర్‌లో నమోదు చేస్తారు. ఈ చట్టం ప్రకారం టైటిల్ నిర్ధారించే క్రమంలో భూ సమస్యలు ఏర్పడితే పరిష్కారం కోసం ట్రిబ్యునళ్ల వ్యవస్థ ఏర్పాటవుతుంది.
- ప్రస్తుత వ్యవస్థ మాదిరిగా రెవెన్యూ, సివిల్ కోర్టులకు వెళ్లే అవకాశం ఉండదు. జిల్లా స్థాయిలో ఒక ట్రిబ్యునల్, రాష్ట్ర స్థాయిలో ఒక ట్రిబ్యునల్ ఏర్పాటవుతుంది. రాష్ట్ర స్థాయి ట్రిబ్యునల్ తీర్పు మీద అభ్యంతరం వస్తే అప్పుడు హైకోర్టుకు వెళ్లే అవకాశం ఉంటుంది. అంతేతప్ప కింది స్థాయి లో ఏ రెవెన్యూ అధికారికి, ఏ సివిల్ కోర్టుకీ వివాదాన్ని పరిష్కరించే అధికారాలు ఉండవు.
- ఈ చట్టం ప్రకారం భూమి యజమానిగా ఒకసారి నిర్ధారణ అయితే అదే ఫైనల్. ఆ భూమి వివాదంలో పడి భూములు కోల్పోయే పరిస్థితులు ఉండవు. టైటిల్ రిజిస్టర్‌లో పేరు నమోదయ్యాక ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే రెండు సంవత్సరాల లోపే చెప్పాలి. రెండేళ్ల లోపు ఎటువంటి అభ్యంతరం రాకపోతే ఆ తర్వాత కోర్టుకు వెళ్లే అవకాశం కూడా ఉండదు. టైటిల్ నిర్ధారణ అయిన రెండేళ్లలోపే దాన్ని ఛాలెంజ్ చేయాలి. అలా చేయని పక్షంలో టైటిల్ రిజిస్టర్‌లో ఉన్న పేరే ఖరారవుతుంది.

టైటిల్ రిజిస్టర్‌గా మారనున్న ఆర్ఓఆర్ రికార్డు


- ఈ చట్టం అమలు కోసం రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల్లో భారీ మార్పులు వచ్చే అవకాశం ఉంది. ఆ శాఖలను పునర్వ్యవస్థీకరించాల్సి ఉంటుందని భావిస్తున్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో టైటిల్ గ్యారంటీ అథారిటీలు ఏర్పాటవుతాయి. టైటిల్ రిజిస్టర్‌లను నిర్దిష్ట విధానంలో ఈ అథారిటీలే ఖరారు చేస్తాయి. వారి ఆధ్వర్యంలోనే రిజిస్టర్‌లు నిర్వహిస్తారు. భూముల రిజిస్ట్రేషన్ ఎక్కడైనా చేసుకునే వెసులుబాటు ఉంటుంది. ఇప్పటి వరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో దస్తావేజుల రిజిస్ట్రేషన్ మాత్రమే జరుగుతోంది. హక్కుల రిజిస్ట్రేషన్ జరగడం లేదు.
- పాత వ్యవస్థ స్థానంలో టైటిల్ రిజిస్ట్రేషన్ వ్యవస్థ వస్తుంది. భూముల రిజిస్ట్రేషన్ జరుగుతున్నప్పుడే టైటిల్ వెరిఫికేషన్ నిర్వహిస్తారు. అమ్మేవాడికి టైటిల్ ఉంటేనే కొనేవాడికి వస్తుంది. రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో టైట్లింగ్ అథారిటీలు, గ్రామ స్థాయి నుంచి పై వరకు రిజిస్ట్రేషన్ కార్యాలయాలు, భూ వివాదాల పరిష్కారానికి ట్రిబ్యునల్ వ్యవస్థలు ఏర్పాటవుతాయి.
- రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న భూముల రీ సర్వేలో తయారవుతున్న కొత్త రికార్డులను ల్యాండ్ టైట్లింగ్ చట్టం కింద నోటిఫై చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం రీ సర్వేలో రూపొందించిన డిజిటల్ రికార్డులను ఆర్ఓఆర్ (రికార్డ్ ఆఫ్ రైట్స్) చట్టం కింద నోటిఫై చేస్తున్నారు. టైటిల్ గ్యారంటీ చట్టం ప్రకారం ఆర్ఓఆర్ రికార్డు టైటిల్ రిజిస్టర్‌గా మారుతుందని చెబుతున్నారు. ఎంతో ప్రతి ష్ఠాత్మకమైన ఈ చట్టం ఇప్పటికే అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం త్వరలో విధివిధానాలు రూపొందించనుంది.

ఏపీలో పింఛన్ల పంపిణీకి జాతీయ అవార్డు

ప్లాటినం అవార్డు ఇచ్చిన స్కోచ్ సంస్థ

- గోల్డ్ అవార్డు అందుకున్న మహిళా మార్టులు
- పొదుపు సంఘాల కార్యక్రమాలకు సిల్వర్ అవార్డు
- ఢిల్లీలో అవార్డులను అందుకున్న సెర్ప్ సీఈవో

సాక్షి, అమరావతి: ఏపీలో ప్రతినెలా ఠంచనుగా ఒకటో తేదీనే ఇచ్చే సామాజిక పింఛన్ల కార్యక్రమానికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. దేశంలో మరెక్కడా లేని విధంగా విప్లవాత్మక రీతిలో మన రాష్ట్రంలో కొనసాగుతున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ప్రముఖ సంస్థ స్కోచ్ ఈ ఏడాది ప్లాటినం అవార్డును ప్రకటించింది. అలాగే రాష్ట్రంలో నిర్వహిస్తున్న మహిళా మార్టులకు గోల్డ్ అవార్డు, పొదుపు సంఘాల బలోపేతానికి జరుగుతున్న కార్యక్రమాలకు సిల్వర్ అవార్డును స్కోచ్ సంస్థ అందించింది. శనివారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో అవార్డులను గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) సీఈవో ఇంతియాజ్ అందుకున్నారు.



అవార్డు అందుకుంటున్న సెర్ప్ సీఈవో ఇంతియాజ్

కొలువుదీరిన 'వెలిగొండ'!

- రెండో సొరంగంలో ఇప్పటికే 18.465 కి.మీ.ల తవ్వకం
- ఇక మిగిలింది 335 మీటర్లు మాత్రమే.. డిసెంబర్‌లోగా ఆ పనులూ పూర్తి

సాక్షి, అమరావతి: వెలిగొండ ప్రాజెక్టు సిద్ధమైంది. ప్రకాశం, పొట్టిశ్రీరాములు నెల్లూరు, వైఎస్సార్ జిల్లాల్లో దుర్భిక్ష ప్రాంతాల ప్రజల దశాబ్దాల స్వప్నాన్ని సీఎం వైఎస్ జగన్ సాకారం చేశారు. ప్రాజెక్టు మొదటి సొరంగాన్ని 2021, జనవరి 13న పూర్తి చేయించిన సీఎం జగన్.. రెండో సొరంగంలో శనివారం సాయంత్రానికి 18.465 కి.మీ.ల పొడవున తవ్వకం పనులు పూర్తి చేయించారు. మరో 335 మీటర్ల పనులే మిగిలాయి. రోజుకు 8 మీటర్ల చొప్పున పనులు చేయిస్తున్నామని.. డిసెంబర్‌లోగా పూర్తవుతాయని సీఈ మురళీనాథ్‌రెడ్డి 'సాక్షి'కి తెలిపారు. శ్రీశైలానికి కృష్ణా వరద జలాలు చేరిన వెంటనే.. వెలిగొండ రెండు సొరంగాల ద్వారా ఆ ప్రాజెక్టులో అంతర్భాగమైన నల్లమల సాగర్‌కు తరలించనున్నారు. ప్రాజెక్టును పూర్తి చేయడం ద్వారా ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీ అమలు దిశగా సీఎం జగన్ చిత్తశుద్ధితో అడుగులేస్తున్నారు. ప్రాజెక్టు పనులకు ఇప్పటిదాకా రూ.700 కోట్లకు పైగా వ్యయం చేసి.. ప్రతి పైసా సద్వినియోగమయ్యేలా జాగ్రత్తలు తీసుకుని.. శరవేగంగా పూర్తి చేసేలా అధికారులకు సీఎం జగన్ ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తున్నారు.



క్లుప్తంగా...

23 నుంచి యాదాద్రిలో కార్తీక పూజలు

యాదగిరిగుట్ట: కార్తీకం సందర్భంగా యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో ఈ నెల 23వ తేదీ నుంచి 27 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఈవో గీతారెడ్డి శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆలయ మాడవీధిలో సాయంత్రం 5.30 గంటల నుంచి 7.30 గంటల వరకు ఐదు రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కొండపై 23న కార్తీక మాస విశిష్టత ప్రవచనాలు, 24న కొండపైన విష్ణు పుష్కరిణిలో దీపోత్సవం, 25న కార్తీక విశిష్టత దీపోత్సవం, 26న కార్తీక మాస హరి నామ సంకీర్తన, 27న కార్తీక దామోదర వ్రతం (తులసీ కల్యాణం) తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు.

సిబ్బందిని అభినందించిన అగ్నిమాపకశాఖ డీజీ

- బజార్‌ఘాట్ ప్రమాదం నుంచి 17 మందిని కాపాడిన సిబ్బంది



సాక్షి, హైదరాబాద్: ఈ నెల 13న నాంపల్లి బజార్‌ఘాట్‌లో జరిగిన అగ్నిప్రమాదం నుంచి బాధితులను ప్రాణాలతో కాపాడటంలో కీలకంగా పనిచేసిన అగ్నిమాపక శాఖ సిబ్బందిని ఆ శాఖ డీజీ వై.నాగిరెడ్డి అభినందించారు. సమాచారం అందిన వెంటనే అక్కడికి చేరుకొని మంటల్లో చిక్కుకున్న 17 మందిని కాపాడటంలో ఎంతో ధైర్యసాహసాలు ప్రదర్శించారని నాగిరెడ్డి ప్రశంసించారు. ఈ రెస్క్యూ ఆపరేషన్‌లో కీలకంగా పనిచేసిన స్టేషన్ ఫైర్ ఆఫీసర్లు కె.చంద్రశేఖర్, కె.వెంకటనాగేంద్ర, పి.బసంత్, లీడింగ్ ఫైర్‌మెన్ నాగయ్య, పవన్ రెడ్డి, డ్రైవర్ ఆపరేటర్ వినోద్‌కుమార్, ఫైర్‌మెన్ బీవీఎస్ మూర్తి, ఆర్.ఆదర్శ్, ఎండీ అజీజ్‌లను శనివారం తన కార్యాలయానికి పిలిపించి వారికి నగదు ప్రోత్సాహకాలను అందించారు. ఉత్తమ పనితీరుకుగాను గుడ్ సర్వీస్ ఎంట్రీ నమోదు చేయాలని అధికారులకు సూచించారు.

హరితహారం పథకం భేష్

- మా రాష్ట్రంలోనూ త్వరలో అమలు
- మహారాష్ట్ర ఉన్నతాధికారుల బృందం ప్రశంసలు

సాక్షి, హైదరాబాద్: తెలంగాణలో పచ్చదనం పెంపు లక్ష్యంగా మొదలు పెట్టిన హరితహారం ద్వారా మంచి ఫలితాలు వచ్చాయని మహారాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ (రెవెన్యూ, అటవీశాఖ) బి.వేణుగోపాల్ రెడ్డి ప్రశంసించారు. త్వరలోనే తెలంగాణలో క్షేత్ర స్థాయిలో హరితహారం విజయాల అధ్యయనానికి మహారాష్ట్ర అధికారుల బృందాన్ని పంపుతామని తెలిపారు. హరితహారం ఫలితాల అధ్యయనానికి హైదరాబాద్ వచ్చిన మహారాష్ట్ర ఉన్నతాధికారుల బృందం శనివారం అరణ్య భవన్‌లో రాష్ట్ర అటవీశాఖ ఉన్నతాధికారులతో సమావేశమైంది. తొమ్మిదేళ్లుగా అమలవుతున్న హరితహారం ఫలితాలు, విజయాలపై పీసీసీఎఫ్ ఆర్.ఎం.డోబ్రియాల్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఇప్పటిదాకా 292 కోట్ల మొక్కలను నాటామని, 11.44 లక్షల ఎకరాల్లో అటవీ పునరుద్ధరణ పూర్తి చేశామని డోబ్రియాల్ వివరించారు. వచ్చే ఏడాది కూడా రాష్ట్ర వ్యాప్తంగా 20 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. సమావేశంలో మహారాష్ట్ర అదనపు పీసీసీఎఫ్ (ప్లానింగ్, డెవలప్‌మెంట్) పి.కల్యాణ్ కుమార్, అదనపు పీసీసీఎఫ్ (సోషల్ ఫారెస్ట్రీ) వివేక్ కందేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రామగుండంలో నిలిచిన యూరియా ఉత్పత్తి

ఫెర్టిలైజర్ సిటీ: రామగుండం ఫెర్టిలైజర్స్ కెమికల్స్ లిమిటెడ్ కర్మాగారంలో సాంకేతిక సమస్యలతో యూరియా ఉత్పత్తి నిలిచిపోయింది. శనివారం మొదటి షిఫ్ట్‌లో అమోనియా యూనిట్ పైప్‌లైన్ నుంచి వాయువు లీకైంది. దీంతో యూరియా ఉత్పత్తి నిలిచిపోయింది. మరమ్మతులు నిర్వహించేందుకు సుమారు 15 నుంచి 20 రోజుల సమయం పట్టే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

మల్లారెడ్డిపై పిటిషన్ కొట్టివేత

సాక్షి, హైదరాబాద్: విద్యార్హతకు సంబంధించి మంత్రి మల్లారెడ్డి అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం ఇచ్చారని, ఆయన నామినేషన్‌ను తిరస్కరించేలా రిటర్నింగ్ అధికారికి ఆదేశాలు జారీ చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. కీసర మండలం రామపల్లి దాయరకు చెందిన కందడి అంజిరెడ్డి ఈ పిటిషన్ దాఖలు చేశారు. 2014, 2018లో పేర్కొన్న విద్యార్హతకు తాజా అఫిడవిట్‌లో పేర్కొన్నదానికి మధ్య తేడా ఉందని పేర్కొన్నారు. నామినేషన్‌ను తిరస్కరించేలా రిటర్నింగ్ అధికారికి ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం శనివారం విచారణ చేపట్టింది. వాదనలు విన్న ధర్మాసనం.. మంత్రి విద్యార్హతపై అభ్యంతరం తెలుపుతూ పిటిషనర్ రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారని, దాన్ని ఈ నెల 15న ఆయన తిరస్కరించారన్నారు. ఈ అంశంలో జోక్యం చేసుకోలేమన్న ధర్మాసనం పిటిషన్‌ను కొట్టివేసింది.

‘అపసవ్య ఆహారం’ @ రూ.25 లక్షల కోట్లు!

ఏటా చెల్లిస్తున్న భారత్..టాప్ త్రీలో మనమే ● ప్రపంచం చెల్లిస్తున్న ‘హిడెన్ కాస్ట్’12.7 లక్షల కోట్ల డాలర్లు!
ప్రపంచ దేశాల స్థూల జాతీయోత్పత్తిలో ఇది10శాతం ● జబ్బుల పాలు చేస్తున్న ఆహారానికి తోడైన ప్రాసెస్డ్ ఫుడ్స్
మొదటి రెండు స్థానాల్లో చైనా, అమెరికా ● తొలిసారిగా లెక్కగట్టిన యూఎన్‌ఓ ఆహార, వ్యవసాయ సంస్థ

సాక్షి, సాగుబడి డెస్క్

వ్యవసాయ రంగం, ఆహార శుద్ధి పరిశ్రమల వ్యవస్థ ప్రపంచవ్యాప్తంగా సుమారు 800 కోట్ల మంది ప్రజల ఆకలి తీర్చుతూ, కోట్లాది మందికి ఉపాధి చూపుతున్నాయి. అయితే అస్తవ్యస్త వ్యవసాయ పద్ధతులు, ఆహార శుద్ధి–పంపిణీ గొలుసు వ్యవస్థల కారణంగా మన ఆరోగ్యంతో పాటు, భూగోళం ఆరోగ్యానికి కూడా పరోక్షంగా తీరని నష్టం జరుగుతోంది. నగదు రూపంలో అది ఎంత ఉంటుందో ఇప్పటివరకూ ఇదమిత్థంగా తెలియదు. మొట్టమొదటి సారిగా ఐక్యరాజ్య సమితికి చెందిన ఆహార, వ్యవసాయ సంస్థ (ఎఫ్ఏఓ) ప్రపంచ వ్యాప్తంగా 154 దేశాల్లో ప్రజలు అపసవ్యమైన ఆహార వ్యవస్థల మూలంగా పరోక్షంగా చెల్లిస్తున్న ఈ మూల్యం ఎంతో లెక్కగట్టి తాజా నివేదికలో వెల్లడించింది. ఇది ఎంత ఎక్కువవంటే.. కనీసం ఊహకు కూడా అందనంత ఎక్కువగా.. ఏడాదిలో 12.7 లక్షల కోట్ల డాలర్లు అని పేర్కొంది. ప్రపంచ దేశాల స్థూల జాతీయోత్పత్తిలో ఇది పది శాతం వరకు ఉంటుంది. ప్రపంచ వ్యాప్తంగా ఈ పరోక్ష మూల్యాన్ని ఎక్కువగా చెల్లిస్తున్న మొదటి రెండు దేశాలు చైనా (2.5 లక్షల కోట్ల డాలర్లు (20%), అమెరికా (1.5 లక్షల కోట్ల డాలర్లు (12.3%) కాగా ఆ తర్వాత స్థానంలో భారత్ (1.1 లక్షల కోట్ల డాలర్లు (8.8%) ఉండటం గమనార్హం.

మూడేళ్ల క్రితం నాటి గణాంకాలు..

2020 నాటి గణాంకాల ఆధారంగా, అప్పటి మార్కెట్ ధరలు, కొనుగోలు సామర్థ్యాన్ని బట్టి ఏయే దేశం ఎంత మూల్యం చెల్లించిందో ఎఫ్ఏఓ లెక్కతేల్చింది. పర్చేజింగ్ పవర్ పారిటీ (పీపీపీ) ప్రకారం డాలర్ మార్పిడి విలువను నిర్ధారించింది. భారత్‌కు సంబంధించి డాలర్ మార్పిడి విలువను రూ.21.989గా లెక్కగట్టింది. 12.7 లక్షల కోట్ల డాలర్లలో భారత్ వాటా 8.8%. అంటే.. 1.1 లక్షల కోట్ల డాలర్లు. ఆ విధంగా చూస్తే మన దేశం అపసవ్యమైన వ్యవసాయ, ఆహార వ్యవస్థల మూలంగా ప్రతి ఏటా రూ.25 లక్షల కోట్లను ‘పరోక్ష మూల్యం’గా చెల్లిస్తోంది. జబ్బులకు వైద్యం కోసం ప్రతి ఏటా రూ.14.7 లక్షల కోట్లు చెల్లిస్తోంది. రూ.6.2 లక్షల కోట్ల మేర పర్యావరణ, జీవవైవిధ్య నష్టాన్ని చవిచూస్తోంది. సాంఘిక అంశాలకు సంబంధించి రూ.4.1 లక్షల కోట్ల వరకు పరోక్ష మూల్యంగా చెల్లిస్తోంది. అయితే ఈ జాబితాలోకి చేర్చని విషయాలు ఇంకా ఉన్నాయని, అవి కూడా కలిపితే ఈ సంఖ్య మరింత పెరుగుతుందని ఎఫ్ఏఓ వివరించింది. పిల్లల్లో పెరుగుదల లోపించటం, పురుగు మందుల ప్రభావం, భూసారం కోల్పోవటం, యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్, ఆహార కల్తీ వల్ల కలిగే అనారోగ్యాలకు సంబంధించిన పరోక్ష మూల్యాన్ని గణాంకాలు అందుబాటులో లేని కారణంగా ఈ నివేదికలో పరిగణనలోకి తీసుకోలేదని, అవి కూడా కలిపితే నష్టం మరింత పెరుగుతుందని పేర్కొంది.

‘పరోక్ష మూల్యం’లెక్కించేదిలా?

ఆహారోత్పత్తులను మనం మార్కెట్‌లో ఏదో ఒక ధరకు కొనుగోలు చేస్తూ ఉంటాం. పోషకాలు లోపించిన, రసాయనిక అవశేషాలతో కూడిన ఆ ఆహారోత్పత్తులకు నేరుగా మనం చెల్లించే మూల్యం కన్నా.. వాటిని తిన్న తర్వాత మన ఆరోగ్యంపై, పర్యావరణంపై కలిగే ప్రతికూల ప్రభావం దాదాపు రెండు రెట్లు ఎక్కువగా ఉందని అమెరికాలో రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్ నిర్వహించిన ఓ అధ్యయనంలో తేలింది. ఆహారాన్ని కొన్నప్పుడు చెల్లించే ధరతో పాటు.. తదనంతర కాలంలో మనం మరో విధంగా (ఉదా.. వైద్య ఖర్చులు, పర్యావరణ నష్టాలకు..) చెల్లిస్తున్న మూల్యాన్ని కూడా కలిపితే దాని అసలు ధర పూర్తిగా తెలుస్తుంది. అయితే వైద్య ఖర్చులు, పర్యావరణానికి జరిగే నష్టాన్ని కలిపి ‘హిడెన్ కాస్ట్’అంటున్నారు. ‘ట్రూ కాస్ట్ అకౌంటింగ్’అనే సరికొత్త మూల్యాంకన పద్ధతిలో ఆహారోత్పత్తులకు మనం చెల్లిస్తున్న ‘పరోక్ష మూల్యాన్ని’ఎఫ్ఏఓ లెక్కగట్టింది. ఆ వివరాలను ‘వ్యవసాయ, ఆహార స్థితిగతులు–2023’అనే తాజా నివేదికలో ఎఫ్ఏఓ వెల్లడించింది.



ఈ ఆహారాలే జబ్బులకు మూలం

వ్యవసాయంలో భాగంగా అస్థిర పారిశ్రామిక పద్ధతుల్లో పండించిన ఆహారానికి తోడైన ప్రాసెస్డ్ ఫుడ్స్ మనల్ని దీర్ఘకాలంలో జబ్బుల పాలు చేస్తున్నాయి. ఊబకాయం, బీపీ, షుగర్, గుండె జబ్బులు, కేన్సర్ వంటి అసాంక్రమిత జబ్బులు ఇటీవలి దశాబ్దాల్లో విజృంభించి ప్రజారోగ్యాన్ని హరించడానికి ఈ ఆహారాలే కారణమని ఎఫ్ఏఓ నివేదిక తేలింది. ఈ జబ్బులకు చికిత్స ఖర్చు, జబ్బుపడిన కాలంలో కోల్పోయే ఆదాయం కింద చెల్లిస్తున్న ‘పరోక్ష మూల్యం’ప్రపంచవ్యాప్తంగా 70 శాతం ఉంటే, భారత్‌లో 60% మేరకు ఉండటం గమనార్హం. అంతేకాదు, మన దేశంలో నత్రజని ఎరువుల వినియోగం వల్ల వెలువడే ఉద్గారాల మూలంగా పర్యావరణానికి, జీవవైవిధ్యానికి మరో 13% చెల్లిస్తున్నాం. వ్యవసాయ కూలీలు, ఆహార పరిశ్రమల్లో కార్మికులు తక్కువ ఆదాయాలతో పేదరికంలో మగ్గటం వల్ల సామాజికంగా మరో 14% పరోక్ష మూల్యాన్ని భారతీయులు చెల్లిస్తున్నారని ఎఫ్ఏఓ తెలిపింది. సంక్షోభాలు, సవాళ్ల నేపథ్యంలో ప్రపంచ వ్యవసాయ, ఆహార వ్యవస్థలను మరింత సుస్థిరత వైపు నడిపించే ఉద్దేశంలో భాగంగా పాలకులకు ప్రాథమిక అవగాహన కలిగించడమే ప్రస్తుత నివేదిక లక్ష్యమని ఎఫ్ఏఓ డైరెక్టర్ జనరల్ డొంగ్యు క్యూ ప్రకటించారు. సమగ్ర విశ్లేషణతో వచ్చే ఏడాది రెండో నివేదిక ఇస్తామని తెలిపారు.

సుగంధ ద్రవ్యాల సాగుతో భారీ ఆదాయం

- పరిశ్రమలోని ప్రతి ఒక్కరికి మంచి అవకాశాలు లభిస్తాయి
- వరల్డ్ స్పైస్ ఆర్గనైజేషన్ చైర్మన్ రామ్ కుమార్ మీనన్
- జాతీయ సుగంధ ద్రవ్యాల సదస్సు ప్రారంభం

సాక్షి, హైదరాబాద్: సుగంధ ద్రవ్యాల సాగుతో రైతులకు ఆదాయ అవకాశాలు భారీగా ఉంటాయని వరల్డ్ స్పైస్ ఆర్గనైజేషన్ చైర్మన్ రామ్ కుమార్ మీనన్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లో జాతీయ సుగంధ ద్రవ్యాల సదస్సు ప్రారంభమైంది. రెండు రోజుల పాటు ఈ సదస్సు జరుగుతుంది. అనేక ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా రామ్‌కుమార్ మీనన్ మాట్లాడుతూ, సుగంధ ద్రవ్యాల పరిశ్రమ భద్రత, సుస్థిరత ప్రాముఖ్యతను వివరించారు. స్పైసెస్ పరిశ్రమలోని ప్రతి ఒక్కరికీ స్థిరమైన ఆదాయానికి అవకాశాలు ఉన్నాయన్నారు. కేంద్ర వ్యవసాయ శాఖ ప్రతినిధి డాక్టర్ హోమి చెరియన్ మాట్లాడుతూ సుగంధ ద్రవ్యాల పరిశ్రమ ఆర్థికాభివృద్ధికి కీలకమైందన్నారు. స్థిరమైన వృద్ధి, ఆహార భద్రతకు ప్రాధాన్యతనిచ్చే ఈ రంగాన్ని బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆచరణాత్మకమైన విధానాలు రూపొందించిందన్నారు. కేంద్ర ప్రభుత్వ అధికారి డాక్టర్ ఏబీ రీమాశ్రీ మాట్లాడుతూ సుగంధ ద్రవ్యాల సాగును ప్రోత్సహించడానికి అవసరమైన పరిజ్ఞానం పెంచాలన్నారు. సంబంధిత పరిశ్రమల రంగంలో నాణ్యతను పాటించాలన్నారు. నేషనల్ స్పైస్ కాన్ఫరెన్స్–2023 వ్యాపార కమిటీ చైర్మన్ చెరియన్ జేవియర్ మాట్లాడుతూ, ఈ సదస్సును కేవలం మొక్కుబడిగా నిర్వహించడం లేదనీ, సుగంధ ద్రవ్యాల పరిశ్రమకు ఊతం కల్పించడానికి దీనిని ఏర్పాటు చేశామని వివరించారు. కాగా, సుగంధ ద్రవ్యాల ప్యాకేజింగ్ సవాళ్లు, అవకాశాలు.. వంటి అంశాలపై ఈ సదస్సు చర్చిస్తుందని నిర్వాహకులు తెలిపారు. పలువురు ఎన్జీవో ప్రతినిధులు కూడా ఈ సదస్సుకు హాజరయ్యారు. నేషనల్ సస్టైనబుల్ స్పైస్ ప్రోగ్రాం (ఎన్ఎస్ఎస్‌పీ)తో సంబంధం ఉన్న సుమారు 25 వేల మంది రైతులకు వీరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

‘ప్రకృతి’ పద్ధతిలో చీడపీడల యాజమాన్యం మేలు

- ఇండో–జర్మన్ ఆగ్రోఎకాలజీ అకాడమీ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ వరప్రసాద్
- ముగిసిన 4 రోజుల అంతర్జాతీయ సదస్సు



సాక్షి సాగుబడి, హైదరాబాద్: వాతావరణ మార్పుల నేపథ్యంలో మెట్ట పంటల సాగును ప్రకృతి వ్యవసాయ పద్ధతిలోకి మార్చుకోవటం అత్యవసరమని పులివెందులలోని ఇండో–జర్మన్ ఆగ్రోఎకాలజీ అకాడమీ సీనియర్ కన్సల్టెంట్, జాతీయ నూనెగింజల పరిశోధనా సంస్థ పూర్వ సంచాలకుడు డాక్టర్ కేఎస్ వరప్రసాద్ అన్నారు. సాగు పద్ధతిని ప్రకృతికి అనుగుణంగా సమూలంగా మార్చడం అవశ్యమన్నారు. ‘పంటల ఆరోగ్య యాజమాన్యం–నవ్యత, సుస్థిరత’అనే అంశంపై రాజేంద్రనగర్‌లోని ప్రొ.జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నాలుగు రోజులుగా జరుగుతున్న అంతర్జాతీయ సదస్సు శనివారం ముగిసింది. ఈ సదస్సులో వరప్రసాద్ ఆసియా పసిఫిక్ ప్రాంతంలో సుస్థిర చీడపీడల యాజమాన్యంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అనే అంశంపై ప్రసంగించారు. చీడపీడల యాజమాన్య పద్ధతులను పంటల వారీగా, పురుగుల వారీగా, తెగుళ్ల వారీగా వేర్వేరుగా చూస్తూ వేర్వేరు పరిష్కారాలను వెతకటం కన్నా.. స్థానిక వంగడాల జీవవైవిధ్యంతో కూడిన ప్రకృతి వ్యవసాయం ద్వారా పరిష్కారం వెతకాలని సూచించారు. కేంబ్రిడ్జ్ యూనివర్సిటీతో కలసి వాసన్ సంస్థ మన దేశంలోని వర్షాధార ప్రాంతాల్లో సంప్రదాయ సాగు పద్ధతులపై నిర్వహించిన అధ్యయనంతో పాటు, ఆంధ్రప్రదేశ్‌లో ప్రకృతి వ్యవసాయ అనుభవాలు కూడా ఈ విషయాన్ని ధ్రువపరుస్తున్నాయని తెలిపారు. సుస్థిర వ్యవసాయాభివృద్ధి లక్ష్యంగా పరిశోధనలకు శ్రీకారం చుట్టాలని ఐసీఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డా. ఉదమ్ సింగ్ గౌతమ్ చెప్పారు. ఈ సందర్భంగా వెటరన్ శాస్త్రవేత్తలు డా. కృష్ణయ్య, డా.వరప్రసాద్‌లకు జీవన సాఫల్య పురస్కారాలను ప్రదానం చేశారు.

మొయినాబాద్‌లో రూ.7.5 కోట్లు పట్టివేత

- ఆరు కార్లు స్వాధీనం
- కార్లు పట్టుబడింది ఓ మంత్రి డెయిరీ ఫాం పక్కనే



మొయినాబాద్‌లో పట్టుబడ్డ నగదు

మొయినాబాద్/సాక్షి, హైదరాబాద్: ఎన్నికల వేళ మొయినాబాద్‌లో భారీగా నగదు పట్టుబడటం కలకలం రేపింది. శనివారం సాయంత్రం అజీజ్‌నగర్ రెవెన్యూలోని ఓ మట్టి రోడ్డులో ఏకంగా ఆరు కార్లలో తరలిస్తున్న రూ.7.5 కోట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కార్లలో ఉన్న తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నారు. డబ్బులు తరలిస్తున్న కార్ల నంబర్లు టీఎస్ 36 కె 3030, టీఎస్ 07 జేకే 4688, టీఎస్ 09 ఈడబ్ల్యూ 3747, ఏపీ 39 ఏఎం 4442, టీఎస్ 02 ఎఫ్ఈ 8332, టీఎస్ 09 జీబీ 5841. రాజేంద్రనగర్ డీసీపీ జగదీశ్వర్‌రెడ్డి, చేవెళ్ల ఏసీపీ ప్రశాంత్‌రెడ్డి, ఐటీ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. డబ్బులను ఎక్కడి నుంచి ఎక్కడికి తరలిస్తున్నారు..? అనే విషయాలపై ఆరా తీస్తున్నామని.. విచారణ తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని డీసీపీ చెప్పారు. కార్లను మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ఓ విద్యా సంస్థ చైర్మన్ ఇంట్లో నుంచి బయటకొచ్చిన కార్లు?

మొయినాబాద్‌లో నగదు తరలిస్తూ పట్టుబడిన కార్లు ఓ విద్యా సంస్థ చైర్మన్ ఇంట్లో నుంచి బయటకు వచ్చినట్లు తెలుస్తోంది. అజీజ్‌నగర్ రెవెన్యూలో విద్యా సంస్థ నిర్వహిస్తున్న ఆ సంస్థ చైర్మన్ హిమాయత్‌సాగర్ జలాశయం ఒడ్డునే నివాసముంటున్నట్లు సమాచారం. ఆ ఇంట్లో నుంచి కార్లు బయటకు రాగానే విశ్వసనీయ సమాచారంతో ఎస్ఓటీ పోలీసులు కార్లను పట్టుకున్నట్లు తెలిసింది. కార్లలో డబ్బును ఎక్కడికి తరలిస్తున్నారనే విషయాలు మాత్రం తెలియలేదు. కార్లు పట్టుబడింది ఓ మంత్రి డెయిరీ ఫాం పక్కనే కావడం విశేషం.

ఆ విద్యా సంస్థ చైర్మన్ ఇంట్లో ఐటీ సోదాలు?

కాగా ఆ విద్యా సంస్థ చైర్మన్ ఇంట్లో ఐటీ అధికారులు శనివారం రాత్రి సోదాలు చేపట్టినట్టు సమాచారం. అక్కడి ఇంటితో పాటు ఐటీ అధికారులు, పోలీసులు సదరు చైర్మన్‌కు సంబంధించిన ఫుట్ బాల్ అకాడమీ, క్రికెట్ అకాడమీ కార్యాలయాల్లో సైతం సోదాలు చేసినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కార్లలో పట్టుబడిన ఆ సొమ్ముతో సదరు సంస్థకు ఏమైనా సంబంధం ఉందా అన్న కోణంలో ఐటీ అధికారులు సోదాలు చేస్తున్నట్లు తెలిసింది.



ముగిసిన సహారాశ్రీ సుబ్రతోరాయ్ అంత్యక్రియలు

సహారా సంస్థల అధినేత సహారాశ్రీ సుబ్రతోరాయ్ అంత్యక్రియలు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నోలోని వైకుంఠధామ్‌లో శనివారం ముగిశాయి. సుబ్రతోరాయ్ అంత్యక్రియల్ని ఆయన మనుమలు కుషాన్ రాయ్ (సుషాంతోరాయ్ కొడుకు), హిమాన్స్ రాయ్ (సీమంతోరాయ్ కొడుకు)లు పూర్తిచేశారు. సుబ్రతోరాయ్ అంత్యక్రియలకు ప్రముఖ వ్యాపార దిగ్గజాలు, సహారా సంస్థ సిబ్బందితో పాటు 5వేల మందికి పైగా ప్రజలు హాజరై ఆయనకు నివాళులర్పించారు. అంత్యక్రియలకు హాజరైన వారందికీ సుబ్రతోరాయ్ సతీమణి స్వప్నా రాయ్ గంగాజలం అందించి కృతజ్ఞతలు తెలిపారు.

రూ.160 కోట్ల ధాన్యానికి జీఎస్టీ ఎగవేత

నల్లగొండ జిల్లాలో 7 రైస్ మిల్లుల్లో సోదాలు చేసిన ఐటీ అధికారులు

నల్లగొండ క్రైం, మిర్యాలగూడ అర్బన్: నల్లగొండ జిల్లాలో పలు రైస్ మిల్లుల యజమానులు జీఎస్టీ ఎగవేస్తున్నట్లు ఐటీ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో వెలుగుచూసింది. మూడు రోజులుగా సోదాలు నిర్వహిస్తున్న ఐటీ అధికారులు.. ఏడు రైస్ మిల్లులో పలు కీలక డాక్యుమెంట్లు, రూ.5కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నారు. నల్లగొండలోని సుమాంజలి రైస్‌మిల్లు, చిట్యాలలో వరలక్ష్మి రైస్ మిల్లు, మునుగోడులో మురళీ మనోహరా ఆగ్రోఫుడ్ ప్రొడక్ట్ రైస్ మిల్లు, కురంపల్లిలో మహవీరా, నల్లగొండలో గౌతమి, కనకమహాలక్ష్మి, రామలక్ష్మణ్ రైస్ మిల్లులో అక్రమాలు జరిగినట్లు అధికారులు గుర్తించినట్లు తెలిసింది. ఈ మిల్లుల్లో రూ.160 కోట్ల విలువైన ధాన్యానికి జీఎస్టీ చెల్లించకుండా వ్యాపారలావాదేవీలు జరిగినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. జీఎస్టీ బిల్లు రూ.10 కోట్లపైగా ఎగవేసినట్లు సమాచారం. మూడు రోజులుగా హైదారాబాద్ నుంచి వచ్చిన 40 మంది ఐటీ అధికారుల బృందం అన్ని రికార్డులను క్షుణంగా పరిశీలిస్తున్నారు.

మిర్యాలగూడలోనూ సోదాలు

మిర్యాలగూడలో శనివారం మూడో రోజు కూడా ఐటీ అధికారుల సోదాలు కొనసాగాయి. శుక్రవారం ముగ్గురు రైస్ మిల్లు వ్యాపారులు అస్వస్థతకు గురికావడంతో తనిఖీలను నిలిపి వేసిన అధికారులు వారిని ఆస్పత్రికి తరలించారు. తిరిగి శనివారం మధ్యాహ్నం నుంచి ఐదుగురి ఇళ్లల్లో తనిఖీలు చేపట్టారు. వ్యాపారుల బ్యాంకు లావాదేవీలు, విదేశాలలో పెట్టబడులు వంటి విషయాలపై వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం.

హిందువులు ఓటుబ్యాంకుగా మారాలి

- కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసాలను ముస్లింలు గుర్తించాలి
- నాందేడ్–భైంసా–మంచిర్యాల రైల్వే లైన్ వేయిస్తాం
- కేసీఆర్‌కు ఓవైసీ సోదరులతో చాలీసా చదివించే దమ్ముందా?
- భైంసా, కరీంనగర్ ఎన్నికల సభల్లో బండి సంజయ్



కరీంనగర్ టవర్ సర్కిల్‌లో మాట్లాడుతున్న బండి సంజయ్

నిర్మల్: రాష్ట్రంలో 12 శాతం మంది ఓట్లను బీఆర్ఎస్, ఎంఐఎం నమ్ముకున్నాయని, కాంగ్రెస్ మతపెద్దలను నమ్ముకుందని, ఇక హిందువులు ఓటు బ్యాంకుగా మారి సత్తా చాటాల్సిన సమయం ఆసన్నమైందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ అన్నారు. నిర్మల్ జిల్లా భైంసాలో ముధోల్ నియోజకవర్గ అభ్యర్థి రామారావు పటేల్ తరఫున శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచార సభకు బండి సంజయ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను చూసి జనం నవ్వుకుంటున్నారని, వాళ్ల మేనిఫెస్టో చెల్లని రూపాయని ఎద్దేవా చేశారు. ఆ పార్టీ ఇచ్చే హామీలకు విలువ లేదని కొట్టిపారేశారు. తెలంగాణ ఉద్యమంలో కాంగ్రెస్ 1,400 మందిని బలితీసుకుందని, నాటి బీజేపీ నేత సుష్మాస్వరాజ్ పార్లమెంటులో పోరాడిన తర్వాతే అప్పటి యూపీఏ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందని సంజయ్ గుర్తుచేశారు.

భైంసాను మైసాగా మారుస్తాం..

బీజేపీ అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం భైంసాను మైసాగా మారుస్తామని, ముధోల్ నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటామని బండి సంజయ్ తెలిపారు. నాందేడ్ నుంచి భైంసా–నిర్మల్ మీదుగా మంచిర్యాల వరకు రైల్వేలైన్ వేయిస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర నిధులతో భైంసాలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పిస్తామని చెప్పారు. ముధోల్‌లో గత ఎన్నికల సభకు వచ్చిన కేసీఆర్ మళ్లీ ఐదేళ్ల తర్వాత ఎన్నికల సభకే వచ్చారని, నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదని ఆరోపించారు. భైంసాలో ఎంఐఎం గూండాలు చేసిన అరాచకాలు కళ్లముందు ఇంకా మెదులుతున్నాయని... అల్లర్ల బాధితులందరికీ న్యాయం చేస్తామన్నారు. బాసర ట్రిపుల్ ఐటీలో చోటుచేసుకున్న విద్యార్థుల ఆత్మహత్యలను దాచిపెట్టింది ఎవరని ప్రశ్నించారు.

ముస్లిం సమాజం ఆలోచించాలి...

‘కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ఓట్ల కోసమే మీ వద్దకు వస్తున్నారు. టోపీలు పెట్టుకొని నమాజ్ పేరుతో మిమ్మల్ని మోసం చేస్తున్నారు. ముస్లిం సమాజం ఒక్కసారి ఆలోచించాలి. మోదీ ప్రభుత్వం వచ్చాక దేశంలో ఎక్కడా అల్లర్లు జరగలేదు. ఎక్కడా మతకలహాలు జరగలేదు’అని బండి సంజయ్ గుర్తుచేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మాటలు నమ్మితే మోసపోతారని హెచ్చరించారు.

టవర్ సర్కిల్ వద్దకు రా...

కరీంనగర్‌టౌన్: ‘ముస్లిం ఓట్ల కోసం సిగ్గులేకుండా టోపీ పెట్టుకుని మసీదుల్లోకి వెళ్లి నమాజ్ చేస్తున్న గంగుల, కేసీఆర్‌లు నిజమైన హిందువులైతే ఒవైసీ సోదరులను హనుమాన్ ఆలయానికి తీసుకొచ్చి చాలీసా చదివించే దమ్ముందా?’అంటూ బండి సంజయ్ మరోసారి సవాల్ విసిరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్‌లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. తనను అవినీతిపరుడినంటూ గంగుల చేసిన ఆరోపణలపైనా తీవ్రంగా స్పందించారు. ‘నేను ఎటువంటి వాడనో కరీంనగర్ ప్రజలకు తెలుసు. నేను నోరు విప్పితే నువ్వు, కేసీఆర్ బిస్తర్ సర్దుకుని రాష్ట్రం విడిచిపోతారు జాగ్రత్త’అంటూ హెచ్చరించారు. ప్రజలు ఓట్లేసి గెలిపిస్తే రాష్ట్రానికి కేసీఆర్, కరీంనగర్‌కు గంగుల కమలాకర్ చేసిందేమీ లేదన్నారు. గంగుల.. కేసీఆర్‌ను ఒప్పించి కరీంనగర్‌కు ఎన్ని నిధులు తెచ్చారో సమాధానం చెప్పాలన్నారు. టవర్ సర్కిల్ వద్దకు రా.. స్మార్ట్‌సిటీ నిధులు ఎవరు ఇచ్చారో తేల్చుకుందాం’అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గంగులకు టిక్కెట్ ఇవ్వకపోతే దారుస్సలాం వెళ్లి మోకరిల్లితే ఎంఐఎం సాయంతో టిక్కెట్ తెచ్చుకున్నారని ఎద్దేవా చేశారు.

భారీగా పట్టుబడుతున్న డబ్బులు

- ఓటర్లను ప్రలోభపెట్టేందుకు నాయకుల పాట్లు
- తనిఖీలతో కట్టడి చేస్తున్న పోలీసులు
- ఇప్పటికే రూ.202.86 కోట్లు స్వాధీనం చేసుకున్నట్టు ఎన్నికల సంఘం వెల్లడి

సాక్షి, హైదరాబాద్: ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెట్టేందుకోసం కోట్ల రూపాయలు కుమ్మరించడానికి నేతలు సిద్ధమవుతున్నారు. గత నెల రోజులుగా కోట్ల రూపాయల నగదు పట్టుబడుతుండటమే ఇందుకు నిదర్శనం. తాజాగా శనివారం సాయంత్రం హైదరాబాద్ పరిధిలోని అప్పా జంక్షన్ వద్ద ఆరు కార్లలో కలిపి రూ. 7.4 కోట్ల నగుదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ నగదు ఓ ప్రముఖ రాజకీయ నాయకునికి సంబంధించిందని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. విచారణ తరువాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని శంషాబాద్ డీసీపీ జగదీశ్ రెడ్డి మీడియాతో చెప్పారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా నగదు రవాణాపై కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలీసు బలగాలు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నాయి. గత నెల 9 నుంచి ఈనెల 16వ తేదీ రాత్రి వరకు మొత్తం రూ.202,86,69,522 నగదు స్వాధీనం చేసుకున్నట్టు ఎన్నికల సంఘం వెల్లడించింది. మరోవైపు ఆదాయ పన్నుశాఖ అధికారుల సోదాల్లోనూ పెద్ద మొత్తంలోనే డబ్బులు పట్టుబడుతున్నాయి. ఈ వారంలో హైదరాబాద్ నగర పరిధిలో ఫార్మా కంపెనీలకు చెందిన పలువురి ఇళ్లు, కార్యాలయాల్లో జరిపిన సోదాల్లో రూ.7.5 కోట్లు స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం. అదేవిధంగా నల్లగొండ జిల్లా పరిధిలో రెండు రోజుల క్రితం ఐటీ అధికారులు నిర్వహించిన సోదాల్లోనూ రూ.5 కోట్లు నగదు పట్టుబడడం తెలిసిందే. గతంలోనూ బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.3.35 కోట్ల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇది హవాలా సొమ్ముగా పోలీసులు గుర్తించారు. ఎన్నికల సంఘం ఎన్నికల కోడ్‌ను అమల్లోకి తెచ్చిన గంటల వ్యవధిలోనే హైదరాబాద్ పోలీసులు నగరంలోని నాలుగు చోట్ల కలిపి రూ.4.45 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల తేదీ దగ్గరపడుతుండటంతో రానున్న పది రోజుల్లో మరింత ఎక్కువ మొత్తంలో నగదు పట్టుబడే అవకాశం ఉన్నట్టు పోలీసులు చెపుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేకంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి 24 గంటల పాటు నిఘా పెడుతున్నారు. అనుమానాస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034, Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482.